వాల్యూం–VI
నంబరు 4

19 ఆగస్టు, 1988
శుక్రవారము
(శక సం. 1910 శ్రావణం 28)

# ఆంధ్ర ప్రదేశ శాసనసభ కార్యకలాపములు

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

విషయ సూచిక

| | | పేజీలు |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | 421 |
| 2. | ప్రశ్నలు— వ్రాతపూర్వక సమాధానములు | 421 |
| 3. | స్వల్ప వ్యవధి ప్రశ్న—వ్రాతపూర్వక సమాధానములు | 456 |
| 4. | సభా కార్యక్రమము | 462 |
| 5. | ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు: | |
| | 1. నల్గొండ జిల్లాలో బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకానికి నిధులను విడుదల చేయుటను గూర్చి— | 471 |
| | 2. నల్గొండ జిల్లా, తుంగతుర్తిలోని చిన్న తరహా సాగునీటి చెరువులకు గండ్లు పడుటను గూర్చి— | 476 |
| 6. | సభాసమక్షమందుంచిన పత్రములు | 478 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT THE GOVERNMENT REGIONAL PRESS, KURNOOL
1989.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

### ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి : | శ్రీ ఎ. వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక : | శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్ |
| | శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి |
| | శ్రీ కె. వివేకానంద |
| | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | శ్రీ శివరావు షేట్కార్ |
| | శ్రీ డి. చిన్నమల్లయ్య |
| కార్యదర్శి : | శ్రీ ఇ. సదాశివ రెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| | శ్రీ సి. వెంకటేశన్ |
| ఉప కార్యదర్శులు | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | శ్రీ పి. వి. కె. ఎల్. ఎన్. వి. రాఘవ శర్మ |
| | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు : | శ్రీ టి. మురళీధర రావు |
| | శ్రీ వి. వి. భాస్కరరావు |
| | శ్రీ ఎన్. సూర్యనారాయణ మూర్తి |
| | శ్రీ బి. కె. రామారావు |
| | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | శ్రీ ఎ. ఈశ్వర శాస్త్రి |
| | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ : | శ్రీ ఎం. హెచ్. కేశవరావు |

విషయ సూచిక—తరువాయి భాగము


పేజీలు

7. 1988—89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు):
1988—89 సంవత్సరమునకు
గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ. 478
అభ్యర్థన నెం. **XXVII** మహిళాభ్యుదయము, శిశు సంక్షేమము—
అభ్యర్థన నెం. **XXV** గిరిజన సంక్షేమం.
అభ్యర్థన నెం. **XXVI** — గిరిజన ఉప ప్రణాళిక
అభ్యర్థన నెం. **XXIV** సాంఘిక సంక్షేమం,
(ప్రతిపాదించబడినవి)

8. అనధికార తీర్మానము:
"భారత రాజ్యాంగంలోని 'ప్రాథమిక హక్కు' లలో పని చేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది" 48
(కొనసాగినది)

9. స్వల్పకాలిక చర్చ:
"మహిళలపై అత్యాచారాలు" 51

ఆంధ్రప్రదేశ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదకొండవ సమావేశము: పంతొమ్మిదవ రోజు)

శుక్రవారము, 19 ఆగస్టు, 1988

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## సభా కార్యక్రమము

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్):— నిన్న హవుస్ ఆర్డరులో లేదు అని స్టేటుమెంటు యివ్వలేకపోయినారు ఈ రోజు హవుస్ ఆర్డరులో ఉంది కాబట్టి స్టేటుమెంటు యిస్తారా?

మిస్టర్ స్పీకర్ — క్వశ్చన్ అవర్ తరువాత.

## ప్రశ్నలు—నాగ్రూప సమాధానములు.

మిస్టర్ స్పీకర్:— సోమవారానికి ప్రశ్న నెం. 181 (* 9675) వాయిదా వేయబడినది.

### చౌకధర దుకాణాల డీలర్ల నియామకాల అధికారాన్ని ఆర్. డి. ఓ., ఎం. ఆర్. ఓ. ల నుండి తీసివేయుట

182—

*10073-ఎం— సర్వశ్రీ డి చిన్నమల్లయ్య (ఇందుర్తి), యు. సాంబయ్య (నేరెళ్ల) ఎం. ఓంకార్ (నరసంపేట) .— ముఖ్యమంత్రి దయచేసి ఈ కింది విషయములు తెలిపెదరా:

(అ) చౌకధర దుకాణాల డీలర్లను నియమించుట, శిక్షించుటవంటి అధికారాలను ఎం. ఆర్. ఓ., ఆర్. డి. ఓ. సంయుక్త కలెక్టర్ల నుండి తీసివేసి కలెక్టర్లకు మాత్రమే అప్పగించిన విషయం వాస్తవమేనా:

(ఆ) సదరు కలెక్టర్ల నిర్ణయంపై అప్పీలు చేసుకునే అధికారం కలెక్టర్ల నుండి తొలగించి జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి అధ్యక్షునికి యిచ్చిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకుగల కారణములేవి ?

An asterisk before the name indicates confirmation by the Memb

ముఖ్యమంత్రి తరపున పౌరసరఫరాల డిప్యూటీ మంత్రి (శ్రీ యం. గోపాలకృష్ణ) :-

(అ) చౌక ధరల దుకాణాలకు డీలర్లను నియమించే, తీసివేసే అధికారాలను రెవిన్యూ డివిజను అధికారుల నుండి తీసి వేసి కలెక్టర్లకు అప్పగించడం జరిగింది.

(ఆ) అవునండీ.

(ఇ) చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకం విషయంలో పదే పదే ఫిర్యాదులు అందుతూ ఉన్నందువల్ల అటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చేసే ఉద్దేశంతో ఆ అధికారాలను కలెక్టర్లకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందువల్ల కలెక్టర్లు ఆ అధికారాలను ఎంతో న్యాయబద్ధంగా వినియోగించడానికి వీలవుతుంది.

శ్రీ డి. చినమల్లయ్య — యం. ఆర్. ఓ., ఆర్. డి. ఓ. జాయింటు కలెక్టరుకు ఉన్నటువంటి పవర్సు తీసి వేసి కలెక్టర్సుకు పవర్సు యివ్వడం జరిగింది. అట్లాగే జిల్లా స్థాయిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రికి పవర్సు యివ్వడం జరిగింది. ఇప్పుడు అక్కడ కార్యక్రమాలు జరగకుండా అక్కడ స్టేలు యివ్వడం జరుగుతున్నది. ఈ పవర్సు యివ్వడానికి పూర్తిగా పార్టీ ప్రమేయం కోసమేనని పత్రికలలో వార్తలు వస్తున్నవి. ప్రజలు అనుకుంటున్నది, వారికి పవర్సు తొలగించడం అనేది పార్టీ ప్రమేయం కొరకు అని దీన్ని సవరించే ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ యం. గోపాలకృష్ణ:— గతములో రెవిన్యూ అధికారులు ఉన్న సందర్భంలో వారు ఒత్తిడులకు లొంగుతున్నారని, అవినీతి పనులకు అవకాశం కల్పిస్తున్నారనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ అధికారి అయిన ఒక ఐ. ఎ యస్. అధికారికి జిల్లా యంత్రాంగం అంతా నడిపించే ఆయనకు అప్పగించడం జరిగింది. అందువల్ల ఏమాత్రము మా పార్టీకి వారికి సహాయం చేసే అవకాశం ఉన్న సందర్భంలో రెవిన్యూ అధికారులకు యిచ్చిన చట్టాన్ని సవరించి ఎవరికి అన్యాయం జరుగకుండా న్యాయబద్ధంగా ప్రభుత్వం యిచ్చిన సూచనల మేరకు ఎన్నిక జరపాలనే చిత్తశుద్ధితో జిల్లా కలెక్టరుకు అప్పగించడం జరిగింది. జిల్లా కలెక్టరు ఐ. ఎ. యస్. అధికారి మా మంత్రులు, మా శాసన సభ్యులు గాని చెప్పిన తప్పుడు పనులకు తలఒగ్గరని, అటువంటి అవకాశం లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో యీ విధంగా చేశామని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—ప్రశ్నలో 'సి' కి మంత్రిగారు జవాబు చెబుతూ రెవిన్యూ అధికారులు మండల స్థాయిలోను, ఆర్. డి. ఒ. స్థాయిలోను అక్రమాలు చేస్తున్నారని ఫిర్యాదులు అందిన కారణంగా మార్పు చేశామని చెప్పారు. నేను రెండు ప్రశ్నలు అడగదలచుకున్నాను. మొదటిది తప్పులు చేస్తే అవినీతి పనులకు పాల్పడితే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి. దానికో యంత్రాంగం ఉంది. నిర్మాణం ఉంది. ఎలుకలు యింటిలో దూరినవని యిల్లు తగులబెట్టుకొంటామా ? అవి స్టాట్యుటరీ పవర్సు చట్టరీత్యా చెల్లనేరవని మంత్రిగారికి తెలుసా? జుడిషియరీ పవర్సు లాంటివి. అట్లాంటి

పరిస్థితులలో అసలు పెద్దల మీద చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేకుండా కేవలం తమ అసమర్ధతను రాజకీయ పక్షపాతాన్ని కప్పిపుచ్చుకోవడానికి తమరు చేసినటువంటి చర్య కాదా ? యిప్పటికైనా దీని విషయంలో మంత్రిగారు పునరాలోచన చేస్తారా?

శ్రీ యం గోపాలకృష్ణ — అధ్యక్షా, ఈ నాడు చట్ట ప్రకారం ఏర్పడే ఖాళీలను నింపడానికి మాత్రమేనని, ఎటువంటి దుర్వినియోగం లేకుండా ఏ వ్యక్తుల ప్రాబల్యము లేకుండా చక్కగా న్యాయబద్ధంగా ఈ ప్రభుత్వం, ఈ పార్టీ చేసినది తప్పించి ఎవరికో సహకరించడానికి చేసినది కాదని మనవి చేస్తున్నాను. లీగల్ డిపార్టుమెంటును సంప్రదించి వీలు అవుతుందని వారు చెప్పిన సందర్భంలో జరిగింది. ఏ జిల్లాలోను ఇప్పటిదాకా ఎటువంటి ఆరోపణలు రాలేదు కలెక్టర్లే ఎపాయింట్ చేస్తున్నారు. ఎవరు కూడా ప్రమేయం కలిగించుకోవడం లేదు మంత్రులు ఎక్కడైనా చేసిన సందర్భాలలో చాలా తక్కువగా అక్కడక్కడ .

శ్రీ ఎ ధర్మారావు (దుగ్గిరాల) — అధ్యక్షా, లీగల్‌గా వేలిడిటీ అయితే కావచ్చు యిది మోరల్‌గా ప్రాక్టికల్‌గా ఎంత యిబ్బందో మంత్రిగారు గమనించారా ? ఆర్ డి ఓ. కు బదులుగా ఎపాయింట్‌మెంట్ అథారిటీ, రిమూవల్ అథారిటీ, సస్పెండింగు అథారిటీ కలెక్టరుకు యిచ్చారు తప్పలేదు కాకపోతే కలెక్టరుకు కొంత బర్డెన్ అవుతుంది కేసెస్ డిస్‌పోజల్ చేయాలి అంటే కొంత లేట్ అవుతుంది ఇన్ కన్వీనియన్స్ తప్ప పెద్ద అన్యాయం లేదు. కలెక్టరునుంచి అప్పీల్ సివిల్ సప్లయీస్ కమీషనరుకు ఉండేది లోగడ. దానిని తీసివేసి జిల్లా మినిష్టరు గారికి—ప్లానింగు బోర్డు మెంబరుగా ఉండేవారికి అప్పగించడంలో ఔచిత్యం ఏమిటి ? తమ రాజకీయ పార్టీ స్వప్రయోజనాలను సాధించుకోవడానికి తప్ప మరొకటి కాదు. తమ స్వంత పార్టీ వ్యక్తులను నియమించుకోవడానికి వ్యతిరేక పార్టీ వ్యక్తులను సస్పెండు చేయడానికి ఉపయోగపడుతుందని ప్రజలు నమ్ముతున్నారు. ఇది రాజకీయంగా స్వప్రయోజనాలను సాధించుకోవడానికి స్వంత పార్టీ వారిని నియమించు ఉ. 8–40
కోడానికి, వ్యతిరేక పార్టీ వారిని సస్పెండ్ చేయడానికి తప్ప మరొకందుకు ఉపయోగపడదని ప్రజలు ఖచ్చితంగా నమ్ముతున్నారు. ఆచరణలో కనబడుతున్నది. అసలు జిల్లా ప్లానింగ్ బోర్డ్ చైర్మన్‌గారికి ఆఫీస్ ఎక్కడ వుంది ? ఎక్కడ డిస్‌పోజల్ చేస్తారు ? ఎక్కడ బిల్స్ తీసుకొంటారు ? రికార్డులు ఎక్కడ పెడతారు ? వీటి విషయంలో ఎక్కడ హియరింగ్ జరుపుతారు ? హైదరాబాద్‌కు వచ్చి సెక్రటేరియట్‌లో అప్పీల్ ఇచ్చుకోవాలా, లేకపోతే ట్రావెలర్స్ బంగ్లాలో ఇచ్చుకోవాలా ? ఆచరణ సాధ్యమా? ఆచరణ యోగ్యమా? రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోటనికి మాత్రమే ఇది ఇచ్చారు. ఇప్పుడలా జరుగుతోంది. దీనిని మార్చివేసి కలెక్టరు గారి మీద అప్పీలేట్ అథారిటీ సివిల్ సప్లయిస్ కమీషనర్‌కు లోగడ మాదిరి పునరిద్ధరిస్తారా?

శ్రీ ఎం గోపాలకృష్ణ.— జిల్లా అభివృద్ధి సమీక్షా అధ్యక్షులు అన్ని పార్టీలు, అందరు శాసన సభ్యులు వున్న సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు.

(ఇంటరప్షన్)

ఈ ఛైర్మన్‌కి ఈ అప్పీల్స్ అన్నీ టేకప్ చేయడానికి డిస్ట్రిక్టు రెవిన్యూ ఆఫీసర్‌ను అతనికి సహకరించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— గౌరవనీయ మంత్రిగారు సమాధానం చెబుతూ శాసన సభ్యులు, మంత్రులు ఇంటర్‌ఫియర్ అయి వాళ్ళ ఇష్టం వచ్చినట్లు చేసుకొంటున్నారని చెప్పడం జరిగింది. అందరు శాసనసభ్యులు చేస్తున్నారని ఆ విధంగా అనడం భావ్యం కాదు. ఆయన స్టేట్‌మెంట్‌కు మెచ్చుకొంటున్నాను. కాని ఒక విషయం ఏమిటంటే ఆర్. డి. ఓ. కు అధికారం వున్నపుడు కలెక్టర్ ఎప్పుడయినా జడ్జిమెంటు యివ్వడానికి వుంటారు. ఆర్. డి. ఓ. తప్పు చేస్తే అప్పీల్ చేస్తే సవరించుకొనే అధికారం కలెక్టరుకు వున్నది. ఆర్. డి. ఓ. ను తీసివేసి ఎవరయితే సవరించుకొనే అధికారం వున్నదో వాళ్ళకే అధికారం ఇస్తే ఎలా? గవర్నమెంట్ తన చేతులలో పెట్టుకోవాలనా ఇదంతా చేస్తున్నది? మంత్రులు ఇన్‌ఫ్లుయెన్స్ వుపయోగిస్తే కలెక్టర్లు కూడా లొంగిరని ఎక్కడ వుంది? వాళ్ళు కూడా లొంగవచ్చు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ — నేను చెప్పినది తప్పుగా అర్థం చేసుకొన్నారు అధికారంలో వున్న శాసనసభ్యులు, మంత్రులు వారి అధికారాలను దుర్వినియోగం చేసుకొంటారని, వారు చేసే వాదనకు అవకాశం కల్పించకూడదని మాత్రమే ఈ అధికారాన్ని కలెక్టర్స్‌కు అప్పజెప్పాను. మేము చేస్తున్నామని కాదు. వారు చేస్తున్నారని కాదు. వారు చేయబోయే వాదనను దృష్టిలో పెట్టుకొని అలాంటి అవకాశం లేకుండా చేయాలని, ప్రజలలో ఆలాంటి అపోహలు కల్పించకూడదనే వుద్దేశ్యంతో చెప్పానని మనవిచేస్తున్నాను.

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు (మంగళగిరి) :— మంత్రిగారు సమాధానం చెబుతూ ఎం. ఎల్. ఎ. లు చేసే తప్పుడు పనులకు అవకాశం లేకుండా అనే మాట అన్నారు. దయ చేసి మంత్రిగారు ఆ విషయంపై క్షమాపణ చెప్పుకోవాలి. రెండవ విషయం ఆ మాటను రికార్డు నుంచి తొలగించాలి.

శ్రీ యం. గోపాలకృష్ణ — అధ్యక్షా, నేను ఆ వుద్దేశంలో అనలేదు, అలాంటి అర్థం వచ్చేలాగా వుంటే నేను విత్‌డ్రా చేసుకొంటాను. క్షమించమని కోరుతున్నాను. నేను అనేది ఈ ప్రభుత్వం పై వచ్చే ఆరోపణలకు అవకాశం లేకుండా చేయాలనే వుద్దేశంతో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేసిందని మాత్రం చెప్పడం అర్థం తప్పించి శాసన సభ్యులు, మంత్రులు చేస్తున్నారని కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):— అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్ర ఫుడ్ అడ్వయిజరీ కమిటీ వారికి ఒక సూచన చేసింది. ఇప్పుడు జిల్లా రివ్యూ బోర్డు అధ్యక్షులు అయిన మంత్రిగారు క్యాబినెట్ మంత్రి. క్యాబినెట్ మంత్రేమో అప్పీల్ వింటే ఆ అప్పీల్ పైన రివిజన్ వారికి వస్తుంది. కానీ వారేమో డిప్యూటీ మంత్రిగారయి వున్నారు. ఇది సవ్యంగా వుండదు. అందుకని ఆర్. డి. ఓ. సివిల్ సప్లయి ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ ఈ ముగ్గురితో ఒక కమిటీ వేసి ఆకమిటీ ద్వారా అపాయింట్ చేసి కలెక్టర్‌ను అప్పిలేట్ అథారిటీ చేస్తే మంచిదనే సూచన చేసింది. ఇది వాస్తవమే గదా? దానిపైన

ఎందుకు చర్య తీసుకోకూడదు ? ఎంత మంది కలెక్టర్ల దగ్గర నుంచి ఇది వద్దని వచ్చింది. నల్గొండ కలెక్టర్ దగ్గర నుంచి ఏమని వచ్చిందో దయచేసి చెబుతారా ?

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— ప్రభుత్వం అంటే డిప్యూటీ మినిస్టర్‌ను నేను. సివిల్ సప్లయిస్ మినిస్టర్ ముఖ్యమంత్రిగారు అని దాని అర్థమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రామవరెడ్డి:— ముఖ్యమంత్రిగారికి కేసుల గురించి వినే ఓపిక వుంటుందా ?

శ్రీ ఎం. గోపాలకృష్ణ — సివిల్ సప్లయిస్ మినిస్టర్ ఇన్‌చార్జ్ లేని పక్షంలో వారు డెలిగేట్ చేసిన అధికారి కానీ ఆ అధికారి కమీషనర్ కావచ్చు, వేరే మంత్రి కావచ్చు. కానీ ప్రస్తుతానికి ఈ అవసరం ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వానికి రాలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి —ఫుడ్ అడ్వయిజరీ కమిటీ చేసిన సూచన ప్రకారం జాయింట్ కలెక్టరుకు అపాయింటింగ్ అథారిటీ ఇచ్చి, కలెక్టరుకు అప్పిలేట్ అథారిటీ యివ్వడంలో వారికి వచ్చే ఇబ్బంది ఏమిటి ? జాయింట్ కలెక్టర్, సివిల్‌సప్లయిస్, ఆఫీసర్ ఆర్ డి ఒ ఈ ముగ్గురు కలిసి అపాయింట్ చేయమనండి. ప్రభుత్వం రివిజన్ పవరును వుంచుకో నియ్యండి.

శ్రీ ఎం గోపాలకృష్ణ:— ఈ బాధ్యత పటిష్టవంతంగా జరగాలనే వుద్దేశంతో కలెక్టర్లు అయితేనే దీనిని సవ్యంగా చేయగలరని భావించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను

శ్రీ ఎన్. రామవరెడ్డి:— కలెక్టర్ ఏమి వ్రాసినారని అడిగాను

మిస్టర్ స్పీకర్.— జవాబు చెప్పిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) — మౌలికంగా మంత్రి గారు వారి జవాబును మరల కరెక్ట్ చేసుకోవాలి శాసన సభ్యులు కాని, మిగతా పార్టీ కార్య కర్తలు కానీ అధికారాన్ని దుర్వినియోగం చేసుకొంటున్నారని అభియోగాలు వున్నాయి కాబట్టి ఆ అభియోగాలను అధిగమించడానికి కలెక్టరుగారికి అధికారం యిచ్చినారు. ఒక ఫెయిర్ ప్రైజు షాప్ డీలర్‌ను కలెక్టరుగారు సస్పెండ్ చేస్తే దానికి అధికారం మరల రెవిన్యూ అధికారికి వుండేది ఇప్పుడు అది డైరెక్టుగా మంత్రిగారికి ఇచ్చినారు. కలెక్టర్‌గారు ఒక నెలలో 30 డీలర్‌షిప్‌లను కాన్సిల్ చేసినట్లయితే మరల ఆ 30 డీలర్‌లను రెస్టోర్ చేస్తున్నారు మంత్రిగారు, ఇది వైరుధ్యం కాదా ? కలెక్టరుకు అధికారం ఇచ్చారని అంటున్నారు మంత్రిగారికి అధికారం ఇచ్చినారని స్పష్టంగా చెప్పడం లేదు మేమనేది మంత్రిగారికి ఎందుకు ఇచ్చినారు ? డైరెక్టుగా ప్రభుత్వం ఇందులో ఇంటర్‌పియరెన్ అయిపోయి అభాసుపాలు అయ్యే అవకాశం వున్నది. కాబట్టి మంత్రిగారికి ఇచ్చినఅధికారాన్ని తొలగిస్తారా ? అభివృద్ధి సమీక్షా మండలి అంటున్నారు. దానికి ఏమి సంబంధం లేదు. కేవలం మంత్రిగారికి అధికారం ఇచ్చారని పేపర్లలో స్పష్టంగా వచ్చింది. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు డీలర్‌షిప్‌లను సస్పెండ్ చేస్తూ ఉ. 8—50
వుంటే మంత్రిగారు రెస్టోర్ చేస్తూ వచ్చారు.

మిస్టర్ స్పీకర్:— అవునండీ మీరు ఎలెక్టెడ్ మెంబర్సు మీద కాన్ఫిడెన్స్ లేదు పబ్లిక్ సర్వెంట్స్ మీద కాన్ఫిడెన్స్ ఎలా వుంటుందో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు — ఎలెక్టెడ్ మెంబర్స్ మీద కాన్ఫిడెన్స్ వుండే ఒక రెవిన్యూ వ్యవస్థను, ఒక జుడిషియరీ వ్యవస్థను ఏర్పరచు కొన్నాము.

**There should not be interference in between.**

Mr Speaker —Ultimately, the Governfent will **decide, not the** Minister.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు — అలాంటప్పుడు డీలర్‌షిప్‌లు ఇచ్చేదానిలో క్యాన్సిల్ చేసే దానిలో మంత్రిగారిని రెస్టోర్ చేయమనండి.

Mr Speaker — Allways the revisionery powers and appeal powers are with the Government It is not given.

**Sri Ch. Vidyasagara Rao —For the first time it is introduced.** ఇవేగాకుండా చాలా రోజుల తరువాత క్రొత్తవి ఇన్‌ట్రడ్యూస్ చేసినారని వార్తా పత్రిక లలో స్పష్టంగా వచ్చింది. అధికారం దుర్వినియోగం జరుగుతూ వున్నది. ఇది మంచి పద్ధతి కాదు ఒక్కొక్క జిల్లాలో 30 మంది డీలర్‌షిప్‌లను సస్పెండ్‌చేస్తే మరల 30 మందిని రెస్టోర్‌చేస్తే శిక్షఎవరికి పడుతుంది? ప్రతి జిల్లాలో సివిల్ సప్లయిస్ కేసులను చూడడానికి ఒక జడ్జితోపాటు ఇద్దరు ప్రైవేట్ మెంబర్స్‌ను వేసినారు. ఆ ప్రైవేట్ మెంబర్స్ ఇద్దరిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తీసుకొన్నారు ఆ పార్టీ కార్యకర్తలయినంత మాత్రాన శంకించడం లేదు. ఇది వరకు రెండు రూపాయలకు కిలోబియ్యం సమస్యను పరిష్కారం చేయడానికి జాయింట్ కలెక్టర్, రైస్ మిల్లర్లతో రోజూ మీటింగ్ పెట్టుకొంటున్నారు అది చాలా వ్యవహారం అయిపోయింది ఈరెండు సమస్యల ద్వారా పొలిటికల్ ఇంటర్‌ఫియెరెన్స్ వస్తున్నది కాబట్టి వెంటనే మంత్రిగారికి ఇచ్చిన అధికారాన్ని తీసివేయండి. కమిటీలను రద్దు చేయమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— మొత్తం 23 జిల్లాలలో మూడు జిల్లాలు వెస్ట్ గోదావరి, విశాఖపట్టణం, మెదక్ డిస్ట్రిక్ట్‌లోని కలెక్టర్స్ ఇది రీకన్సిడర్ చేయమని మాత్రం వ్రాసారు. తరువాత ప్రభుత్వ సూచన అమలు చేసినారు మిగతా అన్ని చోట్ల అమలు చేయడం జరిగింది. ఇకపోతే మంత్రిగారికి అపాయింట్‌మెంట్ అథారిటీ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — నల్గొండ కలెక్టరుగారు కూడా వ్రాసారు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ.— మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ మూడు జిల్లాలదే. విద్యాసాగరరావు చెప్పినట్లు అపాయింటింగ్ అథారిటీ ఈజు ఓన్లీ కలెక్టర్ అపాయింటింగ్ అథారిటీ ఈజు నాట్ మినిస్టర్ ఎక్కడయినా పొరపాటు జరిగిన సందర్భంలో అప్పీల్ చేసుకొంటే దానిని వినడం తప్పించి అపాయింటింగ్ అథారిటీ ఈజు ఓన్లీ కలెక్టర్.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు — మేము అలా చెప్పలేదు. కలెక్టర్ సస్పెండ్ చేస్తే వీరు స్టే ఇస్తున్నారు. It amounts to restoring it to the same dealer. అంటే మంత్రిగారే అపాయింటింగ్ అథారిటీ అని మంత్రిగారు చెబుతారేమిటండి

శ్రీ ఎం గోపాలకృష్ణ — కొన్ని సందర్భాలలో న్యాయం జరపడానికి ఇది యాక్సెప్ట్ చేసి అప్పీల్ చేసి ప్రభుత్వం దగ్గరకు వచ్చిన సందర్భంలో ఇచ్చిన స్టేలు తప్పించి వేరే కాదు.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు — జిల్లాలలో ఒక సెషన్ జడ్జిగారిని చైర్మన్‌గా డిస్పైడ్ చేయడం గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

Mr Speaker — If you go on probing and probing nothing will come out.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— రాష్ట్రంలో ఇది చాలా బర్నింగ్ ఇష్యూ. చాలా పేపర్లలో వచ్చింది. వారు సరైన జవాబు ఇవ్వాలి.

**Mr. Speaker·—I am trying my best to get the correct information. What else can I do?**

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు·— ఒకటేమో మంత్రిగారికి అధికారం ఇచ్చినారనేది. రెండవది ప్రతి జిల్లాలో ఇద్దరు నాన్ అఫిషియల్ మెంబర్స్, ఒక సెషన్ జడ్జి చైర్మన్‌గా వుండి ఆ సివిల్ సప్లయిస్ కేసులను వారు డిస్పోజు చేస్తున్నారు. ఇది జుడీషియరీలో ఇంటర్‌ఫియర్ అవుతున్నాయి. స్పెషల్ కోర్ట్సను ఇది వరకే గవర్నమెంట్ కాన్‌స్టిట్యూట్ చేసింది ఈ సివిల్‌సప్లయి కేసులకు స్పెషల్ కోర్ట్సులో డిఫరెంట్ ఫనిష్‌మెంట్ వుండాలి. చాలా స్ట్రిక్ట్‌గా డీల్ చేయడానికి సివిల్ సప్లయిస్ జడ్జెస్‌ను అపాయింట్ చేసినారు. మరల ముగ్గురితో కమిటీ ఏమిటి ? ఇది అధికార దుర్వినియోగం కాకపోతే ఏమిటి ? కాబట్టి ఈ రెండు అంశాలను వారు ఉపసంహరించు కోడానికి సిద్దంగా వున్నారా ?

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— వారు తప్పుగా అర్ధం చేసుకొన్నట్లు నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఈ డిస్ట్రిక్ట్ పానల్స్ అన్నదానికి సివిల్ సప్లయిస్ కేసులకు సంబంధం లేదు.

**Sri Ch. Vidyasagara Rao·—It is wrong.**

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— వారు అడిగినట్లు 6—ఎ కేసులు ఇందులో పరిశీలించబడవు. సివిల్ సప్లయిస్‌లో పెట్టుకొన్న కేసులు వీరి పరిధిలోకిరావు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.— దీనికి సపరేట్ కోర్టులు వున్నవని దానికి అటాచ్ చేయమని చెప్పాను.

**Mr. Speaker:—Just wait I will make him answer.**

**Sri Ch. Vidyasagara Rao:—Let him understand my question. My question is very clear.**

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— నా ప్రశ్న చాలా క్లియర్‌గా వున్నది, మంత్రిగారికి ఇచ్చిన అప్పిలేట్ జుడీషియరీని తీసివేయుమని అంటున్నాను. రెండవది, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్టు క్రింద డీల్ చేయడానికి సెపరేట్ కోర్టు, జడ్జి వున్నారు. మిగతా ఈ పౌరసరఫరా గురించి అందిన కంప్లెయింట్ గురించి చర్చించడానికి శిక్షలు విధించడానికి సెషన్ జడ్జి చైర్మనుగా ఇద్దరు నాన్ అఫీషియల్ మెంబర్స్‌తో ఒక కమిటీని కాన్స్టిట్యూటు చేసినారు. పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ వస్తుంది. అధికార దుర్వినియోగం అయ్యే అవకాశం వుంటుంది. కాబట్టి దీని గురించి చర్య తీసుకొంటున్నారా?

శ్రీ ఎం. గోపాలకృష్ణ — పార్లమెంటు ఎనాక్టు చేసిన కంజ్యూమర్ యాక్టు క్రింద డిస్ట్రిక్టు పానల్స్ ఏర్పాటు చేయమని వారిచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం డిస్ట్రిక్టు జడ్జిఅక్కడ చైర్మన్‌గా వుంటారు. సోషల్ వర్కర్స్‌గా నిర్ణయించిన వ్యక్తుల పేర్లను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. వారి అనుమతితో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది తప్పించి ఇది రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం కాదు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలను దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం కోరిన సందర్భంలో ఈ కంట్రీలో ఫస్టు అడాప్టు చేసిన స్టేట్‌గా మన రాష్ట్రం వుందని మనవి చేస్తున్నాను. ఇందులో సివిల్ సప్లయిస్ కేసులు వస్తాయనుకోవడం పొరపాటు. వినియోగదారుల ఇక్కట్ల విషయంలో అది ప్రయివేటు కంపెనీ మీద కానీ, ప్రభుత్వ యంత్రాంగం మీద కానీ వారు వేసే పిటీషన్స్‌ను జిల్లా జడ్జిగారు తీసుకొని వారికి అసిస్టు చేయడానికి మాత్రం వీరిద్దరు వుంటారు. తప్పించి వేరే లేదు. దీనిని వారు ఇతరత్రా ఆలోచించడంలో నాకు అర్థం కావడం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— ఇప్పుడు ఈ డీలర్స్ అపాయింట్‌మెంట్‌ను గురించి గతంలో ఆర్. డి. ఓ. అపాయింట్ చేస్తే అప్పిలేట్ అథారిటీగా కలెక్టరు వుండే వారు. దానిని తొలగించి కలెక్టరును అపాయింటింగ్ అధారిటిగా చేసి, అప్పిలేట్ అథారిటీ కన్‌సర్న్‌డ్ డిస్ట్రిక్టు మినిష్టర్‌ను చేసినారు. దీని వలన చాలా అవకతవలు జరుగుతున్నాయి. ఇందులో పాలిటిక్స్ పూర్తిగా ఇన్‌వాల్వ్ అయి తమ పార్టీ వాళ్ళను డీలర్లుగా తీసుకొనే అవకాశం ఏర్పడింది. మంత్రిగారేమో న్యాయం చేకూర్చడానికని చెబుతున్నారు. అందులో వాస్తవం లేదు. ఎందుకంటే ఈ విషయం ఎప్పటికయినా నాన్ అఫీషియల్ చేతులలో వుంటే న్యాయం జరుగదనే అనుమానం వుండడానికి ఆస్కారం లేదు. ఏ పని మనం చేయాలి, ఏ పని అధికారులు చేయాలనే దానికి విచక్షణ వుండాలి. అది లేకపోతే మాత్రం చాలా కష్టం అవుతుంది. మనం రాజకీయాల ప్రమేయం లేకుండా ఏ పనులు జరగాలనే ఆలోచన గనుక లేకపోయినట్లయితే అది చాలా పొరపాటుకు దారి తీసే అవకాశం వుంటుంది. అపాయింటుమెంట్సులో కూడా చాలా ఆలస్యం జరుగుతూ వున్నది. ఆర్. డి. ఓ. వుంటే అక్కడికక్కడే ఎప్పుడు ఖాళీ ఏర్పడిందంటే అప్పుడు త్వరితగతిన దానిని భర్తీ చేయడం జరిగేది. అలాగాకుండా వారు నోటిఫై చేస్తే కలెక్టర్ దగ్గరకు ఫైల్ పోతే అపాయింటుమెంటు కావడంలో కూడా రెండు నెలలు పడుతువున్నది.

మిస్టర్ స్పీకర్ :— ఆర్. డి. ఓ. ల ద్వారా అయితే ఇది చాలా చక్కగా నడిచేదా?

శ్రీ సి. నర్సిరెడ్డి :— మొదట చాలా చక్కగా బాగా నడిచింది. ఇప్పుడు కేవలం మనకు కావలసిన మనిషిని అపాయింట్ చేసుకోవాలనే వుద్దేశ్యంతో ఇది చేయడం జరిగింది. కానీ దానిలో న్యాయం చేకూర్చాలని మాత్రం చేయలేదని నేను ఖచ్చితంగా మనవి చేస్తున్నాను. అదీగాకుండా ఎక్కడయినా కానీ, ఏ స్థాయిలో అయినా కానీ నాన్ అఫీషియల్స్ ప్రమేయం లేకుండా, మినిష్టర్ ప్రమేయం లేకుండా జిల్లాపరిషత్తుల ప్రమేయం లేకుండా ఇది అధికారుల చేతులలో పెడితేనే సక్రమంగా న్యాయం సరైన వేళల్లో జరగడానికి అవకాశం వుంటుంది. ఏది ఏమయినప్పటికి ఇప్పుడు దానిని పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?న్యాయం ఆలోచించండి,ఎందుకు కొందరపడు తున్నారు? న్యాయం చేస్తే మంచి కీర్తి, పేరు వస్తుంది. తప్పు పని చేయకండి. ఉ. 9-00

మిస్టర్ స్పీకర్ .— మీరు చాలా పాత ఆలోచనలో ఉన్నారు. దుర్వినియోగం కేసులు అఫీషియల్స్ చేసినవి కూడా 99 శాతం వరకూ కూడా ఉన్నాయి.

శ్రీ సి. నర్సిరెడ్డి — అధికారులు తప్పు చేస్తే డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవచ్చు. శిక్షించవచ్చు. మంత్రిని శిక్షించే అవకాశం లేదు కదా?

మిస్టర్ స్పీకర్ :— మీరు సోషల్ వర్కర్స్‌ని, ఎలెక్టెడ్ మెంబర్స్‌ని సస్పెక్ట్ చేస్తున్నారా?

శ్రీ సి. నర్సిరెడ్డి :— లేదు.....

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— 35 వేల షాపులలో 1983వ సంవత్సరానికంటే ముందు కాంగ్రెస్ పార్టీ పాలనలో 32 వేల షాప్స్‌కు పొలిటికల్ అప్పాయింట్‌మెంటు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వ స్థాయిలో 3 వేలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్స్, ఆర్. డి. ఓ. స్థాయిలో చాలా పటిష్టంగానే, న్యాయంగానే ఇవ్వడం జరిగింది. కాకపోతే ఎప్పుడయినా ఏ పరిస్థితులలో అయినా తప్పు చేసిన వ్యక్తిని శిక్షించడానికి మాత్రమే ఈ చట్టం తప్పించి, ఉన్నవారందరినీ తీసివేసి మా వ్యక్తులనే తీసుకోవాలని కాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— కలెక్టర్ చేసిన దానికి అప్పిలేటు అథారిటీని పెట్టారు. ఇంత చిన్న పని మంత్రి చేయడం ఏమిటి? సరైన పద్ధతి కాదు. మీరు ఆలోచించండి. కనుక అప్పిలేటు అధికారిగా మంత్రికి బదులు కమీషనరు, సివిల్ సప్లయిస్‌ని పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? ఎందుకు చేయరాదు? న్యాయం జరగాలి అంటే చేయాలి. ఆలోచిస్తారా?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— ఈ చౌకధరల దుకాణాలను పేద వర్గాలయిన వారికి ఉపాధి కార్యక్రమంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన పరిస్థితులలో, అప్పిలేటు అధికారిగా కమీషనరు అంటే హైదరాబాదుకు రావడం కష్టం కనుక, అది సాధ్యం కాదు. కనుక జిల్లా స్థాయిలోనే ఉండాలని ఈ నిర్ణయం చేయడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I) — పేదల కోసం వారి ఉపాధి కల్పన క్రింద అన్నారు. అందరికి ఉపాధి లేని వారికే ఇచ్చారా? చెప్పాలండి ఆ లెక్కలు ఏమయినా ఉంటే సభలో ఉంచమనండి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— ఈ ప్రభుత్వం ఇచ్చిన అన్ని షాపులు కూడా ఉపాధి లేని వారికి మాత్రమే ఇవ్వడం జరిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) - అధికారులు అధికార దుర్వినియోగం చేశారు కనుక ఈ మార్పు చేసినట్లు చెబుతున్నారు. దీని వల్ల కలెక్టర్స్ కేసులు మంత్రిగారి వద్దకు పంపితే, వారు వాటిని కౌన్సిల్ చేసి రెస్టోర్ చేయడం ద్వారా రాజకీయంగా అధికార దుర్వినియోగం చేసినట్లు కాదా? స్పష్టంగా కనిపిస్తున్నది. సదరు కలెక్టర్ల నిర్ణయంపై అప్పీలు చేసుకునే అధికారం కలెక్టర్ల నుండి తొలగించి జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి అధ్యక్షునికి ఇచ్చామన్నారు. జిల్లా అధ్యక్షునికి రాష్ట్రంలో గల చౌకధరల దుకాణాల డీలర్ల కేసులు ఎన్ని వచ్చాయి? వాటికి స్టే ఇచ్చారా? వారి పేర్లు సభలో పెడతారా? పెట్టవలసిన అవసరం ఉంది. సమీక్షా మండలుల అధ్యక్షులకు మాత్రమే అధికారాలు ఉన్నాయా? మండలిలో చర్చించే ఈ నిర్ణయం తీసుకున్నారా? చెప్పాలి. అన్ని పార్టీల వారు దానిలో కలసి ఉన్నటువంటిది అన్నారు. అంటే అన్ని పార్టీల వారితో చర్చించే నిర్ణయం తీసుకుంటారా? అధ్యక్షుడికి మాత్రమే అట్లా అధికారం ఇస్తే, రాజకీయంగా కేవలం వారి పార్టీ వ్యక్తులకే, పచ్చ చొక్కాలు తొడుక్కున్న వారికే ఉపయోగపడే విధంగా కనిపిస్తున్నది. కనుక ఆ పద్ధతిని మార్చే అవసరం ఉంది రాఘవరెడ్డిగారు చెప్పినట్లు జాయింట్ కలెక్టరు, సి. ఆర్. ఓ, ఆర్. డి. ఓ. ముగ్గురిని కలిపి ఒక కమిటీ వేసి, అధ్యక్షుడికి పవర్ లేకుండా ఈ కేసులు పరిశీలించే అధికారాన్ని, అవకాశాన్ని కల్పిస్తారా?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— అన్ని జిల్లాలలో డీలర్స్ ఉన్నందున పూర్తి సమాచారం నా వద్ద లేదు. అవసరమైతే సభకు అందిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :— మిగతా నా ప్రశ్నలకు సమాధానం రాలేదు. నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ .— జిల్లా స్థాయిలో అభివృద్ధి సమీక్షా మండలి ఉంది కనుక మండల సమావేశంలో చర్చించవచ్చును.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, సమాధానం మీకు సంతృప్తి అయితే చెప్పండి. కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్ :— ప్రతి సప్లిమెంటరీకి సమాధానానికి నేను కన్విన్స్ కావాలి అంటేఎట్లా? నాతో సహకరించాలి మీరు కూడా. నా పట్ల సానుభూతి చూపాలి.

శ్రీ ఎ. నరేంద్ర — ప్రజల పట్ల మీరు సానుభూతి చూపాలి.

మిస్టర్ స్పీకర్ .— ఒక ప్రశ్నకు 37 నిముషాలయింది.

శ్రీ ఎ. నరేంద్ర :— ఒక గంట చర్చకు అనుమతించండి. అన్ని పార్టీలకు, ప్రజలకు సంబంధించిన విషయం.

శ్రీ సి. వెంకటపతి (సత్తెనపల్లి) — ఒప్పుకున్న చర్చలే జరగడానికి ఉన్న సమయం చాలదు. చర్చ జరిగితే మంచిదే.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ — సమస్య హైలైట్ అయింది కదా?

శ్రీ ఎ. నరేంద్ర :— హైలైట్ కావడమే కాదు. పరిష్కారం కూడా కావాలిగా?

మిస్టర్ స్పీకర్ — క్వశ్చన్ అవర్‌లోనే పరిష్కారం కావాలి అంటే ఎలాగా?

శ్రీ ఎం. బాగారెడ్డి .— ఇది చాలా ముఖ్యమైనది. జాయింట్ కలెక్టర్లను తీసేసి, కలెక్టరును పెట్టి, కలెక్టరుకు బదులు మినిష్టర్‌ను పెట్టడం అంటే పొలిటికలైజేషన్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ తరువాత నాన్ అఫిషియల్స్‌ని, సోషల్ వర్కర్స్‌ని పెట్టడంలో సోషల్ వర్కర్ అంటే క్రైటీరియా ఏమిటి? క్వాలిఫికేషన్స్ ఏమిటి? [illegible] తెలుగుదేశం పార్టీలో ఉన్న వ్యక్తులకే క్వాలిఫికేషన్ ఉంటుంది అనుకుంటె పొరపాటు కనుక ఇది పొలిటికలైజేషన్ ఆఫ్ ది జ్యుడిషియరీ అవుతుంది. ఈ విషయంలో రాఘవరెడ్డిగారు సూచించినట్లు చేస్తే బాగుంటుంది. లేకపోతే వివరణాత్మకమైన చర్చయి ఒక గంట చర్చకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎస్ రాఘవరెడ్డి :— ముఖ్యమంత్రిగారి సబ్జెక్ట్ కనుక వారు చెపితే కొంత మార్పు రావచ్చు ఒక గంట చర్చకు అనుమతించండి

మిస్టర్ స్పీకర్ — అప్పుడప్పుడు చిన్నచిన్న విషయాలలోకి కూడా పోతున్నాం మౌలికంగా, రాజకీయంగా అధికారాలు లభించినప్పుడు వాటిని వదులుకొని, వేరే మార్గాలలో అవసరమైనప్పుడు పోతూనే ఉన్నాయి. ఏ గవర్నమెంట్ అయినా కానీ పొలిటికల్ లైన్స్ మీదే నడుస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర .— అధికార దుర్వినియోగం ఉంది కదా? ప్రాక్టికల్‌గా ఇబ్బంది ఉంది.

మిస్టర్ స్పీకర్ పొలిటికల్ అని ప్రతి సారి అనడం ఏమిటి? పొలిటికల్ గవర్నమెంట్ ఇది. ఎడ్మినిస్ట్రేషన్ గవర్నమెంటా? పొలిటికల్ డెసిషన్ తీసుకుంటారు కదా?

శ్రీ యం. బాగారెడ్డి — ఎవరైనా తప్పు చేస్తే పనిష్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉండాలి. ఉ. 9-10

(అంతరాయము)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— మీరు డిస్కషన్ పెడతామంటే ఇప్పుడు మేము ఏమీ అడగము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇది నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య. ఒకరోజు కూర్చుంటే ప్రపంచం ఏమీ మునిగిపోదు.

మిస్టర్ స్పీకర్ .— ఆల్ రైట్, నేను డెసిషన్ తీసుకొంటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు — సమయం ఎక్కువగా లేదు. అందువల్ల ఒన్ అవర్ డిస్కషన్ కన్నా ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేసి ముఖ్యమంత్రిగారు వున్నప్పుడు వారే సమాధానం చెప్పిస్తే సమస్య పరిష్కారమవుతుంది. కాబట్టి దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ .— మీరు నోటీసు ఇవ్వండి, హాఫెన్ అవర్ డిస్కషన్ పెడదాం.

పామోలిని నూనె రవాణాకై కంట్రాక్టర్ల నియామకము

183—

*8516—సర్వశ్రీ ఎం. వి. మైసూరారెడ్డి, (కమలాపురం) జె. సి. దివాకరరెడ్డి, (తాడిపత్రి) ఎం. రామిరెడ్డి (తిరుపతి), డి. కె. సమరసింహారెడ్డి :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1987 జనవరి నుండి అక్టోబరు వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన పామోలిన్ నూనె కోటా ఎంత:

(ఆ) వివిధ జిల్లాలకు పామోలిన్ నూనెను రవాణా చేయుటకు జిల్లాలవారిగా రవాణా కంట్రాక్టర్లను నియమించిన విషయం వాస్తవమేనా:

(ఇ) జిల్లావారి కంట్రాక్టర్లు ఈ పనిని అనధికారికంగా పెద్ద కంట్రాక్టర్లకు అప్పగించిన విషయం కూడా వాస్తవమేనా

(ఈ) అయినచో, అట్టి కంట్రాక్టర్లపై ప్రభుత్వం ఏదైనా చర్య తీసి కొన్నదా?

శ్రీ యం. గోపాలకృష్ణ —

(అ) కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 1987 జనవరి నుండి అక్టోబరు వరకు 97,800 మెట్రిక్ టన్నుల పామోలిన్ నూనెను కేటాయించింది.

(ఆ) అవునండీ.

(ఇ) అట్టి సంఘటనలేవీ ప్రభుత్వ దృష్టికి రాలేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, 97800 మెట్రిక్ టన్నుల పామొలిన్ నూనె డెలివరీ పాయింట్స్ ఎక్కడెక్కడ వున్నాయి? స్టేట్‌గవర్నమెంటుకు చెందిన కార్పొరేషన్ ఆ నూనెను తీసుకొని జిల్లాలవారిగా పంపిణీ చేయడానికి కాంట్రాక్టర్లకు ఇచ్చిన మాట వాస్తవమేనని మంత్రిగారు జవాబుచెప్పారు. ఆ కాంట్రాక్టర్లు ఎవరు? ఏ రేటు మీద వారికి ఇచ్చారు మొదలైన వివరాలు సభముందు ఉంచాలని కోరుతున్నాను. కాని ప్రశ్నలోని (సి) భాగానికి సమాధానమిస్తూ అట్టి సంఘటనలేవీ ప్రభుత్వదృష్టికి రాలేదన్నారు. కాని మంత్రిగారి దృష్టికి వచ్చే వుంటుంది. ఎందుకంటే ఇది రాష్ట్ర వ్యాపితంగా ప్రతిఒక్కరికి తెలిసిందే. ట్రాన్స్‌పోర్టు మొత్తాన్ని మూడు కంపెనీలే మొనోపలీ చేస్తున్నాయనీ, అందులో పెద్ద మొత్తాలు చేతులు మారుతున్నాయనీ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలోని వారికి తెలుసు, ప్రజలందరికి తెలుసు. ఎందుకు వారి పేర్లు చెప్పడానికి మంత్రిగారు సందేహిస్తున్నారు? మీకు సంబంధం ఉందో లేదో తరువాత విషయం. కాని వారి పేర్లు చెప్పండి.

శ్రీ యం. గోపాలకృష్ణ :— స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌వారు వైజాగ్ పోర్టు నుంచి రాష్ట్ర వ్యాపితంగా 23 జిల్లాలలో సుమారు 650 స్టాక్ పాయింట్స్ ఉన్నాయి. ఆ పర్టిక్యులర్స్ కావాలంటే సబ్మిట్ చేస్తాను. ఇక న్యూస్ పేపర్స్‌లో వైడ్ పబ్లిసిటీ ఇచ్చి సీల్డ్ టెండర్స్ కాల్‌ఫర్‌చేసి టెండరుదార్ల సమక్షంలో వాటిని ఓపెన్ చేసి టెండర్స్ కన్‌ఫర్మ్‌చేయడం జరుగుతుంది. 23 జిల్లాలలో వారి పేర్లు చదవమంటే చదువుతాను. అందులో ఒక కంపెనీ మాత్రం రెండు జిల్లాలు తీసుకోవడం జరిగింది. మిగతా వారు వేరు వేరు కంపెనీలవారు, వారు టెండర్స్‌లో గెలిచి సాధించారని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— 23 జిల్లాలలో బేనామీ పేర్లతో టెండర్స్ తీసుకొన్నారని ఎసోసియేషన్‌వారు కంప్లైయింట్ ఇచ్చిన మాట వాస్తవం కాదా? మంత్రిగారు రెండు జిల్లాలలో ఒకే కంపెనీకి ఇచ్చామన్నారు. ఎట్లా ఇచ్చారు? దానిలోనే నిగూడార్థం వున్నట్లు అర్థమవుతోంది. అందువల్ల ఈ విషయమై విజిలెన్స్ వారిచే విచారణ చేయించడానికి ఒప్పుకొంటారా? ఇక రెండు జిల్లాలను తీసుకొన్న కంపెనీ పేరు ఏమిటి?

Mr. Speaker :—In the sequence, if he is the lowest, is he going to be considered or not?

You say Officers are in collusion There is no finality.

As per your statement there are benami transactions.

Sri D K Samarasimha Reddy —Let him agree for a C.B.I. Enquiry, then the matter ends here

Mr. Speaker:—I must satisfy myself, before asking anything.

శ్రీ యం. గోపాలకృష్ణ :— వారికి వున్న డౌట్ ఏమిటో నాకు అర్థంకావడం లేదు. విశాఖపట్నంలోని ఎ. వి. డి. సురేశన్ అనే కంపెనీకి అనంతపురం,

మహబూబ్‌నగర్, అదిలాబాదు—ఈ మూడు జిల్లాలలో వారు టెండర్స్ సాధించడం జరిగింది. పేపర్లలో ప్రకటించి టెండర్స్ పిలిచి టెండరుదార్లతో నెగోషియేట్‌చేసి వారికి ఇవ్వడం జరుగుతోంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. వారికి వున్న అనుమానం ఏమిటో చెప్పాలి.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి — మొన్న ఎలీగా 3 కంపెనీలకు ఇచ్చారా అంటే మంత్రిగారు లేదన్నారు. ఇప్పుడేమో రెండు జిల్లాలలో డిస్ట్రిబ్యూషన్‌కు ఒక కంపెనీకి ఇచ్చామన్నారు, మళ్లీ అడిగితే మూడు జిల్లాలు అన్నారు, విచారణ జరిపిస్తే 8 జిల్లాలు ఇచ్చారనేది బయటపడుతుంది

శ్రీ యం. గోపాలకృష్ణ :— వారి లిస్టు ఇప్పుడు ఇవ్వమంటారా, తరువాత ఇవ్వమంటారా?

మిస్టర్ స్పీకర్ :— తరువాత ఇవ్వండి.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) —మీరు మా రిస్క్యూకు రావాలి. మినిస్టరుగారి తరఫున తామను సమాధానం చెప్పడం మాకు బాధగా వుంది.

Mr Speaker —I never undertake on anybody's **behalf,** '**nor do I** take any advantage What I want is the supplementary **should be clear** and specific, and right answer comes from the Minister. **I am not in** the habit of answering on behalf of Ministers

ఉ. 9–20 శ్రీ డి. శ్రీపాదరావు — గతంలో శాసనసభలో పామొలిన్ ఆయిల్ విషయంలో ప్రశ్న వచ్చినప్పుడు కరీంనగర్ జిల్లాలో కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది, కుంభకోణం జరిగింది, 3, 4 జిల్లాలలో ఒక్కరికే ఇచ్చారని వారు ఒప్పుకొన్నారు. కరీంనగర్ జిల్లా విషయంలో విచారణ జరిపిస్తామనీ, విచారణ సమయంలో మమ్మల్ని పిలుస్తామన్నారు. కాని ఇప్పటికి మమ్మల్ని పిలువలేదు కరీంనగర్ జిల్లా విషయం విచారణ జరిపి, విచారణ సమయంలో మమ్మల్ని పిలుస్తామన్నారు, ఆ విషయం ఒప్పుకొమ్మనండి.

శ్రీ యం. గోపాలకృష్ణ :— ఈ ప్రశ్న ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టుకు సంబంధించింది. ఆ విషయమై వేరే ప్రశ్న అడిగితే సమాచారం తెప్పించుకొని వివరాలు తెలియజేస్తాను. ఈ ప్రశ్న ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టును ఎంతమందికి ఇచ్చారన్నది.

(అంతరాయము)

శ్రీ డి. చినమల్లయ్య — కరీంనగర్ జిల్లాలో పెద్ద కాంట్రాక్టర్లు, చిన్న కాంట్రాక్టర్లద్వారా ఆయిల్ తీసుకొని అమ్ముకొన్న కుంభకోణం బయటకు వచ్చింది. కోట్లాది రూపాయల కుంభకోణం అది. ఈ విషయమై ప్రభుత్వం విచారణ జరిపిస్తామని ఒప్పుకోవడం జరిగింది కాని ఇప్పటివరకూ ఈ విషయమై తీసుకొన్న చర్యలేమిటి?

శ్రీ యం. గోపాలకృష్ణ :— చిన్నకాంట్రాక్టర్లు, పెద్ద కాంట్రాక్టర్లు అన్న ప్రశ్న ఇక్కడ ఉత్పన్నం కాదు. ఎందుకంటే 2 లక్షల రూపాయల డిపాజిట్ కడితే తప్ప కాంట్రాక్టు తీసుకొనే వీలులేదు కనుక చిన్న పెద్ద అన్న సమస్య లేదు,

శ్రీ డి. చినమల్లయ్య :— కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని సభ దృష్టికి వచ్చింది, ఎంక్వయిరీ చేస్తామన్నారు

శ్రీ డి. శ్రీపాదరావు :— ప్రశ్నలోని (సి) భాగానికి ఇచ్చిన సమాధానం చూడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— కోటీశ్వరులు చిన్న చిన్న కాంట్రాక్టర్ల పేరిట కాంట్రాక్టు తీసుకొని ఆయిల్ డిస్ట్రిబ్యూషన్‌ను మొనాపలీచేస్తున్నారు ఒక కాంట్రాక్టరు 8 జిల్లాలలో కాంట్రాక్టు తీసుకొని ఆయిల్‌ను బ్లాకులో అమ్మి దుర్వి నియోగం చేయడం జరిగింది. ఈ సభలోనే గత సమావేశంలో మంత్రిగారు స్పష్టంగా సమాదానమిచ్చారు. రాష్ట్రంలో దాదాపు 100 కోట్ల రూపాయల కుంబకోణం జరిగింది. దీని లెక్కలు తీయడంలో కలెక్టర్లు విఫలమయ్యారు, ఇంకా లెక్కలు తీస్తూనేవున్నారు. ఇప్పటివరకూ ఏ ఒక్కరిమీదా చర్యతీసుకోలేదు వారిపైన ఏమి చర్యతీసుకొన్నారో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ సభకుతెలియజెయలేదు, ఇప్పటికైనా ఆ విషయం తెలియజేస్తారా?

శ్రీ యం. గోపాలకృష్ణ :— 1985 నుంచి విజిలెన్సు డిపార్ట్‌మెంటు వారు చాలా నిష్పక్షపాతంగా అవకతవకలు జరుగుతున్నచోట్ల పకడ్బందీగా పట్టుకోవడం జరిగింది.

శ్రీ డి. శ్రీపాదరావు — విజిలెన్సు డిపార్ట్‌మెంట్ పనిచేయడంలేదని మేము అనడం లేదు మీరు కరీంనగర్ జిల్లా విషయమై ఎంక్వయిరీ చేయిస్తామన్నారు.

శ్రీ యం. గోపాలకృష్ణ — కరీంనగర్ జిల్లాలో జరిగిన మాట వాస్తవమే దానిపై చర్యతీసుకోవడం జరిగింది. గతంలో ఇది సభలో డిస్కస్‌చేయడం జరిగింది. ఆ వివరాలు కావాలంటే ఇస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— రాష్ట్ర ఆహార సలహా సంఘం సమావేశంలో పామొలిన్ ఆయిల్ ట్రాన్స్‌పోర్టేషన్‌ను ప్రభుత్వమే చేస్తుందని ఒప్పుకున్నారా లేదా? అలాంటప్పుడు 8 జిల్లాలలో ట్రాన్స్‌పోర్టేషన్ బాధ్యతను ఒక కాంట్రాక్టరుకే అప్పజెప్పడం ఏమిటి?

శ్రీ యం. గోపాలకృష్ణ :— మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. నిర్దిష్టమైన అంటే ఎస్యూర్డ్ ఎలాట్‌మెంట్ మాకు ఇచ్చినట్లయితే దానికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అంటే ప్యాకింగ్ యూనిట్స్ మొదలైనవాటిని పెట్టుకొంటామని చెప్పాము. కాని వారు నిర్దిష్టమైన హామీ ఇవ్వడం జరగలేదు. గౌరవసభ్యులు ఫూల్ ప్రూఫ్ పద్ధతి ఏమైనా చెపితే అమలుచేయడానికి మాకు అభ్యంతరలేదు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— వందకోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని చర్చకూడా జరిగింది. ఇలాంటివి జరగకుండా వుండడానికిగాను ప్రభుత్వమే ఈ పనిని నిర్వహించాలని రాఘవరెడ్డిగారు ఆహార సలహా మండలి సమావేశంలో సలహా ఇచ్చారు. పెద్ద కాంట్రాక్టర్లు చిన్న చిన్న కాంట్రాక్టర్ల పేరిట కాంట్రాక్టు తీసుకొని పామొలిన్ నూనెను విశాఖపట్టణంనుంచి వంద కిలో మీటర్లవరకు తెచ్చాక అక్కడినుంచి ఏ కరీంనగర్‌కో, వరంగల్‌కో డైవర్టు చేయడం జరుగుతోంది. అక్కడ అనేక పాయింట్స్ వున్నాయి. అందువల్ల వాళ్లను డిస్కరేజుచేయుడానికి, అవినీతిని అరికట్ట డానికి ట్రాన్స్‌పోర్టేషన్‌ను ప్రభుత్వపరంగా చేయాలన్నారు, దానికి మీ జవాబు ఏమిటి? కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటనలో మీరు తిసుకొన్న చర్య ఏమిటి? ఒక్క డీలరును కూడా సస్పెండు చేయలేదు. ఇటీజ యాన్ ఇన్సల్ట్ టు ది స్టేట్.

మిస్టర్ స్పీకర్ :— ఇది గవర్నమెంట్ కాంట్రాక్టరు వున్నా కావచ్చు, ప్రైవేటు కాంట్రాక్టరు వున్నా కావచ్చు. అందువల్ల పామోలిన్ ఆయిల్ డిస్టినేషన్‌కు చేరాలంటే పటిష్టమైన ఫూల్‌ప్రూఫ్ అరేంజమెంట్ వుండాలి అది ఎలా వుండాలన్నది ప్రశ్న.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— మాకు కావలసింది అదే; అది చెప్పడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నిరుద్యోగులు బ్యాంకుద్వారా రుణాలు తీసుకొని లారీలు కొనుక్కొనే అవకాశం కల్పించి వారికి ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టు ఇస్తే బాగుంటుందని మేము చెప్పాం, వారు ఒప్పుకొన్నారు.

శ్రీ డి. శ్రీపాదరావు :— కరీంనగర్ జిల్లాలో కుంభకోణం జరిగింది, ఎంక్వయిరీ చేయించండి అని చెపితే అక్కడ వున్న జాయింట్ కలెక్టరు జనార్ధన్‌రావుచే ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పి వారిని సెక్రెటేరియట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. కుంభకోణం జరిగిందని ఒప్పుకొని ఆయనచే విచారణ జరిపిస్తామని ఆయనను ట్రాన్స్‌ఫర్ చేశారు

**Mr. Speaker:—I will get the answer. I think in the last Session, it was promised that enquiry will take place. What is the result? The Minister may intimate, if not now later.** దాని రిజల్ట్ ఏమైంది? ఇక మీరు ఎవరెవరికి ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్ట్ ఇచ్చారో వారి లిస్టు ఇక్కడ పెట్టండి. అవకతవకలు జరిగినదానిగురించి ఏమిచేశారు? **Ultimately, what you want is fool-proof arrangement. That the Government is also interested in** అల్టిమేట్‌గా కావలసింది ఫూల్‌ప్రూఫ్ అరేంజిమెంట్. ఎవరినీ సస్పెండు చేయవలసిన అవసరంలేదు. ట్రాన్స్‌పోర్ట్ అయ్యే సరుకు డిస్టినేషన్ చేరడానికి ఏ విధమైన అరేంజి మెంట్స్ వుండాలన్నది ప్రశ్న.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఉన్నవాడికే పెట్టే బదులు, నిరుద్యోగులకు బ్యాంకులనుంచి ఋణాలు ఇప్పించి లారీలు కొనుగోలుచేయించి ఈ పనిని అప్పగించ వచ్చుకదా?

మిస్టర్ స్పీకర్ :— పనిలేని వాడికి పని ఇప్పించడం కాదు దీనిలో డబ్బు ఇన్‌వాల్వ్ అయివుంది, డిపాజిట్స్ కట్టాలి.

శ్రీ ఎన్. రాఘువరెడ్డి :— మీరు అట్లా చెప్పాక నేను ఏమి చెప్పలేను ఆఫీసర్స్‌తో మీటింగ్ పెట్టి తమరు కూడా ఉండండి, తమరి అభిప్రాయం కూడా తెలుస్తుంది.

**Mr. Speaker:**—All the Floor Leaders and Officers may have a meeting. Monday or Tuesday, you map hold a meeting when there is no Session. కరీంనగర్ జిల్లా విషయం కూడా చూడబడుతుంది. All the records may be brought before the Floor Leaders, when the meeting is held.

జిల్లాపరిషత్ సమావేశాలలో వి. ఐ. పి లకు సీటింగ్ ఏర్పాటు

184—

*9721 — శ్రీ ఎ మాధవరెడ్డి (భోన్గిర్) :—పంచాయతీ రాజ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) జిల్లా పరిషత్ సమావేశాలలో వి ఐ పి లకు సీటింగ్ ఏర్పాటును గూర్చి ప్రభుత్వం యిటీవల ఆదేశాలను జారీచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అట్టి ఆదేశములను ప్రభుత్వం జారి చేయుటకు గల కారణము లేవి?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు):—

(అ) అవునండీ

(ఆ) స్పీకరు, డిప్యూటి స్పీకరు, మంత్రులు, శాసనసభ చీఫ్‌విప్, మంత్రిహోదా కల్పించబడిన ఇతర ప్రముఖులు జిల్లా ప్రజాపరిషత్తులు మండల ప్రజాపరిషత్తుల సమావేశాలకు హాజరవడానికి వచ్చినప్పుడు వారికి సమావేశపు వేదికపై అధ్యక్షత వహించిన సభ్యునితోబాటుగా కూర్చునే అవకాశం కల్పించాలని 21–5–1988 తేదీగల ప్రభుత్వ మెమో నెం. 81592/మండల–2/87–1లో మునుపటి సూచనలను పునరుద్ఘాటించింది. ఈ సూచనలను పునరుద్ఘాటిస్తూ, జిల్లా కలెక్టరుకు కూడా ఇదివరలో ఉన్నట్లుగానే జిల్లాపరిషత్తు సమావేశాలలో స్థాయి సంఘాలలో వేదికపై స్థానం ఏర్పాటు వేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మండల ప్రజాపరిషత్తు సమావేశాలకు హాజరయినప్పుడు ప్రిసైడింగు సభ్యునితోపాటు వేదికపై కలెక్టరుకు కూడా స్థానాన్ని కల్పించాలని ఆదేశించింది. కొత్త చట్టం క్రింద ఏర్పాటయిన జిల్లా ప్రజాపరిషత్తులకు, మండల ప్రజాపరిషత్తులకు కొత్తగా ఎన్నుకోబడి; పదవులు నిర్వహిస్తున్నవారికి మార్గదర్శకంగా ఈ

ఆదేశాలను జారీ చేయడం జరిగింది. పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు అమలులో ఉన్నప్పుడు ఇదివరకటి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి:— అధ్యక్షా, జిల్లా పరిషత్తు సమావేశాలలో ఇలాంటి పద్ధతులు పాటించనే సివస్తే చాలా చిక్కులువస్తాయి. నన్ను అడిగితే సమావేశానికి అధ్యక్షత వహించేవారు తప్ప మిగతావారు ఎలాంటి హోదా గలవారైనప్పటికి వారి హోదాకు తగిన వేరే ఏర్పాటుచేయాలి తప్ప వారుకూడా అధ్యక్షత వహించడానికి వీలులేదు. ఈవేళ మీ పార్టీ అధికారంలో వుండవచ్చు, రేపు మరొక పార్టీ అధికారంలోకి రావచ్చు అందువల్ల ఇలాంటి విషయాలలో శాశ్వతమైన ఆలోచనవుండాలి. అధ్యక్షత వహించేవారితో పాటు వారి ప్రక్కన మరొకరు కూర్చోవడం తప్పు అని నా అభిప్రాయం. కావలంటే వారి హోదాను గుర్తించడానికి వీలుగా ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటుచేయమనండి. వి. ఐ. పి. లు సభ్యుల మందలో కలసిపోతారనుకుంటే ఇది ఒక పద్ధతి. అట్లాగే రేపు శాసనసభ్యులు కూడా మండల ప్రజాపరిషత్ సమావేశంలో అధ్యక్షులతోపాటు కూర్చోవచ్చు అనవచ్చు నా అభిప్రాయం ప్రకారం అలా వేయకూడదు. అధ్యక్షత వహించే వారితో సమానంగా మరొకరు కూర్చుంటే అది అధ్యక్షస్థానం అవదు. అందువల్ల అందరికి వర్తించేవిధంగా ఒక యూనివర్సల్ సూత్రాన్ని తయారుచేసి పంపుతారా?

శ్రీ కరణం రామచంద్రరావు:— గత పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ చట్టంలో కూడా ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దానిని ఇప్పుడు రీఇటరేట్‌చేశాం. మర్యాదపూర్వకంగా వుండేందుకు ఇలా చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఇది చేశాం.

(అంతరాయం)

శ్రీ పి. వెంకటపతి — మర్యాద కాదనుకొంటే ఆ సమావేశానికి ఆబ్సెంట్ కావడమే వారికి మర్యాద.

శ్రీ కరణం రామచంద్రరావు:— గౌరవ సభ్యుల సూచనను పరిశీలిస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— మంత్రిగారు ఆ జి వో. ఇచ్చామన్నారు.
9–30 ఆ జి. వో తో పాటు ఇంకొక జి. వో. కూడా ఇచ్చారు. ఆ జి. వో ఏమిటంటే జిల్లా పరిషత్తు సమావేశాలలో ఏ సభ్యుడైనా అధ్యక్షునికి వ్యతిరేకంగా మాట్లాడినట్లయితే పోలీసులతో గెంటి వేయాలనే జి. వో. ఇష్యూ చేశారు. శాసనసభలో అయితే మార్షల్స్‌తో బయటికి పంపిస్తారు. జిల్లా పరిషత్తు సమావేశాలలో, అభివృద్ధి సమీక్షా సమావేశాలలో ఏ సభ్యుడయినా అసభ్యకరంగా మాట్లాడితే పోలీసులతో బయటికి గెంటి వేయించాలనే జి. వో. ఇష్యూ చేశారు. ఇది శాసనసభ్యులకు చాలా అవమానకరంగా ఉంది. దయచేసి ఆ జి. ఓ. విత్‌డ్రా చేసుకుంటారా?

శ్రీ కరణం రామచంద్రరావు:— జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాలలో ఏ సభ్యుడైన, ప్రవర్తిస్తే అటువంటి అవకాశం వస్తుంది, లేకపోతే లేదు. ఈ జి. వో వల్ల........ ..

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు — మీరు ఇక్కడ స్పీకర్‌గా What is perliamentary and what is unperliamentary అనేది నిర్ణయిస్తారు. జిల్లా సమీక్షా మండలి సమావేశాలలో ఒకవేళ ఫలానా ఎమ్. ఎల్. ఏ మాట్లాడుతూ ఉంటే ఎస్. ఐని పిలిపించి బయటకు గెంటిస్తే ఎలా ఉంటుంది ? ఎస్. ఐలు జిల్లా పరిషత్తు సమావేశాలకు వస్తున్నారు. ఆ సమావేశాలలో పోలీసులు వచ్చి కూర్చుంటున్నారు. ఇది చాలా అవమానకరంగా ఉంది. ఏ పరిస్థితులలో ఎటువంటి సంఘటనలు జరిగాయని ఈ జి వో ఇవ్వడం జరిగిందో, ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో తెలియజేస్తారా ?

శ్రీ డి. చినమల్లయ్య:— ప్రజాప్రతినిధుల మీద నమ్మకం పోయిందా ?

శ్రీ కరణం రామచంద్రరావు:— గౌరవ సభ్యులు చెప్పిన జి. వో జిల్లా అభివృద్ధి మండలి సమీక్షా సమావేశాలకు సంబంధించినది—ఇది వర్తింప చేశాము. జిల్లా ప్రజా పరిషత్తులకు లేదు.

Sri Ch. Vidyasagar Rao —The privilage of legislalo is involved you are the custhdin of legislature you have to come to our rescue,

శ్రీ కరణం రామచంద్రరావు—. కొన్నిసంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి జిల్లాఅభివృద్ధి సమీక్షా మండలి అధ్యక్షులుసభ్యులు అసభ్యకరంగా ప్రవర్తిస్తే మమ్మల్ని ఏమి చేయమంటారు అని క్లారిఫికేషన్ అడిగితే దాని మీద ప్రభుత్వం పరిశీలించి అటు వంటి సందర్భాలలో కావలసిన మార్గాలను అన్వేషించడం కోసం ఈ ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— ఇప్పుడు జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలకు శాసన సభ్యులు, ఎమ్. పి లు మాత్రమే నాన్ అఫిషియల్స్‌గా ఉంటారు. గవర్నమెంటు ఆఫీసర్స్ ఉంటారు, కలక్టరు ఉంటారు. జిల్లాకు సంబంధించిన మంత్రి దానికి అధ్యక్షత వహిస్తారు. అటువంటి సమయంలో శాసనసభ్యులు ఆ తీరుగా ప్రవర్తిస్తారంటే అది అర్ధరహితంగా కనిపిస్తున్నది. కాబట్టి ఇటువంటి జి. వో తెచ్చి, శాసన సభ్యులకయినా కూడా ఇది గౌరవం కల్పించేటటువంటిది కాదు. మంత్రిగారు దానిని విత్‌డ్రా చేసు కుంటే బాగుంటుంది.

శ్రీ కరణం రామచంద్రరావు: — ఆ సూచన తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి — విత్‌డ్రా చేసుకుంటామని వారు ఎస్యూరెన్స్ ఇవ్వాలండి.

మిస్టర్ స్పీకర్. — తప్పకుండా పరిశీలిస్తాము అన్నారు

శ్రీ కరణం రామచంద్రరావు— ప్రభుత్వం తనంతట తాను ఇచ్చినది కాదు. కొన్ని జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి అధ్యక్షులు కోరిన మీదట నే ఈ ఆలోచన చేయడం జరిగింది. గౌరవ సభ్యులు బాగారెడ్డి అంటున్నారు కాబట్టి ఆ సూచనను కూడా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్) — ఏ జిల్లాకు సంబంధించి మంత్రులు వ్రాశారో చెప్పమనండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు – ఏ జిల్లా మంత్రులు వ్రాశారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:— అటువంటిది ఏదైనా ఏర్పడితే

శ్రీ కరణం రామచంద్రరావు:— అటువంటి సంఘటన జరిగితే ఏమి చేయమంటారో చెప్పండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— శాసనసభ్యుల గౌరవం కాపాడవలసిన బాధ్యత అధ్యక్షులైన తమరిపై ఉంది. కాబట్టి దీనిని విత్‌డ్రా చేసుకోమని మనవి చేస్తున్నాను

Sri D. K. Samarasimha Reddy:—It is an important matter, Sir. It is a matter of Privilege.

మిస్టర్ స్పీకర్:— దీనికి ఇమ్మీడియెట్ సొల్యూషన్ ఏమిటి ? You keep that order in abeyance. It is an important matter. Let the Government keep it in abeyance, and then review it.

శ్రీ కరణం రామచంద్రరావు:— మంచిది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— ఏ జిల్లా నుంచి వచ్చిందో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :— అవసరం లేదు.

శ్రీ కరణం రామచంద్రరావు :— ఆ వివరాలు ఉన్నాయి. పంపిస్తాను—తొందర ఎందుకు ?

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి) :— కౌన్సిలర్స్ దౌర్జన్యం చేయడం జరుగుతూఉంది. ఆవిడ లేడి చైర్మన్. మున్సిపాలిటీలలో కౌన్సిలర్స్‌దౌర్జన్యం చేయడం, ప్రశ్నకాలు, ఏది పడితే అది ఆవిడమీద విసరడం చేస్తున్నారు. అట్లాంటప్పుడు ఆవిడకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. ఇది మున్సిపాలిటీలకు కూడా వర్తింప చేస్తారా ? ఏ విధంగా చేస్తారు ? అవి అన్నీ సరిగా చేసి హక్కులు కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇప్పుడు ఈ జి. వో ఇష్యూ చేయడం కేవలం . .......

మిస్టర్ స్పీకర్:— జి. వో కాదు.

శ్రీ కరణం రామచంద్రరావు .— జి వో కాదు. మెమో ఇష్యూ చేశాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ మెమో విషయములో కూడా అవి అన్నీ స్టాట్యుటరీ బాడీస్. జి. వో కాని, మెమో కాని ఇష్యూ చేసే అధికారం గవర్నమెంటుకు లేనేలేదు. దీనిని విరమించుకోండి. జిల్లా అభివృద్ధి సమీక్ష మండలులు పర్టిక్యులర్ ఆక్టు క్రింద ఫంక్షన్ చేస్తున్నాయి. ఆయాక్టులో ప్రొవిజన్ పెట్టాలి కాని, ఈ విధమైన జి.వో. కాని మెమో కాని ఇష్యూ చేయకూడదు. అనేది ప్రభుత్వం గుర్తించాలి.

మిస్టర్ స్పీకర్ :— నేను ఒక సలహా ఇచ్చాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— మీరు ఇచ్చిన సలహాకు థాంక్స్. వారు చేసినది తప్పు

శ్రీ కరణం రామచంద్రరావు :— చట్టానికి అనుబంధముగా రూల్స్ చేసుకోవడం ప్రభుత్వానికి అధికారం లేదంటే. . . .

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇది రూల్ కాదు కదా—రూల్ చేసే అధికారం ఉంది.

మిస్టర్ స్పీకర్ :— రూల్‌కి అనుబంధముగా వారు డైరక్షన్ ఇచ్చారు. అంత తప్పితే ఏమి విషయం ?

శ్రీ సి. నర్సిరెడ్డి :— మీరంతా లాయర్స్. అంత లోతుకి పోతే ఎట్లాగ ? ఈ విధంగా మెమో అంటే దానికి అనుబంధముగా ఇంకో దానికి వెళ్లవచ్చు. ఆ విధంగా పోతే చాలా కష్టం.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, అభివృద్ధి మండలి నామినేటెడ్ చైర్మన్ తప్ప మెంబర్స్ కూడా ఉండడానికి లేకుండా చేశారు ఏ గోరం జరిగినా బయటకు వచ్చే వీలు లేదు. అధికార పార్టీ ఉంది. కనుక ఆ జి. వో. ను వెంటనే విత్‌డ్రా చేయాలి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్) :— జిల్లాపరిషత్ యాక్ట్ మనకి ఉంది. దానిలో సవరణ తీసుకురాకపోతే ఈ కన్‌ఫ్యూజన్ తప్పదు. అభివృద్ధి మండలికి సీట్ల ఏర్పాట్లలో గవర్నమెంటు నామినేట్ చేసిన వ్యక్తి ప్రిసైడ్ చేస్తున్నాడు. ఆయన పైన కూర్చుంటాడు. ఇంత పవర్‌ఫుల్ ప్రజాపరిషత్ చైర్మన్ రెండవ కుర్చీలో కూర్చుంటాడు. నామినేట్ చేసే పద్ధతిలో యాక్ట్‌లో ప్రొవిజన్ పెట్టుకొని ఉ 9–40
వారిని కూర్చోపెట్టడంలో అభ్యంతరాలున్నప్పుడు, వాటిని సరిదిద్దుకోకపోవడం కంటే ఒరిజినల్ ప్రిన్సిపల్ యాక్ట్‌లోనే ఒక సవరణ తెచ్చి సీటింగ్ ఏర్పాట్లు సక్రమంగా చేసేటట్లు చేయాలి ప్రజాప్రతినిధులుగా గెలిచిన వారికి మర్యాద ఇవ్వాలి. ఈ కన్‌ఫ్యూజన్ తొలగించుకొనవలసిన అవసరం ఉంది. ఈ ప్రాక్టీసులో వచ్చిన అనుభవాల దృష్ట్యా, సవరణ తేవడం అవసరం. వెంటనే ఆ మెమో విత్‌డ్రా చేయాలి.

శ్రీ కరణం రామచంద్రరావు :— సీటింగ్ ఎరేంజిమెంట్స్ విషయంలో స్పీకర్ గారి ఆదేశం లేదు. జిల్లా అభివృద్ధి సమీక్ష మండలిలో వాళ్లను వేరే సభ్యులు అసభ్యంగా చూస్తే, తీసేయాలన్న దానిలోనే స్పీకర్ గారి ఆదేశాలున్నాయి. సీటింగ్ ఎరేంజిమెంట్ విషయంలో గౌరవ సభ్యుల సూచనను తెలియజేస్తే, తప్పకుండా పరిశీలిస్తాను. ఎట్లా చేయమంటారు ? ఆ సమావేశాలకు వి. ఐ. పి. లు వెడితే ఎటువంటి స్థానం కల్పించాలి ? ప్రస్తుతం అధ్యక్షత వహిస్తున్న వ్యక్తితో పాటు మిగతా వారు కూడా కూర్చోడానికి ఆదేశాలిచ్చాము. దానికి భిన్నంగా సూచనలుంటే ఇచ్చినట్లయితే పరిశీలిస్తాను.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలీ .— ఎన్నుకోబడిన వ్యక్తులను న్యూనత పరచరాదు.

శ్రీ అజ్మీరా గోవిందనాయక్ (ఖానాపూర్) .— అధ్యక్షుడితో గౌరవ మంత్రిగారు కూర్చుంటేనే ఇంత గొడవ చేస్తున్నారు. ప్రతిపక్ష మిత్రులు, మా జిల్లాలో అయితే కలెక్టరుతో పాటు జాయింటు కలెక్టరు, ఐ. టి. డి. ఎ., డి. ఆర్. డి. ఎ ఆఫీసర్లు, సబ్ కలెక్టర్లు కూర్చుంటే తప్పు లేదా ? ఉన్న ఐ. ఎ. ఎస్ ఆఫీసర్లందరు డయాస్ మీదే కూర్చుంటారు. వీరికి అధికారం ఉందా ?

(ఇంటరప్షన్)

శ్రీ కరణం రామచంద్రరావు — కలెక్టరును తప్ప మిగితా వారు కూర్చోడానికి గాను ఆదేశాలు ఇవ్వలేదు. జిల్లా ప్రజాపరిషత్‌లలో సమావేశాలకు చైర్మన్ అధ్యక్షత వహిస్తారు. వి. ఐ. పి. లు వెళితే డయాస్ మీద కూర్చుంటారు వారితో పాటు కలెక్టరు మాత్రమే కూర్చుంటారు.

శ్రీ పి. వెంకటపతి :— డి. డి. వో. లు కూర్చుంటారా ?

శ్రీ కరణం రామచంద్రరావు :— ఆదేశాలు ఇవ్వలేదు. తమరు ఇవ్వమంటే అది కూడా ఇస్తాను.

శ్రీ పి. వెంకటపతి :— ఏమని ఇస్తారు ? నేను ఇవ్వాలంటే చాలా చెబుతాను.

శ్రీ కరణం రామచంద్రరావు — ఇవ్వండి.

శ్రీ కె. రామచంద్రరాజు :— జిల్లాపరిషత్ సమావేశాలలో కొందరు వి. ఐ. పి.లు కూర్చోవడం మంచిది కాదంటే, మంత్రిగారు పరిశీలిస్తామన్నారు. మండల ప్రజా పరిషత్‌లలో ఎం. ఎల్. ఎ లు పార్లమెంటు సభ్యులు పైన కూర్చుని, వి. ఐ. పి. లు ఉన్నారు. అవునా కాదా ? అది తీసేస్తే, ఇది తీసేయాలి. ప్రతి మండల ప్రజా పరిషత్‌లలో కూడా ఎం. ఎల్. ఎ లు పార్లమెంటు సభ్యులు వి. ఐ. పి. లు గానే ఉన్నారు పైన కూర్చునే అర్హత లేదు గౌరవ సూచనగా మండల ప్రజాపరిషత్ లలో కూడా పైన కూర్చోపెడతామన్నారు ఇది భిన్నంగా ఉంటే, దీనిని కూడా పరిశీలిస్తారా ?

మిస్టర్ స్పీకర్ — అందరూ పైన కూర్చుంటే, క్రింద కూర్చునే వారు ఎవరు?

శ్రీ కె. రామచంద్రరాజు. — ఉన్నారు కొన్ని చోట్ల మండల ప్రజాపరిషత్ లలో క్రింద కూర్చుంటారు స్పెసిఫిక్‌గా జి. వో. లేదు

(జవాబు లేదు)

విజయనగరం సహకార కేంద్ర బ్యాంకు క్రిందగల ప్రాథమిక సంఘాలలో నిధుల దుర్వినియోగం

185—

*8894—సర్వశ్రీ ఎస్ వి చిన్న అప్పల నాయుడు (బొబ్బిలి)·— కె. రామ మోహన్ రావు (చీపురుపల్లి) :— సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరం సహకార కేంద్ర బ్యాంకు క్రిందగల ప్రాథమిక సంఘాలలో దాదాపు 70 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా

(ఆ) అయినచో, ఏ ఏ ప్రాథమిక సంఘంలో ఎంతెంత దుర్వినియోగం జరిగింది.

(ఇ) దుర్వినియోగానికి భాద్యులైన అధికారుల అనధికారులపై యింతవరకు తీసికొన్న చర్య ఏమి ?

**Minister for Co-operation (Sri N. Yethiraja Rao):—**

**(a), (b) and (c) A total amount of Rs 52.45 lakhs is reported as involved in the misappropriation in 25 Primary Agricultural Co-operative Societies. Statement is placed on the Table of the House.**

Statement placed on the Table of the House

| Sl. No. | Name of the Primary Agricultural Cooperative Society | Amount involved | Name of the persons involved in misappropriation case | Action taken | |
|---|---|---|---|---|---|
| | | | | Civil Action | Criminal action |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | Kumili P.A.C.S. 1st case | 7,438-50 | S. Narayanaswamy. | E P filed on 16-12-85, surcharge orders were passed on 17-3-83 against the delinquent - E. P is pending execution. | The investigation has been completed by the Police Charge sheet is filed in the court and it is under trial |
| | 2nd case | 48,967-00 | G Narayanamurty, Ex-President G Mutyalu, Ex Secretary G Appalareddy, Ex-President S. Govinda Rao. Ex-Clerk | Surcharge orders issued against the President and orders were stayed by the Principal District Munsiff-cum-Cooperative Tribural, Vizianagaram in A No 3/86 An amount of Rs 2,217-00 is recovered | Criminal complaint was lodged with the Station House Officer, Bhogapuram on 18-10-85 Charge sheet filed in the Court |
| 2. | Jonnada P.A.C.S. | 2,21,278-57 | D Appa Rao Ex-President B. Appa Rao, Ex-Secretary | Surcharge orders were passed against seven persons including President and Paid Secretaries The immovable | Criminal complaint was filed with the Station House Officer, Bhogapuram on 19-3-83 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| | | | V. Nageswara Rao, Ex-Secretary V. Parabrahma Sastry, G. V. Rama Murty Raju, C.S. Thatachari, Circle Supervisor. | properties of Sri D. Appa Rao, Ex-President of Jonnada Primary Agricultural Cooperative Society were attached on 28-3-83 under E. P. No. 1/83-84 The Principal District Magistrate-cum-Cooperative Tribunal Vizianagaram stayed the further proceedings on the surcharge orders. The case is under trial. | in Cr No. 30/83. Investigation by police has been completed and the charge sheet is yet to be filed in the court by the Police |
| 3. | Karakavalasa P. A. C. S. | 9,928-00 | M. V. Sadguru Raju, Ex-Paid Secretary. | Surcharge orders were issued on 25-3-83 against the Ex-Paid Secretary and the same is pending execution | Criminal complaint was lodged with Police on 18-10-82 in Cr. No 147/82 with Station House Officer, Vizianagaram charge sheet was filed by Police in Munsiff Magistrate Court Vizianagaram and it is under trial. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 4. | Dathirajeru P.A.C.S. | 18,044-65 | P. V. A. Surya-narayana Raju, Ex. Paid Secretary S. V. Ramanamurthy Raju Circle Supervisor. | Surcharge orders were issued on 30-9-1987 and the same are pending Execution | Criminal complaint was lodged with Station House Officer, Pedamanapuram under Cr No 1/83 Charge sheet is yet to be filed. |
| 5. | Pedathadivada, P.A.C.S. | 80,949-35 | K. S S. D. S. Prasad Ex-Secretary G. V. N Raju, Ex-President. | Surcharge orders were issued against the Ex-President and Ex-Secretary. The properties of the Ex-President were attached under E P No 3/84 on 28-1-85 The dependant obtained stay orders from the District Magistrate-cum-Cooperative Tribunal, Vizianagaram in Cr No 1/87 | Criminal complaint was lodged with Station House Officer, Vizianagaram on 20-10-85 The Police have completed investigation and filed charge sheet in the court |
| 6. | Pedamanapuram P.A.C.S. | 5,923-48 | G Appala Naidu Ex-Paid Secretary. | Surcharge orders were issued on 18-2-86 and the same are pending execution. | The Police has completed investigation and filed charge sheet in the court |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 7. | Vepada, P.A.C.S. | 57,300-00 | G Simhachalam Ex-President | Surcharge orders were passed against the Ex-President on 31-7-86 and the E P. is pending execution An amount of Rs. 28,573-75 is recovered. Appeal pending in C T. A | Police have completed investigation and filed charge sheet in the court. |
| 8 | Jami PACS | 86,338-00<br>30,681-00<br>1,17, 019-00 | Nekkali Ramakrishna Ex-President<br>V Kannayya Tatalu, Ex-Secretary | Surcharge order was issued on 30-9-87 against the Ex-President and Secretary. The present President of the Society was instructed to file F P on the surcharge order | Criminal completed was filed with Station House Officer, Jami on 27-9-87 The case is under investigation by Police |
| 9 | Uttarevalli PACS | 1,04,774-09 | T Rajaratnam Naidu Ex- President<br>S Satyanarayana Ex-Secretary | Surcharge orders were issued against the Ex-President and Secretary on 24-4-86 The President preferred on appeal in the court of Prl. District Munsiff | Investigation completed by Police and charge sheet be filed by Police |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| | | | | Court cum Coop Tribunal authority, Bobbili and obtained stay orders | |
| 10 | Marupalli PACS | 9,388-61 | Rengali Satyanarayana Ex-President | Surcharge orders were issued against the President on 30-9-87 The entire misappropriated amount of Rs 9,388-61 has since been collected | The case is under investigation by police |
| 11. | Konisa PACS | 4,68,302-00 | P Ramabhadra Raju, Ex-President | The enquiry Officer has submitted the enquiry report to the Divl Coop. Officer, Vizianagaram The delinquent died The matter is under examination by the Divi-Coop-Officer, Vizianagaram with regard to both civil and criminal action | |
| 12 | Balagudaba PACS | 12 765-50 | M. Balaganapathi Ex-President | The properties of the delinquents were conditionally | The accused Sri M Balaganapathi was convicted. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| | | | M. Appalaswamy Naidu Ex-Secretary | attached The R Ps are pending execution with S I /S O C C Bank Ltd. Vizianagaram | |
| 13 | Panchali PACS | 2,273-00 | G.Madhava swamy, Ex-President | Surcharge order was passed against the delinquent and the same is pending execution with MC & RDO, Pachipenta | The charge sheet was filed with judicial first class Magistrate Saluru. Trial not Commenced Accused obtained anticipatory bail. |
| 14 | Kotipam PACS | 10,405-40 | B Koteswara Rao Ex-Secretary | Surcharge order was passed against the Ex-Secretary and the same is pending execution as the whereabout of the Secretary are not known. | Police have Completed investigation and charge sheet is yet to be filed by Police in the court |
| 15 | Kesali PACS | 3,100-00 | P Ramnaidu, Ex-Secretary | The entire amount of Rs 3,100/- has since been recovered from the delinquent | Investigation Completed by Police and charge sheet filed by the Police. |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 16 | Ramabhadrapuram PACS | 8,489-81 | P Suryanarayana, Ex-Secretary | Surcharge order is issued and the same is pending execution An amount of Rs 2000/- was recovered | The charge sheet was filed with Judicial First Class Magistrate Saluru Trial not started. Accused obtained anticipatory bail |
| 17. | Gajularaga PACS | 90,933-68 | Y Suryanarayana-murthy Ex-secretary | The matter is under Examination by the Divisional Cooperative Officer, Vizianagaram and whereabouts of the accused are not traceable | The matter is under examination by Divisional Cooperative Officer Vizianagaram |
| 18. | Annamarajupet PACS | 34,738-35 | D Venkatapathi Raju Ex-Secretary | The matter is under examination. | do |
| | | 13 12,012-29 | | | |

STATEMENT SHOWING THE ENQUIRIES ORDERED UNDER SECTION 51 OF THE ANDHRA PRADESH COOPERATIVE SOCIETIES ' ACT 7 OF 1964

| Sl, No (1) | Name of the Society (2) | Amount involved (3) | Name of the officer authorised (4) | Stage for non-completion of enquiry (5) |
|---|---|---|---|---|
| 1. | Parvathipuram PACS | 1,59,200-00 | Coop. Sub-Registrar O/o Divl. Cooperative Officer Parvathipuram. | The High Court of Andhra Pradesh Hyderabad has stayed from proceedings further with the enquiry. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 2 | Pinapenki PACS | 30,00,000-00 | Deputy Registrar (O S D.) Cooperative Central Bank Vizianagaram | The enquiry officer has submitted his report to refer the matter to Ananda Rao's Commission at Hyderabad as the amount involved is more than Rs, 10.00 Lakhs The Ananda Rao's Commission has advised that statements shall be recorded from the remaining persons and action taken thereon The recording of statements is under progress |
| 3. | Ravivalasa PACS | 66,000-00 | Cooperative Sub-Registrar, O/o Divl Cooperative Officer. Parvathipuram | The enquiry is in progress and will be completed by 31-8-1988 |
| 4. | Piridi PACS | 1, 83,000-00 | Cooperative Sub-Registrar/ Weaker Section, O/o Divl Cooperative Officer, Parvathipuram. | The enquiry is in progress and the enquiry is expected to be completed by 31-8-1988 |
| 5. | Ramabhadrapuram PACS | 27,000-00 | Cooperative Sub-Registrar/ Credit, O/o Divl Cooperative Officer Parvathipuram. | The enquiry is in progress. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 6. | S- Kota PACS | 3,40,000-00 | Cooperative Sub-Registrar/ Credit, O/o Divl. Cooperative Officer Vizianagaram | The enquiry is in progress |
| 7. | Poram PACS | 1,58,000-00 | Cooperative Sub-Registrar/ Supdt. O/o Divl cooperative Officer, Vizianagaram | The enquiry was completed during 7/88 and further action is being taken. |
| | | 39,33,200-00 | | |

శ్రీ చిన్న అప్పల నాయుడు :— రు. 52 లక్షలు కూడా ఒక సొసైటీలోనే ఎక్కువ మొత్తం దుర్వినియోగం జరిగినట్లుంది. ఇందులో సమాచారాన్ని బట్టి, సొసైటీలో ఇచ్చిన సమాచారం ప్రకారం రు. 30 లక్షలు అని అన్నారు. కానీ రు. 42 లక్షలు ఉన్నట్లు గతంలో ఒకసారి కూడా చెప్పడం జరిగింది. ఇందులో లీగల్‌గా ఎంత వరకూ చర్య తీసుకున్నారు? సొసైటీ అధ్యక్షుడు, సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు ఒకరేనా? అయితే వారి పేరు చెబుతారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— 18 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రు. 13 లక్షల 11 వేల వరకూ లీగల్ యాక్షన్ పూర్తయింది. దానిని వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నాము. 7 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల క్రింద రు. 36 లక్షల 72 వేలు కాగా అందులో చినపెంకి అనే సొసైటీలో రు. 30 లక్షలు దుర్వినియోగం అయింది. 15—7—85 న జయప్రకాశ్ ఎం. ఎల్. ఎ. గారు అభ్యర్థన పంపిన మేరకు తనిఖీ చేశారు. దానిలో రు 30 లక్షలు దుర్వినియోగ మైనట్లు తెలిసింది. అధ్యక్షుడు వాసిరెడ్డి వరద రామారావు. కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ఉండి, వారికి సంబంధించిన సొసైటీలో ఈ దుర్వినియోగం జరిగింది.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— ఒకే సప్లిమెంటరీ. క్వశ్చన్ ఇంపార్టెంట్ అయితే పోస్టు పోన్ చేస్తాను. క్వశ్చన్ పోస్టు పోన్డ్.

అచ్చంపేట అడవి నుండి టేకు కలపను దొంగలించుట

186—

*9654 — శ్రీ పి. నర్సిరెడ్డి :— అటవీ శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1985, ఏప్రిల్/మే నెలలో అచ్చంపేట అడవి ప్రాంతం నుండి టేకు కలపను పెద్ద ఎత్తున దొంగిలించిన విషయం వాస్తవమేనా;

(ఆ) దొంగిలించిన కొయ్య పరిమాణం ఎంత, ఈ కేసులతో సంబంధమున్న వ్యక్తులెవరు?

అటవీ శాఖా మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు):—

(అ) అవునండి. అచ్చంపేట అటవీ డివిజను లింగాల్ గ్రామంలోని అక్రమంగా స్వాధీనం చేసుకున్న కొంత టేకు కర్ర అటవీ శాఖ అధికారులు 2—5—1985 తేదీన పట్టు కోవడం జరిగింది.

(ఆ) 2.6846 సెంటి మీటర్లు గల 135 చతురస్రాకారంలో గరుకుగా వున్న టేకు కలపను పట్టుకోవడం జరిగింది. లింగాల

గ్రామంలోని అంబయ్య కుమారుడైన శ్రీ ఎం. తిరుపతయ్య ఇంటి పరిసరాలు, పొలాల నుండి టేకును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఈ తిరుపతయ్య ఇంటి పరిసరాల నుంచి కలప రికవరీ చేసినట్లు వ్రాశారు 1985 లో జరిగింది. ఈ నాటికి అతడిపై తీసుకున్న చర్య ఏమిటి? ఏమైనా శిక్ష వేశారా? ఏం జరిగింది?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— ఫారెస్ట్ అఫెన్స్ క్రింద కేసు పెట్టడం జరిగింది. పొలంలో పట్టుకున్నారు కనుక ఓన్ చేయడం లేదు. ఇంట్లో పట్టుకో లేదు. కోర్టులో కేసు ఉంది. అక్కడ ఎసాల్ట్ కూడా చేశారు ఒక ఫారెస్ట్ ఆఫీసర్ మీద కేసు వస్తే, డిస్మిస్ చేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— తిరుపతయ్య అనే వ్యక్తిని మంత్రి గారి ఇంట్లోనే అరెస్టు చేసినట్లు వార్త వచ్చింది.

శ్రీ ఎం ఓంకార్ :— అధ్యక్షా, నాది సప్లమెంటరీ కాదు. చిన్న మనవి. 9—50 1986—87 సంవత్సరాలలో అక్కడున్నటువంటి ఫారెస్టు ఆఫీసర్స్ ఏ విధంగా దొంగ కలప రవాణా చేస్తున్నారో, ఏ విధంగా పట్టుకొన్నారో అన్నది అక్కడున్న ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు కట్టకట్ట నా దగ్గర వుంది దయచేసి వీటిని మంత్రిగారికి ఇస్తే టైం లిమిట్ పెట్టి, తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(దరఖాస్తులను మంత్రి గారికి అందచేయడమైనది)

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం

187—

*9345 — సర్వశ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి), ఎ. గోవింద నాయక్, పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్), కె. వివేకానంద (గోపాలపురం), బి. జనార్ధన్ (చెన్నూర్) :— అంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కేంద్ర చలనచిత్ర సలహా మండలి వారి జోక్యము లేకుండానే తమిళ నాడు ప్రభుత్వం డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించుచున్న విషయము వాస్తవమేనా,

(ఆ) అట్టి సౌకర్యాన్ని ఆంధ్రప్రదేశ ప్రభుత్వానికి కల్పించ లేదా అయినచో, అందుకు గల కారణాలేమి?

ముఖ్యమంత్రి గారి తరపున హోం శాఖ మంత్రి (డాక్టర్ కె. శివప్రసాద రావు) :—

(అ) అవునండీ.

(ఆ) లేదండీ, 1955, ఆంధ్రప్రదేశ్ సినిమాలచట్టం, 1970, ఆంధ్ర ప్రదేశ్ (సినిమా) రెగ్యులేషన్లలోని నిబంధనల ప్రకారం,

థియేటర్లలో ప్రదర్శించే చలనచిత్రాలు [illegible] కూడా తప్పనిసరిగా కేంద్ర చలనచిత్ర [illegible] ఆమోదం పొంద వలసి వుంది. కాగా రాష్ట్ర చలన [illegible] మండలిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి పరిశీలించడం జరుగుతున్నది

శ్రీ ఎ. గోవిందనాయక్ — తమిళనాడులో కేంద్ర చలనచిత్ర సలహా మండలితో సంప్రదించకుండానే చేసుకోవడానికి హక్కు ఉన్నది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్‌లో వాళ్ల పర్మిషన్ లేకుండా చేసుకొనే అవకాశం కలిగిస్తారా?

డాక్టర్ కె. శివప్రసాదరావు — తమిళనాడులో పవుర సంబంధ సమాచార కమీషనర్ ఏక సభ్యుడిగా వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వ సలహా మండలి ఉంది. దాని మాదిరిగా చేయాలనే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరడం జరిగింది. సంప్రదింపులు జరుగుతున్నాయి.

వృత్తి పరంగా రాళ్ళు కొట్టు వారికి రాతి గనులను కౌలుకు ఇచ్చుట

188—

*9800— సర్వశ్రీ ఎ రామనారాయణ రెడ్డి (రాపూర్), పి. వి. కృష్ణారావు (కొవ్వూర్), ఎం. కాశిరెడ్డి (కనిగిరి), జి. నాగిరెడ్డి (ధర్మవరం) — న్యాయ, గనుల, శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రోడ్డు మెటీరియల్స్ కొరకు రాళ్ళు కొట్టు వారు మాత్రమే సభ్యులుగా ఉన్న సంఘాలకు మరియు రాళ్ళు కొట్టు వ్యక్తులకు రాతి గనులను కౌలుకు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా,

(ఆ) ఐనచో, అందుకు సంబంధించిన వివరాలేమి?

న్యాయ, గనుల శాఖ మంత్రి (శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్) :—

(అ), (ఆ) అవునండీ. రోడ్డు కంకర, కాంక్రీటు, ఇతర నిర్మాణాలకు ఉపయోగించే రాళ్లతో సహా భవనాల నిర్మాణం కోసం ఉపయోగించే రాతి గనుల కౌళ్లను మంజూరు చేసేందుకు వీలు కల్పించే ఉత్తరువులు ఇదివరకే జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తరువులు ఈ క్రింది ప్రాధాన్యతా క్రమంలో ఉన్నాయి:—

(i) వృత్తిరీత్యా లేదా సాంప్రదాయకంగా రాళ్లు కొట్టేవారు అంటే వడ్డెర్లు మొదలైనవారు తమ కుటుంబ సభ్యులతో పాటు శ్రమించి లేదా యంత్రాలను వినియోగించి రాళ్లు కొట్టేవారు మాత్రమే సభ్యులుగా వున్న సహకార సంఘాలు పెట్టుకొన్న దరఖాస్తులు,

(ii) లాటరీ విజేతలు మొదలైన వారు వ్యక్తిగతంగా పెట్టుకొన్న దరఖాస్తులు,

(iii) ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ కంపెనీలు పెట్టుకున్న దరఖాస్తులు. అయితే వారు ఇతరులకు ఆ పనులు సబ్ కాంట్రాక్టు ఇవ్వకుండా శాఖా పరంగా నేరుగా ఆ పనులు చేపట్టవలసి ఉంటుంది.

నాగార్జున సాగర్ డ్యాము వద్ద జలవిద్యుత్ కేంద్ర నిర్మాణములో జనరేటర్ల

సరఫరాకై విదేశీ సంస్థచే ఒప్పందము

189—

*9860 — సర్వశ్రీ ఆర్. చంగారెడ్డి (నగరి), డి. కె. సమరసింహా రెడ్డి :— **విద్యుచ్ఛక్తి** శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) నాగార్జున సాగర్ డ్యాము ఎడమ గట్టు కాలువ వద్ద జలవిద్యుత్తు కేంద్రాన్ని నిర్మించడములో జనరేటర్ల సరఫరాకై ఎ. పి ఎస్ ఇ బి వారు ఒక విదేశీ సంస్థచే ఒప్పందము చేసుకొన్న విషయము వాస్తవమేనా

(ఆ) ఐనచో, భారతీయ సంస్థను కాక ఒక విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకొనుటకు గల కారణాలేమి,

(ఇ) సదరు సంస్థ సరఫరా చేసిన రెండు జనరేటర్లు ప్రారంభ దశలోనే చెడిపోయి నిరర్థకమైన విషయము కూడా వాస్తవమేనా,

(ఈ) ఈ విషయముపై ప్రభుత్వము దర్యాప్తు జరిపించెదరా?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎన్. రాజిరెడ్డి) .—

(అ) అవునండీ

(ఆ) యు. కె. గ్రాంటు క్రింద, సామాగ్రిని యు. కె. నుండి దిగుమతి చేసుకొనడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. గ్రాంటుకు సంబంధించిన షరతుల ప్రకారం, అందులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి లభిస్తుంది భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఇండియా వారు ధర ఎక్కువ గాను, సరకును దీర్ఘకాల వ్యవధిలో సమకూర్చగలమని తెలియజేయగా విదేశీ సంస్థ తక్కువ ధరను పేర్కొనటమే కాకుండా, సామాగ్రిని త్వరగా అందచేయటానికి సమ్మతించింది.

(ఇ) నాగార్జునసాగరు కుడికాలువ పవర్ హవుస్‌కు సంస్థ 2 జనరేటర్లను సరఫరా చేసింది. ఈ జనరేటర్లు ప్రారంభ దశలో ఇబ్బందులు

ఎదుర్కొన్నాయి. తరువాత వాటి పని తీరు సంతృప్తి కరంగా ఉంది. గత సంవత్సరం ఈ టర్బయిన్లు 110 ఎం. యు. యూనిట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేశాయి.

(ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:— ఇప్పుడు నాగార్జున సాగర్ రైట్ కెనాల్ పవర్ హౌస్‌లో ఉన్న మొత్తం జనరేటర్లు ఎన్ని ఉన్నాయి? ఏ ఏ కంపెనీ ఇంకా జనరేటర్లు సప్లయి చేసింది? అవి పని చేస్తున్న తీరు ఏ విధంగా ఉంది? యు. కె. గ్రాంటులో 70 శాతం గ్రాంటుతో స్టేట్ గవర్నమెంటు రెండు జనరేటర్లు పర్చేజ్ చేశామని చెబుతున్నారు. ఆ పర్చేజ్ చేసిన జనరేటర్లు, తెచ్చిన తక్షణమే పని చేయడం మొదలు మొరాయించాయన్న మాట వాస్తవమని మంత్రి గారు చెబుతూ ఇనిషయల్‌గా ట్రబుల్ వచ్చిందని అన్నారు నేషనల్ ప్రొడక్షన్ బి. హెచ్. ఇ. ఎల్ ప్రొడ్యూస్ చేసిన జనరేటర్లు చక్కగా పని చేస్తూ, ఇంపోర్టు చేసుకొన్నవి ట్రబుల్ ఇస్తున్నప్పుడు ఆటువంటివి తీసుకోవడం ఎందుకు? యు. కె. గ్రాంటు ఉన్నంత మాత్రాన అక్కడే కొనాలని లేదు. ఇక్కడ కూడా అవకాశం ఉంది.

శ్రీ ఎన్. రాజిరెడ్డి :— నాగార్జునసాగర్ రైట్ కెనాల్ వద్ద ప్రస్తుతం 30×2 పని చేస్తున్నాయి. మూడవ దానికి ఇప్పుడు పర్మిషన్ సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది. అయితే ఈ విషయం ఇప్పుడు సర్వ సాధారణమే. బి. హెచ్. ఇ. ఎల్. సప్లయిచేసిన దానిలో కూడా ప్రథమంగా ఏదయినా ఇనిషియల్ స్టేజ్‌లో టీతింగ్ ట్రబుల్ ఉండడం సర్వ సాధారణమే. 1983 లో కొద్ది రోజులు మాత్రం టీతింగ్ ట్రబుల్ ఉన్నమాట వాస్తవం. అయితే 5 సంవత్సరాల నుంచి సంతృప్తికరంగా నడుస్తున్నాయి. ఏ విధమయిన ట్రబులూ లేదు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి — బ్రేక్ అప్ ఫిగర్స్ ఇవ్వలేదు.

Mr Speaker:—He will give I will ask him to give. Question No 190 (*9430) postponed at the request of the Member.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానం లో వున్నారు)

స్వల్ప వ్యవధి ప్రశ్న—వాగ్రూప సమాధానములు

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, పచ్చలతాడిపర్రు గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నిధుల దుర్వినియోగం.

190—ఏ:

10075—సర్వశ్రీ డి. వీరయ్య చౌదరి (పొన్నూరు), కె. వీరయ్య (వేమూరు), డాక్టర్ యు. వెంకటేశ్వర్లు (బాపట్ల) — గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

(అ) గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని పచ్చలతాడిపర్రు, కాకుమన్ను మండలంలోని కొండబాలవారిపాలెం గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు గుంటూరు, మార్క్ ఫెడ్‌కు కొంత మొత్తాల మేర బకాయి పడిన మాట వాస్తవమేనా,

(ఆ) ఆ మొత్తాలు దుర్వినియోగం జరిగాయా, జరిగినట్లయితే బాధ్యులయిన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి,

శ్రీ ఎన్. యతిరాజారావు :—

(అ) అవునండీ.

(ఆ) ఆంధ్రప్రదేశ్ పరపతి సంఘాల చట్టంలోని 52 వ విభాగం ప్రకారం తనిఖీ నివేదిక ఆధారంగా, చట్టంలోని 60 వ విభాగం క్రింద సంబంధించిన అందరు వ్యక్తులకు నోటీసులు ఇవ్వడం జరిగింది తదుపరి చర్య తీసుకోవడం జరుగుచున్నది.

శ్రీ డి. వీరయ్య చౌదరి - గుంటూరులో మార్క్ ఫెడ్‌లో 1, 2 సహకార సంఘాలు మార్క్ ఫెడ్ ఫెర్టిలైజర్ తీసుకొని, ఆ ఫెర్టిలైజర్‌ను అమ్ముకొని తిరిగి మరలా మార్క్ ఫెడ్‌కు చెల్లించలేదు. 1984-85, 1985-86, 1986-87 సంబంధించినది. ఇప్పుడేదో కొందరు వ్యక్తుల మీద నోటీసు లిచ్చామన్నారు. ఆ వ్యక్తులెవరో తెలియజేస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— పచ్చలతాడిపర్రుకు సంబందించి నంతవరకూ మార్క్ ఫెడ్‌కు బాకీ ఉన్నది రు. 95 వేలు. దానికి సంబంధించిన వారు జి. వెంకట రెడ్డి, పెయిడ్ సెక్రటరీ, బి. వెంకటేశ్వర్లు, పెయిడ్ సెక్రటరీ భారతినగర్, పి. ఏ. సి. ఎస్. వి. రాధాకృష్ణమూర్తి, దొప్పలపూడి, పి ఏ. సి. ఎస్., సి. హెచ్. చిన నాగేశ్వర రావు, పెయిడ్‌సెక్రటరీ, ఉసిపల్లె పి. ఏ. సి. ఎస్., డి. చిన్నయ్య, ఫార్మర్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్క్ ఫెడ్, వీరూ ఈ పచ్చలతాడపర్రుకు సంబంధించిన వారు. కొండబాల వారిపాలెం పి. ఏ. సి ఎస్‌కు సంబంధించి ఒక లక్షా 15 వేలు మార్క్ ఫెడ్ వారికి బాకీ ఉన్నారు. ఇందులో సంబందించిన వ్యక్తులు ఎన్ రామచంద్రరావు, జి. హరిప్రసాదరావు. రవీంద్రబాబు, ఇందులో ఒక పర్సన్ ఇన్‌చార్జ్ అగ్రికల్చరల్ ఆఫీసర్‌గా ఉన్నారు. జి. హరిప్రసాదరావు ఎక్స్ ప్రెసిడెంట్. సి హెచ్. రవీంద్రబాబు క్లర్క్—కమ్‌సెక్రటరీ. అధ్యక్షా, ఈ కేసు ఏదయితే ఉన్నదో లల్‌రెడ్డి దీనిని సి. బి. సి. ఐ. డి. కి అప్పగించడం జరిగింది ఎందుకంటే ఇచ్చిన స్టేట్‌మెంటుకు, ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ ఇచ్చిన రిపోర్టుకు చాలా వేరియేషన్స్ ఉన్నాయి కాబట్టి డిపార్టుమెంటు ఇచ్చిన సమాచారానికి మేము సాటిస్‌ఫై కాలేదు కాబట్టి సి బి. సి. ఐ డి. కి ఇవ్వడానికి ఆదేశించడం జరిగింది.

డా. కె. వీరయ్య :— దానికి పాల్పడిన ఉద్యోగులపైన ఏ చర్యలు తీసుకొన్నారు?

శ్రీ ఎన్. యతిరాజారావు :— చర్యలు తీసుకొనేదానికి కూడా నాకు సరయిన సమాచారం లేనందువల్లనే — నిన్ననే నాకు సమాచారం వచ్చింది. దానితో సంతృప్తి పడక సి. బి. సి. డి. కి వెంటనే దీనిని తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగింది.

శ్రీ డి. వీరయ్య చౌదరి.– మిస్అప్రాప్రియేషన్ చేసిన వాళ్ళు ... రు 19... జూన్‌లో క్రొత్త పాలక వర్గం వచ్చింది ఇప్పుడు వచ్చిన పాలక వర్గం మీద ... వేసారు. హైదరాబాద్ స్పెషల్ క్యాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్ హార్కోఫెడ్ ... ఎన్‌ఫోర్స్‌మెంట్ దగ్గర. మిస్అప్రాప్రియేషన్ చేసింది ఈ కమిటీ గానీ, దీనికి ఏ సంబంధము లేదు పాత వాళ్ళు చేసారు. పర్సన్ ఇన్‌చార్జ్ గానీ లేక అధికార గానీ చేసారు. ఏ విధంగా డ్రాప్ చేస్తారు? సంబంధం లేని వాళ్ళ మీద యా... తీసుకోవడం ఏ మాత్రం సబబు కాదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :— ఈ సంబంధించిన వ్యక్తి ఇన్‌వాల్వ్ అయినా... చెప్పి ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ రిపోర్టులో ఉంది. కాని వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ అ... ఇచ్చిన రిపోర్టు సక్రమంగా లేదు. డిపార్టుమెంటు ఆఫీసర్లు, లోయర్ ఆఫీసర్లు ఇచ్చిన రిపోర్టు సక్రమంగా లేనందువల్ల సి. బి. సి. ఐ. డి. కి ఇవ్వడం జరిగింది.

ఉ. 10–00 డా. కె. వీరయ్య :— రిపోర్టు మంత్రిగారు చెప్పారు. బాగానే వుంది. ... స్ట్రార్ దగ్గర కేసు దాఖలు అయి వుంది. ఈనాడు క్రొత్తగా సహకార సంఘ... నికి ఎన్నిక అయిన అధ్యక్షులపైన కేసులున్నాయనే అభియోగంపైన వారికి నో... సులు జారీ చేశారు. దర్యాప్తు జరిగిన తరువాత దానిని ఉపసంహరించుకొ... టారా ?

శ్రీ ఎన్ యతిరాజారావు :- అలాంటిది ఏదయినా వుంటే తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ ఎ. ధర్మారావు .— పచ్చల తాడిపర్రు, కొండలవారిపాలెం ఈ రెండు గ్రామాలకు సంబంధించి ప్రైమరీ సొసైటీలో అవకతవకలు జరిగినట్లు గవర్న మెంటుకు కంప్లెయింట్స్ వచ్చాయి ఈ రెండు సొసైటీల విషయంలో గత సంవత్సర క్రితమే ఒక సబ్‌రిజిస్ట్రార్‌ను ఎంక్వయిరి అఫీసర్‌గా వేస్తే ఆయన ఎంక్వయిరీ చేసి రి... ర్టును డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీసర్‌గారికి పంపించడం జరిగింది. ఆ రిపోర్ట్ మీ... యాక్షన్ తీసు కోకుండా దానిని అలానే పెట్టి వేరేరకమైన విచారణ జరపడానికి ప్ర... యత్నం చేస్తున్నారనే మాట నిజమేనా? రెండవది గుంటూరు జిల్లాలోని వల్లభాపు... అగ్రికల్చర్ ప్రైమరీ కో ఆపరేటివ్ సొసైటీలో కూడా లక్షా. 82 ... రూపాయలు మిస్అప్రోప్రియేషన్ జరిగింది ఆ పెయిడ్ సెక్రటరీ అబ్స్కాం... అయినాడు. దీని మీద కూడ ఏ యాక్షన్ తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా... తతో వూరుకున్నది ఆ పెయిడ్ సెక్రటరీ ఇంకా ఎవరన్నా రైతులు బ... వుంటే 1000 రూపాయలు యివ్వవలసిన వాడు 500 రూపాయలు ఇస్తే పూర్తి చెల్లించినట్లుగా పాత తారీఖు వేసి రసీదులు ఇచ్చి ఇంకా ఫ్రాడ్ చేస్తున్నార... దాని మీద సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ వేసి అతని దగ్గరనుంచి ఆ డబ్బు... రాబట్టడానికి చర్య తీసుకొనుటకు ప్రభుత్వం పూనుకొందా ?

శ్రీ ఎన్. యతిరాజారావు .— నేను చదివిన దానిలో వల్లభాపురం పి. సి. ఎస్ విషయం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు — వారి చదివిన దానిలో లేదు. నేను వేరే అడుగు న్నాను

శ్రీ ఎన్. యతిరాజారావు :— లేకపోతే నేను ఎలా సమాచారం యివ్వాలి. దాని గురించే సరిగా సమాచారం లేదని చెప్పే దానితో నేను సంతృప్తిపడక .సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయుమని చెబుతున్నాము. అందుకొరకు లేని దాని గురించి ాలంటే ఎలా.

శ్రీ ఎ.ధర్మారావు:— కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఇంత అయోమయ స్థితిలో డడం చాలా విచారకరం. కనీసం వున్న దాని విషయంలో నేను ఒకటే గుతున్నాను. గతంలో ఒక సబ్ రిజిస్ట్రార్ ను వేయించి ఎంక్వయిరీ జరిపించారు న రిపోర్ట్ పంపడం జరిగింది. ఆ రిపోర్ట్ మీద యాక్ట్ చేసినారా? చేయకపోతే దుకు యాక్ట్ చేయలేదని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.యతిరాజారావు:— వారు చెప్పిన విషయం నేను పరిశీలిస్తాను.

శ్రీ డి. వీరయ్యచౌదరి.— రైతుల దగ్గర వసూలు చేసిన ఋణాలు సహకార గంలో జమ చేయలేదనే విషయం వారి దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎన్. యతిరాజారావు:— ఇది మార్క్ ఫెడ్ వారికి చెప్పాలి తాడిపత్రి సైటీ బాకీ వుండే ప్రశ్న వుత్పన్నం కాదు.

డా. యు. వెంకటేశ్వర్లు :— గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ ఇక్కడ ధ్యులైన అధికారుల విషయం నిన్ననే వారి దృష్టికి వచ్చిందన్నారు ఈ యం ఎప్పుడో 1985–86–87 వ సంవత్సరాలలో జరిగింది. కానీ మంత్రి దృష్టికి ప్రత్యేకంగా ఈ విషయం రావడం కష్టమే. వారి దృష్టికి రాకపోతే క్షన్ తీసుకొనే పరిస్థితి ఏమీ వుత్పన్నం కాదు. నేను సంవత్సరం క్రితం నిటల పాలెం మండలంలోని ఖాజీపాలెం సొసైటీలో జరిగిన అవకతవకల విషయం మంత్రి రి దృష్టికి తెస్తూ ఒక లెటర్ ఇచ్చాను. ఇది 1985–86వ సంవత్సరం నాటి షయం. ఇంత వరకు బాధ్యులైన వారి మీద ఎలాంటి చర్య తీసుకోవడం జరగలేదు. ంటూరు జిల్లా లోని అనేక సొసైటీలలో ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయి. ఆ డు సొసైటీల విషయంలో సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయమని చెబుతున్నారో అదే సంగా గుంటూరు జిల్లాలో వున్న సొసైటీల విషయంలో కూడా సి.బి.సి.ఐ.డి. ద్వారా న్క్వైర్ జరిపేటట్లయితే అందులోని అవకతవకలు వెల్లడవుతాయి. ఏ విషయం ంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. యతిరాజారావు;— ప్రత్యేకంగా జిల్లా అంతా ఇలాంటి ఎంక్వయిరీ రపాలంటే సి.బి.సి.ఐ.డి. వారికి ఇప్పుడున్న పోలీసు బలగం సరిపోదు. ఇంకా దనంగా పోలీసు వారిని ఇవ్వవలసి వుంటుంది. అందుకొరకు స్పెషల్ గా ఏదయినా కేసు ఫరెన్స్ వుంటే, అది డిపార్ట్మెంట్ వారు పరిష్కరించలేని విధంగా వుంటే, ఆలస్యం రిగి పరిష్కరించడంలో ఏదైనా పొరపాటు చేసినట్లయితే సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేసే దానికి కాశం వుంటుంది. వారు చెప్పిన విషయం పరిశీలించి త్వరలో చర్య తీసుకొంటాము.

డా. యు. వెంకటేశ్వర్లు:-గుంటూరు జిల్లాలోని సొసైటీలతో పాటు ఇప్పుడు నేను చెప్పిన ఖాజీపాలెం సొసైటి విషయంలో కూడా దర్యాప్తు జరిపించండి

శ్రీ ఎన్. యతిరాజారావు:— పరిశీలిస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— 1984-85వ సంవత్సరంలో అవకతవకలు జరిగిన సొసైటీల విషయంలో అప్పుడే ఎంక్వయిరీ వేశారని చెప్పారు. దాని రిపోర్టు 1986వ సంవత్సరంలోపలనే వచ్చింది. ఈ ప్రశ్నఏమో సభ్యులు వేసిన తరువాత వారు ఎంతో అనుభవంతో అసెంబ్లీలో అన్‌వాంటెడ్‌గా, లేకపోతే ఇబ్బందికరమైన ప్రశ్నలు ఏమయినా వస్తాయేమో అని నిన్ననే సి.బి.సి.ఐ.డి. వారు ఎంక్వయిరీ చేసినారని తన బాధ్యత ఏమీ లేకుండా తప్పించుకొన్నారు. ఎంక్వయిరీ ఆఫీసర్ రిపోర్టు 1987 వ సంవత్సరంలో వచ్చింది. 1986 వ సంవత్సరం అని వారు అంటున్నారు. సరే 1987 వ సంవత్సరమే తీసుకొందాము. 1987 నుంచి 1988 వ సంవత్సరం ఆగస్టు వరకు ఈ ప్రశ్న వేసే టైమ్ వరకు అధికారులు కళ్లు మూసుకొని కూర్చున్నారా? దాని మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు? ఏమి యాక్షన్ రెకమెండ్ చేయబడింది ? మంత్రిగారు ఎంతో అనుభవంతో సభ ముందు జవాబు చెప్పినంత మాత్రాన తప్పించుకోలేరు ఎంక్వయిరీ రిపోర్ట్ ఏమని వచ్చింది? ఏమి అడ్వయిజు చేశారు ? On whom the guilt is fixed? What action he has suggested? What action the Government has taken during this period?

శ్రీ ఎన్. యతిరాజారావు :— అధ్యక్షా, ఇందులో ఏమయితే వున్నదో నేను పేర్లు చదవడం జరిగింది. 5 ప్లస్ 3 మొత్తం 8 పేర్లు ఈ రెండు సొసైటీలకు సంబంధించిన వారి పేర్లు చదవడం జరిగింది. వీరి పైన ఏమి చర్య తీసుకోవాలనేది కూడా ఆ ఎంక్వయిరీ ఆఫీసర్ సజెస్ట్ చేయలేదు. అదే విధంగా అమవుంటు ఫిక్స్‌అప్ చేయడం జరిగింది. రిపోర్టు వేగ్‌గా వుండడం వలన యాక్షన్ డిలే అయిందనే వుద్దేశ్యంతో క్రింది ఆఫీసర్‌పైన తీసుకొనే చర్య క్రింద నేను ఏమి చేయాలనేది తరువాత పరిశీలిస్తాను. మొదలయితే ఈ కేసు చాలా వేరియేషన్స్ వున్నాయి. కాబట్టి అందుకొరకు పి. బి. సి. ఐ. డి. కి యివ్వాలని చెప్పినాము. ఇందులో దాచుకొనేది ఏమీ లేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నేను ఇప్పుడు వీరిది తప్పు వారిదితప్పు అనడం లేదు.

The question is, in a particular society there has been misappropriation. That is the complaint made to the Government Then an enquiry officer has been appointed to conduct the enquiry and submit the report. The Enquiry Officer followed the provisions of the Act, began the enquiry and submitted the report. What does that report say? Does the Report find anybody guilty or absolved the people? If the enquiry officer finds anybody guilty, take action against them. If he has absolved, why an enquiry once again to harass them?

శ్రీ ఎస్. యతిరాజారావు :— పెయిడ్ సెక్రెటరీ, ఫార్మర్ డిస్ట్రిక్ట్ మేనేజర్స్, మార్క్‌ఫెడ్ మేనేజర్ వీరందరికి సంబంధించినంతవరకు రిపోర్ట్ ఇచ్చినారు కాని దానిలో ఎవరి బాధ్యత ఎంత వున్నదనే రిపోర్ట్ వేగ్‌గా వున్నది. తరువాత డి.ఎల్.సి.ఓ. కూడా ఒక రిపోర్ట్ ఇచ్చినారు. ఈ కేసును సి.బి సి ఐ.డి.కి పంపించడం మంచిదని భావించి వారికి అప్పజెప్పడం జరిగింది.

Sri D K Samarasimha Reddy —I am not holding brief for anybody. I am asking from the point of view of its importance. నేను ఫండమెంటల్‌గా అడుగుతున్నాను ఇప్పుడు ఒక ఎంక్వయిరీ రిపోర్ట్ వచ్చినప్పుడు మామూలుగా మనందరికి తెలిసిన పద్ధతి ఏమంటే ఎంక్వయిరీ రిపోర్ట్ లోపల ఎంక్వయిరీ చేయబోయే ముందు ఆఫీసర్‌ను ఈ ఎలిగేషన్స్ మీద ఎంక్వయిరీ చేయమని స్పెసిఫిక్‌గా అడుగుతారు. అలా అడిగినప్పుడు ఎంక్వయిరీ చేసి ఎంక్వయిరీ రిపోర్ట్‌ను సబ్‌మిట్ చేసిన తరువాత ఆ ఎంక్వయిరీ ఆఫీసర్ ఫలానా అధికారి ఈ విధంగా డబ్బు మిస్‌అప్రోప్రియేషన్ చేసినారని కాని ఈ విధంగా చట్టానికి వ్యతిరేకంగా నడిచారని కాని ఇచ్చివుంటే చర్య తీసుకోండి. కటినాతి కటినంగా చర్య తీసుకోండి. శిక్షించండి, మేము వద్దనము. ఒక వైపు రిపోర్ట్ వచ్చింది. రిపోర్ట్ లోపల మంత్రిగారి జవాబు ప్రకారం ఏమీ లేదన్నప్పుడు మరల సి. బి. సి.ఐ.డి. ఎంక్వయిరిలోపల What are the politics that are involved in it? I am not trying to shield or protect anybody Why does the Government take up this kind of double enquiry? Where is the necessity? Why do you waste public money?

శ్రీ ఎన్. యతిరాజారావు:— ఈ విచారణను పగడ్బందీగా చేయించాలనే వుద్దేశ్యం తప్ప వేరేమి లేదు ఇప్పుడు అయిదుగురి పైన 95 వేల రూపాయలు, ఋగ్గురి పైన లక్షా, 15 వేల రూపాయలు ఈ ప్రకారంగా మిస్‌అప్రోప్రియేషన్ చేసారని రిపోర్ట్ యివ్వడం జరిగింది అలా అయినప్పుడు ఒక రెస్పాన్‌సిబిలిటీని ఫిక్సప్ చేయాలి. ఇది సెక్షన్ 52 ఎంక్వయిరీ క్రింద ఆడిట్ ఇన్‌స్పెక్షన్ చేసిన సందర్భంలో ఈ డిఫరెన్స్ రావడం జరిగింది. దీనిపైన వీరి రెస్పాన్సిబిలిటీ అనకుండా ఈ సందర్భంలో వీరు పని చేసిన ఆ ప్రదేశాలలో వీరి బాధ్యత వుందని చెప్పడం జరిగింది తప్ప ఎవరిపైన రెస్పాన్స్‌బిలిటీని ఫిక్స్‌అప్ చేయలేదు. దానిపైన డి. ఎల్. సి. ఒ. ను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేసిన తరువాత ఆయన చెప్పిందేమంటే దీనిని పరిశీలించిన తరువాత ఇది సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేస్తేనే దీనిలో ఫలితం వుంటుంది కానీ లేకపోతే ఫలితం వుండదనే వుద్దేశంతో మాకు రిపోర్ట్ పంపించడం వల్ల నిన్న దానిపైన నేను ఆర్డరు వేయడం జరిగింది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఈ రెండు సంఘాలలో నిధులు దుర్వినియోగం ఉ॥ 10-1 అయిన సంగతి ప్రభుత్వ దృష్టికి ఎప్పుడు వచ్చింది? విచారణకు ఎప్పుడు ఆదేశాలిచ్చారు? రిపోర్టు ఎప్పుడు వచ్చింది?

శ్రీ ఎన్. యతిరాజారావు :— విచారణకు ఆర్డర్ వేసింది 17–9–1987 న, రిపోర్టు 4–8–1988 నాడు వచ్చింది.

శ్రీమతి ఇ. సీతరామమ్మ :— నా నియోజకవర్గం లోని ఎల్లకొం[illegible] కొత్త ప్రెసిడెంటు వచ్చినా రికార్డ్సు ఇంతవరకూ అంద చేయలేదు. రికార్డ్సు [illegible] ప్రెసిడెంట్సు వచ్చిన చోట్ల అందచేయటానికై చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్ యతిరాజారావు .— ఒక్కొక్క జిల్లాలో రికార్డులు అందచే[illegible] కేసులు చాలా అరుదుగా 4, 5 తప్ప ఎక్కువ లేవు ఎక్కడైనా ఇవ్వకపోతే ప్రాసిక్యూషన్ చేసి రికార్డులు స్వాధీనం చేసుకోవలసిందని స్థానిక అధికారులకు అధికారం ఇవ్వడం జరిగింది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఈ రెండు సొసైటీల గురించి మంత్రిగారు తెలుసుకోవాలి. ఈ రోజు వరకూ కొత్తగా ఎన్నిక అయిన పాలక వర్గానికి రికార్డులు హ్యాండోవర్ చేయలేదు.

శ్రీ ఎన్ యతిరాజారావు :— సి.బి. సి.ఐ.డి. వారే రికార్డ్సు హ్యాండోవర్ చేసుకొని ఎంక్వయిరీ చేస్తారు.

శ్రీ పి. వెంకటపతి :— ఒక సంవత్సరం జరిగిన తరువాత కూడా రికార్డ్సు ఇప్పించకపోతే ఇక ఎడ్మినిస్ట్రేషన్ ఎందుకు? ఇవ్వటానికి నిరాకరించినవి ఎన్ని వున్నాయి?

శ్రీ ఎన్. యతిరాజారావు :— రాష్ట్రం మొత్తం మీద 150 సొసైటీల వరకూ అటువంటివి వుండవచ్చు. తప్పనిసరిగా వాటిపై చర్యలు తీసుకుంటాం. [illegible] ఇవ్వటానికి నిరాకరించిన వాటి గురించి ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాధానం చెప్పిస్తాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— స్వల్పవ్యవధి ప్రశ్న — వ్రాతపూర్వ సమాధానములు ముగిసినవి.

## సభా కార్యక్రమము

శ్రీ పి. జనార్దన రెడ్డి :— రాయలసీమ సోదరులు నిరాహార దీక్ష చేస్తున్నారు. హౌస్ ఆర్డర్‌లో వుంటే స్టేటుమెంటు చేస్తామని నిన్న మంత్రిగారు అన్నారు. ఇప్పుడు హౌస్ ఆర్డర్‌లో వుంది కనుక మంత్రిగారి చేత స్టేటుమెంటు చేయిస్తారా?

Sri A Dharma Rao —Yesterday, the Hon. Minister for Irrigation avoided to make a statement saying that the House was not in order. Now the House is in order. Let him make statement

శ్రీ మహమద్ జానీ :— ఈ రోజు ఉదయం బాగారెడ్డిగారు అడిగినప్పుడు ప్రశ్నల తరువాత అడగండి అన్నారు. ఇప్పుడు మంత్రిగారు ఇక్కడ లేరు. ఈ రోజు హౌస్ ఆర్డర్‌లో వుంది కనుక మంత్రిగారిని పిలిపించి స్టేటుమెంటు ఇప్పించాలని కోరుతున్నాను.

Sri A Dharma Rao —He himself said that he was going to make a statement

మిస్టర్ డిప్యూటి స్పీకర్.— మంత్రిగారిని పిలిపిస్తాను. స్టేటుమెంటు ఇప్పిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :— తెలంగాణాలో కూడా నీటి సమస్య గురించి, ఫండ్స్ ఎలొకేషన్‌లో జరుగుతున్న అన్యాయాన్ని గురించి మేము 304 రూల్ క్రింద ఇచ్చినప్పుడు అది ఈ రోజు వస్తుందని స్పీకర్ నిన్న తెలిపారు. ఈ రోజు ఎజెండాలో అసలు 304 క్రింద ఏవీ లేవు. అలాగే నాన్ ఎగ్రికల్చరల్ ల్యాండ్ ఎసెస్‌మెంట్ విషయం పైన ఇచ్చిన కాలెటెన్షన్స్ కూడా పోస్ట్‌పోన్ అవుతున్నాయి. ఆ రోజు మంత్రిగారు గొడవలో ఏదో చదివారు. దానిపైన చర్చ జరగలేదు, మేము ప్రశ్నలు అడగలేదు అది పూర్తి అయినట్లు కాదు. అవి ఎప్పుడు వస్తాయని అడుగుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఉ|| 10-20

శ్రీ ఎ. నరేంద్ర :— ఆ క్వశ్చన్ ఈ రోజు పోస్ట్ కాకుండా వేరే కాల్ అటెన్షన్స్ ఎట్లా పోస్ట్ అయినాయి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— స్టేట్‌మెంట్ రాలేదు. వచ్చిన తరువాత పోస్ట్ చేస్తాము ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి ఆరోగ్యం బాగా లేక రాలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర :— ఫస్ట్ కాల్ ఎటెన్షన్ నాన్ ఎగ్రికల్చర్ ల్యాండ్ ఎసెస్‌మెంట్ మీద ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— లెంగ్తీ స్టేట్‌మెంట్ అది. వచ్చిన తరువాత సర్క్యులేట్ చేస్తాము. సోమవారం వస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— తెలంగాణా ప్రాంతానికి సంబంధించి చర్చించడానికి ఈ రోజు అవకాశం ఇస్తామన్నారు. వాగ్దానం చేశారు. అవకాశం ఇస్తారా లేదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— స్పీకర్ గారు డెసిషన్ తీసుకుంటారు. కొంత మంది ఈ రోజు వద్దన్నారు. అది అడ్మిట్ అయింది.

శ్రీ ఎ. నరేంద్ర :— వద్దని ఎవరన్నారండీ? చర్చ కావాలనే కోరుతున్నాము. పక్షపాత ధోరణిగా ఉంది. రాయలసీమ ప్రాంతానికి అవకాశం ఇచ్చి ఇంకొక ప్రాంతానికి అవకాశం ఇవ్వకపోవడం బాగాలేదు పక్షపాత వైఖరికి నిదర్శనంగా ఉంది. కనుక ఈ విషయం ఈ విధంగా పోనీయరాదు. తప్పకుండా ఈ రోజునే తెలంగాణా ప్రాంతంపైన చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను చెప్పండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— చెప్పాను కదా? స్పీకర్ గారు నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ ఎ. నరేంద్ర :— 304 క్రింద ఇస్తామని ఈ రోజుకే అవకాశం ఇస్తామని వారు వాగ్దానం చేశారు. రాలేదు. ఎజెండాలో ఎందుకు లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— దాని గురించి మీకు వివరించి చెప్పాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి :— రెండు గంటల చర్చ ఈ రోజు ఉందనుకున్నాము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ప్రభుత్వం నుంచి సమాచారం తెప్పించడానికి స్పీకర్‌గారు వాయిదా వేశారు.

శ్రీ ఎ. నరేంద్ర .— మాకు ఇచ్చిన ప్రామిస్ సంగతేమిటి?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఏం మాట్లాడుతున్నారు మీారు?

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— రాయలసీమ సోదరులూ, మేమూ కూడా ఒకేసారి నోటిస్ ఇచ్చాము.

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్) :— పోడియం వద్దకు వచ్చి మేము కూర్చోలేదు. ధర్నా చేయలేదు. అంత మాత్రాన తెలంగాణా శాసన సభ్యులు చాతకాని వారు అనుకుంటే తప్పు. మేము కూడా పోడియం వద్దకు వచ్చి కూర్చోగలము. శాసన సభను స్తంభింపచేయగలము. తెలంగాణా ప్రాంతాన్ని చిన్నచూపు చూస్తున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర — ఇది మంచి పద్ధతి కాదు. సహించడానికి సిద్ధంగా లేము. అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్)

శ్రీ నాయని నరసింహారెడ్డి — రెండు నోటీసులూ ఒకేసారి ఇచ్చాము. వారిం అవకాశం ఇచ్చారు. మేము మర్యాదగా ప్రవర్తిస్తే మంచిగా అనిపించడం లేదా?

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర .— రాయలసీమకు సమయము ఇచ్చి, మాకు ఇవ్వలేదు. ఈ రోజే ఇవ్వాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ .— మీారు ఇచ్చిన దాని మీాద సమాచారం తెప్పించి స్పీకర్ గారు నిర్ణయం తీసుకుంటారని చెప్పాను. నేను వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటాను.

శ్రీ ఎ. నరేంద్ర .— తెలంగాణా మీాద చర్చించడానికి రేపు అనుమతి ఇస్తారా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ .— రేపు అని కాదు. స్పీకరుగారితో చర్చించి నిర్ణయం తీసుకుంటాను.

(ఇంటరప్షన్)

శ్రీ నాయని నరసింహా రెడ్డి :— తెలంగాణా సమస్య పైన చర్చ జరగాలి. పారుదల విషయంలో కానీ, ప్రాజెక్టుల విషయంలోకానీ, విద్యావిషయంలో కాని తెలంగాణా ప్రాంత వాసుల వాణిని వినిపించవలసి ఉంది. 304 రూల్ క్రింద నోటీసు ఇచ్చాము. ఈ రోజు అనుకున్నాము. రాలేదు.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

మిస్టర్ స్పీకర్ .— నేను చెప్పిన తరువాత, ఇంకా అసంతృప్తి ఉంటే చెప్పండి. 18వ తేదీ నాడు రాయలసీమ చర్చ పోస్టు చేశాము. వారు ఎడ్వాన్స్ నోటీస్ ఇచ్చారు. సి. ఎం. గారికి కరెస్పాండెన్స్ జరిపారు. ఫిక్స్‌డ్ డేట్ పెట్టారు. దానితో గవర్నమెంట్ ప్రిపేర్ అయింది. 19వ తేదీన తెలంగాణాపై చర్చ రావాలని పోస్టు చేశాము. కొంత మంది సభ్యులు వచ్చి, గవర్నమెంటు తరపునుండి కూడా కొందరు వచ్చి, తాము ప్రిపేర్ కాలేదని కనుక 23 లేదా 24 నాటికి పెడితే బాగుంటుందని అన్నారు సడన్‌గా అయింది. మెటీరియల్ గ్యాదర్ చేయాలి. కనుక ఫ్లోర్ లీడర్స్‌తో చర్చించి 25 లేదా 26 నాడు పెట్టాలనుకున్నాము ఇప్పుడు వస్తుంది దీనిలో ఎవరి జోక్యం లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) :— అధ్యక్షా, నాకు డిప్యూటీ స్పీకర్ గారు అవకాశం ఇచ్చారు ఒక సబ్మిషన్. ఈ శాసన సభ చరిత్రలో ఎప్పుడూ కూడా లాబీలో, వరండాలో గౌరవసభ్యులు సత్యాగ్రహం చేస్తుంటే మన సభ పాటికి సభ నడుపుకోవడం, వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిన సంఘటన లేదు నేను మనవి చేసేదేమంటే స్వయంగా ముఖ్యమంత్రిగారో లేకపోతే ఇర్రిగేషన్ శాఖా మంత్రి గారో వారి వద్దకు పోయి సమాధానపరచి లోపలికి ఈ పాటికే తీసుకువచ్చి ఉండాలి. సమాధానపరచ డానికి ఇప్పటికి ప్రయత్నం చేయకపోగా, ముఖ్యమంత్రిగారు పంజాబ్‌కి, ఢిల్లీకో, వెళ్లి నట్లు వార్తలు వచ్చాయి. ఈ సభను నిర్లక్ష్యం చేసి వెళ్లినట్లు తెలిసింది. సస్పెండ్ చేయబడిన గౌరవ సభ్యులు బయట కూర్చుని [illegible] నిరాహార దీక్ష చేస్తున్నారు. ఇప్పటికైనా సస్పెన్షన్ ఆర్డర్స్ రివోక్ చేసి లోపలికి పిలిచి, సమాధానపరచి, [illegible] సమస్య కనుక సమాధానపరచాలి. ఒకవైపు తెలంగాణా వారు కోరుతున్నారు వారికి అవకాశం ఇవ్వాలి. కృష్ణగారు కూడా సర్కారు గురించి అడిగారు వారికి ఇవ్వాలి. తప్పు లేదు. అందరికీ అవకాశం ఇచ్చి, రాష్ట్రమంతా బాగుపడేటట్లు చేయండి. ముందు, సత్యాగ్రహం చేస్తున్న శాసనసభ్యులను మీరయినా వెళ్లి సమాధానపరచండి. ఇది ప్రాంగణంలో జరుగుతోంది బయట కాదు. పట్టించుకోకుండా వదిలేస్తే మంచిది కాదు ఈ రాజ్యం మీది. దీని అధినేత మీరు. ఈ వరండాలో మీరే అధినేత. కనుక వారి పైగల సస్పెన్షన్ ఆర్డర్స్ రివోక్ చేసి, లోపలకు పిలవండి. మీరయినా వెళ్లి, వారిని సమాధాన పరచి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టరు స్పీకర్ :— నేను క్వశ్చన్ అవర్ అయిన వెంటనే లోపలకు వెళ్లి ఉ 10–30
శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పిన ప్రయత్నమే చేస్తున్నాను. ఫ్లోర్ లీడర్సును పిలవడం జరిగింది. గవర్నమెంటు రిప్రజెంటేటివ్సును పిలవడం జరిగింది ఎంతకాలం వారిని అక్కడ కూర్చోబెట్టేది, స్టేట్‌మెంటు చేస్తారా అనే విషయం గురించే ప్రయత్నం చేస్తున్నాను. 2. తెలంగాణా ఇష్యూ గురించి ఫ్లోర్‌లీడర్సుతో సంప్రదించి ఒక డేట్ ఫిక్స్ చేయడం జరిగింది. 3. సభాపతిగారు వెళ్లి వారితో మాట్లాడలేదని శ్రీనివాసులు రెడ్డిగారు అన్నారు నేను వెళ్లి చేయడం శ్రీనివాసులురెడ్డిగారికి తెలియదేమో. వారి సౌకర్యాలు — వారికి రూమ్ ఎలాట్‌మెంటు సౌకర్యం అంతా చేయడం జరిగింది వారిని సభలోకి తీసుకొని రావాలని అంటే నిన్ననే అడిగాను — వారిని రెజ్యూమ్ చేయమని.

శ్రీ ఎ. సత్యనారాయణ (తుని) :— అధ్యక్షా, మా కోస్తా ఏరియా డిస్కషనుకు కూడా అనుమతించాలి.

మిస్టర్ స్పీకర్ :— మీకు కూడా అవకాశం ఇవ్వడం జరుగుతుంది. నిన్న నేను మెంబర్సును అడిగాను — రెజైన్ చేయండి, సభ సక్రమంగా జరుగుతుంది అని వారు రెజైన్ చేయకపోతే వారిని ఎలాగ తీసుకొని వచ్చి కూర్చోబెట్టేది వారు ఒక నిర్ణయానికి రావాలి సత్యాగ్రహం విరమించుకొంటున్నామని నిర్ణయానికి వస్తే వారిని తప్పకుండా ఆహ్వానిస్తాము అప్పుడు సస్పెన్షన్ అనేది ఉదయించదు నా మైండు చాలా క్లియర్ చేసాను తెలంగాణా ఇష్యూ గురించి కూడా ఇప్పుడే మాట్లాడాను. మీరు ఆందోళన చెందకముందే నేను మాట్లాడాను ఈ స్టేల్‌మెంటు పూర్తిగా ఎట్లాగ పోవాలి అనేదానికి నేను లోపల కూర్చున్నాను. నాకు 10, 15 నిమిషాలు అవకాశం ఇస్తే అందరితో చర్చించి ఏమి నిర్ణయానికి వస్తామో చెప్పగలను. నా మీద ఎక్కువ బాధ్యత ఉంది నా మీద ఎక్కువ బరువు ఉంది. ఇప్పుడు వారు నా ప్రిమిసెస్‌లో ఉన్నారు వారిని లోపలకు తీసుకొని రావాలా, బైటకు వెళ్ళగొట్టాలా అనేది నేను ఈవేళ నిర్ణయించుకోవాలి ఎల్లుండి సెలవు కదా.

Sri P Ramachandra Reddy (Sangareddy).—I must thank the Chair for the patience and tact in tackling yesterday's situation. I also thank all the Members on both sides for the restraint they maintained yesterday Many of you might have not seen, you know some of us have seen during the Telengana and Andhra agitations A lot of restraint is necessary specially Hon'ble Members sitting here Yesterday it went on well, I wish today some solution will come If Chief Minister had been there, I was confident, he would have declared something or other To-day I appeal to the Government through you that some settlement should come After all what are they asking? 13 projects—for those projects what is your programme, they want

Mr. Speaker —Government has to come up with a statement.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :— అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ :— ఏమి వేణుగోపాలచారిగారూ, మీరు అదిలాబాదు జిల్లా గురించి మాట్లాడతారా?

డాక్టర్ ఎస్ వేణుగోపాలాచారి :— అధ్యక్షా, నిన్న రాయలసీమ సోదరులు రాయలసీమ సమస్య గురించి ఆందోళన చేసారు. అదేవిధంగా తెలంగాణా సమస్య గురించి, ఆంధ్ర సమస్య గురించి కూడా మీకు నోటీసులు ఇచ్చారు. అసలు భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నది. దీనిని గురించి మేము 304 క్రింద నోటీసు ఇచ్చాము. దయచేసి మీరు దానిని అనుమతించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పట్ల నిర్లక్ష్య దోరణి అవలంభిస్తున్నది.

శ్రీ పి రామచంద్రారెడ్డి :— మేము సెంట్రల్ గవర్నమెంటు ఏజెంట్స్ము కాము ఇక్కడ. మీాకు దమ్ములుంటే మీారు సెంట్రల్ గవర్నమెంటునుంచి తెచ్చు కోండి. ఈవిధంగా ప్రొవోక్ చేయకండి. అది మంచి పద్ధతి కాదు.

**Sri R. Rajagopala Reddy (Lakkireddipalli) :—I am very grateful for the extreme concern that you have shown It is very kind of you. You have done very well** ప్రభుత్వం ఇదిఏదో తేలికగా తీసుకున్నట్లు కని పిస్తుంది. చాలా తేలికగా, ఆషామాషిగా వారు వచ్చారని అనుకోవద్దు. చారిత్రక మైన నిర్ణయాలు నిన్న ముఖ్యమంత్రిగారు చేసారు. హైదరాబాద్‌కు నీరు సప్లయి చేయడమనేది సామాన్యమైన విషయం కాదు. చాలా వ్యయంతో కూడినటువంటి పని అదేవిధంగా పులిచింతల ప్రాజెక్టు ప్రకటించారు అందువల్ల ఈ ఏర్ప రావడం, ఈ సమస్య ఉత్పన్నం కావడం జరిగింది. అకస్మాత్తుగా దానంతట అది రాలేదు ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్న సందర్భంలో ఈ సమస్య ఉత్ప న్నం అయింది రాయలసీమకు 100 సంవత్సరాల చరిత్ర ఉంది. అది దుర్భిక్ష ప్రాంతం. అక్కడక్కడ దుర్భిక్ష నివారణకు కొన్ని ఏర్పాట్లు చేసినప్పటికి అసలు సమస్య పరిష్కారం కాలేదు. అందువల్ల ఈ సమస్య వచ్చింది మీారు ఏమి చేయదలచు కున్నది చెప్పవలసిన అవసరం ఉంది. ఆ సభ్యుల సస్పెన్షన్‌ను మీారు రివోక్ చేయాలి — వారు వచ్చినా రాకపోయినా దీనిని ప్రభుత్వం ఆషామాషిగా తీసుకొన డానికి వీలులేదు స్వాతంత్ర్య చరిత్ర మీాకు తెలుసు. 100, 150 సంవత్సరాల తరువాత ఒక ఊపు వచ్చిందనేది మీాకు తెలుసు. డు ఆర్ డై అనే నిర్ణయం అప్పుడు వచ్చింది. అప్పుడే క్విట్ ఇండియా మూవ్‌మెంటు కూడా వచ్చింది. అదేవిధంగా ఇప్పుడు కూడా డు ఆర్‌డై అనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. శ్రీ పి. రామచంద్రారెడ్డిగారు చెప్పారు. మీారు నిర్ణయాలు చేసి తక్షణమే అమలుచేయడానికి ప్రయత్నం చేయకపోతే విపరీతమైన పరిణామాలకు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిక చేస్తున్నాను. మీారు ప్రభుత్వానికి సరైన సలహా ఇచ్చి దీనిలో సరైన ఏర్పాటు చేయకపోతే ఇది ఏ రూపం దాలుస్తుందో చెప్ప లేమని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— అదే ప్రయత్నంలో ఉన్నాను. మీారు కూడా నాతో సహక రించాలి. నేను లోపలకు అందుకే పోయాను. ఇక్కడ గొడవ జరుగుతూ ఉంటే రావలసి వచ్చింది. నేను గవర్నమెంటును, అపోజిషను లీడర్సును పిలిచి మాట్లాడ తాను 10, 15 నిముషాలలో.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభను వదలిపెట్టి వెళ్లిపోయాడు కనుక దానికి నిరసన తెలుపుతూ వాకవుట్ చేస్తున్నాను.

( శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు సభనుంచి వాకవుట్ చేసిరి )

శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్నం — 1) :— అధ్యక్షా, తమరు స్త్రీల సమస్యలపై స్వల్పకాలిక చర్చను ఈవేళ సాయంత్రం 4 గంటలకు అనుమతించారు. ఆ రోజున మా అందరి అభ్యర్థనతో దీనిని అనుమతించారు. చాలా సంతోషం.

కాని దీనిలో చిన్న వివక్షత చూపించారు. ఉదయం 10, 11 గంటల మధ్య చర్చకు అవకాశం కల్పించకుండా సాయంత్రం 4 గంటలకు అవకాశం కల్పించారు. రాయలసీమ సమస్యపై ఉదయం 9–30 ని [illegible] అనుమతించారు. దీనికి ఎంతో పబ్లిసిటీ రావాలి, ప్రజలందరూ తెలుసుకోవాలి. అందుచేత రేపు ఉదయం 10, 11 గంటలకు చర్చకు అనుమతిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

ఉ. 10–40 శ్రీ పి.వి.వి. విద్యాసాగరరావు – అది కరెక్టే. మోర్నింగుకు మార్చండి.

శ్రీమతి ఎ. భానుమతి.— ఈ విషయంలో చాలా అన్యాయంగా విచక్షణ చూపుతున్నారు

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) — అధ్యక్షా, తమరు అమూల్యమైన సమయాన్ని కాపాడండి

మిస్టర్ స్పీకర్ — భానుమతి గారు నేను పార్షియాలిటీ చూపుతున్నాను అని అంటున్నారు కదా, అటువంటప్పుడు నేను జస్టిస్ ఎట్లాగు చేస్తాను.

శ్రీమతి ఎ. భానుమతి:— ఉదయం అయితే ప్రజలు తెలుసుకుంటారని నా ఉద్దేశ్యము. ఆవిధంగా ఏర్పాటు చేయండి. రుణపడి ఉంటాను. నన్ను తప్పుగా అర్థము చేసుకోనద్దు అధ్యక్షా. క్షమించండి ఈ చర్చ మోర్నింగు సమయంలో చర్చించేందుకు అవకాశం యివ్వండి అధ్యక్షా

మిస్టర్ స్పీకర్.— మోర్నింగు టైము లో క్వశ్చన్స్, కాలింగ్ ఎటెన్షన్స్ రూలు 304 లు 11 గంటల వరకు జరుగుతుంది ఆ తరువాత గవర్నమెంటు బిజినెస్ తీసుకుంటాము. నిన్న రాయలసీమ విషయం అనివార్య పరిస్థితుల వలన దానికున్న ప్రాముఖ్యతను బట్టి ఉదయం చేపట్టడం జరిగింది. సాయంత్రము టు అవర్ డిస్కషన్సు జరుగుతాయి రూల్సు ప్రకారమే జరుగుతున్నాయి. దీనికి మీరు సఫిక్స్‌లు, ప్రిఫెక్స్‌లు, ఎడ్జక్టివ్స్ పెట్టి మాట్లాడితే ఎట్లాగు?

శ్రీమతి ఎ. భానుమతి:— అదేం లేదండి.

మిస్టర్ స్పీకర్.— ప్రెస్ వారు ఉదయం సాయంత్రము ఉంటారు ....... సాయంత్రము నాలుగు గంటలకు ఉండవలసిందిగా నేను ప్రెస్ వారిని రిక్వెస్ట్ చేస్తాను. ప్రెస్‌వారు ఉంటారులెండి...

శ్రీమతి ఎ. భానుమతి:— థాంక్యూ వెరీ మచ్......

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):—కృష్ణా జలాల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ శాసనసభా వేదిక మీాది నుంచి ఒక ప్రకటన వెలువడే ముందు తెలంగాణా ప్రాంతమునకు సంబంధించి శాసనసభ్యులు కృష్ణా జలాల పంపిణీ గురించి ఎలోకేషను గురించి వారికున్న హక్కుల గురించి వారు ప్రజలకు ఈ శాసనసభా వేదిక ద్వారా తెలియచేసేందుకు అవకాశం యిచ్చిన తరువాతనే ప్రకటన చేయిస్తే బాగుంటుంది. లేకపోతే ముందుగా ప్రకటన చేస్తే క్లిష్టమైన పరిస్థితులు ఉత్పన్నమయ్యే ప్రమాదం

ఉంది కాబట్టి ముందుగా మాకు కూడా టైము కేటాయించి మాకున్న హక్కులు వివరించిన తరువాత స్పష్టమైన విధాన ప్రకటన చేయిస్తే బాగుంటుంది.

శ్రీ మహ్మద్ జానీ:— నల్లగొండ జిల్లాలో యం. వి. కృష్ణారావు గారిని, చక్రపాణి గారిని, మల్లికార్జున శర్మ గారిని అరెస్టు చేసి విడుదల చేసినట్లుగా మొన్న హవుస్‌లో హోం మంత్రిగారు సభలో చెప్పారు. అట్లాగు కాలేదు. నేను, ధర్మారావు గారు తెల్లవారుజామున మూడున్నర గంటలకు... ..

మిస్టర్ స్పీకరు:— ప్రివిలేజు మోషను అండర్ కన్సిడరేషను ఉందని నేను రిప్లయి యివ్వడం జరిగింది.

శ్రీ మహ్మద్ జానీ:— రూలు 304 క్రింద నోటీసు యిచ్చాము. దాని గురించి......

శ్రీ ఎ. ధర్మరావు:— ప్రివిలేజు ఇష్యూ అంగీకరించడం అనేది ఒక సమస్య. నల్లగొండ జిల్లాలో పానుగోడు గ్రామంలో కాంగ్రెసు వారిని వారి ఊళ్ళోకి రానివ్వకుండా అడ్డము కొడుతున్నారు. వీరి వరి నార్లు నాశనము చేస్తున్నారు. అంతా ధ్వంసము చేస్తున్నారు. దీని విషయంలో 304 యిచ్చాను. దానికి సమాధానం యివ్వలేదు. ప్రివిలేజు మోషను ఎడ్మిట్ చేయాలి.

మిస్టర్ స్పీకరు:— నేను చెప్పాను. I wont pass any orders here.

శ్రీ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి:— మెదక్ జిల్లా కృష్ణాపురం గ్రామంలో సక్సలైట్లు అనే పేరుతో యిద్దరు దొంగలు ఒక లంబాడి యువతిని సామూహిక మానభంగం చేశారు. నేను దీని విషయంలో 304 యిచ్చాను. దీని విషయంలో యస్ ఐ కి చెప్పవలసిందిగా మంత్రిగారికి కూడా చెప్పాము. యస్ ఐ గారికి చెబితే వారి మీద యాక్షను తీసుకోవ డానికి వీలు అవుతుంది. అక్కడ ప్రజలంతా భయ భ్రాంతులవుతున్నారు. 304 అనుమతించండి.

మిస్టర్ స్పీకరు:— Nobody is serious about the house business దానికి రిజల్ట్సు తీసుకోవాలని అనుకుంటున్నాను. ఏదైనా విషయం ఉంటే నన్ను వచ్చి చాంబరులో కలిసి చెప్పండి.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:— జంటనగరాలలో మంచినీరు గురించి రూలు 304 క్రింద యిచ్చాను. గండిపేటలోను, హిమాయత్ సాగరులోను నీళ్లు నిండినవి. మన జంటనగరాలలో రెండు రోజులకు ఒకసారి అర్ధరాత్రి పూట యిస్తున్నారు. రోజూ నీళ్ళు జంటనగరాలకు యివ్వాలని నేను రూలు 304 క్రింద యిస్తే ఆ నోటీసును తమరు రిజెక్టు చేశారు. మునిసిపల్ మినిస్టరు గారికి చెప్పి జంటనగరాలకు రోజూ నీరు వచ్చేటట్లు చేస్తే బాగుంటుంది. దయచేసి దీనిని పరిష్కరించాలని కోరుతున్నాను. మీకు కూడా జంటనగరాల మంచినీటి పరిస్థితి తెలుసు.

మిస్టర్ స్పీకరు:— మీరు చెప్పినది విన్నాను. నాకు నేనుగా డిసైడు చేయలేను. మీకే కాదు మాకు కూడా కావాలి నీళ్లు. ఆలోచిద్దాం. కూర్చోండి.

శ్రీ నాయని నరసింహా రెడ్డి -- అధ్యక్షా యిందాక వెంకటేశ్వరరావు గారు చాలా ప్రాముఖ్యమైన విషయం చెప్పారు. కృష్ణా జలాల సి రి..లో మంత్రిగారు ప్రకటన చేసే ముందు తెలంగాణా వారి యొక్క వాయిస్ కూడా విన్న తరువాత మంత్రిగారు కృష్ణా జలాల మీద ఒక సమగ్రమైన స్టేటుమెంటు యిస్తే బాగుంటుంది. వెంకటేశ్వరరావు గారు చెప్పిన విషయం చాలా కరెక్టు. కృష్ణా జలాల పంపిణి సమస్య తెలంగాణా రాయలసీమకు చాలా కీలకమైన సమస్య. ముడిపడి ఉంది. . .

మిస్టర్ స్పీకర్:— నేను ఆలోచిస్తాను.

శ్రీ ఎ. లక్ష్మినారాయణ (మిర్యాలగూడ):— పానుగోడు గ్రామంలో కాంగ్రెసు వారు కాల్పులు కాల్చారు. మాజీ పంచాయితీ మండలి సర్పంచ్ తమ్ముడుని హత్య చేసి యింటిలో ఉన్న డబ్బు వగైరాలు దోచుకొని పోయారు. నేను 304 క్రింద యిచ్చాను ఈ విషయాన్ని. చర్చకు రాలేదు. దయచేసి దీని మీద చర్చించడానికి అవకాశం యివ్వండి.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):— అరసపల్లి మండలం నాగారం గ్రామంలో 7 వ తేదీన పోలీసులు కన్నబోయిన కాశయ్యను తీసుకుని పోయారు రెండు రోజుల నుంచి కనపడడం లేదు. వారు ఆందోళన చెందుతున్నారు. అతని కొడుకు కన్నబోయిన రామలింగం మీద కాంగ్రెసు వారు దాడి చేసి కాళ్ళు చేతులు విరగొట్టారు. దీని విషయంలో విచారణ చేయించవలసిందిగా తను ద్వారా హోం మినిస్టరు గారిని కోరుతున్నాను.

శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తరపల్లి):— పవిత్రమైన శాసన సభా ప్రాంగణములో అనేక సమస్యల మీద ఉత్పన్నమవుతున్న కార్యక్రమాలపై, నిర్ణయం చేసే
ఉ. 10. 50 అధికారం తమరికి వుంది. ఇందులో శంకించవలసిన అవసరం లేదు. ముఖ్యంగా ఈనాడు సభలో జరుగుచున్న విషయాన్ని ఒకసారి అవగాహన చేసుకుంటే, ఈ రాష్ట్రములో ప్రాంతీయ తత్వాలు గాని, విభేదాలు గాని, కులమతాలు గాని లేవు. అటువంటి ఈ రాష్ట్రములో, మరల ప్రాంతీయ అభిమానాలు రెచ్చగొట్టే విధంగా ప్రజల్లో కల్లోలం సృష్టించే ప్రయత్నం జరుగుచున్నట్లు కనిపిస్తున్నది. తమరు ఈ సభలో అనేక మంది సభ్యులకు అవకాశాలిస్తున్నారు. ప్రాంత మంటే, జిల్లాలోని వారి వారి నియోజకవర్గం గురించి మాట్లాడుకోవచ్చు గ్రామాల గురించి మాట్లాడుకోవచ్చు. అన్ని విషయాలను చర్చించుకునే ఈ సభలో, మరల వేరు వేరు ప్రాంతీయ అభిమానాలను గురించి మాట్లాడి, ప్రశాంతంగా వున్న రాష్ట్రాన్ని కల్లోల పరచేవిధంగా ప్రయత్నించవద్దని మనవి చేస్తున్నాను. స్త్రీలు గాని, పురుషులు గాని మతం గాని భేదంలేని రాష్ట్రములో కల్లోల పరిస్థితులు రానివ్వకూడదు.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయములు

(1) నల్గొండ జిల్లాలో బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకానికి నిధులను విడుదల చేయుటను గూర్చి.

గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ జి. రాజేశం గౌడ్):— 1987–88 సంవత్సరానికి బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం క్రింద రూ. 120.80 కోట్ల అంచనా వ్యయంతో 1.45 లక్షల గృహాల నిర్మాణానికి 14–7–1987 తేదీన సాంఘిక సంక్షేమ (ఎన్) శాఖ జి. ఓ. ఎం. ఎస్. నెం. 175లో మంజూరుచేయడంజరిగింది. 14–7–1987 తేదీ ప్రభుత్వ మెమో నెం. 430/ఎన్1/87–1 లో ఇళ్ల కేటాయింపు జిల్లాలవారీగా జరగాలని ఉత్తర్వు చేయుడం జరిగింది. నల్గొండ జిల్లాకు 7,500 గ్రామీణ శాశ్వత గృహాలు, 200 పట్టణ శాశ్వత గృహాలు కేటాయించడం జరిగింది. పైన తెలియజేసిన ఇళ్ల నిర్మాణం కోసం రూ. 6.24 కోట్ల మొత్తం కావల్సి వుంది.

1987–83 సంవత్సరానికి 7500 గ్రామీణ శాశ్వత గృహాలు మంజూరు చేయుడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషను లిమిటెడు మేనేజింగు డైరెక్టరు తెలియజేశారు. కాగా జిల్లాలో 1988 జూన్ మాసాంతానికి 3,7‌8 గృహాలు నిర్మాణం పూర్తయింది పట్టణ శాశ్వత గృహాల నిర్మాణం ఇంకా చేపట్టవలసి వుంది. జిల్లా సాధించిన నిర్మాణాత్మక ప్రగతి ఆధారంగా ఇంతవరకు 23‌ 65 లక్షల రూపాయలు (నగదుగా రూ. 200 లక్షలు, ఇతర రూపేణా అంటే సిమెంటు రూపంలో రూ. 39 65 లక్షలు) విడుదల చేయడం జరిగింది. ఏ దశలో కూడా నిధులు లేని కారణంగా పథకం అమలు జరపడాన్ని ఆపివేయలేదు. ప్రయోజనం పొందే వారికి కూడా ఏ విధమైన ఇబ్బంది కలుగలేదు జిల్లా సాధించిన నిర్మాణాత్మక ప్రగతి, ఖర్చు వరాల ఆధారంగా పథకం అమలు కోసం ఇంకా కావలసిన మొత్తాలను త్వరలోనే విడుదల చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్ రాఘువరెడ్డి :— మంత్రిగారు చెప్పిన దాన్ని చూస్తే ఆశ్చర్యంగా వుంది. 7500 పక్కా గృహాలను మంజూరు చేశాము, 3 వేలపై చిల్లర గృహాలు పూర్తి అయ్యాయని అన్నారు. వారిచ్చిన రు. 6.83 కోట్లలో 7,500 గృహాలకు గాను యిచ్చినది రు 2.30 కోట్ల రూపాయలు. 2 30 కోట్ల రూపాయలలో సగము ఇండ్లు పూర్తి అయ్యాయి. 6 80 కోట్లకు గాను ఇక ఎవరికి మేము పైసలు యిచ్చేది లేదని, ఇప్పటికే చాలా ఇచ్చామని అంటున్నారు. మంత్రిగారు చెప్పిందే, వాని వెనక్కి వెళ్లి చూచుకొమ్మని కోరుతున్నాను అధికారులు మిమ్మలను ప్రక్క త్రోవలు పట్టిస్తున్నారు. ఎం. డి. గారికి మా జిల్లా మీద కక్ష ఏమైనా వుందా? నాకు అర్థం కావడం లేదు. నేనొకసారి వెళ్లి రిప్రజెంట్ చేస్తే, డబ్బులు లేవని అన్నారు జిల్లా కలెక్టరుగారి దగ్గరకు వెళ్ళ, అక్కడ జిల్లా క్రింద కోటిరూపాయలు వున్నాయని వారు చెప్పారు. నేను కలెక్టరును అడిగాను. ఆయన మొదలు నా దగ్గర పైసలు లేవని చెప్పారు. ఈ విధంగా ఆ ఎం. డి. మంచి నిజాయితీగా చెప్పిన పెద్ద మనిషియని అనుకొన్నాను. ఇక్కడకు వచ్చిన తరువాత, గత సంవత్సరములో మంజూ

రయిన ఇండ్లలో కొన్ని గుడిసెలను కూలగొట్టుకొని, గుడిసె క్రింద పునాది తీసుకొని, ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తున్నారు. కొంప కట్టుకోడానికి వాళ్లకు పైసలు లేవు. ఇదేమి న్యాయం ? ఈ బడ్జెటులో కూడా డబ్బులు రాకపోతే వచ్చే బడ్జెటులో వస్తుందా ? అవతలి బడ్జెటులోనైనా వస్తుందా? 6 కోట్ల 85 లక్షలకు గాను కనీసం రు. 4 కోట్లు అయినా ఇవ్వకుండా ఇండ్లను పూర్తి చేయమని అంటే ఇదేమి పద్ధతి? ఇంతకంటే అన్యాయం ఏముంది ? పోయిన బడ్జెటు పోయింది. ఈ బడ్జెటులో ఆరు మాసాలు అయిపోయింది. వున్న మిగిలిన పిరియడ్‌కు రెండు కోట్ల రూపాయల చిల్లర ఇచ్చామని అంటున్నారు. రు. 6 కోట్ల 85 లక్షలకు మిగిలిన ఇండ్లు ఎట్లా కడతారు? ఎట్లాసంభవం? అసలు వారిదగ్గర డబ్బులుంటే—అసలు ఆయన వుంటే, ఈ మంగలాయన ఎందుకంటాను? పేద వారిని యిబ్బంది పెట్టడం కాదా ?

శ్రీ జి. రాజేశం గౌడ్ :— రాఘవరెడ్డిగారు వారి ఆవేదన, వారు మాట్లాడిన విషయాలు—పేదల కోసము తొందరగా గృహాలు నిర్మించాలని వారు కోరిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఎక్కడా, భారత దేశములో ఇటువంటి స్కీము టేకప్ చేయలేదు. ...

(ఇంటరప్షను)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎక్కడా జరగలేదు. మీరే యిచ్చారు. ఆ కీర్తి మీదే అంటే, మీ మాట విని వారికి చెప్పినందువల్ల మా జుట్టు పట్టుకోకుండా వుంటే చాలు.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :— రాఘవరెడ్డి గారు చెప్పినట్లుగా భారత దేశములో ఎక్కడా .. ...

శ్రీ జి. రాజేశం గౌడ్ :— ఎం. డి. గారికి కక్ష మాత్రం ఏమీ లేదు. వారు ఈ రాష్ట్ర వ్యక్తి కాదు. బయటి రాష్ట్రము నుండి వచ్చినవారు. చాలా ఆనెస్టుగా పని చేసే వారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అయితే, మంత్రి గారికే వుందేమో ?

శ్రీ జి. రాజేశం గౌడ్ .— మాకు ఎలాటి అభిప్రాయం లేదు. ఇప్పటి వరకు 44 వేల 73 ఇండ్లను నల్గొండ జిల్లాకు ప్రభుత్వము కేటాయించడం జరిగింది. అందులో 39,224 ఇండ్లు పూర్తి అయ్యాయి. రు. 21.61 కోట్ల వరకు గత సంవత్సరములో... . .

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— నేను ఎన్ని ఇండ్లు నల్గొండలో కట్టారని అడగడం లేదు. పోయిన సంవత్సరం మీరు ఇంతకు ముందుగానే చెప్పినట్లు 7,500 ఇండ్లు మంజూరు చేశారు. వాటి కొరకు రు. 6.85 కోట్లు కావలెను. దానికి గాను రు. 2.30 కోట్లు మీరు యిచ్చారు అని చెప్పారు. తతిమ్మ డబ్బు సంగతి ఏమిటని అడిగితే 40 వేల ఇండ్లు కట్టామన్ని అంటారేమిటి?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— స్పెసిఫిక్ పాయింట్ చెప్పండి.

శ్రీ జి. రాజేశం గౌడ్ :— రాఘవరెడ్డిగారు పేదలు యిబ్బంది పడుతున్నారు అని చెప్పుతూ, వారి ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. చాలా సంతోషం. ఇక్కడ అధికారుల తప్పు లేదు. 20 లక్షల రూపాయలు నిధులు ఇంకా మిగిలి వున్నాయి. రాఘవరెడ్డి గారు కోరినట్లుగా మొదట ఆ జిల్లాకు 50 లక్షల వరకు మంజూరు చేయడానికి సిద్ధంగా వున్నాము. అయితే వాటికి కొన్ని నారమ్స్, పాలసీలున్నాయి. అధికారులకు రిక్వెస్ట్ పంపితే మేము రిలీజు చేయడానికి ఏ యిబ్బంది లేదు. హవుసింగ్ కార్పొరేషన్ దగ్గర నిధులున్నాయి. బేస్‌మెంట్ లెవెల్‌లో 1/3 రిలీజ్ చేస్తాము. వారు గత జూన్‌లో 3,500 ఒకే నెలలో కంప్లీట్ చేశారు. ఈ సందర్భములో కొన్ని జిల్లాలో చూస్తే, చిత్తూరు జిల్లాలో చాలా వరకు తీసుకొన్నారు. మేము లింటల్ లెవెల్‌లో 1/2 ఇస్తాము. రూఫ్ లెవెలో 2/3 ఇస్తాము. రూఫ్ కాస్ట్‌లో 3/4 ఇస్తాము. కేంద్ర పాలసీ ప్రకారం రిలీజ్ చేస్తాము. నల్గొండ జిల్లాలో సిమెంటు అదనంగా దొరికే అవకాశం వుంది. జిల్లా అధికారులకు, హవుసింగ్ మానేజరుకు, కలెక్టర్లకు అధికారాలిచ్చాము. 37 లక్షల రూపాయల నాన్‌లెవీ సిమెంటు తీసుకోవడం జరిగింది. ఫండ్సు రిలీజ్ చేయడంలో హవుసింగ్ కార్పొరేషన్ గాని ప్రభుత్వానికి గాని పొరపాటేమి లేదు. రిలీజు చేయడంలో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధికారుల తప్పు లేదు, నల్గొండలోనే అధికారుల ఉ. 11-00
తప్పు ఉంది అంటున్నారు, అధ్యక్షా. రాష్ట్రంలో ఇతర జిల్లాల కన్న ఎక్కువ ఇక్కడ ఇళ్ళు కట్టారు. వారు ఇచ్చిన ఇళ్లు బలహీన వర్గాలకు. మొదలు కట్టిన తరువాత డబ్బులు ఇస్తాము అంటున్నారు. ఇప్పుడు వారు చెప్పిన దాని ప్రకారమే నాలుగు వేల ఇళ్ళు పూర్తి అయినాయి. జూన్‌లో పూర్తి అయ్యాయి. బలహీన వర్గం వాడు డబ్బులు మూట కట్టుకుని కూర్చోడు కదా. వారికి ఇవ్వకపోతే ఎట్లా ? మమ్ములను అడగలేదు అంటున్నారు. జిల్లా పరిషత్తు తీర్మానం చేసి పంపింది. రెండు కోట్ల రూపాయలు పంపమని ప్లానింగు బోర్డు తీర్మానం చేసి పంపింది, ఇంకా ఏమి కావాలి? పేద జనంతో పరాచికాలు అడుతున్నారు. మీరు డబ్బు ముందు ఇవ్వాలి గాని కట్టిన తరువాత కూడా ఆలస్యం చేస్తే ఎట్లా మంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకోవాలి, రు. 2 కోట్లు ఇప్పటికైనా రిలీజు చేయాలి.

శ్రీ జి. రాజేశం గౌడ్ :— జిల్లా పరిషత్తు నుంచి గాని ప్లానింగు బోర్డు నుంచి గాని మాకు రిక్విజిషన్ అందలేదు. జిల్లాకు సంబంధించిన మంత్రి జానారెడ్డి గారు చెప్పినప్పుడు వెంటనే డబ్బు రిలీజు చేయడం జరిగింది. ఇప్పుడు గవురవనీయ రాఘవ రెడ్డి గారు పేదల గురించి ఆవేదన పడుతూ తెలియజేశారు. ఈ రోజే తక్షణం రు. 50 లక్షలు రిలీజు చేయడం జరుగుతుంది. మేము పట్నణ ప్రాంతాలలో హవుసింగుకి 400 ఎలాట్ చేస్తే కూడా అది గ్రవుండు కాలేదు. దానిలో 200 మాకు అవసరం లేదని అధికారులు చెప్పారు. పట్టణ ప్రాంతాలలో కూడా ఎలాంటి నిధుల కరువు లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కడుపు నొప్పి అంటే కళ్లకి మందు వేసినట్లు ఉంది. అసలు కట్టిన ఇళ్లకు పైసలు ఇవ్వలేదు అంటే పట్టణంలో ఇచ్చాము అంటారు. నాలుగు వేల ఇళ్లు పూర్తి అయినాయని వారే చెప్పినారు. వాటికి సరిపడ అయినా రిలీజు చేయండి. ఇది ఎట్లా ఉంది అంటే అత్తకు బువ్వ పెట్టావా అంటే అత్త బువ్వ వద్దంటోంది అని చెప్పి ఆమెదగ్గరకు వెళ్లి అత్త ముక్కుపుడక పెట్టుకుంటావా అంటే నాకెందుకే అంటే బువ్వ వద్దంటోంది చూశావా అని చెప్పినట్లు ఉంది.

శ్రీ జి. రాజేశం గౌడ్ :— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం ప్రభుత్వం పూర్తిగా అవగాహన చేసుకోవడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి .— కట్టిన ఇళ్లకు సరిపడ డబ్బు ఇచ్చారా? సూటిగా జవాబు చెప్పమనండి. లేకపోతే లేదు అని చెప్పండి. గృహ నిర్మాణం గురించి స్కీమును గురించి చాల చర్చలు చేస్తున్నాము. దీనికి ఒక అర్ధగంట కేటాయిస్తే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు చాల ఆందోళనగా ఉన్నారు కాబట్టి హవుసింగు విషయంలో అర్ధగంట డిస్కషన్ ఎలా చేస్తున్నాను

శ్రీ జి. రాజేశంగౌడ్ .—ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. సోషల్ వెల్ఫేర్ డిమాండు కూడా ఈ వేళే ఉంది. అర్ధగంట డిస్కషన్ బహుశ అవసరం లేదని గౌరవ అధ్యకుల వారికి మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా ప్రతి జిల్లాకు రు 50 లక్షల చొప్పున ఈ రోజు కేటాయించడం జరుగుతుంది దీనిలోగా వెంకటపతిగారు గుంటూరు జిల్లా గురించి అడిగారు. గుంటూరు జిల్లా పరిస్థితి చాల మెరుగుగానే ఉంది.

(ఇ టరప్షను)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— రు. 50 లక్షలు ఇస్తాము అన్నారు. ఇంతవరకు కట్టిన ఇళ్లకి రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలి అనేది నా వాదన ఎన్ని ఇళ్లు పూర్తి అయ్యాయో అన్నిటికి సరిపడ ఇవ్వండి. అంతేగాని కట్టినాయనకి రు. 50 లక్షలు, కట్టనాయనకి కూడా రు. 50 లక్షలు ఏమిటి? ఏడ్చినమ్మ మొగుడొస్తే నా మొగుడు వస్తాడు అన్నట్టుంది. ప్రతి జిల్లాకి కాదు. ముందు కట్టిన వాటికి ఇవ్వండి.

శ్రీ జి. రాజేశం గౌవుడు — ఏ జిల్లాలో ఎన్ని ఇళ్లు కట్టడం అయితే దాని ఫండ్సు ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను టేబులు మీద లిస్టు పెట్టడానికి కూడా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వం దగ్గిర నిధులులేవు అనే సమస్య లేదు. ఇప్పుడు సిస్టమ్ కూడా చేంజి చేయాలి అనుకుంటున్నాము. బ్యాంకు సిస్టమ్‌లో వారికి పాస్
ఉ. 11—10 బుక్స్ పెట్టాలనుకుంటున్నాము ఇళ్లు కట్టుకోవడానికి డబ్బు ముందుగా యిస్తే అది దుర్వినియోగం జరుగుతుందని తప్ప వేరే దురుద్దేశం లేదు అంతేకాకుండా యీనాడు బెనిఫిషియరీస్‌కు ఉపయోగపడేట్లు పాస్‌బుక్స్ కూడా యిష్యూచేసి యిళ్లు కట్టియివ్వాలని చూస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — మేము అడుగుతున్నది, నల్లగొండ జిల్లాలో పూర్తి అయిన ఇళ్లకు డబ్బు యివ్వాలని అడుగుతున్నాము. అది మరచి మంత్రిగారు ఏదో దుర్వినియోగం చేస్తారని డబ్బు యివ్వలేదని అంటున్నారు

శ్రీ జి. రాజేశం గవుడ్:— నల్లగొండ జిల్లాలో కట్టిన ఇళ్లకు డబ్బు చెల్లించడం జరుగుతుంది అధికారుల నుంచి రిక్విజిషన్ రాగానే డబ్బు యిస్తాము. డబ్బు కొరత ఏమీ లేదు.

శ్రీ ఎన్. రామవరెడ్డి .— మంత్రిగారు డబ్బు కొరత లేదంటున్నారు. అటు వంటపుడు యీ సంవత్సరం గత సంవత్సరం యిళ్లు పూర్తిగా కట్టిన వాటికి ఎందుకు డబ్బు యివ్వరు. అసలే బలహీనవర్గాలవారు యిళ్లు కట్టుకుంటారు. వారు పనులు మానుకొని యీ డబ్బు కోసం మా చుట్టూ తిరుగుతూ ఉంటే మేము సమాధానం చెప్పుకోలేని పరిస్థితి వస్తున్నది.

శ్రీ జి. రాజేశం గౌడ్ :— బలహీనవర్గాల వారికి డబ్బు చెల్లించడం జరుగుతుంది. ఈ రోజు మొత్తం అన్ని జిల్లాలకు 12 కోట్ల రూపాయలు జిల్లాకు 50 లక్షం రూపాయల చొప్పున విడుదల చేస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నల్గొండ జిల్లాలో యిళ్లు పూర్తి అయిన తరువాత రెండుకోట్ల రూపాయలు యివ్వాలి. అటువంటప్పుడు 50లక్షలు రూపాయలు యిస్తే ఏమి జరుగుతుంది. ఎట్లాగు దీని మీద డిప్యూటీ స్పీకరు గారు అర్ధగంట చర్చకు అనుమతి యిస్తామన్నారు కాబట్టి అపుడు జిల్లాల వారీగా ఎంత డబ్బు యిచ్చారు, ఎన్ని యిళ్లు పూర్తి అయినాయి వివరాలు తెప్పించండి.

శ్రీ జి. రాజేశం గౌడ్ ·— ఈ రోజు ఈ హవుసింగుకు సంబంధించిన డిమాండు వస్తుంది కాబట్టి వివరాలు అపుడు చెప్పడం జరుగుతుంది. ఇప్పుడు జిల్లా కలెక్టరు నుంచి, హవుసింగ్ కార్పొరేషన్ డిస్ట్రిక్టు మేనేజరు నుంచి రిక్విజిషన్ వచ్చిన వెంటనే డబ్బు రిలీజు చేస్తున్నాము. నల్గొండ జిల్లాకు సంబంధించి 3,500 యిళ్లు పూర్తి అయినాయి. వాటికి వెంటనే డబ్బు చెల్లించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సగం కంటె ఎక్కువ యిళ్లు నల్గొండ జిల్లాలో పూర్తి అయినాయి. వాటికి డబ్బు యివ్వాలి. ఆ ప్రకారంగా 3 కోట్ల రూపాయలు డబ్బు ప్రభుత్వం నుంచి రావలసి ఉంటుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :— ఈ హవుసింగ్‌కు సంబంధించిన యిస్యూ చాలా ప్రధానమైనది. ఇప్పుడు నిధుల కొరత లేదని మంత్రిగారు అంటున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— కాల్ ఎటెన్షన్‌లో చర్చకు అవకాశం లేదు. ఇప్పుడు నోటీసు యిచ్చిన సభ్యులు కూడా శాటిస్‌ఫై అయినారు. కాబట్టి యింక చర్చ కొనసాగించడం అనవసరం.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి ·— సమస్య చాలా జటిలమైనది. అసలు గవర్న మెంటు ఉద్దేశ్యం ఏమిటొ మంత్రిగారు చెప్పారు.........

ఆబ్కారీ శాఖా మంత్రి (శ్రీ పి. అశోక గజపతి రాజు):— కాల్ ఎటెన్షన్ మీద చర్చ జరుగకూడదు. రూల్సు అందుకు పర్మిట్ చేయవు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సరే అర్థగంట చర్చ పర్మిషన్ యిస్తున్నారా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— అర్ధగంట చర్చకు అలవు చేశాను. అపుడు పూర్తిగా అన్ని విషయాలు చర్చించవచ్చును.

(2) నల్గొండ జిల్లా, తుంగతుర్తిలోని చిన్నతరహా సాగునీటి చెరువులకు గండ్లు పడుటను గూర్చి.

శ్రీ కరణం రామచంద్రరావు :— నల్లగొండ జిల్లాలో 1988, జులై మూడవ వారంలో విపరీతమయిన వర్షములు కురిసినందున అనేక చిన్ననీటి వనరులు, రోడ్లు దెబ్బతిన్నాయి.

తుంగతుర్తి నియోజకవర్గంలో రూ. 13.46 లక్షల విలువగల 50 రోడ్లకు నష్టం వాటిల్లింది. ఇదేవిధంగా రూ. 7.64 లక్షల విలువగల 52 చిన్నతరహా సాగునీటి పనులకు నష్టంవాటిల్లింది. సాగునీటిపనులు, రోడ్లకు పడిన గండ్లు, మండలాలవారీగా జరిగిన నష్టములు ఈ క్రింది విధంగా వున్నాయి.

| వరుస సంఖ్య | మండలం పేరు | రోడ్లు | | చిన్నతరహా సాగునీరు | | మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | విలువ | సంఖ్య | విలువ | సంఖ్య | విలువ |
| (1) | (2) | (3) | | (4) | | (5) | |
| | | | రూ. లక్షలలో | | రూ. లక్షలలో | | రూ. లక్షలలో |
| 1. | తుంగతుర్తి | 9 | 3.00 | 11 | 1.85 | 20 | 4.85 |
| 2. | అర్వపల్లి | 8 | 1.75 | 5 | 0.85 | 13 | 2.60 |
| 3. | తిరుమలగిరి | 10 | 2.10 | 10 | 1.04 | 20 | 3.14 |
| 4. | చివ్వెంల | 4 | 0.80 | 2 | 0.40 | 6 | 1.20 |
| 5. | నూతంకల్ | 14 | 3.21 | 14 | 1.75 | 28 | 4.96 |
| 6. | ఆత్మకూరు | 5 | 2.60 | 10 | 1.75 | 15 | 4.35 |
| | మొత్తం | 50 | 13.46 | 52 | 7.64 | 102 | 21.10 |

పైనపేర్కొన్న 52 చిన్న తరహా సాగునీటి వనరులకు అదనంగా పై మండలాల్లో మరో 20 చెరువులకు కూడా గండ్లు పడ్డాయి. వాటి వివరాలు యింకా అంద వలసియుంది. హైదరాబాదులోని పంచాయతీరాజు [జనరల్] శాఖ చీఫ్ యింజనీరు

సంబంధించిన ఎగ్జిక్యూటివ్ యింజనీర్లకు వలయాకారపుగట్లను ఏర్పాట్లుచేయుటకు వెంటనే చర్యలను తీసుకోవలసిందిగా సూచనలు జారీచేశారు. గండ్లు పడిన నీటివనరులకు వలయాకారపు గట్లు నిర్మించుటకు యిప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని నల్గొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ యింజనీరు వెల్లడించారు.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి) :— మంత్రిగారు రోడ్లకు చిన్నతరహా నీటి వనరులకు 21 లక్షల 10 వేల రూపాయలవరకూ నష్టం జరిగినట్లు ఒప్పుకున్నారు. నష్టం యింకా ఎక్కువగానే ఉంది. కాని రింగ్ బండ్సు రిపేర్స్ విషయంలో చెప్పారు గాని రోడ్ల మరమత్తు విషయంలో చెప్పలేదు. కొన్ని చిన్న నీటివనరులకు రింగ్ బండ్స్ వేయలేదు. అక్కడ ఉన్న రైతులే వేసుకున్నారు. ఈ పనులకుగాను ఏదో 500, 1000 రూపాయలు పెట్టి బాగుచేస్తే యీ సీజన్‌తో అయిపోతుంది. అట్లాకాకుండా శాశ్వత పనులను చేయించాలి. పోయినసారి ముఖ్యమంత్రిగారు నల్లగొండ జిల్లా వచ్చినపుడు యీ కుంటలు పూడ్పించడానికి, రోడ్ల మరమ్మత్తుకు నిధులు యిస్తామన్నారు. నేను జిల్లా పరిషత్ సమీక్షా సమావేశంలో అడిగినపుడు మాకు నిధులు రాలేదని జిల్లా పరిషత్ చైర్‌మెన్ చెప్పారు. ఈ విధంగా నష్టం జరిగింది తుంగతుర్తి నియోజకవర్గంలోనే కాకుండా సూర్యాపేట, యితర చోట్ల కోట్ల రూపాయల నష్టం జరిగింది. జిల్లా పరిషత్‌వారు అయితే వీటి రిపేర్స్‌కు కోటి రూపాయలు కావాలంటున్నారు. ఆ అంచనాలు జిల్లా పరిషత్తు నుంచి ప్రభుత్వానికి వచ్చాయా? డబ్బు ఎప్పుడు మంజూరు చేస్తారు?

శ్రీ కరణం రామచంద్రరావు :— నల్లగొండ జిల్లాకు సంబంధించి మొత్తం లెక్కలు వేసినప్పుడు వివిధ కార్యక్రమాల క్రింద ఒక కోటి 84 లక్షల రూపాయలు నష్టం జరిగినట్లు రిలీఫ్ కమీషనర్‌కు నివేదిక పంపించడం జరిగింది దానిప్రకారం రోడ్ల సంఖ్య 248 ఎం. ఐ బండ్స్ 253, డ్రింకింగ్ వాటర్ స్కీములు 143 గ్రామ పంచాయతీ వర్క్సు, యీ విధంగా మొత్తం 675 పనులకు ఒక కోటి ఎనభై నాలుగు లక్షలు నష్టం వాటిల్లింది. ఇక తుంగతుర్తికి సంబంధించి 52 మైనర్ ఇరిగేషన్ సోర్సులు నష్టం జరిగితే 17 రింగ్ బండ్స్‌కు రిపేర్‌చేసి వేయడం జరిగింది. మిగతా 35 కార్యక్రమాలు జరుపుతున్నారు. దీనికిగాను జిల్లాపరిషత్తు నుంచి ఒక లక్ష ఏభై వేల రూపాయలు ఖర్చుచేయడానికి నిధులు విడుదల చేయడం జరిగింది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉ. 11-20

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి :— నల్లగొండ జిల్లాలోని తక్కిన నియోజకవర్గాలలో ఏమైనా వర్క్సు ప్రారంభించారా? ఫండ్స్ రిలీజుచేస్తున్నారా? ఎప్పుడు చేస్తారు? కుంటలు గండ్లు పడ్డతరువాత ఇసుకమేట వేసింది. ఆ రైతులకు ఏమైనా సహాయం చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు :— మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌కుగానీ, రోడ్సుకు గానీ రిపేర్స్ అవసరమున్నచోట్ల జిల్లాపరిషత్ జనరల్ ఫండ్స్ నుంచిగానీ, మండలాల జనరల్ ఫండ్స్‌నుంచిగానీ, డబ్బు వాడుకొనడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోతే

రిలీఫ్ కమీషనర్‌కు వచ్చే డబ్బు మొత్తం వచ్చినప్పుడు స్థలం [illegible] కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది తక్షణావసరాలకు మాత్రం [illegible] [illegible] వాడుతున్నారు.

సభా సమక్షమందుంచిన పత్రములు.

Mr. Speaker —All the Papers are deemed to have been laid on the Table of the House

They are:

REPORT OF THE COMMISSION OF INQUIRY ON THE DEATH OF BUDIYA OF TURKALA MOHAMMADPUR, MEDAK DISTRICT.

1 A copy of the Report of the Commission of Inquiry on the death of Badiya of Turkala Mohammadapur village at Medak Police Station on 20th September 1987, together with the Memorandum of Action taken thereon as required under sub-section (4) of section 3 of the Commission's of Enquiry Act, 1952

REPORT OF THE COMMISSION OF INQUIRY INTO THE DEATH OF MEDI POOCHAM IN THE LOCK UP AT TANDUR POLICE STATION.

2 A copy of the Report of the Commission of Inquiry into the death of Medi Poocham in the lock up at Tandur Police Station, Adilabad district on 5th October 1987 together with the Memorandum of Action taken thereon, as required under sub-section (4) of section 3 of Commission's Inquiry Act, 1952

ELEVENTH ANNUAL REPORT OF THE ANDHRA PRADESH STATE SEEDS DEVELOPMENT CORPORATION, 1986-87

3 A copy of the Eleventh Annual Report of the Eleventh Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation, Limited, for the year 1986-87 together with the Audit Report and the comments of the Comptroller and Auditor-General of India thereon, in compliance with section 619-A (3) of the Indian Companies Act, 1956

1988–89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)

1988–89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

Minister for Women and Child Welfare (Smt. K. Prathibha Bharathi) —Sir, I move.

"That the Government be granted a sum not exceeding Rs 40,67,57,000 under Demand No XXVII—Women and Child Welfare".

Minister for Tribal Welfare (Sri G Rama Rao):—Sir, I move:

"That the Government be granted a sum not exceeding Rs 72,05,34,000 under Demand No XXV—Tribal Welfare"

"That the Government be granted a sum not exceeding Rs 54,75,86,000 under Demand No XXVI—Tribal Sub-Plan"

Smt. K Pratibha Bharathi (Welfare In-charge) —Sir, I move

"That the Government be granted a sum not exceeding Rs 315,83,56,000 under Demand No XXIV—Social Welfare".

Mr Speaker —Demands are moved

The Members may now move Cut Motions.

DEMAND No XXIV—SOCIAL WELFARE—Rs 3,15,83,56,000.

Sri N Raghava Reddy :—Sir, I move

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by **Rs. 100.**

వ్యవసాయ కూలీలందరికి వృద్ధాప్య పెన్షన్లు యివ్వనందుకు నిరసనగా

Sri G Pratap Reddy:—Sir, I move.

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs 100.

For failure to provide House Sites to Harijans of Ramayapalli village of Hanumanthanipadu Mandal.

Sri R S Vasu Reddy —Sir, I move

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by **Rs. 100.**

కొల్హారం మండలములో రాంపూర్ గ్రామములో 8 మంది హరిజనులకు ఇండ్ల స్థలములు ఇవ్వుటలో జాప్యము చేస్తున్నందుకు నిరసనగా.

Sri A Dharma Rao —Sir, I move·

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs 100.

For failure to settle the lakhs of pending applications of poor people for house sites and distribute house sites to the poor

To reduce the allotment of Rs 3,15,83,56 000 for Social Welfare by Rs. 100

For failure to settle lakhs of pending applications for Old age Agricultural Labour, Physically Handicapped and Widow Pensions and Pay Pensions to them.

Sri V. Jayapal.—Sir, I move:

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

For improper construction of Residential School for Girls in Parkal, Warangal district as given in the estimation. The entire building is having leakages.

Sri A Narendra:—Sir, I move:

To reduce the allotment of Rs. 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

ఎస్. సి, ఎస్. టి. హాస్టల్స్ యొక్క పరిశుభ్రత గాని హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థుల స్థితిగతులు సరైనవిగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

రాష్ట్రంలో హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను ఆపటంలో విఫలమైనందులకు నిరసనగా.

Sri B Venkateswara Rao:—Sir, I move:

To reduce the allotment of Rs. 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

మధిర నియోజక వర్గంలోని తల్లాడ మండలమునకు చెందిన తల్లాడుగూడూరు (వెంగన్నపేట) మధిర మండలంలోని మల్లవరం వరదబాధితుల మరియు ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామాలలో పట్టేదారులు అంగీకరించిన చోట్లగూడ అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేయబడి నాలుగు సంవత్సరాలనుండి ఎస్. సి. బి. సి. లకు ఇండ్ల స్థలములు మంజూరుకాబడి, యింతవరకు యిండ్లస్థలములు పంచిపెట్టనందుకు నిరసనగా.

Sri B Venkateswara Rao —Sir, I move

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

ఖమ్మం జిల్లాలో అనేక గ్రామాలలో వృద్ధాప్యపు పెన్షన్లు మంజూరు కాబడి కొంతకాలం యిచ్చి ఆగిపోయినవిఅనేకం వున్నవి ఉదా:— ఎర్రుపాలెం మండలం నరసింహాపురం గ్రామంలో వేల్పుల సుశీల అనే ఆమెకు 1987 మార్చి తరువాత నుండి యిప్పటి వరకు అనేక పర్యాయములు దరఖాస్తులు పెట్టుకొన్నప్పటికీ యివ్వక యిబ్బందులు పెడుతున్నందుకు నిరసనగా.

**Dr. Ravindra Nath Reddy, R.:**—Sir, I move:

To reduce the allotment of Rs. 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

అలంపూర్ పట్టణములో అన్‌క్లీన్ హాస్టల్, హాస్టల్ ఫర్ ఫిషర్‌మెన్, ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

అలంపూర్ నియోజక వర్గములో మానోపాడు, ఇటిక్యాల, పెబ్బేర్ మండలాలలో బి. సి., హాస్టల్స్ open చేయనందుకు నిరసనగా.

**Sri D. China Mallayya:**—Sir, I move:

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

మాడ్దేర బలహీనవర్గాల గృహనిర్మాణముల గురించి స్థలాల కేటాయింపులో మండలానికి రెండు గ్రామాలు మాత్రమే, మండలానికి 100 ఇండ్లనిర్మాణము మాత్రమే, అవి ఆంక్షలు విధించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

గృహనిర్మాణమునకు సరిపడే డబ్బులు యివ్వనందున మొదలే బేస్‌మెంట్ నిర్మించుకో కలిగిన 315 రూ.లు చెల్లించ గలిగిన వారికే ఇండ్ల మంజూరి యివ్వాలని నిర్ణయించినందున పూర్తి పేదవానికి ఇల్లు దొరకకుండా పోయే ప్రమాదమున్నందున ఇట్టి కార్యక్రమం వెంటనే అపుటకు నిరసనగా.

**Sri D. China Mallayya:**—Sir, I move:

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

విద్యార్థులకు పక్కబట్టలు డ్రెస్‌లు గ్లాస్‌లు స్టీల్ గిన్నెలు, పుస్తకాలు సరిగా అందించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

బొమ్మనపల్లి గ్రామంలో యాదవ, వడ్డెర రాళ్ళు కొట్టేవాల్లు తెనుగు కులాల పిల్లల గురించి ఆశ్రమ పాటశాల లేదా రెసిడెన్సియల్ పాటశాల మంజూరి ఇవ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

[illegible] 5,000 [illegible] పై చిల్లర డబ్బు [illegible] 1·4 [illegible] వ్యవసాయ కార్మి[illegible] డబ్బు[illegible] 7 మాసాల [illegible].

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

[illegible] హరిజనుల[illegible] [illegible] నైనా కోహెడ, [illegible] మండలాలో కొని [illegible].

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100.

ల్యానూర్‌లో ఎస్. సి. [illegible] పేదవార్లకు [illegible] సీతారాంపురంలో గాజుల్లాపురంలో బి. సి. లకు [illegible] ఇండ్ల స్థలాలు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100

కనీసం పక్కా వాండ్లకు రోడ్లు [illegible] చేపట్ట లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 100

ఎస్.సి. బి.సి. ఎస్.టి. [illegible] కు కరెంటు మంజూరి ఎస్.ఎల్.సి చార్జీలు [illegible] పద్ధతి నిరసనగా

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs 100

కులాంతర వర్ణాంతర వివాహాలు [illegible] ఆర్థికంగా 5,00[illegible] రూపాయలు తప్పని సరి ఒకరికి ఉద్యోగం [illegible] ఆలోచన చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 3,15,83,56,000 for Social Welfare by Rs. 10[illegible]

ఇందుర్తి నియోజక వర్గము సెంటర్ ఇందూర్తిలో బాలుర హాస్టలు ఇవ్వ కోరితిని, బస్వాపురం గ్రామంలో రామవరం గ్రామంలో ఎస్.టి.లు ఉన్న స్థాం

ఎస్.టి. హాస్టలు ఇవ్వమని కోరితే కోహెడ మండలం సెంటర్ ఒక హాస్టలు కూడ లేదు బి సి మరియు ఎస్ సి. హాస్టల్ ఇవ్వాలి [illegible] సెంటర్‌లో ఒకే ఒక బి. సి ఉండి ఎస్ సి. కూడ ఇవ్వమని కోరిన హాస్టల్ మంజూరి ఇవ్వనందుకు నిరసనగా.

Sri N Indra Sena Reddy —Sir, I move:

To reduce the allotment of Rs 3,15,83,56.000 for Social Welfare by Rs 100.

సరూర్ నగర్ మరియు హయత్‌నగర్ మండలంలోని బంజారా పర్గాల వారికి ఇండ్ల స్థలాలు కేటాయింపు చేయనందుకు నిరసనగా.

DEMAND No XXV—TRIBAL WELFARE--Rs 72,05,34,000.

Sri D China Mallayya —Sir, I move.

To reduce the allotment of Rs 72,05,34,000 for Tribal Welfare by Rs. 100

ఎస్. టి. లకు లక్సెట్టిపేటలో, రెసిడెన్షియల్ స్కూలు మంజూరి ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 72,05,34,000 for Tribal Welfare by Rs. 100.

ఎస్. టి. లు గుండిపల్లి, [illegible], లక్సెట్టిపేట ప్రాంతాలలోని వారి పాత బకాయిలను రద్దు చెయ్యనందుకు నిరసనగా

Sri Chanda Lingaiah —Sir, I move

To reduce the allotment of Rs 72,05,34,000 for Tribal Welfare by Rs. 100.

For failure to prevent exploitation of the Tribal people.

DEMAND No XXVI—TRIBAL SUB-PLAN—Rs. 54,75,86,000.

Sri M V Mysura Reddy —Sir, I move:

To reduce the allotment of Rs 54,75,86,000 for Tribal Sub-Plan by Rs. 100.

For failure to execute the Plans and achieve the targets.

Sri A Narendra —Sir, I move:

To reduce the allotment of Rs 54,75,86,000 for Tribal Sub-Plan by Rs. 100.

ట్రైబల్స్ కు కేటాయించిన బడ్జెటు సరైన విధంగా ఉపయోగపడటం లేనందులకు నిరసనగా

అనధికార తీర్మానము.
భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
లలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా
కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

DEMAND No. XXVII—WOMEN AND CHILD WELFARE—
Rs. 40,67,57,000.

Sri Mohd. Jani:—Sir, I move:

To reduce the allotment of Rs. 40,67,57,000 for **Women and** Child Welfare by **Rs. 100.**

**For failure of the Government in curbing the dowry deaths in** the State.

Sri D. China Mallayya.—Sir, I move:

To reduce the allotment of Rs. 40,67,57,000 for **Women and** Child Welfare by **Rs. 100.**

గర్భిణి స్త్రీలకు బలవర్ధక పోషక పదార్థాలు సరఫరా చేయుటంలో, మరుగు దొడ్డి నిర్మాణంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 40,67,57,000 for **Women and** Child Welfare by **Rs. 100.**

పిల్లల కేర్ సంస్థలకు, చిల్లర సామానులకు డబ్బు ఇవ్వనందుకు నిరసనగా.

Sri N. Indra Sena Reddy:—Sir, I move:

To reduce the allotment of Rs. 40,67,57,000 for **Women and** Child Welfare by **Rs. 100.**

రోజురోజుకి ఆడబడుచులపై పెరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా.

**Mr. Speaker:—Cut Motions are moved, now the House is adjourned for Tea.**

**The House then adjourned at 11-24 a.m.**

(సభ ఉదయం 11–45 గంటలకు తిరిగి సమావేశమైనది.)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

అనధికార తీర్మానము

భారత రాజ్యాంగములోని ప్రాథమిక హక్కులలో పని చేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

శ్రీ యం. ఓంకార్:— అధ్యక్షా, యిప్పుడు మనం చర్చిస్తున్న పోలీస్, జైల్స్ వగైరా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఓంకార్‌గారూ, ఆదెన్నగారూ ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం గురించి మాట్లాడవలసి వున్నది.

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):— అధ్యక్షా, పూర్వం ఒక పెద్ద మనిషి విజయవాడ వెళ్లి అయ్యా, నాకు హైదరాబాదుకు టికట్టు కావాలి, అని అడిగితే హైదరాబాదుకు టికట్టు లేదు. వైజాగ్‌కు వుంది, అంటే సరే వైజాగ్‌కే టికెట్టు యివ్వండి అని అన్నాడట. అలాగే ఓంకార్‌గారు ఏ సబ్జెక్టు మీద అయినా అనర్గళముగా మాట్లాడగలరు.

( నవ్వులు )

శ్రీ యం. ఓంకార్:—అధ్యక్షా, శ్రీ ఆదెన్నగారు ప్రవేశ పెట్టిన తీర్మానం భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పని చేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానిస్తున్నది అనే విషయం గురించి. అధ్యక్షా, మన భారత రాజ్యాంగ చట్టం రెండు భాగాలుగా వుంది. ఒకటి ఆదేశిక సూత్రాలు. అవి జస్టిసిబుల్ మాత్రం కాదు. మిగతావి జస్టిసిబుల్. రాజ్యాంగ నిర్ణేతలు ఏ వుద్దేశంతో చేశారో ఏమో తెలియదు. కాని యిప్పుడున్న పాలక వర్గం చాలా మొండి వాటంగా వుంది. పత్రికల్లో, ఉపన్యాసాలు యివ్వడం తప్ప చేసేదేమీ కనబడడం లేదు. రాజ్యాంగ చట్టంలో పని చేసే హక్కును ప్రతి వానికి కల్పించాము అని అన్నారు. కానీ ఎక్కడ వుంది ఈ హక్కు? రాజ్యాంగంలో వున్న హక్కును అమలు జరిపించుకోవడానికి ఎక్కడికయినా పోతే నాకు ఏమయినా ఆధారం వుందా? ఆర్టికల్ 226 క్రింద, ఇంకా యితరమైనట్లయితే రిట్ పిటిషన్ ద్వారా, మరో దాని ద్వారా హైకోర్టుకో, సుప్రీంకోర్టుకో పోవడానికి అవకాశం వుంది. రైట్ టు వర్క్ అనేది, దాని క్రింద ఏ కోర్టుకూ వెళ్లడానికి, ఏ కోర్టు నుండి సహాయం పొందడానికి వీలు లేనటువంటిది అన్నమాట. ఆచరణలో నపుంసకముగా రూపు దాల్చినటువంటిది. దానికి ఏ విధమైనటువంటి విలువ లేనటువంటి యొక్క స్థితి మన భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పుకుంటున్న మన భారతదేశంలో ఏర్పడిన దుస్థితి. వాస్తవాన్ని మనమందరం అంగీకరించాలి. ఈ భూమి మీద జన్మ ఎత్తిన ప్రతి మానవునికి తిండి వుండాలి. బట్ట వుండాలి. ఉండడానికి ఇంటి వసతి వుండాలి. తిండి అనేది ఎక్కడి నుండి వస్తుంది? తిండిని సంపాదించే మార్గాన్ని కల్పించవలసిన బాధ్యత సమాజానిది, సమాజానికి ప్రతినిధిగా వున్న ప్రభుత్వానిది. ఆ విధంగా వున్నప్పుడు మనం ఒకటి ఆలోచించాలి. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించినటువంటి లెక్కల ప్రకారంగా చదువుకున్న నిరుద్యోగులు భారత దేశంలో కోట్లాదిగా వున్నారు. మన రాష్ట్రంలోనే సుమారుగా 24 లక్షల మంది వున్నారు. వీరు కాకుండా గ్రామాల్లో వున్నటువంటి వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తులను పోగొట్టుకున్నటువంటి వారు అనేక లక్షల మంది వున్నారు. వారు ఏ ఒక్క ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజులో పేరు నమోదు చేసుకున్న వారు కాదు. మన ప్రభుత్వం వారు సేకరిస్తున్న లెక్కల్లో కూడా ఎక్కడా అటువంటి వారి సరి అయిన సంఖ్య తెలుపుట లేదు. ఒకటి మాత్రం చెప్పవచ్చు.

క్రొత్త జనాభా లెక్కల ప్రకారం 7 కోట్ల దాకా జనాభా పెరిగారు. ఈ ఏడు కోట్ల జనాభాలో రెండు కోట్ల మంది నిరుద్యోగులు వున్నారంటె, అందులో అతిశయోక్తి లేదు. మనమందరము బాధపడవలసిందే. ఇంతకంటే ఎక్కువ మందే నిరుద్యోగులు వుంటారు. కాని తక్కువ వుండరు అని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, వీరందరికి ఎవరు, ఎక్కడి నుండి ఉద్యోగం చూపవలసి వుంటుంది? ఇప్పుడు వాళ్ల స్థితి ఎలా వుందంటే అంగట్లో అబ్బా అంటే, ఎవరికొ పుట్టిన బిడ్డ అని అన్నట్లుగా వుంది. ఈ పేద నిరుద్యోగులు ఎవరి దగ్గరకు వెళ్లి అడగాలి? ఎవరి దారి వారు చూసుకోండి అని అన్నారు. చదువు కున్న నిరుద్యోగులు సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం తిరుగుతూ వున్నారు. ఒక్క పోస్టు కోసం వందలమంది అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. ఉదహారణకు కర్నూలులో 300ల పోలీసు ఉద్యోగాల కోసం ఏడు వేల మంది దరఖాస్తులు పెట్టు కున్నారు. అందులో ఒక పిహెచ్‌డి చేసిన ఆయన కూడా వచ్చాడు. చెస్ట్ కొంత
ఉ. 11-50 తక్కువ వుందని చెప్పినందున వెళ్లిపోయాడు. అంటే మన దుస్థితి ఏ రకంగా ఉంది– పిహెచ్‌డి చేసిన వాడు కూడా కనీసం ఒక పోలీసు ఉద్యోగం దొరికినా బ్రతుకుదామని రీతిలో ఉన్నాడు. 300 పోస్టులకు 7 వేల దరఖాస్తులు వచ్చాయి. అట్లాగే మా వరంగల్లు జిల్లా పరిస్థితి కూడా ఉంది. 70 వేలు, 80 వేలు దరఖాస్తులు ఎక్కడ చూసినా, ఏ పోస్టుకు చూచినప్పటికి కూడా వస్తున్నాయి. ఆ విధమయిన దుర్దశ భారతదేశానికి మన రాష్ట్రానికి పట్టింది. అట్లాగే గ్రామసీమల్లో నివసించే వారు పని కోసం భూస్వాముల చుట్టూ తిరగలేక చస్తున్నారు. మన ప్రభుత్వం వారు ఒక వాస్తవాన్ని అంగీకరించడం లేదు. ఇంకా మన దగ్గర కట్టుబానిస విధానం కొనసాగుతూ ఉంది. ఈ కట్టుబానిస విధానం నిరుద్యోగం క్రిందనే లెక్క. గంటికో, గంజికో ఆశపడి ఎన్నడో వారు చేసిన కొన్ని ఒప్పందాలవల్లలోబడి నిత్యం వెట్టిచాకిరీ చేస్తున్నారు. ఏభూస్వామి దగ్గరకు వెళ్లినా, రైతు దగ్గరకు వెళ్లినా చాలా కొద్దిమందికి మాత్రమే పని దొరుకుతుంది. గ్రామసీమల్లోని వ్యవసాయ కార్మికుల గురించి మొన్ననే మనము చర్చిం చడం కామ్రేడ్ జక్కా వెంకయ్యగారు ఆ లెక్కలు వివరాలు చెప్పారు. నేను వాటి జోలికి పోవలసిన పనిలేదు. పని దొరకడం లేదనేది మాత్రం వాస్తవం. సగం పని కొంత మందికి దొరికితే కొంతమందికి పూర్తి పని లేదు. అయితే అప్పుడప్పుడు ఒకోసారి లెక్కలు వేస్తూ ఉంటారు. అది ఏమిటంటే వ్యవసాయ కార్మికుడికి రోజుకు రు. 30 రు. 40 కూలి క్రింద సంపాదన ఉందంటే, అయ్యా, ఏ ఒకచోటో రెండు చోట్లో నలుగు రైదుగురికి అటువంటి సదుపాయం ఉందని ఒక సందర్భంలో ఉదహరిస్తే దానిని ఒక సర్వసాధారణ సూత్రం చేసి అందరు పేదవారికి చేతినిండా పని ఉన్నట్లుగాను, అందరికీ కూడా సరిపోయే వేతనం లభిస్తున్నట్లుగా నిర్ణయం కావించుకున్నట్లయితే అంత కంటే అన్యాయం మరొకటి ఉండదు. పైగా వారంతా నిరుద్యోగులుగా

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాని అనుమతింప చేయవలెంచెగా ఈ సభ తీర్మానించుచున్నది.

ఉన్నారంటే వారిలో నూటికి 90 మందికి పైగా హరిజనులు, గిరిజనులు, సాంఘికంగాను, విద్యావిషయంగాను, వెనుకబడిఉన్న కులాల వారే. మరి ఏ దృష్టితో చూసినప్పటికి సాంఘిక న్యాయం నిరుద్యోగ సమస్యను పరిష్కరించినప్పుడే సాధ్యమవుతుంది. అందుకోసం ప్రభుత్వం యొక్క కార్యక్రమం ఏమిటి? వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తే, వైద్యాన్ని అభివృద్ధి చేస్తే, విద్యను అభివృద్ధి చేస్తే లేక ప్రాజక్టుల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి ప్రతివాడికి చేతినిండా పని చూపించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. అంతేకాదు, ఏ విధంగా వస్తుంది. అంటే ప్రాథమిక హక్కులకు భంగం కలిగిందని ఒక పౌరుడు భావించి కోర్టుకి వెళ్లి దాని నుంచి విముక్తి పొందే అవకాశం ఉందో పనిలేనటువంటి వ్యక్తి. అతను చదువుకున్నవాడు గాని, చదువులేనివాడు గాని, ఏ కులం వాడయినా గాని సరే కోర్టుకి వెళ్లి నాకు పని చూపలేదు అని అంటే అతనికి పని చూపించేటటువంటి సహాయాన్ని కోర్టు నించి పొందే అదికారం వచ్చే విధానం ఉండాలి. అంటే రైట్ టు వర్క్ సుస్పష్టంగా, బలంగా ఉండేటటువంటి ఆర్టికల్‌గా చేసి రాజ్యాంగబద్ధం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద తప్పనిసరయినటువంటి విధిగా నిర్ణయించబడవలసిన అవసరం ఉంటుంది. అది నిర్ణయించబడేంతవరకు వాస్తవముగా చెప్పాలంటే దీనికి అన్యాయమే ఒప్పుతుంది. న్యాయం జరగదు. ఇక్కడ రెండు సమస్యలు ఉన్నాయి. ఈ పని ఎవరు చేయాలి? మనము రాష్ట్ర శాసనసభలో ఈ తీర్మానం పెడుతున్నాము, రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగి చట్టాన్ని సవరించడం గాని, రాజ్యాంగి చట్టములో పొందుపరచగలిగిన అధికారం లేదు అటువంటప్పుడు మనము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. కోరాలి. పార్లమెంటు ద్వారా ఈ రాజ్యాంగ చట్టాన్ని మార్చండి ఆదేశిక సూత్రాలలో దీనిని నిర్దిష్టముగా అమలుచేయకలిగినటువంటి చట్టరీత్యా హక్కును ఇవ్వగలిగినటువంటి భాగంలో దీనిని చేర్చండి అనేది మనము కోరుతున్నాము. రాజకీయ చట్టం రూపొందించేటువంటి అన్ని రాజకీయ పార్టీల వారు వివిధ స్థాయిలలో చెప్తున్నానే ఉన్నారు ప్రభుత్వాలకు ఇచ్చిన మెమొరాండములు ఉన్నాయి వివిధ ప్రజా సంఘాలు చేసిన ఆందోళనతో ఒక ప్రధాన అవకాశంగా ఉంటూ వచ్చిన అనేకమంది మేధావులు దీనిని ఆలోచిస్తూ వచ్చారు. పార్లమెంటులో అనేకసార్లు చర్చలు జరుగుతూ వచ్చాయి అయినప్పటికీ ఇది అమలు జరగడం లేదు. దానికి ఒకటే కారణం ఈ ప్రభుత్వం పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాల ప్రభుత్వం కేవలం ఈ గుత్త పెట్టుబడిదారు లేక ప్రభుత్వాలను నియమిస్తున్నారు కాబట్టి అందుకోసమే వారి ప్రయోజనాలు చూస్తున్నది. అశేషమైనటువంటి కోట్లాదిగా పనిలేకుండా ఉన్న పేదవారందరికి పని చూపవలసిన బాధ్యత కనుక చేపట్టినట్లయితే తమ దోపిడి వర్గాలకు ఉండవలసిన సంపాదన ఉండకుండా పోతుందనే ఒక భయం. వర్గ దృష్టిలోంచి దోపిడీ వర్గాలకు అనుకూలమైన వైఖరితోటి కేంద్ర ప్రభుత్వం

అమలుచేయకుండా ఉంటూ వచ్చింది. ఇప్పుడు జరగవలసినది ఏమిటి? దీని మీద తగిన ఆందోళన లేకపోవడం వల్ల ఎప్పటికప్పుడే లెక్కచేయకపోతున్నారు. మనం దరికి తెలుసు. ఎప్పుడయితే న్యాయం. నీతి అనేది పాలకులలో లోపిస్తుందో ఆ పరిజ్ఞానము లేకపోతే ఆ స్పర్శ పాలకులలో లేకుండా పోతుందో అలాంటి క్లిష్ట పరిస్థితులలో పరిష్కారం ఏమిటి? పరిష్కారం ఒక్కటే. ఈ పాలకులు ఉద్దేశ పూర్వకంగా నిద్రపోతున్నారు. నిజంగా నిద్రపోవడం లేదు ఉద్దేశపూర్వకంగానే పని కల్పించే బాధ్యత తీసుకుంటే తమ పెట్టుబడిదారి భూస్వామ్య దోపిడీ వర్గాలకు లాభాలు పోతాయనే వర్గదృష్టితో కావాలనే తెల్చకుండా నటిస్తూ ఉన్నటువంటి ఈ ప్రభుత్వాలతో పాలకులను మేల్కొలపాలంటే అంకుశం మాదిరిగా పోటు పొడవ గలిగిన ప్రజా ఉద్యమాలు రావలసిన అవసరం ఉంది. అది రానంత కాలం కాదు. అందులో ఒక భాగమే అన్ని రాష్ట్ర శాసనసభలు కూడా తీర్మానిస్తే వారు గుర్తి స్తారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నప్పుడు కేవలం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం క్రింద ఉన్న ఒక అంగం మాత్రమే కాదు. మన భారతదేశం బహు జాతులు కలిగిన దేశం అందుకని బహు జాతులు కలిగిన దేశాలలో జాతీయ సమైక్యత అంటే అన్ని జాతుల యొక్క అవసరాలు తీరే విధంగా ఉండవలసిన అవసరం కేంద్రానిది. చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. అలాం టప్పుడు రాష్ట్ర శాసనసభ ఒక తీర్మానం చేసినప్పుడు ఇది అల్లాటప్పాగా చేసిన తీర్మా నం లేకపోతే యాధృచ్ఛికంగా జరిగిన సంఘటనగా తీసివేయడానికి వీలులేదు దీనికి తప్పనిసరిగా విలువ ఉంటుంది. పైగా శాసనసభ లాంటి ఉన్నతమైన టువంటి చట్టబద్ధమైనటువంటి సభలో ఈ తీర్మానం చేసిన తరువాత బయట ప్రజలకు ఒక ఊపు నిస్తుంది. వారు సాగించే ఆందోళనకు బలాన్ని కలిగిస్తుంది. ఆ దృష్ట్యా నేను మన గౌరవసభ్యులు ఆదెన్నగారు ప్రవేశపెట్టినటువంటి ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఈ సభ ఏకగ్రీవముగా ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను అదే సమయములో ఒక విషయం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాజ్యాంగ చట్టాన్ని సవరించే అధికారం మనకు లేదు. అంత పెద్ద పని చేయడం అనేది పార్లమెంటుకే సాధ్యం, కేంద్ర ప్రభుత్వానికే సాధ్యం అయినా ఎప్పుడైతే మనం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నామో అందులో కొంత భాగం అయినా ఆచరణలో చేసి చూపవలసిన నైతిక బాధ్యత, రాజకీయ బాధ్యత, సాంఘిక బాధ్యత ఈ ప్రభుత్వం మీద కూడా ఉన్నది. దీనికి మనము అనేక రకాలుగా సంక్షేమ కార్యక్రమాలు పెడుతున్నాము. దానిని తగ్గించవలసిన పని లేదు. కాని అన్ని రకాల కొత్త స్కీములు ఆమోదించవలసి ఉంది. మీకు తెలి యనిది కాదు. ఒక రు. 20 కోట్లు మనం పెట్టుబడి పెడితే రు. 80 కోట్లు

బ్యాంకుల నుంచి తీసుకోగలిగిన అవకాశాలు ఉన్నాయి. ఒక రు. 100 కోట్లు అయినట్లయితే కొన్ని పరిశ్రమలు స్థాపించి అనేక మందికి పని చూపించవచ్చు. అట్లాగే ఇప్పుడు మనం ధనికుల మీద పన్ను వేసి అదనపు డబ్బు రాబట్టినట్లయితే అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు ప్రారంభించినట్లయితే వారిని నిర్మాణంలో పనిలో పెట్టవచ్చు. ఆ తరువాత సాగే ఉత్పత్తి రంగాలలో కూడా వారికి పని కల్పించవచ్చు. మ.12-00 కనుక ఈరాష్ట్ర ప్రభుత్వం కూడా ఉపాధికల్పన దృష్టితో దానికి సంబంధించిన కార్యక్రమాలన్నిటిని రూపొందించుకోవాలి. అప్పుడే కేంద్ర ప్రభుత్వంతో పోరాడితే, ఆదర్శవంతంగా రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చే వీలుంటుంది. మన కేసుకీ ఒక మంచి బలం చేకూరుతుంది. అన్ని పక్షాల సభ్యులకూ, ముఖ్యంగా పాలకపక్షం నుంచి వచ్చింది కనుక పాలక పక్షానికి సంబంధించిన వారందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని ఏకగ్రీవంగా ఆమోదించండి. పార్లమెంటులో బలమైన ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ ఉంది కనుక అక్కడ కూడా ఆ పార్టీ మెంబర్స్‌కి చెప్పి ఆ రకంగా కూడా ఆందోళన చేయాలి. అటువంటి ఆదేశాలు వారికి ఇవ్వండి. మిగిలిన రాజకీయ పార్టీలు ఎగువ సభలో, దిగువ సభలో గల సభ్యులు కూడా దీనిని బలపరుస్తారు. మన ఆశయం తప్పకుండా నెరవేరుతుంది కోటాను కోట్ల ప్రజల ఇబ్బంది తీర్చడానికి, దీనిని ఉపయోగించుకోవాలని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎన్. చంద్రమౌళి (చీరాల):—అధ్యక్షా, ఆదెన్న గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఇది నిజంగా ప్రతిపక్షాల వైపు నుంచి రావలసినది అయినా, అధికార పార్టీ నుంచి రావడం ముదావహం. దీనికి సహకారం ఉండడంతో పూర్తి న్యాయం చేసిన వారం అవుతాము. మనం స్వతంత్రం సంపాదించాము. రిపబ్లిక్ ఆఫ్ ఇండియాని ఏర్పాటు చేసుకున్నాము. దాని ఉద్దేశాలు డెమోక్రటిక్ సావరిన్ సోషలిస్ట్ సెక్యులర్ రిపబ్లిక్ ఆఫ్ ఇండియా అని పెట్టాము. ప్రజాస్వామికంగా మనుగడ కావాలంటే రాజకీయమైన స్వాతంత్రమే చాలదు. ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోతే దేశమంతా అల్లకల్లోలమై, దేశంలో ఒక చోట సంతోషంతో కులుకుతూ ఉండేవారు, ఒక చోట బాధలతో బాధపడే వారు అని రెండు వర్గాలు తయారయి శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంటుంది. రాజ్యాంగం మనకు ఏ విధంగా ఉపయోగపడింది? ఏ విధంగా మన హక్కులను రక్షించింది అనేదానికి కొన్ని ఫండమెంటల్ రైట్స్ ప్రసాదించింది. ఫ్రీడం ఆఫ్ స్పీచ్, ఫ్రీడం ఆఫ్ ప్రాపర్టీ అనేటటువంటివి ఉన్నాయి. కాని ఫ్రీడం టు వర్క్ అనేది లేదు. ఓంకార్‌గారు చెప్పినట్లు ఆదేశిక సూత్రాలలో మాత్రం నిర్దేశించబడడం వల్ల లీగల్ వాలిడిటీ లేదు. ప్రభుత్వం వద్దకు పోయి, మాకు పని లేదు, పని ఇవ్వండి అనే న్యాయపరమైన హక్కు

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

లేకుండా ఉంది ఈ పరిస్థితులలో సాంఘిక న్యాయం చేకూర్చాలి అంటే మనం ఆశిస్తున్న సోషలిస్ట్ సమాజాన్ని స్థాపించాలంటే సెక్యులర్ స్టేట్ పొందాలంటే, రాజకీయమైన స్వాతంత్ర్యాన్ని పొందాలంటే ముఖ్యంగా ఆర్థిక స్వాతంత్ర్యంతో పాటు పని చేసుకునే హక్కుని కూడా ప్రభుత్వం ప్రసాదించవలసిన అవసరం ఎంతైనా ఉంది. పని లేని నాడు మనం ఏ విధమైన బాధలు పడతామో, ఏ విధంగా ఈ సమాజం కుళ్లిపోతుందో మనందరకూ తెలుసు. ఇటీవల జరుగుతున్న కార్యకలాపాలు మనకు తెలుసు. పని లేని నాడు, ఈ యువకులలో నైరాశ్యత పెరిగి అనేక అవిచ్ఛిన్నకర, అసాంఘిక పరిస్థితులకు గురి కావడం జరుగుతుంది. ఆ ఫలితమే కొందరు నక్సలైట్స్ అని, కొందరు రాడికల్స్ అని, కొందరు టెర్రరిస్టులని అంటున్నారు. ఆర్థిక స్వాతంత్రాన్ని సంపాదించలేని పరిస్థితుల వల్ల, అనేక ఇబ్బందులకు గురి అయి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని తెలిసినదే. ఈ అనుమానం చాలా మందికి ఉంది. మన రాష్ట్రంలో ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలలో రిజిస్టర్ చేసిన చదువుకున్న వారు 28 లక్షల మంది ఉన్నారు అనే భోగట్టా ఉంది. చదువుకోకుండా చాలా మంది రూరల్ ఎగ్రికల్చర్ లేబర్‌గా గానీ, ఆర్టిజాన్స్‌గా గానీ, చేనేత పారిశ్రామికులుగా కానీ అనేక రకాల వృత్తుల వారు ఉన్నారు. ఈ చేతి వృత్తుల వారంతా ఉద్యోగాలు కావాలి అనడం లేదు పని కల్పించమని అడుగుతున్నారు. పనికి కావలసిన పని ముట్లు ఇవ్వండి. వర్కింగ్ కాపిటల్ ఇవ్వండి. ఆ విధంగా వారు తమ కాళ్ల మీద నిలబడే సహాయం కల్పించమని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఆ రకంగా సహాయం చేయవలసిన అవసరం ఉంది ఆ విధంగా పని కల్పిస్తే, వారి కుటుంబాలని వారు పోషించుకొని ముందుకు వస్తారు. దీలో పావర్టీ లైన్ క్రింద 56 శాతం మంది ఉన్నారు. అంతకు పైకి రావాలని, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నది కానీ అవి ఎంత వరకూ సరిపోతున్నాయనేది సంశయం రూరల్ లేబర్—వ్యవసాయ కూలీలను చూస్తే సంవత్సరం పొడుగునా వారికి పని ఉండదు. నాల్గు సీజన్‌లో పని ఉంటుంది. మిగతా కాలంలో వారు నిరుద్యోగులుగా, పని లేకుండా కుటుంబాలను పోషించుకోలేని దయనీయ స్థితిలో ఉంటారు. అటువంటి వారికి మన ప్రభుత్వం ఆర్. ఎల్. ఇ. జి. పి, ఎన్. ఆర్. ఇ. పి., ఐ. ఆర్. డి. పి. వంటి కార్యక్రమాల ద్వారా వర్కింగ్ కాపిటల్ ప్రొవైడ్ చేస్తున్నారు. కాకపోతే అవి ఎంత మేరకు అవసరం తీర్చగలుగుతున్నాయి? ఆర్. ఎల్. ఇ. జి. పి. లో 100 శాతం కేంద్రం నిధులే రూ 29 కోట్లు వారు యిస్తారు. ఎన్. ఆర్ ఇ. పి.లో రు. 22 కోట్లు ఇస్తారు. ఎంత వరకూ అవి సరిపోతాయి? ఎందరికి పని కల్పిస్తుంది? పని లేని వారు తమకు పని కల్పించమని అడిగే హక్కును అవకాశాన్ని ఆలోచించాలి. హాండ్లూం వీవర్స్ ఉన్నారు. వారికి వర్కింగ్ కాపిటల్ లేనందున సొసైటీలు మూత పడ్డాయి. అనేక ప్రాంతాలకు వలస పోతున్నారు. వ్యవసాయ కూలీలు పని లేని సీజన్‌లో వలస పోవడం బాధాకరం. ఇటువంటి

పరిస్థితులలో పేదరికాన్ని ఎట్లా నిర్మూలించాలి అనే దానికి ఫండమెంటల్ రైట్స్‌లో పని కల్పించే హక్కును చేర్చాలి. అప్పుడే తప్పకుండా పని చేసే హక్కు, భద్రత వారికి ఇవ్వగలిగే అవకాశం ఉంటుంది. తద్వారా పేదరికాన్ని నిర్మూలించే అవకాశం ఉంటుంది. పావర్టీ (బీడ్స్), ఇన్నోసెన్స్, ఇల్లిటరసీ, ఇగ్నొరెన్స్ తరువాత డిసీజెస్ వస్తాయి. మూఢ నమ్మకాలకు గురి కావడం అనేక రకాల చైన్ రియాక్షన్స్ వస్తాయి. విద్యకు తగిన ప్రాముఖ్యత ఇచ్చి వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా చేయడం అవసరం. రైట్ టు వర్క్ అనేది ఫండమెంటల్ రైట్స్‌లో పెట్టాలని అడుగుతున్నప్పుడు, ఎడ్యుకేషన్ సిస్టంని కూడా రిఫాం చేయాలి. వొకేషనల్ కోర్సులు పెట్టాలి. వారి కాళ్లపై వారు స్వంతంగా పరిశ్రమలను స్థాపించుకునేట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలు స్థాపించుకునేటట్లు చేయాలి. ఆ విధంగా చేసి, వర్కింగ్ కాపిటల్ ప్రొవైడ్ చేసి, వారు తయారు చేసిన వస్తువులకు గ్యారంటీగా మార్కెటింగ్ ఫెసిలిటి కల్పించాలి. ఫండమెంట్ రైట్స్‌లో వర్క్ చార్జ్‌డ్‌గా పని చేసే వారికి శ్రమకు తగిన ఫలితాన్ని ఇస్తున్నామా లేదా? ప్రొడ్యూస్ చేసిన వస్తువులను మార్కెట్ చేసి సహాయపడుతున్నామా లేదా అనేది చూడాలి. అనేక రకాల ఇండస్ట్రీస్ కో ఆపరేటివ్స్ మూలపడుతున్నాయి. ప్రొడక్షన్ ఉంటుంది. కానీ అమ్మకం లేదు. వర్కింగ్ కాపిటల్ లేకుండా పోతున్నది. మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేక ఇబ్బంది
పడుతున్నారు. అందువల్ల ఈ విధమయిన రాజకీయ స్వాతంత్ర్యంతోబాటు ఆర్థిక మ 12-10
స్వాతంత్ర్యం కావాలంటే తప్పని సరిగా ప్రతి ఒక్కరినీ పర్టిక్యులర్ పిరియడ్‌వి ఫ్రీడం టు వర్క్ అన్నది ఫండమెంటల్ రైట్స్‌లో చేర్చవలసిన అవసరం ఉంది. పని లేని నాడు ప్రభుత్వం పని కల్పించేదానికి గాను, కొన్ని మెయిన్ వర్క్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కేవలం ఇక్కడ మాత్రం పరిష్కారం కాదు. వారు చెప్పినట్లు రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉంది 59 సార్లు రాజ్యాంగాన్ని సవరించుకొన్నాము. అన్ని సార్లు రాజ్యాంగం సవరించుకొన్న తరువాత 60 వ సవరణగా రైట్ టు వర్క్ అన్నది పెట్టుకొన్నట్లయితే ఆ విధంగా మనం దేశంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి, ఆర్థిక యుగానికి పంపించడానికి, దేశాభివృద్ధికి పనికి వచ్చే కార్యక్రమాలను పెట్టు కోవడానికి, మూఢ నమ్మకాలతో అనేక మంది సాంఘిక దురవస్థలకు లోనయిన వారిని కాపాడుకోవడానికి, మనం పని చేసిన వాళ్లం అవుతాము. ఈ విధంగా ఈ రిజల్యూషన్ ఆదెన్న గారు ప్రవేశపెట్టడం, దానిని బలపరచడం చాలా సంతోషంగా ఉంది. హౌస్ అంతా ఏకగ్రీవంగా ఈ రిజల్యూషన్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపి, పార్లమెంటులో కూడా ఈ రిజల్యూషన్‌ను అంగీకరింప చేసి, మన భారత చరిత్రలోనే ఇలాంటి ఒక ఫండమెంటల్ రైట్‌లో కూడా ఎమెండ్‌మెంటు తీసుకువచ్చిందన్న ఖ్యాతి ఆంధ్రప్రదేశ్‌కు దక్కించుకొనేట్లు చేసుకోవలసినదిగా కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):— అధ్యక్షా, ఇవ్వాళ ఆదెన్న గారు ప్రవేశపెట్టిన నానఫిషియల్ రిజల్యూషన్‌ను నేను బలపరుస్తున్నాను. సరయిన సమయంలో వరయివటువంటి ఆలోచనలు కలిగేట్లు, ఈ రిజల్యూషన్ మూవ్ చేసారు. ఎంతవరకూ ఆచరణసాధ్యం అన్నది కాస్త మేదావులు ఆలోచించవలసిన అవసరం ఉంది. మనం రాజ్యాంగ ప్రకారంగా ప్రజాస్వామ్యంలో పని చేస్తున్నాము. అయితే రాజ్యాంగాన్ని ఒకసారి పరిశీలించి చూసేటప్పుడు డైరెక్టివ్ ప్రిన్స్‌పుల్స్ ఉన్నాయి. అదే విధంగా ఫండమెంటల్ ప్రిన్స్‌పుల్స్ ఉన్నాయి. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ అనేటప్పుడు ప్రతి ఒక్కరికీ విద్య ఇవ్వగలిగి, ఉద్యోగం కల్పించాలి. ఇళ్లు ఇవ్వాలి అన్నవి కొన్ని ప్రిన్సిపుల్స్ అయితే కొన్ని ఫండమెంటల్ రైట్స్ అని చెప్పి సపరేట్‌గా లిస్ట్ పెట్టుకొని మనం ఫండమెంటల్ రైట్స్ కూడా ఇవ్వడం జరిగింది. అయితే అప్పట్లో ఫండమెంటల్ రైట్‌లో ఆదేశిక సూత్రాల్లో ఏదయినా సరే డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ కానీ, కాన్‌ఫ్లిక్ట్ కానీ వచ్చేటప్పుడు ఫండమెంటల్ రైట్ ప్రివేల్ అవుతుంది గానీ అంత కన్నా ఆదేశిక సూత్రానికి న్యాయబద్ధంగా ఏదయినా ఆచరణ యోగ్యంగా చేసుకోవడానికి అవకాశం ఉండదని అప్పట్లో పెట్టడం వల్ల ఈనాడు అలాంటి కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్టుతో మనం ఫండమెంటల్ రైట్స్‌నే బలపరుస్తున్నాము. ఈ యొక్క సూత్రాన్ని మనం అనుకొన్న స్థాయిలో అమలు చేయలేక పోతున్నామని మీ ద్వారా సభకు మనవి చేసుకొంటున్నాను. అయితే ఇక్కడ ఒక విషయాన్ని ఆలోచన చేసుకోవాలి. మనం స్వతంత్రం తెచ్చుకొన్న తరువాత ఒక్కసారే ఎమోషనల్, రాడికల్ చేంజెస్ తీసుకు రాలేము. మన ప్రజలు అంత రాడికల్‌గా ఎమోషనల్‌గా అటువంటి ఒపీనియన్‌తో ముందుకు రాగిలరా, రాలేరా అన్న ఆలోచనా పద్ధతిలో ఒక ఎవాల్యుయేషనరీ సమాజాన్ని మారుద్దామన్న ఉద్దేశంతో రాజ్యాంగాన్ని పెట్టి ఉండాలని మీతో మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఇక్కడ ఒక విషయం ఆలోచన చేయాలి. ప్రభుత్వం మీద నుంచి క్రిందివరకూ పెట్టగలిగినా, సోషల్ రెస్పాన్సిబిలిటీ అన్న సెక్షన్ ఉన్నదా లేదా అన్నది ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. సోషల్ రెస్పాన్సిబిలిటీస్ అనేవి ఏదో ఒక యాక్ట్‌లో పెట్టినంత మాత్రాన ఇంప్లిమెంట్ చేయలేమని మనవి చేస్తున్నాను. లేనప్పుడు, రాజ్యాంగ పరంగా తీసుకు రావాలి. దీనిని ఒక ఎమెండుమెంటు ద్వారా తీసుకురావాలి, రాష్ట్ర స్థాయిలో కాస్త రికమెండేటరీ మనోభావాలను సెంట్రల్ గవర్నమెంటుకు చెప్పడం మాత్రం చేసుకొంటున్నాము. అయితే ఇవ్వాళ మనం వాస్తవంగా ఆలోచన చేసుకొంటే రోజురోజుకూ నిరుద్యోగ సమస్య పెరిగిపోతోంది. ఇప్పటివరకూ 23 లక్షల మంది నిరుద్యోగులున్నారు. రెమిడీ ఏమిటన్న విషయానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం అనేక పబ్లిక్ అండర్‌టేకింగ్స్ తీసుకొంది. అయితే పబ్లిక్ అండర్‌టేకింగ్స్ ఎందుకు తీసుకొన్నాము? కేవలం గుత్తాధికారం క్రింద ఉండేలా ఉండకూడదు. కేపిటలిస్టు డబ్బు రాబడిని ఎటువంటి

పరిస్థితుల్లో సమాజ పరంగా ఎర్న్ చేయాలి, అది సమాజానికి ఉపయోగించాలన్న మంచి ఉద్దేశంతో పబ్లిక్ అండర్ టేకింగ్స్ టేకప్ చేయడం జరిగింది. ఎన్ని పబ్లిక్ అండర్ టేకింగ్స్ వాస్తవ పరిస్థితుల్లో లాభాలు పొందగలుగుతున్నాయనేది మనం ఆలోచించాలి. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలన్నప్పుడు, మనం పబ్లిక్ అండర్ టేకింగ్స్ ద్వారా ఎంతవరకూ పెంచుకొన్నాం అన్న విషయానికి వస్తే అందరూ అన్ని వర్గాల వారు సహకరిస్తే, ఏ ఒక్క వర్గాన్ని మనం అభివృద్ధిని సాధించలేకపోయామని మనవి చేసుకొంటున్నాను. అంతేగాకుండా ఈ యొక్క ప్రాబ్లంతో అనేక సోషల్ ప్రాబ్లమ్స్‌కి సంబంధం ఉంది. ఫామిలీ ప్లానింగ్ ఉంది. దానిని కంపల్సరీ చేయగలిగామా, లేదా అన్న విషయం ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా రోజూ పాప్యులేషన్ పెరిగిపోతున్నప్పుడు నేషనల్ ఇన్‌కం గానీ, స్టేట్ ఇన్‌కం గానీ ఎంత పెంచుకొన్నా పంచుకోవడానికి కష్టంగా ఉంది. సోషల్ ప్రాబ్లమ్స్ ఎరైజ్ అవుతున్నాయి. ఇది కేవలం ఒక కోణంలో నుంచే చూసి, ప్రొస్పైటీని ఆర్డర్‌లో పెట్టుకొని రైట్ టు వర్క్ అన్నది అవసరమే. కుర్రవాళ్లందరో బి. ఏ. లు. ఎం ఏలు చదువుతున్నారు. ఎంప్లాయ్‌మెంటు కార్డులు రావాలంటే 10, 12 సంవత్సరాలు పడుతోంది. ఇటువంటి పరిస్థితులలో అతను పారాసైట్‌గా తండ్రిమీద, ఇతరుల మీద ఆధారపడే పరిస్థితి ఇవ్వాళ ఏర్పడుతున్నది. ఇటువంటి పరిస్థితులలో యువకులు కూడా డెస్పరేట్ అవుతున్నారు. ఎమోషనల్‌గా కాకుండా వాస్తవ దృక్పథంతో ఆలోచన చేసి ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న ఆలోచనతో వ్యవహరించి ఇంప్లిమెంట్ చేయాలి. ఇంతకంటే ఎక్కువ చేయలేమన్న భావాన్ని మాత్రం మనవి చేసుకొంటున్నాను. రెమిడీస్ ఉన్నాయన్న నమ్మకం ఉంది. చాలా మంది స్టూడెంట్స్ ఆవేశం వచ్చినప్పుడు సాధారణంగా అంటుంటారు. నేను దేశం కోసం ప్రాణత్యాగం చేస్తాను అని దేశం సమాజం బాగుపడాలని ముందుకు వచ్చిన యువత కూడా ఉంది. అయితే వాళ్లకు ఈ రోజున నేను ఈ వేదిక ద్వారా తెలియజేసు కొంటున్నాను—ఏమంటే మనం ప్రాణం అర్పించవలసిన అవసరం లేదు. మన తాలూకు కార్యక్రమం ఏమిటి, ఎంతవరకూ బాగా పని చేస్తున్నామన్నది ఆత్మపరిశీలన చేసుకొని అన్ని సెక్షన్సూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఇటువంటి మంచి మెజర్స్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి సరయిన ఆత్మ పరిశీలన చేసుకొని కలసికట్టుగా పని చేసి అభివృద్ధి కోసం ఆలోచన చేసినప్పుడే యాక్ట్ ద్వారా ఈ ప్రాబ్లమ్ టాకిల్ చేయడానికి అవకాశం ఉంటుందన్నది ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూర్):— అధ్యక్షా, ఈ అనధికార తీర్మానాన్ని మిత్రుడు ఆదెన్న గారు ప్రవేశ పెట్టారు. ఇది ఎంతయినా సమంజసం. దీనిని మేము బలపరుస్తున్నాము. మన రాజ్యాంగ చట్టంలో ఫండమెంటల్ రైట్స్ క్రింద

కాకుండా ఆదేశిక సూత్రాల క్రింద 41 వ సెక్షన్ ప్రకారం రైట్ టు వర్క్, టు ఎడ్యుకేషన్ అండ్ టు పబ్లిక్ అసిస్టెన్స్ ఇన్ సర్టెన్ కేసెస్ అని రాజ్యాంగ చట్టంలో ఇవ్వబడి ఉంది దీని వల్ల The state shall, within the limits of its economic capacity and development, make effective provision for securing the right to work, to education and to public assistance in cases of unemployment, old age, sickness and disablement, and in other cases of undeserved want అయినప్పటికీ, స్వతంత్రం వచ్చి 42 సంవత్సరాలు పూర్తి అయిపోయింది. కాన్‌స్టిట్యూషన్ ఏర్పడి 40 సంవత్సరాలు అయింది. ఈ ఆదేశిక సూత్రం మాత్రం దేశంలో అమలు జరగడం లేదు అన్న విషయం గుర్తు పెట్టుకొని ఎందువల్ల అమలు జరగడంలేదంటే ఇది కేవలం ప్రభుత్వం ఉద్దేశించింది చేస్తున్నదని చెప్పి ఒక ఆదేశం మాత్రం రూపంలో ఉండిపోయింది. కానీ వాస్తవంగా మన కాన్‌స్టిట్యూషన్ మధ్యలో సోషలిస్టు స్టేట్‌గా దీనిని సవరించినప్పటికీ వాస్తవానికి ఇది ధనవంతుల మీద పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయో జనాలను రక్షించే రాజ్యాంగ చట్టంగానే ఉండిపోయింది. అది కూడా కొద్ది వివరాలలో మెలాకత్ పెట్టుకొని మన దేశ పెట్టుబడులు పెరగకుండా ఉండిపోయాయి. ఆ విధంగా దేశంలో కావలసిన పారిశ్రామిక అభివృద్ధి అమలు జరగనందువల్లనే ఈ ఆదేశిక సూత్రం కూడా అమలు కాకుండా పోయిందనేది మనం మర్చిపోకూడదు. ఎందుకంటే స్వతంత్రం వచ్చిన రోజులలో మాకు చెప్పారు సంవత్సరానికి రు. 150 కోట్లు మన దేశం నుంచి విదేశాలకు పారిపోతోంది అందువల్లనే మన దేశం బాగుపడలేదు. ఈరోజు చూస్తే విదేశీ కంపెనీలకు లాభాలు తెచ్చినా, విదేశాల నుంచి తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడం ఆ విధంగా రు 11, 12 కోట్లు మన దేశం నుంచి పోతోంది. అందువల్ల దేశంలో వనరులు అభివృద్ధి కాలేదు. నిరుద్యోగం, ఆకలి మంటలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 4 కోట్లకు పైగా చదువుకొన్న వారు లైవ్ రిజిస్టర్‌లో అనెంప్లాయ్డ్‌గా ఉన్నారు. పాక్షికంగా పని లేనటువంటి వాళ్ల దాదాపు 15 కోట్లు పని చేయగలిగినవాళ్లు, అండర్ నరిష్‌మెంట్ వచ్చే రకంగా నిరుద్యోగులు భారత దేశంలో ఉన్నారు. 1983 నాటికి మన రాష్ట్రంలో 18 లక్షల మంది నిరుద్యోగులుంటే ఈ రోజు 26 లక్షలకు నిరుద్యోగుల జాబితా పెరిగింది. అందువల్ల ఈ పెరిగే నిరుద్యోగం, ఆకలి మంటలు దారిద్ర్య రేఖకు దిగువన జీవించే జీవిత పరిస్థితులు వీటిని తొలగించడానికి బాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకోవడం లేదు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదు. చాలా వెనుకబడి ఉన్నాయన్న విషయం మర్చిపోకూడదు.

మ. 12-20 ఆదేశిక సూత్రాలలో 41వ సూత్రం పెట్టినప్పటికి అది అమలుకు రాకపోవడానికి మనం అందరం నిరసన తెలియచేయాలి. ఇది ఆదేశిక సూత్రం గానే వుండిపోయింది. అందువల్లనే ఇది అమలు జరపమని అడిగే హక్కు కూడ లేకుండా పోయింది. ఇప్పుడు మన ఆదెన్నగారు ప్రవేశ పెట్టిన దానిని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలి. 18

సంవత్సరాల వయస్సు దాటి చదువు పూర్తి చేసుకొన్న వారు ఉద్యోగానికి నేను అర్హుణ్ణి నాకు ఉద్యోగం చూపించమని అడిగినప్పుడు చూపించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద వున్నది. ఆ బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకోవాలని ఈ తీర్మానాన్ని ఆదెన్నగారు ప్రవేశ పెట్టారు. ఈ వుద్దేశాన్ని నెరవేర్చాలంటే ఇది ఒక ప్రాథమిక హక్కుగా భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి యివ్వడం అనేది ధర్మం ఆ విధమైన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోనంత వరకు దానికి కావలసిన సామాజిక, ఆర్థిక పరిణామాలు తీసుకువచ్చే దానికి చర్యలు తీసుకోనంత వరకు మన దేశంలో దరిద్రం ఇలానే పెల్లుబికిపోతూ వుంటుంది. చదువుకున్న యువకులు భవిష్యత్తులో పెట్టుకొన్న ఆశలు నిరాశలైపోయి నిరుద్యోగులుగా వుండి సామాజికంగా అనేక రకాలైన దురలవాట్లకు, అన్యాయాలకు, అక్రమాలకు తావు ఇచ్చే నైతిక విలువలను కోల్పోయే అవకాశం వుంటుందని వేరే చెప్పవలసిన అవసరం లేదు. కనుక రైట్ టు వర్క్, టు ఎడ్యుకేషన్ అండ్ పబ్లిక్ అసిస్టెన్స్ ఇన్ కేసెస్ ఆఫ్ అనెంప్లాయ్‌మెంట్ అని ఆదేశిక సూత్రాల్లో వ్రాసుకొన్నంత మాత్రాన సరిపోదు. దీనిని ఫండమెంటల్ రైట్స్ క్రింద తీసుకొనివచ్చి దానిని అమలు జరిపే దానికి కావలసిన ఇతర సవరణలు కూడా రాజ్యాంగ చట్టంలో చేసే దానికి ఒక పొలిటికల్ విల్, ఒక రాజకీయమైన పట్టుదలతో కూడిన కృషి అవసరం. దీనితో పాటు ప్రజా జాగరణ, ప్రజలు అడిగి సాధించుకొనే ఒక మహోద్యమం కూడా రావలసిన అవసరం వున్నది స్వాతంత్ర్యమప్పుడు ఎలాంటి వుద్యమం వచ్చిందో ప్రతి వాడికి పని కల్పించాలి, తిండి పెట్టాలి. ముసలితనంలో పెన్షన్ యివ్వాలి అనే ఒక మహోద్యమం స్వాతంత్ర్యం వచ్చి ఒక కాన్‌స్టిట్యూషన్ ఏర్పరచుకొని 40 సంవత్సరాల తరువాత ఒక మహోద్యమం అవసరం మాత్రం వున్నది. ఆ ఉద్యమాన్ని కూడా మనం ఈ అసెంబ్లీ వేదిక నుంచి కొనసాగించాలని ప్రజలకు పిలుపునివ్వాలి. అందరు కూడా ఏకగ్రీవంగా ఈ రైట్ టు వర్క్ అనేది ఆదేశిక సూత్రాల నుంచి తొలగించి ఫండమెంటల్ రైట్స్‌లో చేర్చి తదనుగుణ్యంగా మిగతా సెక్షన్స్‌ను కూడా మార్చి దానికి పని కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవలసిందిగా ఈ వచ్చిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా, మేము కూడా ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెబుతూ ఇచ్చిన అవకాశానికి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్):— అధ్యక్షా, ఆదెన్నగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం నేటి పరిస్థితులకు ఎంతో అనుగుణ్యమైనదని చెప్పకతప్పదు. ఎందుకంటే మన రాజ్యాంగంలో అనేకమైన అంశాలు వున్నప్పటికయినా పని చేసే గ్యారంటీ అనేది పని చేసే హక్కును రాజ్యాంగంలో కల్పించవలసిన అవసరం ఈనాడు చాలా తీవ్రంగా వున్నది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాల పుణ్యకాలం దాటిపోయింది. 42 వ సంవత్సరం జరుగుతున్న ఈ సమయంలో దేశంలో 3 1/2, 4 కోట్ల మంది **నిరుద్యోగులున్నారు.** అదే రకంగా రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసులో పేర్లు నమోదు

**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.**

చేసుకొన్న నిరుద్యోగులు 26, 27 లక్షల మంది వున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అసలు ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసంటే ఏమిటో తెలియని మారుమూల గ్రామాలలో వుండే ప్రజానీకం యువకులెందరో నిరుద్యోగంతో వున్నారు. అసలు వారి జీవనోపాధికి మార్గాలు లేక రక, రకాల కార్యకలాపాల వైపు ఆకర్షించబడడం జరుగుతున్నది. దొంగతనాలు చేయడం ద్వారా బ్రతకవచ్చని కొందరు అనుకొంటున్నారు. బందిపోటు దొంగతనాలు చేసి ఇష్టం వచ్చినట్లు సంపాదించవచ్చనే భావన కొందరిలో కలుగుతూ వున్నది. కొందరు తీవ్రవాదం, అరాచక పద్ధతుల ద్వారా ఏదో చేయవచ్చని అనుకొంటున్నారు. వీటన్నిటికి మూల కారణం చేసే వాడికి పని లేకపోవడం వల్ల మాత్రమే ఇలాంటి అశాంతి ప్రబలుతున్నది. ఇది మన స్వాతంత్రానికి ముప్పు తీసుకువచ్చే విధంగా తయారు అవుతున్నది. మన దేశ విధానానికి కూడ నష్టం చేసే పద్ధతులు వున్నవి. ఇది రాజ్యాంగంలో వుండే లోపం వల్లనే చాలా పెద్ద ఎత్తున జరుగుతూ వున్నది. అందుకనే రాజ్యాంగంలో సవరణ తీసుకురావలసిన, రాజ్యాంగంలోపని చేసే హక్కు కల్పించవలసిన అవసరం చాలా వున్నది. దీనిని అటు, ఇటు అనే సమస్య గాకుండా అన్ని కోణాల నుంచి చేసి రాజ్యాంగ పరమైన హక్కుగా గుర్తించాలి. తప్పనిసరిగా జాబ్ గ్యారంటీ అనేది కలుగజేయవలసిన అవసరం వున్నది. ఈ మధ్య మన రాష్ట్రంలో వయోపరిమితి 34 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాలకు కుదించారు. ఎవరు చేయమన్నారో తెలియదు. మరల ఇక్కడ పెద్ద వత్తిడి రాగానే 25 సంవత్సరాల నుంచి 34 సంవత్సరాలకు మార్చారు. ఇవన్నీ అర్థం కాని పరిస్థితులు. ఇదే రకంగా అక్కడక్కడ తుగ్లక్ పద్ధతులు జరుగుచున్నవి. కాని ఈ పెట్టుబడిదారీ విధాన అవశేషంలో మాత్రమే వుండే సంక్షోభంలో ఒక మార్గమే ఈ నిరుద్యోగ పెరుగుదల అనే విషయాన్ని మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. పరిశ్రమలు మూత పడితే ఒక వైపు నిరుద్యోగులు అవుతున్నారు. మరో వైపున అసలు వుద్యోగాలు లేక అనేక మంది డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు, పాలిటెక్నిక్ పూర్తి చేసిన వాళ్లు, ఎస్.ఎస్.ఎల్.సి ఇంటర్మీడియేట్ చదువులు పూర్తి చేసిన వాళ్లు, అసలు చదువు లేని వాళ్లు ఇలా రక, రకాలు కోట్ల సంఖ్యలో పెరిగిపోతూ వుంటే ఈ శాంతి భద్రతలు ఒక సమస్యగా తయారయితే ఈ దేశం ఏమై పోతుంది? అని అనేక రకాలైన ఆందోళన వున్నది. నేను ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేస్తున్నాను. ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ సంస్థలు పార్లమెంట్‌కు పెద్ద ర్యాలీ జరపడం జరిగింది. జాబ్ ఆర్ జైల్ ఉద్యోగమన్నా యివ్వండి లేకపోతే జైల్‌లో అన్నా పెట్టి పోషించండనే నినాదం యావత్ దేశం అంతా మారు మ్రోగింది. ఏదో తాత్కాలికమైన వాగ్దానాలు, చిట్కా వైద్యాలతోను ఈ సమస్యను పరిష్కారం చేసే పని కాదు, ఏ కోణం నుంచి చూసినప్పటికయినా ఈ నిరుద్యోగం అనే దీనిని రాజ్యాంగంలో చేర్చి నిరుద్యోగులయిన భారత పౌరులందరికి

ఉద్యోగాలు దొరికే సమగ్రమైన చట్టంలో రాజ్యాంగపరమైన మార్పు రావలసిన అవసరం వున్నది. అందరు ఆందోళన చేసి ఉద్యమాలు నిర్వహించే దానికోసం సన్నద్ధం అవుతున్నారు. ఈ నెల 30 వ తారీఖు నాడు మన అసెంబ్లీకి కూడా పెద్ద ర్యాలీ రాబోతున్నది. యువజన విద్యార్థి సమైక్య సంఘం, ఇంకా వేరే ప్రజాతంత్ర అభిప్రాయాలు కలిగిన సంస్థలు వుద్యమాలు జరుపుతూ వున్నాయి. ఇవన్నీ చూసినప్పుడు ఈ రాజ్యాంగంలో ఉద్యోగం అనే దానిని తప్పనిసరిగా చేయాలని దీనివి కమ్యూనిస్ట్ పార్టీ బలపరుస్తుందని, ఇది ఏకగ్రీవంగా ఆమోదించాలని మనవిచేస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు):— అధ్యక్షా, మన రాజ్యాంగం రచించిన సమయంలో ఆ నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు కొన్ని అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కొన్ని తప్పనిసరి బాధ్యతలు పెట్టడం జరిగింట. ఇవి వాక్ స్వాతంత్రం, మత స్వాతంత్రం, మంచి వాతావరణం, అంతే గాకుండా ప్రతి ఒక్కరికి విద్య ఉచితంగా యివ్వాలని ఆ నాటి రాజ్యాంగంలో వ్రాయడం జరిగింది. అయితే ఆ నాడు ఏ రకంగా అనుకొన్నామో దానికి భిన్నంగా ఈనాడు జరిగింది. అయితే ఈనాడు ఈ సమాజంలో వున్న ధనవంతుడు మరీ ధనవంతుడు అవుతున్నాడు, మ. 12-30
పేదవాడు మరీ పేదవాడు అవుతున్నాడు సమసమాజ స్థాపన జరగాలనేది రాజ్యాంగంలో వుంది. కాని అది ఆచరణలో జరగడం లేదు. ప్రజల అవసరాలు ఏమిటి, వున్న వనరులు ఏమిటి, తెలుసుకొని వాటికి అనుగుణమైన ప్రణాళికలు వేయకపోవడం వల్ల ఈనాడు లక్షల మంది ఉపాధి లేక నిరుద్యోగులుగా వున్నారు అటు వ్యవసాయకార్మికులు కూడ సంవత్సరం అంతా పని లేక, ఇటు చదువుకున్నవారికి ఉపాధి సౌకర్యం లేక బాదలు పడుతున్నారు ప్రతి వానికి పని కల్పించాలనే విధంగా రాజ్యాంగాన్ని సవరించవలసివుంది. ఆదెన్న గారు తెచ్చిన తీర్మానం చాలా మంచిది. మన రాష్ట్రంలో వర్షాలు లేక బాధ పడుతున్న ప్రాంతాలు, నిత్యమూ కరువుతో బాధ పడుతున్న ప్రాంతాలూ, నీటి సౌకర్యాలు లేక పంటలు పండక ఇబ్బంది పడుతున్న ప్రాంతాలు వున్నాయి. అటువంటి చోట్ల ప్రాజెక్టులు కట్టి, నీటి సౌకర్యం కలుగజేసి వారికి ఉపాది కల్పించవలసి వుంది చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యాలు కల్పించటానికి పరిశ్రమలు స్థాపించడం అవసరం. నిరుద్యోగులకు ఉపాధి కల్పించటానికి, సమాజంలో ప్రతి ఒక్కరికి ఉపాధి సౌకర్యం కలుగచేయటానికి అందుకు అనుగుణమైన ప్లాన్ తయారుచేసి, వనరులు సమకూర్చుకొనవలసిన అవసరం వుంది. విదేశాలలో ప్రైవేటు సంస్థలపై స్వయం ఉపాధి పథకాల క్రింద పని చేసుకొంటున్న వారిపై వారి ఆదాయంలో పది పర్సంటు పన్ను వేసి దానికి కొంత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా కలిపి నిరుద్యోగులకు భృతి ఇవ్వటానికి ఫండ్ ఏర్పాటు చేసే విధానం వుంది. మన దేశంలో కూడా అలా నిరుద్యోగ భృతి ఇవ్వటానికి ఒక ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

శ్రీమతి ఇ. సీతారామమ్మ(కూచినపూడి):—అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ ఆదెన్న గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. సమాజంలో జీవించే ప్రతి వ్యక్తికి పని కల్పించవలసివుంది. మన రాజ్యాంగంలో మనిషికి చాలా హక్కులు కల్పించారు ఓటింగ్ హక్కు, మాట్లాడే హక్కు, విదేశాలకు వెళ్లి అక్కడ వుండే హక్కు, విదేశాల నుండి ఇక్కడకు వచ్చి ఇక్కడ వుండే హక్కు ఇలా అనేక హక్కులు ఇవ్వబడ్డాయి, కాని పని కల్పించాలనేది మాత్రం లేదు. రాజ్యాంగంలో అలాంటి హక్కు కల్పించవలసిన అవసరం వుంది. అంబేద్కర్ గారు రిజర్వేషన్స్ కూడ పెట్టి ఇటువంటి హక్కును ఇచ్చే విషయం మరచిపోయారు. ఇలాంటి సవరణ రాజ్యాంగంలో తీసుకురావాలని కోరుతూ ఆదెన్న గారు ఈ తీర్మానం తీసుకు వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి నారాయణరావు(పాతపట్నం):– అధ్యక్షా, ప్రతి వానికి పని చేసే హక్కు కల్పించాలనే ఈ తీర్మానాన్ని ఆదెన్న గారు ప్రవేశపెట్టడం చాలా ఆదర్శవంతంగా కన్పిస్తున్నది. కాని ఇది ఎంత వరకూ ఆచరణసాధ్యం అని ఆలోచిస్తే సోషలిస్టిక్ వ్యవస్థ లేని దేశాల్లో రాజ్యాంగపరంగా ఇటువంటి హక్కు కల్పించడం సాధ్యంకాదేమో ననిపిస్తుంది ఉత్పత్తి సాధనాలు ఎప్పుడు ప్రభుత్వ పరంగా వుండవో, ఎక్కడైతే మిక్సడ్ ఎకానమి వుంటుందో అక్కడ రైట్ టు వర్కు అనేది కల్పించడం సాధ్యం కాదనిపిస్తుంది రాష్ట్ర ప్రభుత్వానికే చిత్తశుద్ధి వుంటే రాజ్యాంగానికి సవరణ తీసుకు రావలసిన అవసరం లేదు. కిలో బియ్యం రెండు రూపాయలకు అందచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఇది చేయడం కష్టం కాదు ఇందుకు రాజ్యాంగం అడ్డు రాదు మన ప్రభుత్వమే చట్టం తీసుకురావచ్చు. ఈనాడు నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా వుంది మన రాష్ట్రంలోనే చదువుకున్న నిరుద్యోగులే సుమారు 25 లక్షల మంది వుంటే
మ. 12-40 నిరక్షరాశ్యులైన నిరుద్యోగులు ఇంకా ఎక్కువగా వున్నారు. మనందరికి తెలుసు. ప్రకృతి వైపరీత్యాల వల్ల లక్షలాది మంది గ్రామాలు విడిచిపెట్టి పట్టణ ప్రాంతాలకు యిండస్ట్రియల్ ఏరియాస్‌కు ప్రతి సంవత్సరము పోతున్న విషయం చూస్తున్నాము. దాని కొరకు సక్రమమైనటువంటి ఆలోచన చేయాలి. పది కోట్ల పెట్టుబడితో ప్రారంభించిన టాటా యివాళ వేయి కోట్లకు పెరిగిపోయారు. అర్బన్ ఏరియాస్‌లో వున్నవారు యిండస్ట్రీస్ పెట్టి శతకోటీశ్వరులు అయినారు. అందుకని మౌలికమైనటువంటి మార్పులు చేసి పెట్టుబడిదారీ వర్గాల మీద నియంత్రణ జరిపిన నాడే, మన వైఖరి మారిన నాడే యీ ప్రాథమిక హక్కు సాధ్యం అవుతుంది. ఒక ప్రక్క పెట్టుబడిదారి పోకడలు పెరుగుతూ ప్రతి వారు కూడ తొందరగా ధనవంతులు కావాలని ఆదర్శంగా తీసుకున్నప్పుడు సమాజములో అది సాధ్యం కాదనే అనుమానం వ్యక్త పరుస్తూ మిత్రులు ఆదెన్న గారు భావోద్రేకముతో ప్రవేశపెట్టిన యీ తీర్మానానికి నా భావ మద్దతును తెలుపుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
లలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా
[illegible] అనుమతింప చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

శ్రీ ఎన్. రంగస్వామి నాయుడు (కుప్పం) :— అధ్యక్షా, పని హక్కు అనే అంశాన్ని ప్రాథమిక హక్కుగా రాజ్యాంగములో పొందుపర్చాలని ఆదెన్న గారు ప్రవేశ పెట్టిన తీర్మానము ఎంతవరకు ఆచరణయోగ్యమో గ్రహించాలి. రాష్ట్ర ప్రభుత్వం యీ తీర్మానము ద్వారా యీ హక్కును ప్రాథమిక హక్కులలో చేర్చాలని పాసు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినంత మాత్రాన అది కార్య రూపం దాల్చదని నా అభిప్రాయం. ఎందుకంటే పెరిగిపోతున్న జనాభా కారణంగా గాని, మనకు వున్నటువంటి ప్రకృతి సిద్ధంగా లభించే వనరుల దృష్ట్యా మానవ అవసరాలకు మలుచుకుని వున్నటువంటి రీతిలో గాని ముఖ్యంగా నిరుద్యోగ సమస్య పరిష్కారము ఎట్లా అనేది ప్రధాన సమస్యగా వుంది నిరుద్యోగ సమస్య కారణంగా దేశము గాని రాష్ట్రము గాని యీ రోజు క్లిష్ట పరిస్థితులలో, అశాంతికి గురి అయ్యే పరిస్థితులలో వున్నవి. ముఖ్యంగా సూచన ప్రాయంగా మనవి చేసేది — ప్రపంచములో పెద్ద జనాభా కలిగిన చైనా దేశములో కూడ ఒక కుటుంబానికి ఒకే సంతానం వుండాలని ఏ విధంగా నిర్ణయించుకున్నారో, అటువంటి పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే జనాభా సంఖ్యను పరిమితం చేసేదానికి, నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేసే దానికి వీలుంటుంది. ప్రతి కుటుంబములో వున్నవారందరికి వుద్యోగము కల్పించాలనే దాని కంటే ఒక కుటుంబములో ఒక వుద్యోగము కల్పించాలనేది ఒక మార్గము.

శ్రీ ఎన్ రాఘవ రెడ్డి — చైనాలో అందరికి పని కల్పిస్తున్నారు.

శ్రీ ఎన్. రంగస్వామి నాయుడు :— ఇంతవరకు మాట్లాడిన వక్తలు చెప్పినట్లుగా ఫండమెంటల్ రైట్స్‌లో దీనిని చేరిస్తే, ప్రతి ఒక్కరు కోర్టుకు పోతే, కోర్టు తీర్పు ప్రకారము ప్రతి ఒక్కరికి వుద్యోగము చూపించడం ఏ విధంగా సాధ్యము అవుతుందనేది గుర్తించాలి నిరుద్యోగ భృతి యివ్వాలన్నా అది ప్రజల నుండి వుత్పత్తి అయ్యే ధనం గాబట్టి అది సాధ్యం అయ్యే పరిస్థితి వుండదని మనవి చేస్తున్నాను. పని కల్పించడానికి ప్రభుత్వము సంకల్పించిన స్కీములను పెద్ద ఎత్తున పెంచితే నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి దోహదం కలుగుతుంది. ఎన్ ఆర్ ఇ పి, ఆర్ ఎల్ ఇ జి పి. స్కీము ద్వారా పని కల్పించడం జరుగుతోంది. శిక్షణ పొందినటువంటి వారికి గాకుండా యితరులకు ఆ స్కీములను ఇచ్చి డబ్బులు ఇవ్వడం వల్ల అవి సక్రమంగా అమలు గాక ఆశించిన ఫలితాలు రాక లోన్ తీసుకున్న వ్యక్తులు లాభపడక పోగా సమాజమునకు నష్టం కలగజేసినట్లుగా వుంటుంది. పని హక్కు కల్పించే దానికి యీ సమాజములో ఎంతవరకు సాధ్యం అవుతుందనేది కూలంకషంగా చర్చించాలి. ప్రతి ఒక్కరికి పని కల్పించాలని యిక్కడ పాసుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి కేంద్రము ఆమోదించలేదని గాబట్టి రాష్ట్రములో 26 లక్షల మంది నిరుద్యోగులు వుండిపోయారని చెప్పే దాని కంటే, దేశంలో పది కోట్ల మంది వుండిపోయారని చెప్పే దానికంటే నిర్మాణాత్మకమైనటువంటి

సూచనలు పంపించడం సముచితంగా వుంటుంది అని మనవి చేస్తున్నాను. పని హక్కును ఫండమెంటల్ రైట్స్ క్రింద చేర్చాలని చెప్పి వున్నటువంటి సాధకబాధకాలను ఆలోచించకుండా, ఆ చిన్న అవకాశముతో దాటవేయడం గాకుండా నిర్మాణాత్మకమైనటువంటి సూచనలు చేసి యీ హక్కును కలగజేసుకోడానికి దాని గురించి స్టేజి బై స్టేజి చర్య తీసుకొని యీ అవసరాలు తీర్చుకోడానికి ప్రయత్నం చేయాలి. ఒక్కసారి బిల్లు చేసినంత మాత్రాన అది సాధ్యం కాదనే అభిప్రాయాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అప్పల నాయుడు : — అధ్యక్షా, మిత్రులు ఆదెన్న గారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయాలన్నప్పుడు సమాజములో మౌలికమైనటువంటి మార్పులు రావలసినటువంటి అవసరం వుంది. ఒక కుటుంబానికి ఒక వృత్తి నిర్ణయం చేయవలసిన అవసరం వుంది. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో పేరు నమోదు చేసుకున్నటువంటి నిరుద్యోగులలో నూటికి 70 మందికి యితర వృత్తులు లేకపోయినప్పటికీ, మిగతా 30 పర్సెంటు మంది అనేక వృత్తులతో, ఉపాధులతో కూడుకున్నటువంటివారి సభ్యులు అని మనవి చేస్తున్నాను. అందుచేత ఏదైనా వృత్తి చేపట్టినప్పుడు ఆ వృత్తిలో వున్నటువంటి విషయాలను గమనించి ఆ వృత్తికి సమానమైనటువంటి ప్రాతిపదికను కల్పించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు పల్లె ప్రాంతాలలో అనేక వృత్తులతో, ఉపాధులతో కూడుకున్న కుటుంబాలు అనేకం వున్నవి. వారికి సరైనటువంటి జీవన స్థాయి కల్పించని కారణంచేత యీ రకమైనటువంటి వుద్యోగాల కొరకు పరుగెడుతున్నారనే విషయము గమనించవలసిన అవసరం వుంది. అంతేగాకుండా వుద్యోగాలను ఆకర్షించే విషయము పరకట్నాలు, ప్రజానీకములో, ఉద్యోగాలు చేసే వారికి సరైన ఉపాధి వుంటుందనే భావముతో ఆ రకమైనటువంటి ప్రయత్నం జరుగుతున్నది. సమాజములో ప్రతి ఒక వృత్తికి ఒక స్థాయిని కల్పించి స్థిరత్వాన్ని కల్పించి, దానికి కావలసిన అవసరాలు అన్నీ తీర్చినప్పుడు మాత్రము నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుంది. ఇవాళ అనేక వృత్తులతో, ఉపాధులతో కూడుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు మనము సరైనటువంటి స్థాయిని, స్థిరత్వాన్ని కల్పించినప్పుడు యింత తీవ్రమైనటువంటిభారం వుండదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే యీనాడు ప్రభుత్వ వుద్యోగాలు చేస్తే జీవిత భీమా వుంటుంది. వైద్య సౌకర్యము వుంటుంది, పిల్లలు చదువుకోడానికి అవకాశం వుంటుంది అన్న భావం వుంది. ఆ రకమైనటువంటి వసతులనే మిగతా వృత్తులలో వున్నవారికి కల్పిస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో కూలినాలి చేసుకునే జనానికి కూడ జీవిత భీమా పథకము అమలుపరిస్తే, వారికి కూడ వైద్య వసతి కల్పిస్తే వారికి కావలసినటువంటి వసతులు ప్రభుత్వం నిర్మాణం చేస్తే భారం తగ్గుతుంది. ఒక ఉద్యోగికి అకాల మరణం సంభవిస్తే — దురదృష్టవశాత్తు — ఆ

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

కుటుంబములోని వారికి ప్రభుత్వము వుద్యోగ వసతి కల్పించినట్లుగానే మిగతా వృత్తుల్లో వున్నవారికి కూడ అదే విధమైన ప్రోత్సాహక పథకమును ప్రవేశపెట్టినట్లయితే వాటికి అంత డిమాండు వుండదని మనవి చేస్తున్నాను: అందుకని యీ సమాజములో ఎన్నో మార్పులు రావలసిన అవసరం వుంది. కావలసిన మార్పులను ప్రభుత్వం చేయవలసిన అవసరం వుంది. ఇది ప్రవేశపెట్టిన మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి :— అధ్యక్షా, ఆదెన్న గారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాము. నిజంగా యీనాడు పని చేసే వాడికి పని కల్పించాలనే ప్రాథమిక హక్కును తప్పకుండా రాజ్యాంగములో చేర్చవలసిన అవసరం వుంది. ఈనాడు పని చేసేవారు చాలా మంది వున్నప్పటికి, పని అనేది దొరకకుండాపోయి నిరుద్యోగులుగా తయారు అయి చాలా సమస్యలకు గురికావలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఈనాడు డాక్టర్లు, ఇంజనీర్లు—వీరందరు ఈ వ్యవస్థమీద విరక్తి చెంది మ. 12-50
పని లేక ఉద్యోగాలు లేక రాడికల్స్‌గా మారి ఏ కార్యక్రమాలు చేస్తున్నారో మనం చూస్తున్నాము. రాడికల్సు చాలా ప్రమాదాలకు గురి అయ్యే కార్యక్రమాలు తీసుకొంటున్నారు. మనం ఇబ్బందులకు గురి అవుతున్నాము. చాలామంది పని లేక తిండిలేక దొంగతనాలు కూడా చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఒకసారి దొంగ అయిన తరువాత, జైలులోకి వెళ్లిన తరువాత వాడు పర్మనెంటుగా దొంగగా తయారు అవుతాడు. జైలులోని వారందరిని కలసిన తరువాత పరిస్థితులు మార్చుకొనడానికి వీలు కాదు. మళ్లీ దొంగతనంచేసి లోపలకు పోవాలనే ఆలోచనలో పడిపోతాడు. పనిచేసే వారందరికి వనరులు కల్పించకపోవడంవల్ల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందలేక పోతున్నారు. అందువల్ల రాజ్యాంగంలో రైట్ టు వర్క్ అనేది చేర్చాలి. మహారాష్ట్రలో ప్రతిఒక్కరికి పని కల్పించే కార్యక్రమం చేబట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో కూడా అందరికి పని ఇచ్చే అవకాశం కలిగిస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది, దేశం ఆర్థికంగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. ఈ దేశంలో చాలావరకు నిరుద్యోగులకు పనిలేక సోమరిపోతులై పోయి తప్పుడుదారులలో పోయి తప్పుడు నడకలు నడవడంవల్ల ఎన్నో అనర్థకాలకు దారి తీస్తున్నది. కనుక దీనిని ఏకగ్రీవంగా తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరుతున్నాను.

( శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్షస్థానములో వున్నారు )

శ్రీమతి వి. సరోజ (టెక్కలి) :—అధ్యక్షా, శ్రీ ఆదెన్నగారు ప్రతిపాదించిన తీర్మానంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. దీనిని గురించి చాలా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాలు అయినా జనాభాలో

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

సగానికి పైన దారిద్ర్యంలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఈనాడు అనేక లక్షలమంది నిరుద్యోగులు ఉన్నారు. ఈనాడు ఎంతోమంది విద్యార్థులు ఎంతో ఆశతో చదువుకొని డిగ్రీలు సంపాదించి నిరుద్యోగంతో అలమటిస్తున్నారు. దీనికి కారణం ఏమిటి? ఆనాడు ఆంగ్లేయులు పెట్టిన విద్యావిధానాన్ని ఈనాడు కూడా కొనసాగించడం జరుగుతున్నది. అందువల్ల ప్రతిఒక్కరు డిగ్రీలు సంపాదించి క్లర్కు పోస్టులకోసం ఎగురు చూస్తూ ఉండడంవల్ల వారి కాళ్లమీద వారు నిలబడలేక పోతున్నారు. జనాభా ఎక్కువ కావడంవల్ల, కాంపిటీషన్ ఎక్కువై పోయింది, ఎక్కడా ఉద్యోగాలు దొరకడం లేదు. అలాగకాకుండా ఆనాడే వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టి ఉంటే వారి కాళ్లమీద వారు నిలబడగలిగి ఉండేవారు. పరిశ్రమలు పెట్టుకొని పైకి వచ్చే అవకాశం ఉండేది. ఈనాడు ఎక్కడచూచినా లంచగొండితనం, ఆశ్రితపక్షపాతం పెరిగిపోయింది. ఈనాడు అనేకమంది ఉద్యోగాలు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇవన్నీ ఆలోచిస్తే, ప్రభుత్వం నిరుద్యోగులకు ఏమి చేయగలదు అనే ఆలోచన ఉంది. మన రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మెరుగు పరచుకోవాలంటే పరిశ్రమలలో, వ్యవసాయంలో ఉత్పత్తి అధికం చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులు పెంచాలంటే ప్రాజెక్టులు అవసరం. అందువల్ల ప్రాజెక్టులు పెంచి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి చేతినిండా పని కల్పించవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం యొక్క ఆర్థిక విధానంవల్ల ఇవన్నీ కుంటుపడి నిరుద్యోగ సమస్య తీవ్రమవుతున్నది. ఈనాడు దేశం ఆర్థికంగా వెనుకబడి ఉంది. ఈ పరిస్థితిని మనం అధిగమించాలంటే నిరాశ నిస్పృహలను తొలగించవలసి ఉంది. అంటే యువకులకు పని కల్పించాలి. దానికి రాజ్యాంగపు హక్కు తీసుకొని రావాలి. రాజ్యాంగం అనేకసార్లు మార్చాము ఇప్పుడు ఈ అంశం చేర్చి ప్రతిఒక్కరికి పని కల్పించాలి. ఆడ మగ భేదం లేకుండా అందరికి పని కల్పించాలి. మన రాష్ట్ర ప్రభుత్వం స్త్రీలకు సమాన ఆస్తి హక్కు కల్పించింది. కేంద్ర ప్రభుత్వం కల్పించకపోయినా మన రాష్ట్రం ముందడుగువేసి ఏవిధంగా స్త్రీలకు సమాన ఆస్తి హక్కు కల్పించిందో అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉద్యోగం చేసే హక్కు కల్పించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ ప్రతిపాదన చేసిన శ్రీ ఆదెన్నగారికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, శ్రీ ఆదెన్నగారు మంచి ఆలోచనను రేకెత్తించేటటువంటి తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారి అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇన్ ప్రిన్సిపుల్ యాక్సెప్టబుల్‌గానే ఉన్నది. The Resolution is quite laudable. But practically it is highly impossible to implement it. ఇటువంటి అసాధ్యమైన తీర్మానాలను తెలిసికూడా మనం చేసుకొనడం

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
లలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా
కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

మంచిది కాదు. భారతదేశంలో ఉన్నటువంటి చట్టాలన్నింటిలోకి ఆధిక్యత కలిగింది రాజ్యాంగ చట్టం. ఆ రాజ్యాంగ చట్టంలోకల్లా ఆధిక్యత కలిగినవి ఈ ఫండమెంటల్ రైట్సు ఇటువంటి ఫండమెంటల్ రైట్సులో ఇటువంటి ఆచరణయోగ్యం కానిది మనం చేరిస్తే అది అభాసుపాలు కావడం, అనేక చిక్కులకు దారితీయడం తప్ప ప్రయోజనం ఏమీ సాధించలేమని మనవిచేస్తున్నాను. ఒక వాస్తవం మనం గుర్తుంచాలి మనది టోటాలిటేరియన్ స్టేట్ మాత్రం కాదు. అలాగే కాస్టెలెస్ అండ్ క్లాస్‌లెస్ సొసైటీని మనం ఏర్పాటు చేసుకోవాలనేది మన ధ్యేయం కాని మనం ఆ స్థితికి వచ్చామా? వచ్చామని అనుకుంటే మనలను మనం మోసం చేసుకోవడమే తప్ప వాస్తవం కాదని మనవిచేస్తున్నాను రాజ్యాంగంలో డైరెక్టివ్ ప్రిన్సిపుల్సు ఆఫ్ స్టేట్ పాలసీని డాక్టరు అంబేద్కర్, మహాత్మాగాంధీ పొందుపరిచారు. రాజ్యాంగం రచించిన రోజులలో గాంధీగారు కూడా ఉన్నారు. 1948 కి పూర్వమే ఈ ఆలోచన అంతా జరిగింది. అట్టడుగున ఉన్నటువంటి జనానికి డాక్టరు అంబేద్కర్ ఆత్మ బంధువు. డాక్టరు అంబేద్కర్‌లాంటి మేధావి రచించిన రాజ్యాంగం అది. ఆయన చాలా జాగ్రత్తగా ఆలోచించి రైట్ టు వర్కు అనేది ఫండమెంటల్ రైట్సులో పెట్టకుండా డైరెక్టివ్ ప్రిన్సిపుల్సు ఆఫ్ స్టేట్ పాలసీ లో పెట్టారు. అవి కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయంగా ఉండాలి. దానిని సాధించడానికి ప్రయత్నం చేయాలి, నెరవేర్చడానికి కృషి చేయాలి తప్ప ఆచరణలో పెడుతున్నామని అంటే అయోమయ పరిస్థితులకు దారి తీస్తుందని మనవిచేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో ఉన్నటు వంటి పరిస్థితి కేంద్రంలో ఉన్నటువంటి పరిస్థితిని మనం ఆలోచించాలి కేంద్ర ప్రభుత్వం చాలా అప్పులలో పడిపోయి ఉందని మన ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు రాష్ట్ర పరిస్థితి మనకందరికి కనిపిస్తూనే ఉంది కొత్త ఉద్యోగాలు సృష్టించడం, నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం అలాగ ఉంచి ప్రభుత్వానికి అవసరమైన ఉద్యోగులనే వేసుకోలేని స్థితిలో ఉన్నాము. ఉద్యోగం చేస్తూ చేస్తూ చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలనే రూలు ఉంది. అయినా వారికి ఉద్యోగం కల్పించలేని స్థితిలో ఉన్నాము. ఆఫీసులకు కావలసిన ఉద్యోగులను వేసుకొని వారికి జీతాలు ఇచ్చే పరిస్థితులలో లేము. ఇప్పుడు జి.ఓ. నెం. 100 అపరేషనులో ఉంది. దానితో ఎక్కడా ఉద్యోగం వేయడానికి లేదు. రిటైర్ అయిన ఉద్యోగి ఖాళీని నింపకుండా ఆపేయమని, చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వకుండా ఆపేయమని జి.ఓ. నెంబరు 100 పాస్ చేసుకునే స్థితిలో ఉన్నాము. ఇప్పుడు రాయలసీమ మిత్రులు చాలా ఆందోళనలో ఉన్నారు. ప్రాజెక్టులు అసలు జరగడం లేదని గతసంవత్సరం ప్రాజెక్టులు నిర్మించుకోవడానికి అని బడ్జెటులో రు. 512 కోట్లు మనం పెట్టుకుంటె రు. 257 కోట్లు ఖర్చు పెట్టుకోగలిగి మిగిలినది వదలివేసి చేతులు ఎత్తివేసారు. బడ్జెటును

**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.**

మనం గౌరవించలేని స్థితిలో ఉన్నాము. మనం పాస్ చేసిన బడ్జెటులో సగం ఖర్చు చేసి సగం ఖర్చు చేయలేని స్థితిలో ఉన్నారు. అటువంటి పరిస్థితులలో రైట్ టు వర్క్ అనే ఆశ కలిగించి ప్రమాదం తెచ్చుకున్నవారం అవుతామని మనవిచేస్తున్నాను.
మ. 1-00 రాష్ట్రములో 30 లక్షల మంది ఎడ్యుకేటెడ్ అన్‌ఎంప్లాయీస్ ఉన్నారు. 70 లక్షల మంది అన్‌ఎడ్యుకేటెడ్ నిరుద్యోగులు ఉన్నారు. మన రాష్ట్రములోని సగము జనాభాలో అన్‌ఎంప్లాయీస్ ఉన్నారు యిది చాలా బాధాకరమైన విషయం. దీని గురించి ఆలోచించాలి. దీనిని సాధ్యమైన పద్ధతులలో చేయాలి. క్రొత్తగా వచ్చిన సిట్యుయేషను కాదు. మనకున్న వనరులు పరిమితంగా ఉన్నాయి. పార్లమెంటరీ డెమొక్రటిక్ పంథాలో ప్రయాణం చేయాలి. యిదివరలోనే యివి అన్ని దృష్టిలో పెట్టుకుని మహాత్మాగాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గార్లు స్వాతంత్ర్యమునకు పూర్వమే ఇటువంటి పరిస్థితులు వస్తాయని వారు ముందుగానే ఊహించి ఇట్లాంటి సిట్యుయేషను అధిగమించాలని ఉద్దేశ్యంతో ఆలోచన చేశారు. దానిని దృష్టిలో పెట్టుకుని 1931 సంవత్సరములో కరాచీలో జరిగిన కాంగ్రెసు మహాసభలో లాండు రిఫార్మ్స్ తీర్మానం పెట్టారు. దానివలన చాలామందికి దేశంలో జీవనోపాధి కలుగుతుందని ఆశించారు. భూమి కొంతమంది చేతుల్లోనే కాకుండా లాండు రిఫార్మ్స్ అమలు చేసినట్లయితే చాలామంది చేతుల్లోకి రావడానికి వీలు ఉంటుందని కొంతవరకు అన్‌ఎంప్లాయిమెంటు పరిష్కారము చేయగలుగుతామని ఆశించారు. అందుకనే మన లాండు రిఫార్మ్స్‌కు ఎమెండుమెంటు తీసుకుని వస్తే కొంతమందికి ఉపయోగం చేసినట్లు అవుతుంది. విలేజి ఇండస్ట్రీస్ వలన, కాటేజ్ ఇండస్ట్రీస్ వలన కొంతవరకు హెచ్చు స్థాయిలో అమలు చేసినట్లయితే పరిష్కారము అవుతుంది. స్వాతంత్ర్యము రాక మునుపే మహాత్మాగారు వ్రాసినటువంటి లేఖలు, రచనలు చదివి నట్లయితే వారు ముందే ఈ పరిస్థితులు వస్తాయని చర్చించినట్లు తెలుస్తుంది. గ్రామ పరిశ్రమలు అమలు జరపాలని అప్పుడు నిర్ణయం తీసుకున్నారు. భారీ ఇండస్ట్రీస్ కొరకు కూడా మనం అమలు జరపాలని ప్రయత్నం చేస్తూనే ఉన్నాము. ప్రణాళికలు మనం దేశ పురోభివృద్ధి గురించి వేసుకున్నాము రెండవ పంచవర్ష ప్రణాళికలో 1956–57 సంవత్సరములో సి.డి. దేశముఖ్‌గారు ఎరాడికేషను ఆఫ్ ఎంప్లాయిమెంటు గురించి ఉద్యోగాలు కల్పించాలని ప్లానులో ఒక భాగంగా పెట్టారు. తరువాత మూడవ పంచవర్ష ప్రణాళికలో కూడా వేశారు. కాని ఆ తరువాత ప్లానులలో ప్రాజెక్టులకు ప్రాముఖ్యత యిచ్చి త్వరగా ఏ ప్రాజెక్టు పూర్తి అయితే బాగుంటుంది, ఏ థర్మల్ ప్రాజెక్టు తీసుకుందాం అని ఈ విధంగా ఆలోచించడం మొదలు పెట్టారు నిరుద్యోగానికి తరువాత వచ్చిన ప్లానులలో ప్రాముఖ్యత తగ్గుతూ వచ్చింది. కనీసం 9వ ప్రణాళిక తయారు చేసేటప్పుడయిన

**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.**

ఎరాడికేషను ఆఫ్ అన్‌ఎంప్లాయిమెంటుకు తగిన ప్రాధాన్యత యివ్వాలి అన్ ఎంప్లాయిమెంటు తగ్గించడానికి కృషి చేయాలి దీని మీద ప్రభుత్వము కాన్‌సెంట్రేట్ చేయాలి. దీనిగురించి ఆర్థిక వనరులు పెంచాలి. 1976 సంవత్సరములో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలులోకి వచ్చింది దీనికి రాజ్యాంగబద్ధమైన అధారిటీని యివ్వడం జరిగింది. దీని ప్రధానమైన ధ్యేయం, యిందులో చేర్చిన పథకాల ఉద్దేశ్యం కూడా నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని ఆలోచన చేశారు. మొదట సోషలిజం లేదు రాజ్యాంగం యొక్క ప్రియాంబుల్‌లో చేర్చారు. తరువాత 1976 లో సోషలిస్టు అనే పదం ప్రియాంబుల్‌లో చేర్చారు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం రావడం అనేది అన్‌ఎంప్లాయిమెంటు ఎరాడికేషను గురించే. గ్రామోదయ పథకం. అట్లాగే ఎన్ ఆర్ ఇ పి, ఆర్ యల్ ఇ పి. పథకాలున్నాయి. ఇవి అమలు జరపడంలో విస్తారంగా లేటు జరుగుతున్నది. యిది ఏ ఒక్కరి తప్పు అని నేను అనడం లేదు. యన్ ఆర్ ఇ పి స్కీముకు కేంద్ర ప్రభుత్వము సంవత్సరానికి 60, 70 కోట్ల రూపాయలు యిస్తున్నది. ఆర్ యల్ ఇ పి కి కేంద్ర ప్రభుత్వము సంవత్సరానికి 70 కోట్ల రూపాయలు యిస్తున్నది. కాని యీ ప్రభుత్వము యీ స్కీమును స్కూలు బిల్డింగ్సు కోసము, రోడ్డు వేయడానికి ఉపయోగిస్తున్నారు ఎంతలో బిల్డింగు అవుతుంది. ఎంత తక్కువలో కట్టగలుగుతామనే విషయాలే ఆలోచిస్తున్నాము కాని, ఏవిధంగా పని కల్పించగలుగుతాము, వారికి ఏవిధంగా జీవనోపాధి కల్పిస్తామనే విషయాలు ఆలోచించడం లేదు. ఆదెన్న గారి తీర్మానము దీనిని సరిదిద్దుకోడానికి ఉపయోగపడుతుందని నేను ఆశించుతున్నాము. ఒకేషనల్ విద్యా విధానము అని సజెస్ట్ చేశాము. యిది యిప్పుడు క్రొత్తగా వచ్చినది కాదు. 1948 సంవత్సరము లోనే ఉంది. హైస్కూల్స్‌లో అప్పుడు వీవర్సు ఎగ్రికల్చరు ఒకేషనల్ కోర్సు ఉండేవి. అప్పుడు కూడా యివి అన్నీ ఉన్నాయి. వాటి వల్ల ఏదో కొండ విరిగి మీద పడిపోతుందనీ అంటే అది భ్రమే. దీనిగురించి ఎక్కువ ఎఫెర్ట్సు చేయలేదు. యిటీవల కాలంలో ఆంధ్రయూనివర్సిటీలో కేటిల్ బ్రీడింగు అని పెట్టారు. కొంతమంది డిప్లమా తీసుకుని వచ్చారు యిక్కడ ఎవరి పశువులు ఉన్నాయి కాయడానికి? గవర్నమెంటు పశువులు లేవు చూడడానికి. సీట్సు గురించి కుస్తీ కూడా జరిగింది. తమ ఏరియాయే. తమరికి కూడా తెలుసు అధ్యక్షా, సోకాల్డ్ మెడికలు, ఇంజనీరింగు, ఐ టి ఐ ల పట్ల ఎంకరేజిమెంటు పెరుగుతున్నది. ఉన్న రిసోర్స్‌స్ తక్కువ, జనాభా ఎక్కువ ఇంజనీరింగు పైడు మైండు ఎక్కువ అయినది. ప్రతివారు ప్రభుత్వోద్యోగం కావాలంటాడు లేదా ఏదైనా కొంత భూమి ఉంటే జీవించగలుగుతానంటాడు. యిక వేరే దానికి వెళ్లమంటే పోవడానికి సిద్ధముగా లేరు. మహా పెడితే ఏ బట్టలకొట్టో, లేకపోతే ఏ హోటలో నా. 110

పెట్టాలి. ఇండస్ట్రీ పెట్టాలంటే ప్రమాదమని భయపడి ముందుకు వెళ్ళలేదు. వెళ్లినా అది సక్సెస్ అవడం చాలా అరుదుగా వుంది. టెక్నాలజీని డెవలప్ చేయాలి. మోటివేషన్‌ను డెవలప్ చేయాలి. స్కీములను పర్స్యూ చేయడంలేదని, నరసింహారెడ్డి గారు అన్నారు. మహారాష్ట్ర మనకంటే ఒక అడుగు ముందుకు వేసిందని వారన్నారు. అక్కడ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అని చెప్పి వాళ్ళ స్వంతంగా ఒక చట్టాన్ని పెట్టుకొన్నారు. కేంద్రమునుండి వచ్చే ఆర్ ఎల్.ఇ జి పి., ఎన్.ఆర్. ఇ.పి. స్కీములను కూడా వాళ్లు ఒక వైపు ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఈ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్‌ని 1983 లో పెట్టారు. బాగా ఎఫెక్టివ్‌గా అమలు చేస్తున్నారు. దీనివల్ల గ్రామీణ పేద జనానికి ఉపాధి కలుగుతున్నది. బడ్జెటులో సబ్‌స్టాన్షియల్ ఎమౌంట్ రూ. 200 కోట్ల వరకు సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వము దీనికిగాను కేటాయించింది వాళ్లకు కొంత ప్రయోజనం చూపు తున్నారు నిరుద్యోగాన్ని ఎరాడికేట్ చేసేవి, పేద వారికి ఉపాధి కల్పించేది, రక రకాల స్కీమ్సులను, ఇంకా క్రొత్తవి ప్రొడ్యూస్ చేసుకోవచ్చు, అక్కడ ఇక్కడ వున్న వాటిని ఎఫెక్టివ్‌గా అమలు చేయడానికి కృషి చేయాలి. ఇది రాజ్యాంగంలో పొందు పరచనందున ఇదంతా వచ్చింది, రాజ్యాంగములో పొందుపరచి వుంటే మనకు ఒరిగి పడి వుండేదని అనుకుంటే చాలా భ్రమ, పొరపాటని మనవి చేస్తున్నాను. ఆదెన్న గారికి ఇటువంటి ఆలోచన కలిగినందుకు వారిని అభినందిస్తూ, ఇన్ ప్రిన్సిపల్ యాక్సెప్టబుల్ అయినా, ఇన్ ప్రాక్టీస్ ఇంపాజిబుల్ కాబట్టి, ప్రస్తుతానికి విర మించుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ధర్మారావు గారు చెప్పినటువంటి చూస్తే నాకు కొంత ఆశ్చర్యము వేసింది. ఆదెన్న గారు పెట్టిన తీర్మానము ఆచరణ సాధ్యము కాదని అంటున్నారు. ఆచరణసాధ్యము కాకపోతే రాజ్యాంగంలోని ప్రియాంబుల్‌లో సోషలిజాన్ని ఎందుకు పెట్టారు? సోషలిజం అంటే ప్రతివానికి పని, పనికితగ్గ ఫలితం అనేది ధర్మారావు గారికి తెలియదేమో ? దాని అర్థం అదే. లేకపోతే నట్టిగా అలంకార ప్రాయంగా వుండటానికి చేర్చుకొన్నారని అనుకోవాలా? రాజ్యాంగంలో చేర్చితే అది మహా కట్టుబాటైన చట్టమని వారు చెబుతున్నారు. నిజమే. ఇది ఎట్లా సాధ్యమని వారు అడుగుతున్నారు ? వారే చెప్పారు — భూముల పంపకము ద్వారా గ్రామీణ నిరుద్యోగాన్ని కొంతవరకు నిర్మూలించవచ్చని వారే అన్నారు. అదేవిధంగా రెండవ అంశం కూడా ఒకటుంది ఆస్తి హక్కు ఒకటే పెట్టుకొన్నారు ఈ ఆస్తి హక్కులో ఎక్కడికి వచ్చారో వారే చెప్పారు. ఇపుడు టాటా, బిర్లాలు ఒక్కొక్కరు స్వాతంత్ర్యము వచ్చిన నాటి నుండి రు 10-20 కోట్ల నుండి ఈనాడు టాటా, బిర్లాలు రు 4 వేలు, ఆరువేలు కోట్లకు పడగెత్తి కూర్చున్నారు

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

ఈ విధంగా కోట్లకు పడగలెత్తడానికి వాళ్లకు అవకాశమిస్తున్నారు. 16 వృత్తులను ఒకాయనే మల్చుకోడానికి అవకాశం ఇస్తున్నారు. ఉద్యోగవనరులన్నీ ఒకరే అమ్ముకొని కూర్చోడానికి అవకాశం ఇస్తున్నారు. రెండవ వైపు కంప్యూటరైజేషన్ చేసి ఉన్న వుద్యోగాలను వూడబీకి, ఆయన యొక్క సంపాదనను ఎక్కువ చెయ్యాలని మన రాజ్యాంగాన్ని సరిపాలిస్తున్న పెద్దలు, ఆలోచన చేస్తున్నంతసేపు అందరికీ ఉద్యోగాలు ఎట్లా దొరుకుతాయి? ఈ దేశములో మనిషి పుట్టిన తరువాత, వానికి రెక్కలు వచ్చిన తరువాత బ్రతికే హక్కు వుండాలా, లేదా? బ్రతికే హక్కు వుండాలని అన్నప్పుడు, ఈ దేశములో వున్న వనరులపైన పనిచేసి, బ్రతుకవలసి వుంటుంది. ఆ వనరులనన్నింటిని ఆక్రమించుకొని కూర్చున్నప్పుడు, తప్పనిసరిగా అతని సంగతి ఏమిటనేది సాధారణమైన విషయం. అందువల్ల, మేము ధర్మారావు గారికి మనవి చేసేది ఏమిటంటే, ఇది రాజ్యాంగములో చేరిస్తే, ఇది ఆచరణ సాధ్యముకాదని అంటే, మరి ఈ దేశములో వున్న మంది ఏ దేశానికైనా వెళ్లి బ్రతుకమంటారా? ఏమి చేయాలని వారిని ప్రశ్నిస్తున్నాను? ఇప్పటికే నిరుద్యోగుల సంఖ్య దేశం మొత్తం మీద 3 కోట్లకు దాటింది.

మరొక అంశము గురించి చెబుతున్నాను. పని హక్కు కేవలం కేంద్ర ప్రభుత్వానిదే నని ధర్మారావు గారు బుజాలు తడుముకోవలసిన అవసరం లేదు రేప్రొద్దున రాజ్యాంగములో ఇది చేర్చితే, మన రాష్ట్ర ప్రభుత్వము యొక్క బాధ్యత కూడా ఈ రాష్ట్రములో వున్న జనానికి పని చూపవలసి వస్తుంది. ధర్మారావు గారు మా యొక్క రాష్ట్రాలు దేశములో ఎక్కువ కాబట్టి, మేము ఎక్కువగా చేయవలసి వస్తుందని చెప్పి, ఈ పీడెందుకు, ఈ ఆదెన్న గారు ఇట్లా చేశారెందుకు అని అనుమానం కూడా చేశారేమో వారు? అట్లా కూడా వారికి ఆ బాధ వుండవలసిన అవసరం లేదు రాష్ట్రములో కావలసిన వనరులున్నాయి. వాటినన్నిటిని ఉపయోగంలోకి తెస్తే, తప్పకుండా పని వుంటుంది. భారత దేశములో ఎటు చూచినా నీటి వనరులున్నాయి. వాటిలో 30 శాతం మాత్రం ఉపయోగిస్తున్నాము. 70 శాతం సముద్రములో వృధాగా పోతున్నది. అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని వుందన్నట్లుగా వుంది. అన్నీ కంప్లీటుగా యూజ్ చేసుకుంటే ఎన్నో లక్షల మందికి ఉపాధి కలుగుతుంది. దీన్ని ఆలోచన చేయమని చెబుతున్నాను. అందరిని కూర్చోపెట్టి మేపమని మేము చెప్పడం లేదు. మనదగ్గర వున్న రాగి, పెట్రోలియం, అభ్రకం, మాంగనీసు, అట్లాగే దేశములో వున్న ఖనిజ సంపదను ఉపయోగంలోకి తెస్తే, చాలా మంది యువతకు చాలా మంది జనానికి పని చూపే శక్తి మనకుంది. వనరులను యూజ్‌లోకి తేవడమనేదే ఇపుడున్న సమస్య. వీటిని కొంతమందికి గుత్తాధిపత్యం చేసి, వారికంటపెట్టే అవకాశాన్ని మీరు కలిగిస్తున్నారు. దానివల్ల ఉద్యోగాలు లేకుండా పోతున్నాయి. దీని ఫలితంగా 7వ పంచవర్ష ప్రణాళిక

**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.**

మొదలయిన తరువాత, రైల్వేలో కంప్యూటరైజేషన్ చేయడం రైల్వే, సమాచారం, తంతితపాలా, బ్యాంకులు, విద్యా సంస్థలలో ఉద్యోగ నియామకాలను కేంద్ర ప్రభుత్వము నిషేధించినందుకు 7 లక్షల 57 వేల ఉద్యోగాలు ఇప్పటికి ఖాళీగా వున్నాయి. వాటినన్నిటిని కంప్యూటరైజేషన్ ద్వారా భర్తీ చేయాలని చూస్తున్నారు. అసలు కొత్తది ఇయ్యకున్నా, 'నాద్దైననాకు పెట్టు, రాజన్న దేవుడా' అన్నట్లుగా, పాతది వుంచినా బాగుండేది, ఖాళీలను కూడా భర్తీ చేయకుండా వుండడం దేనికి? అట్లాగే రాష్ట్ర ప్రభుత్వము 55 వేల పోస్టులను భర్తీ చేయకుండా ఖాళీగా పెట్టారు. రోజు రోజు నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నది. దేశ వ్యాప్తంగా లక్ష 80 వేల పరిశ్రమలు మూతపడ్డాయి వాటి సంగతి ఏమిటి? మన రాష్ట్రములోనే కావలసినన్ని మూత పడ్డాయి పనిచేసే హక్కు లేకుండా చేసి, ఎటు పంపుతారు? రెండు పూటలు ఉపవాసం వున్నతరువాత, తంగాములు జంగాములు కాకుండా ఎటుపోతారని నేను అడుగుతున్నాను? తంగాములు అయిన తరువాత జంగాములు అవుతారు తప్పనిసరే కదా? ఎప్పుడయినా ఇవ్వాలి. కనుక ఆ స్థితికి రానివ్వకుండా, పని చూపండి, హక్కు కల్పించండి. పని మందిని ఒకచోట పెట్టకండని ఈ తీర్మానం యొక్క ఉద్దేశం తప్ప, ధర్మారావుగారికి ఏదో ఇంత పెద్ద పని మేమెట్లా చేస్తాము, మేము ఏమైనా కొంత మందిని అణగపెట్టి, మిమ్మలను తన్ని, మీకు పని లేకుండా చేసి, కొంత మందికి కోట్లు సంపాదించుకునే అవకాశం తెచ్చి పెడతాము, 40 సంవత్సరాల నుండి చేశాము, ఇంకా చేస్తాము అనిచెప్పి చెప్పారేమోనని నేను మనవి చేస్తూ, ఈ తీర్మానాన్ని బలపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి) :— అధ్యక్షా, ఈ తీర్మానానికి మనసారా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదెన్న గారు ప్రవేశపెట్టిన వారి అభ్యుదయ భావాలకు వారిని అభినందిస్తూ, పెద్దలు చాలా మంది చెప్పిన తరువాత, నేను వారు చెప్పిన విషయాల్లోకి వెళ్లడం లేదు. కొన్ని వాస్తవాల గురించి చెప్పదలచుకొన్నాను.

ప్రత్యేకంగా ఈ నాడు ఈ దేశములో నిరుద్యోగముందని ఒక ప్రక్క చెబుతూ వుంటే ఆశ్చర్యకరంగా వుంది. నిరుద్యోగమనేదానికి అసలు అర్థము తెలియని పరిస్థితులలో కూడా కొన్ని మనము మాట్లాడుకుంటున్నామేమో అనిపిస్తున్నది. అది ఏమిటంటే, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినప్పుడు, అక్కడ ఎంతో కార్యక్రమం చేయడానికి, అక్కడున్న వ్యక్తులకు అక్కడొక సమస్య వస్తున్నది. నిరుద్యోగానికి వచ్చినప్పుడు, ఈవాళ ఎంతో చదువుకొన్న డాక్టర్లలో నిరుద్యోగులు, ఇంజనీర్లు నిరుద్యోగులు, వైట్ కాలర్ జాబులలో కూడా నిరుద్యోగం అనేది వుందని పెద్దలంతా చెప్పినప్పటికి కూడా, డాక్టర్లలలో నిరుద్యోగం వుందా అంటే నిరుద్యోగం లెక్కలకు, ఈవాళ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజి చూస్తే నిరుద్యోగముంది. డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలు వెళ్లి పని చేయాలంటే వాళ్లలో కొందరు ఇబ్బంది పడుతున్నారు.

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

గ్రామీణ ప్రాంతాలలో పనిచేయాలి అంటే ఇబ్బంది పడుతూ ఉన్నారు. పని చేయ మ. 1–20
కుండా పట్టణాలలో కూర్చుని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో రిజిస్టర్ చేయించుకుని అన్ ఎంప్లాయిడ్ క్రిందకి వస్తూ ఉన్నారు. రాఘవరెడ్డిగారు ఆవేదనతో చెప్పిన కొన్ని విషయాలతో ఏకీభవించవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతంలో పని చేస్తున్నవాళ్లకు కూడా వాళ్ల శ్రమ శక్తికి విలువ చాలా తక్కువ వుంది పట్టణప్రాంతాలలో కొంత వారి శ్రమ శక్తికి వచ్చే విలువ ఎక్కువగా ఉంది. అందుకనే ప్రతివారు ఇక్కడికి వస్తూ ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లకపోవడం జరుగుతూ ఉంది. అన్ ఎంప్లాయిమెంటు రాను రాను పెరిగిపోతూ ఉన్నది. ఈ వేళ పొలిటికల్ అన్ ఎంప్లాయిమెంటు కూడా పెరిగిపోతూ ఉంది. చదువుకున్న యువకులు ఏమి చేయాలో అర్థము కాక చదివి ఏమి చేయాలో తోచక గ్రామీణ ప్రాంతాలలో పనులు చేయలేక వాళ్లంతా కూడా ఏకైక మార్గం అయినటువంటి పోలిటిక్స్ తేలికగా ఉందనే అభిప్రాయానికి వస్తూ ఉన్నారు. ఈ వేళ గ్రామీణ ప్రాంతంలో కూడా చాల మంది కుర్రవాళ్ళు సర్పంచులుగా పోటీ చేయడం జరుగుతూ ఉంది. ఆదెన్నగారు ప్రవేశపెట్టిన దానిని పాస్ చేసి అందరికి 100 రూపాయలు 75 రూపాయలు ఇవ్వమని కాదు గాని దానిని మనం అర్థం చేసుకుని ఈ అన్‌ఎంప్లాయిమెంటుకి ఎక్కడైనా ఒక ఫుల్‌స్టాప్ పెట్టి మార్చడానికి మనం ప్రయత్నం చేయాలి. అన్ ఎంప్లాయిమెంటు చాల తీవ్రరూపము ధరించి ఇంకా పెరిగిపోయే ప్రమాదం ఉంది. అగ్రికల్చర్‌ని కూడా ఒక వృత్తి విద్యగా ఒక ఔన్నత్యం కలిగించేదిగా మార్చకపో ఈ దేశంలో అన్ ఎంప్లాయిమెంటు పెరిగిపోతుంది. ఇండస్ట్రీస్ పెడితే అన్ ఎంప్లాయిమెంటు పోతుంది అని ఇందాక కొందరు చెప్పారు. కాని కేంద్రం నుంచి గ్రామో దయ కానివ్వండి అవి సద్వినియోగం కావడం సక్సెస్ కావడం జరగడంలేదు. తరువా వారు మానివేయడం జరుగుతోంది. ఆ డబ్బు దుర్వినియోగం అవుతూ ఉంది. ఎందుకంటే దానికి కూడా ఫీజిబిలిటి లేదు. ఏదైనా ఒక స్కీము తయారుచేసినప్పుడు దాని పూర్వాపరాలు బాగా ఆలోచించి చక్కగా పెడితే ఏదైనా ఉపయోగం ఉంటుంది గాని లేకపోతే ఈ వేళ ఎన్ని లక్షల రూపాయలు పెట్టినా, చిన్న చిన్న ఇండస్ట్రీలు పెట్టినా ఉపయోగము లేదు. మన దేశంలో ఉన్నటువంటి పరిస్థితికి అనుగుణంగా కొన్నికొన్ని ఇండస్ట్రీస్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు చేసి మవులికమైనటువంటి మార్పులు చేసి అన్‌ఎంప్లాయిమెంటుని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని మనసారా కోరుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు. రామచంద్రరాజు (విజయవాడ–వెస్ట్):—అధ్యక్షా, భారత రాజ్యాంగంలో ఆస్తులకు పరిమితి లేకుండా అది ఎంతైనా సరే నిలువ చేయవచ్చును సంపాదించవచ్చును అని చెప్పి ప్రాథమిక హక్కులలో ఒక భాగముగా ఉంది. ఫలితంగా ఆస్తులు వందల కోట్లకి పెరిగిపోయిన పరిస్థితులలో పరిశ్రమలకు అధిపతులు కావచ్చు,

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

పెట్టుబడిదారీ వ్యవస్థలో ధనాన్ని కూడ పెడుతూ ఉన్న పరిస్థితులలో పరిశ్రమలు మూలపడుతూ ఉన్నాయి లాభాలు వస్తున్న పరిస్థితులలోనే పరిశ్రమలను నిర్వహించడం నష్టాలు వస్తున్న పరిస్థితులలో అంతకన్న లాభం వచ్చేటటువంటి పరిస్థితులు ఏమైతే ఉన్నాయో వ్యాపార వర్గాలు దానికి డైవర్టు అవుతూ ఉన్నపరిస్థితిని మనం చూస్తూ ఉన్నాము. ఫలితంగా ఈ వేళ దేశంలో నిరుద్యోగుల సంఖ్య ఒక తీవ్ర స్థాయికి పెరిగింది. అదే సమయంలో కొంత మంది నిరుద్యోగులు ఒక ప్రక్కన పాటశాల నుంచి బయటకి వస్తూ ఉన్నటువంటి విద్యార్థులు లేదా యువలోకం ఒక తీవ్రమైనటువంటి ఆందోళనకి ఈ వేళ గురికావడం ఈదేశంలో జరుగుతూ ఉన్న విషయాన్ని మాత్రం మనం దృష్టిలో పెట్టుకోవలసినటువంటి అవసరం ఉంది. ఏమి కోరుతూ ఉన్నారు విద్యార్థులు? అలాగే యువకలోకం సాగిస్తూ ఉన్నటువంటి ఈ ఉద్యమానికి అనుగుణమైన పరిస్థితులలో ఈ తీర్మానాన్ని తీసుకువచ్చినటువంటి మిత్రులు ఆదెన్న గారిని తమ ద్వారా అభినందిస్తూ ఉన్నాను. మనం చూస్తూనే ఉన్నాము. ఎంతో మందికి ఈ వేళ తన భుక్తిని గడుపుకునే పని కూడా దొరకక అల్లాడుతున్న పరిస్థితి ఉంది. ఫలితంగా ఈ దేశంలో దోపిడీలు జరుగుతూ ఉన్నాయి. దొంగతనాలు పెరుగుతూ ఉన్నాయి. ఒక ప్రక్క ధనం మూలుగుతూ ఉన్నటువంటి పరిస్థితి ఒక ప్రక్క నిరుద్యోగులు పెరుగుతూ ఉన్నపరిస్థితి. ఈ రెంటికి అవినాభావ సంబంధం ఉందని మనవి చేస్తున్నాను. ఈ నిరుద్యోగులు నిరాశకు లోను అయి ఉగ్రవాదులుగా నక్సలైట్లుగా మారుతూ ఇది తీవ్రమైనటువంటి పరిస్థితికి దారితీస్తున్నది. అందువల్ల ఈ పరిస్థితిని మార్చడానికి పని చేసి తమ భుక్తిని సంపాదించుకునే హక్కుని జీవించే హక్కుని ప్రాథమిక హక్కులలో అమలు జరపవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉన్నది అని గుర్తించినప్పుడు ఏ రకంగా వారికి నిరుద్యోగ భృతిని ఏర్పాటుచేయడం సాధ్యం అవుతుంది ఆలోచించాలి. అలాంటి నిరుద్యోగభృతిని గాని లేదా కష్టపడి పనిచేసి మూటలు మోసే పనిఅయినా సరే వారికి పని చూపించాలి. దీనిని ప్రాథమిక హక్కుగా రాజ్యాంగములో చేర్చాలి. ఇప్పటికి రాజ్యాంగానికి అనేక సవరణలు ఇచ్చారు.దీనిని కూడా రాజ్యాంగంలో ఒక భాగంగా చేర్చాలని చెప్పి మనశాసన సభద్వారా కేంద్రప్రభుత్వాని కోరవలసి ఉంటుంది. కాబట్టి దీనిని వివక్షత లేకుండా బలపరచాలని విజ్ఞప్తిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

చైర్మన్ :—ఈ తీర్మానం మీద చర్చ వచ్చే నాన్ అఫిషియల్ డే నాడు కొనసాగించబడుతుంది. ఈ సమావేశాన్ని ఈ వేళ 4—00 గంటలకు వాయిదా వేస్తున్నాను.

**(The House then adjourned at 1-27 p m. till 4-00 p.m.)**

సభ సాయంకాలము 4 00 గంటలకు తిరిగి సమావేశమైనది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## స్వల్పకాలిక చర్చ.

## మహిళలపై అత్యాచారాలు

శ్రీమతి ఎ. భానుమతి:—అధ్యక్షా, ఈరోజు స్త్రీలపై అత్యాచారాల విషయమై చర్చ మొదలు పెడుతున్నపుడు పూర్వకాలంనుంచి కూడా స్త్రీకి భారతదేశంలో విలువైన స్థానం ఉండేది. కాలక్రమేణా రకరకాల మహమ్మదీయుల దాడులు మూలంగా పరిస్థితి మారింది ఎందుకంటే దండయాత్రలు రాజులు చేసిన సమయంలో స్త్రీలను మానభంగాలు చేయడంవల్ల చాలా చిన్నతనంలోనే వారి రక్షణ కొరకు వివాహాలు చేసేవారు అది తరువాత బాల్య వివాహాల కార్యక్రమంగా మారింది. ఇపుడు యీ స్త్రీలయొక్క సమస్యను యిక్కడ చర్చిస్తున్నపుడు మగవారిని తిట్టాలని కాదు ముఖ్యంగా మహిళలకు ఏ విధంగా అన్యాయం జరుగుతోంది అనిచెప్పే సమయంలో మా ఆవేదనతో పాటు యిక్కడ సభ్యులు కూడా పాలు పంచుకొని మాకు చేయూత నివ్వాలని కోరుతున్నాను ఇంతకు ముందు మహిళల విషయంలో యిక్కడ ఎవరూ పోరాడలేదు. ఇపుడు చెప్పుకోవలసివస్తే మన ముఖ్యమంత్రి ఎన్ టి రామారావుగారు మొదటినుంచి సహాయం చేస్తున్నారు. ఎప్పటినుంచో మహిళలకు పురుషులే సహాయం అందిస్తున్నారు. అందువల్ల మా సోదరుల మీద మాకు విశ్వాసం ఉంది. కాబట్టి ఈ మహిళా సమస్యల మీద మాట్లాడుతున్నపుడు వారు మాతో సహకరించి మా బాధలు చెపుతూ ఉంటే వారు హేళన చేయకూడదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్కడయితే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని మన పెద్దలు చెబుతారు. ఈ రోజు తల్లిగా, చెల్లెలుగా, భార్యగా ప్రతి యింటిలో ఒక మహిళ పాత్ర చాలా ముఖ్యమైనది. లటువంటి మహిళకు జరుగుతున్న అన్యాయం చూస్తే చాలా బాధ పడాలి ఇపుడు ప్రభుత్వం వారు మహిళలపై జరిగిన అత్యాచారాల మీద వివరణ యిచ్చారు దాని ప్రకారం 1986 సంవత్సరంలో 24 కేసులు, 1987 సంవత్సరంలో 40 కేసులు 1988 సంవత్సరంలో 20 కేసులు వచ్చాయని అన్నారు ఇవన్నీ కూడా వెలుగులోకి వచ్చినవి. కొన్ని కేసులు వెలుగులోకి రాకుండా మూసి వేసే పరిస్థితి ఉంది. ఈ రోజు డౌరీ డెత్స్ చాలా ఎక్కువగా మహిళలలో ఉంటు న్నాయి ఈ డవురీ అనేది 10,000 రూపాయలు చాలా తక్కువ మొత్తంగా ఉంది. ఈ డవురీలను పెళ్లి జరిగిన తరువాత కూడా యివ్వలేని పరిస్థితులలో మహిళలు చని పోతున్నపుడు, చంపివేయబడినా కాని వాటిని ఆత్మహత్యలుగా చూపిస్తున్నారు. ఈ కేసులన్ని కూడా మొట్టమొదట ఇన్వెస్టిగేషన్‌లోని ఎఫ్. ఐ ఆర్. లేకుండా పోతు సా. 4-10
న్నది. ఇలాంటి విషయాలకు సమగ్రమైన చట్టమైతే ఉంది. కాని దానిని సరైన విధంగా ఇంప్లిమెంట్ చేయాలన్నది కూడా ఈ చర్చలయొక్క ముఖ్యోద్దేశం. సుధారాను మాయాత్యాగి, రూప్‌కన్వార్ కేసులు మనకు తెలుసు. పూర్వమే నశించి పోయిన ఈ ఎల్స్ తిరిగి తలెత్తే పరిస్థితి వస్తోంది. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి

**అనధికార తీర్మానము:**
**భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.**

ఒకవిధంగా చెప్పాలంటే పురుషులలో వున్న ఆధిక్యతా భావం అనండి లేక స్త్రీలను ఎక్కడుంచాలో అక్కడే ఉంచాలన్న భావం అనండి—ఇలాంటి రకరకాల ఉద్దేశాలవల్ల రాజస్థాన్‌లో రూప్‌కన్వార్ సతీసహగమనం జరిగింది. అక్కడ సతీసహగమనం చేసిన వారిని పూజించే ఆచారంవుంది. దీనిని పూరీ శంకరాచార్యలాంటి వారు సమర్ధించే పరిస్థితి ఉంది. మార్గరేట్ అల్వా, పి. వి నరసింహారావు, వి. పి. సింగ్‌లాంటివారు ఈ దురాచారాన్ని ఖండించారు. భర్త చనిపోతే భార్య సహగమనం చేయడం జరిగింది, కాని భార్య చనిపోతే భర్త సహగమనంచేసిన సంఘటన చరిత్రలో ఎక్కడైనా వుందా అని అడుగుతున్నాను. భర్తకు మాత్రం భార్యపై అధికప్రేమ ఉండదా? అలాంటప్పుడు భార్యతోపాటు భర్తసహగమనం చేసిన సంఘటన ఎందుకు జరగలేదు? ముఖ్యంగా రాజస్థాన్ రాష్ట్రంలో అనేక సతీసహగమన సంఘటనలు జరిగాయి, కాని చనిపోయిన భార్యతోపాటు భర్త సహగమనంచేసిన సంఘటన ఒక్కటైనా లేదే, అంటే భార్యల పట్ల భర్తలకు ప్రేమలేకనా? భర్త చనిపోతే అతనితోపాటు సహగమనం చేయడానికి—సహగమనం చేస్తే నిన్ను పూజిస్తాము అన్న వ్యామోహానికి ఆవిడను గురిచేసి బలవంతంగా ఆవిడచే సహగమనం చేయించే పరిస్థితి ఇది రూప్‌కన్వార్ కేసు కూడా అలాంటిదే. ఇక అస్సాంలో 25 మంది గిరిజన మహిళలను పోలీసులు మూకుమ్మడిగా మానభంగంచేసి హింసించిన సంఘటన జరిగింది. ఇలాంటివాటిని చిన్న చిన్న విషయాలని కొట్టిపారేస్తే రేపు పెద్ద సంఘటనలు జరిగి మానవజాతి మనుగడకే ముప్పవాటిల్లే పరిస్థితి వస్తుంది. ఇక మాయత్యాగి 8 సంవత్సరాలపాటు చట్టంతో పోరాడింది, తప్పుపనిచేసిన వారిని కన్విక్ట్‌చేసేవరకు పోరాడడం జరిగింది. అలా ఎంతో ధైర్యంగా పోరాటంచేసేవారు ఎంతమంది ఉన్నారు? ఆవిడ విద్యావంతురాలు కావడం వల్ల ఆవిడకు కొందరు సహాయసహకారాలు అందించడంవల్ల ఆమె జరిపిన పోరాటం ఫలితంగా తొమ్మిది మందికి డెత్ సెంటెన్స్ విధించడం జరిగింది, గౌర్ అన్న ఒక్క వ్యక్తిని మాత్రం విడుదలచేయడం జరిగింది. విష్ణుదత్ అనే ఒక జడ్జిగారు ఈ కేసులో ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇవ్వడంవల్ల ప్రజలకు న్యాయస్థానాలపట్ల నమ్మకం ఏర్పడింది అన్యాయానికి గురైన వారికి న్యాయం జరుగుతుందన్న అభిప్రాయం ఆయన కల్పించారు. ఈనాడు ఒకటీ, అరాకేసులలో ఇలా న్యాయం జరుగుతోంది, కాని చాలా కేసులలో న్యాయం జరగడానికి ఆస్కారంలేకుండా పోతుంది. ముఖ్యంగా ఈ మధ్యన మా విశాఖపట్నం జిల్లాలో ఒక సంఘటన జరిగింది విశాఖపట్టణం జిల్లాలోని దేవరాపల్లి మండలంలోని అలమండ గ్రామంలో 7-7-88 న ఒక బాలిక వివాహం జరిగింది, 9 వ తారీఖున శోభనం చేశారు. 9 వ తేదీ రాత్రి 11 గంటలకు ఆ దంపతులను శోభనం గదిలోకి పంపితే రాత్రి 12 గంటలకల్లా ఆ అమ్మాయి చనిపోవడం జరిగింది. కమ్యూనిస్టు తెలుగు దేశం, కాంగ్రేస్ పార్టీలకు చెందినవారు మహిళా మండలులవారు ఆ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఆ అమ్మాయి చంపబడిన గది 10 అడుగల చిన్న గది, ఆ గదికి ఒక చిన్న కిటికి, ఒకే ద్వారం ఉంది. గదిలోంచి చిన్న చప్పుడు వినిపిస్తే తండ్రిలేచి చూశాడు. గదిలోంచి పొగరావడంక కనిపించింది, తలుపు తడితే తలుపు తీయని పరిస్థితి తరువాత తలుపుతీస్తే ఆ అమ్మాయి శరీరం కాలిపోయి వుంది, ఆ

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

అమ్మాయి మెడదగ్గర అతను కట్టుకొన్న లుంగీ పెట్టి ఉంది అతను మటుకు మంచంపై ఉన్న దుప్పటిని కట్టుకొని వున్నాడు. ఆ పరిస్థితి చూస్తే ముందే హత్య చేసి తరువాత కిరోసిన్ పోసి నిప్పంటించినట్లుగా ఉంది. ఈనాడు పోలీసులు సంఘటన జరిగిన చోట తీసిన ఫోటోలు లేకుండా చేశారు. ప్రజలంతా అది హత్య, హత్య అని కోడై కూస్తున్నప్పటికి దానిని ఆత్మహత్యగా చిత్రించే పరిస్థితి ఉంది ఒకవేళ ఆ అమ్మాయియే కిరోసిన్ పోసి నిప్పంటించుకున్నా లేక ఆమె భర్త కిరోసిన్‌పోసి నిప్పంటించినా ఆ బాధకు తట్టుకోలేక అరవడం జరుగుతుంది. ఆవిడ కట్టెల మోపులా తలుపు దగ్గర అలా పడి చని పోయిన పరిస్థితి. అది ఆత్మహత్య కాదని, హత్యేనని చిన్నపిల్లలైనా చెప్ప గలరు. అందువల్ల దీనిపై ఎంక్వయిరీచేయాలని కోరుతున్నాను. ఇలాంటి కేసుల్లో చట్టాన్నిఇంకా పకడ్బందిగా అమలుచేసే పరిస్థితి రావాలి. ఇక శ్రీకాకుళంలోని లేడిడాక్టర్ హత్య విషయం చెప్పాలి. ఇలాంటి విషయాలు చెప్పవలసివస్తే చదువుకొనని వారైనా, బాగా విద్యావంతులైనప్పటికీ స్త్రీలు చిత్రహింసలకు గురవుతున్నారనే చెప్పవలసి వుంటుంది. శ్రీకాకుళం జిల్లాలో డాక్టర్ ఎస్. రాజ్యలక్ష్మి అన్న ఆవిడను ఆవిడ భర్త భయంకరముగా హత్య చేసి దానిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగింది. ఈ సంఘటన జరిగింది అలమట గ్రామంలో. ఈ విషయమై రూల్ 304 క్రింద నోటీసుకూడా ఇచ్చాం, అది ఎప్పుడు వస్తుందో తెలియదు. ఆ ఏరియాలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సంఘటనలో తగిన చర్యలు తీసుకోకపోతే ఇది అదనుగా తీసుకొని ఇతరులుకూడా నేరాలకు పాల్పడవచ్చు. ఒక అమ్మాయిని చంపి 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి కేసు మాఫీ చేయించుకొంటే 4 లక్షల రూపాయల కట్నం తీసు కొని మరోసారి వివాహం చేసుకోవచ్చునన్న అభిప్రాయం ప్రజలలో కలిగితే దురదృష్ట కరమైన సంఘటనలు ఎన్నో జరిగే అవకాశం ఉంది. శోభనం గదిలో హత్యచేయడం ఇదే మొదటి కేసు అని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలోనేకాదు, ప్రతి రాష్ట్రం లోనూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. వీటిని రూపుమావడానికి కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో వుమెన్ ప్రొటెక్షన్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ఇది హర్షించతగ్గ విషయమే. కాని వుమెన్ ప్రొటెక్షన్ సెల్‌కు తగినంత మేన్‌పవర్‌లేదు. అందులో ఒక ఎస్.పి, ఒక సి.ఐ, ఇద్దరు కానిస్టేబుల్స్ వున్నారు, కేసులేమో రోజుకు 5 నుంచి 10 వరకు వస్తున్నాయి. అలాంటప్పుడు వారు రాష్ట్రం మొత్తం నుంచి వచ్చే కేసులను ఏ విధంగా ఇన్వెస్టిగేట్ చేయగలుగుతారు? ఎక్కడైనా క్రైమ్ జరిగితే సంబంధిత పోలీసు స్టేషనులో నమోదైన ఎఫ్.ఐ ఆర్. లోని అంశాలనే వీరు కూడా యధాతథంగా వ్రాసుకోవడం జరుగుతోంది. అందువల్ల వుమెన్ ప్రొటెక్షన్ సెల్ స్టేట్‌లెవెల్ ఆఫీసే కాకుండా డిస్ట్రిక్ట్ లెవెల్లోకూడా దాని శాఖలు ఏర్పాటుచేయాలని, వుమెన్ ప్రొటెక్షన్ సెల్‌వారు సంబంధిత పోలీసు స్టేషను పైనే కావలసిన సమాచారం కొరకు ఆధారపడకుండా వారు కూడా స్వయంగా క్రైమ్ జరిగిన చోటికి వెళ్లి వాస్తవాలు తెలుసుకొంటేనే ప్రయోజనం వుంటుంది తప్ప లేకపోతే ఈ వుమెన్ ప్రొటెక్షన్ సెల్ అనేది ఒక మాకరీగా మారుతుందని, అందువల్ల ప్రతి జిల్లాలో కూడా వుమెన్ ప్రొటెక్షన్ సెల్ శాఖలు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు తిరుపతిలో మాట్లాడుతూ విజయవాడలోనూ, తిరుపతిలోనూ వుమెన్ ప్రొటెక్షన్ సెల్ శాఖలు ఏర్పాటు చేసి మహిళా కానిస్టేబుల్స్‌ను నియమిస్తామన్నారు. అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోను ఈ సౌకర్యాన్ని
సా. 4–20 కల్పించాలనీ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క ఉమెన్ సెల్ పెట్టి అందులో లేడి శాసనసభ్యులను చైర్మన్‌గా వేసి, లేదా శాసన సభ్యులను చైర్మన్‌గా వేసి, జిల్లా కలెక్టరు గారిని మెంబరు సెక్రటరీగా పెట్టి సోషల్ వర్కర్స్‌తో ఒక కమిటీని గనుక ఫార్మ్ చేసినట్లయితే, ఈ కార్యక్రమం యింకా ఎఫెక్టివ్‌గ జరగడానికి అవకాశం వుంటుంది స్త్రీలకు ప్రత్యేక కోర్టులను పెట్టే విషయంలో, జిల్లాకు ఒకటి పెట్టిచేస్తే ఎఫెక్టివ్‌గా వుంటుంది. ఇట్టి పరిస్థితులలోను స్త్రీలకు అన్యాయం జరిగిన తరువాత తప్పించుకునే పరిస్థితి లేకుండా చేయవలసిందిగా హోం మినిస్టర్ గారికి మీ ద్వారా విన్నవించుకుంటున్నాను. సనత్‌నగర్‌లో 13 సంవత్సరాల మైనర్ బాలికను మానభంగం చేయడం జరిగింది ఈ విధంగా సెక్సువల్ అత్యాచారాలకు అంతం లేకుండా పోతున్నాయి. వారికి వయసుతో కూడా పనిలేదు. ఎన్నో అత్యాచారాలను రోజూ పేపర్‌లో చూస్తున్నాము. ఇలాంటి వారికి సామూహికంగా పబ్లిక్‌గా దండన యిచ్చే పరిస్థితి వుంటే, ఇటువంటివి కొంత వరకయినా తగ్గిపోతాయేమో అనేది నా అభిప్రాయం. ఎందువల్లనంటే బహిరంగంగా శిక్ష అమలు జరిగినప్పుడు మార్పు కొంత అయినా వస్తుందేమో అని నేను అనుకుంటు న్నాను. యాంటిసిపేటరీ బెయిల్ అనేది, డవరీ డెత్స్‌లో కానివ్వండి, వివిధ అత్యా చారాలకు సంబంధించి, ఎవరయితే నేరం చేస్తారో, వారే ముందుగా వెళ్లి యాంటిసిపేటరీ బెయిల్ తీసుకుంటున్నారు. అటువంటివి జరుగకుండా చేయాలి అవసరమైతే దాన్ని యింప్లిమెంట్ చేయడం గురించి మనమందరం ఆలోచించాలి ఎంతోమంది మహిళలు, పురుషులు కూడా ఆందోళన చెందుతున్న ఈ పరిస్థితులలో ఏది అయినా నిర్ణయం తీసు కొని అమలు చేయవలసి వుంటుంది. ప్రతిపక్షంలోను, అధికార పక్షంలోను ఎందరో అనుభవజ్ఞులైన శాసనసభ్యులు వున్నారు. వీరందరూ కలిసి చక్కటి అవగాహనతో కూడిన సమావేశాన్ని స్పెషల్‌గా ఏర్పాటు చేసుకొని, ఏ విధమైన మెజర్స్ తీసుకుంటే బాగుంటుంది, ఏ విధంగా రెజల్యూషన్ పెట్టి ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేసుకో వచ్చు అనేది మనమందరం ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో చక్కటి నిర్ణయాలను చేయాలని కోరుకుంటూ శలవు తీసుకుంటున్నాను

శ్రీమతి రజనా రమణి (విశాఖపట్నం–II):—అధ్యక్షా, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాల విషయమై, గతంలో నేను 304 క్రింద నోటీసు యిచ్చి నప్పుడు నాయొక్క ఆవేదనను, బాధను ఈ సభా ముఖంగా వ్యక్తపరిచాను ఈ సభా ముఖంగా నాయొక్క ఆవేదనను తమద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. మన హోం శాఖ మంత్రిగారు ఒక వివరణను అందజేస్తూ, అందులో ఒక విషయం స్పష్టం చేశారు. నేటి మహిళ ఆధునికంగా ఎంత అభివృద్ధి చెందినప్పటికి, ఎంత విద్యావంతురాలు అయినప్పటికి, నాటికి, నేటికి కూడా స్త్రీ యొక్క స్థానంలో, ఆమె

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

యొక్క హోదాలో, సమాజంలో గుర్తింపు విషయంలో మార్పు ఏమి రాలేదు అనే విషయం ఈ వివరణలో వెలువరచారు. చాలా శోచనీయమైన విషయం. గతంలో చెప్పినట్లుగా, సమాజంలో స్త్రీల యొక్క అభివృద్ధి పురాణకాలం నుండి, మను చరిత్రను ఉదాహరణగా తీసుకుంటే, అప్పటి నుండి నేటివరకు స్త్రీ ఒకే విధంగా చూడబడుతూ వున్నది దీనికి కారణం సమాజంలో వుండేటటువంటి వ్యక్తుల యొక్క మానసిక మార్పు అనేటటువంటిది, వారి మానసిక స్థితిగతులనేవి ఎదగలేదు అనే విషయాన్ని మీ ద్వారా నేను తెలియపరుస్తున్నాను ఈనాడు కొందరు మహిళలు ఉన్నత స్థానంలోకి వచ్చి వుండవచ్చు. ఐ ఎ యస్, ఐపియస్ ఆఫీసర్లు కానివ్వండి, ప్రజా ప్రతినిధులుగా, ముఖ్యమంత్రులుగా, ప్రధానమంత్రులుగా కానివ్వండి కొందరు మహిళలు వుండి వుండవచ్చు కని ఈ సమాజంలో నేటికి కూడా స్త్రీలపైన అత్యాచారాలు నానాటికీ పెరిగి పోతున్నాయి. దీనికి నివారణ ఏమిటంటే, మన ముందున్న పెద్దలందరూ కూడా పరిష్కార మార్గాన్ని సూచించాలి. ఆర్థికంగా ఉన్నత స్థితిలో వున్నప్పటికి స్త్రీ మగవాని చేతిలో అణచబడుతూ వున్నది అధ్యక్షా, ఇది చాలా శోచనీయమైన విషయం. ఈ రోజు హోంశాఖామాత్యులవారు యిచ్చిన వివరణలో ఈ యొక్క శిక్షల విషయం తీసుకుంటే, వారు ఒక విషయం తెలియబరచారు ఏవయినా కేసులు రిజిష్టర్ అయినప్పుడు నిందితునికి పోలీసు స్టేషన్ పరిధిలో జామీను యివ్వక పోయినా, కోర్టు పరిధిలో వానికి జామీను యివ్వడం జరుగుతోందని అన్నారు. అధ్యక్షా, ఇది చట్టంలో వుండేటటువంటి లోపం. లోపభూయిష్టమైన ఈ చట్టాలను సవరించవలసిందిగా, దాని కోసం ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను మనం రోజూ పేపర్లలో చూస్తూనే వుంటాము. ముఖ్యంగా ఈ విషయంలో పత్రికల వారిని అభినందించాలి. ప్రతి జర్నలిస్టు కూడా దిన పత్రికల ద్వారా , యిలస్ట్రేటెడ్ వీక్లీ, ఇండియా టుడే మొదలైన మేగజైన్ల ద్వారాను మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను గురించి వ్రాస్తున్నారు. అందులోను ముఖ్యమైనది బ్రైడ్ బర్నింగ్ అనేది. ఎందుకు ఈ బ్రైడ్ బర్నింగ్స్ జరుగుతున్నాయి? భార్యను తాను పోషించలేని నాడు, భరించలేని నాడు తనంత తానుగా జీవించడం కోసం ఆమెను వదిలివేయవచ్చు. అందుకోసం డైవోర్స్. కోర్టులు, కుల పెద్దలు, మధ్యవర్తులు వున్నారు. సమాజంలో యింత వ్యవస్థ వున్నప్పటికి, మరొక వ్యక్తి ప్రాణాలపై అధికారం వున్నట్లు ప్రాణాలను తీయడం అనేది క్షమించరాని నేరం. ఈ విషయంలో ప్రభుత్వం వారు చట్టంలో వున్నలోపాలను సవరించి, ఆ విధంగా వారికి మేలు చేయాలి తెలుగుదేశం ప్రభుత్వంలో అన్న నందమూరి తారక రామారావు హయాంలో మహిళలకు ఆస్థిలో సమాన హక్కును ఏ విధంగా చేశారో, అదే విధంగా ఈ విషయంలో కూడా చొరవ తీసుకొని ఇండియన్ పీనల్ కోడ్‌లో మార్పులు చేయవలసిన అవసరం వున్నది. ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం ముందంజ వేయాలి. అదే విధంగా మన రాష్ట్రం దేశంలోని యితర రాష్ట్రాలకు కూడా ఈ విషయంలో మార్గదర్శకంగా వుండాలని మనవి చేస్తున్నాను. హోం శాఖ మంత్రిగారి వివరణలోని యింకొక విషయం గురించి కూడా చెబుతాను. వ్యభిచార నివారణ అని యిచ్చారు.

వ్యభిచార కేసులను గురించి చెప్పారు. కాని నివారణ గురించి చెప్పలేదు. ఇది చాలా విచారకరమైన విషయం. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళా ప్రగతి ప్రాంగణాలను ఏర్పాటుచేశారు. చాలా అభినందనీయం. డెస్టిట్యూట్ వుమెన్ అక్కడికివెళ్లి జీవించడానికి, తమంత తాము ఆర్థికంగా నిలద్రొక్కుకోవడానికి, కావలసిన అవకాశాలను ప్రయోజనాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను. వ్యభిచార కేసులు ఎన్ని బుక్ అయింది వివరణలో యిచ్చారు. వ్యభిచార గృహాలు ఎక్కడెక్కడ నడుపబడుతున్నాయో, పోలీసు వారి దృష్టికి రాకుండా, వారికి తెలియకుండా నడుపబడుతున్నాయా? అలానడపబడు
సా. 4-30 తున్నాయంటే అది వాస్తవ విరుద్ధం. ఎందుకంటే ఈ రోజున ఏదైన చేయాలి అనుకుంటే ఈ వ్యభిచారిణులు ఎవరైతే వున్నారో వారిని సమాజములోని అందరి వ్యక్తులతోపాటు వారు గుర్తింపు పొందితే వారు సమాజములో జీవించడానికి అవకాశంఉంటుంది. అటువంటిఅవకాశం కల్పించాలి. కేవలంకేసులు బుక్ చేసినంత మాత్రాన వారిలోమార్పురాదు. ఈ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపైన ఒక కార్యక్రమాన్ని, పైలట్ ప్రాజక్టు తీసుకొని ముఖ్యంగా వ్యభిచారిణులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి వారికి ప్రత్యేకంగా ఏ ఫీల్డులో ఇంటరెస్ట్ఉందో ఆ ఫీల్డులో శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం తగినటువంటి కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పి మీకు మనవి చేసుకుంటున్నాను. ఎందుకంటే ఏదైనా చెప్పినప్పుడు మా దృష్టికి ఏమైనా స్పెసిఫిక్ కేసులు కాని స్పెసిఫిక్ ఇనిస్టెన్సెస్ తీసుకువస్తే మేము చెపుతాము అంటారు. స్పెసిఫిక్ కేసులు చెప్పడానికి పొద్దుట పేపర్లు చూస్తే ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట మహిళలపై అత్యాచారం జరుగుతూనే ఉంది. అది సామూహిక గేంగ్ రేప్ అవనివ్వండి, బ్రయిడ్ బర్నింగ్ అవనివ్వండి లేకపోతే భర్త హెరాస్‌మెంట్ కానివ్వండి, లేకపోతే సతీసహగమనం కానివ్వండి, లేకపోతే సూసైడ్ కానివ్వండి. ఒకరి ప్రాణం తీయడానికి ఇంకొకరికి ఎవరికి హక్కులేదు. ఈ ఆధునిక సమాజంలో ప్రతివారికి జీవించడానికి ప్రాథమిక హక్కు ఉంది. అటువంటి హక్కును బలిగొంటున్న వారిని ఏమి చేయాలి అన్నది మీరే నిర్ణయంచేయాలి. ఇటువంటి సమాజములో అత్యాచారాలు చేసే పురుషులకు ఎటువంటి శిక్ష ఉండాలి, సమాజములో ఎటువంటి మార్పులు తీసుకువస్తే స్త్రీకి ఒక గుర్తింపు ఉంటుంది అన్నది చూడాలి. మహిళ సమాజములో రెండవ స్థాయి పౌరుడిగా గుర్తింపబడుతుంది. ఎందుకు రెండవ స్థాయి పౌరుడిగా గుర్తింపబడాలి? పురుషులతో సమానంగా ఈరోజులలో అన్ని రంగాలలోను మహిళలు పోటీ పడుతూ ఉంటే ఎందుకు వారంటే ఈ చిన్న చూపు. కొంతమంది అదృష్టవంతులు ఉన్నారు కాని వారి శాతం తక్కువ. కాని బాధపడే వారు ఈ అభాగినుల శాతమే ఎక్కువ. అటువంటి వారికి రాష్ట్రప్రభుత్వ పరంగా అవనివ్వండి, కేంద్రప్రభుత్వ పరంగా అవనివ్వండి ఏమైనా కార్యక్రమాలు చేయాలి అనుకున్నప్పుడు అవి చేయకపోవడం చాలా శోచనీయమైన విషయం. ఈ మహిళాలోకం ఎప్పుడు కూడా క్షమించదని మనవి చేసుకుంటున్నాను. దాయచేసి మహిళలపై అత్యాచారాలు ఏవయితే జరుగుతున్నాయో వరైతే వాటికి గురవుతున్నారో అటువంటి వారికి పునరావాస కేంద్రాలు నిర్మాణం చేసి వారిని రిహేబిలిటేట్ చేసి వారికి ఇంటరెస్ట్ ఉండే ఫీల్డులో తర్ఫీదు ఇచ్చి తమంతటతాము వారు సమాజములో నిలదొక్కుకునేలా ఆర్థికంగా నిలబడగలిగేలా ఉండేటట్లుగా చేయూత

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
లలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా
కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

నివ్వాలని మనవి చేసుకుంటున్నాను ఏమైనా అత్యాచారాలు అన్నప్పుడు గ లో పాల కొండలో జరిగినటువంటి ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అప్పల నరసమ్మ అనే ఒక మహిళను 1986 లో బీర్ బాటిల్స్‌తోటి సామూహికంగా హత్య చేస్తూ ఉండగా ఒకకుర్రవాడు చూశాడు. ఆ కుర్రవాడు అప్పుడు బి.యస్‌సి చదువు కుంటున్నాడు. ఆ కుర్రవాడు హత్య చేయడం చూశాడు ఎప్పటికైనా ఈ విషయం ప్రభుత్వ దృష్టికి గాని, పోలీసు దృష్టికిగాని తీసుకవస్తే తమప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని ఆ అబ్బాయి తల్లితండ్రులు తిరుపతి వెళ్లిన సమయంలో ఆ అబ్బాయిని కూడా చంపి ఆ అబ్బాయే ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఉరివేసుకు చనిపోయి నట్లుగా వారు సృష్టించారు. ఇ మంత్రిగారిదృష్టికి వచ్చింది. ముఖ్యమంత్రిగారి దృష్టికికూడా వచ్చింది, ఆ అప్పలనరసమ హత్య కేసు బుట్టదాఖలు అయింది. మరి ఈ కుర్రవాడి హత్యకేసు కూడా బుట్ట దాఖలు అయ్యేటట్లుగా ఉంది. రెండు సంవత్సరాలు అయినా ఏమీ బయటకు రాలేదు. పోస్టుమార్టమ్ రిపోర్టులు రావు. సిబిసిఐడి రిపోర్టులు రావు కనీసం రిపోర్టు అయినా వస్తే ఆ తల్లితండ్రులకు తమ కుమారుడు హత్య కావించబడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనేదయినా తెలుస్తుంది. ఈ విషయమంలో ఒక రిప్రజెంటేషన్ మీ దగ్గరకు పంపిస్తున్నాను. దీని గురించి వెంటనే ఎంక్వయిరీ చేసి ఈ విషయములో సక్రమముగా న్యాయం జరిగేటట్లు చేయాలని కోరుతున్నాను.

(అధ్యక్షుల వారికి కాగితములు పంపించారు)

ఈ శరణాలయాల విషయం గతంలో కూడా నేను చెప్పాను. ఇక్కడ మనకు మహిళా రక్షణ విభాగం అనేది ఉంది. దానికి చీఫ్ ఆఫీసర్‌గా మమతా అనురాగ్‌గారు ఉన్నారు. కాని దీనికి విస్తృతమైన ప్రచారం లేదు. ఈ మహిళా రక్షణ విభాగం ఒకటి ఉంది, ఇది మహిళలపై అత్యాచారాలు జరిగితే వారికి రక్షణ కల్పిస్తుంది, వారిని ఆదుకొనే కార్యక్రమాలు చేస్తుందనే విషయం గ్రామాలలో ఉన్నటువంటి వారికి ఏమి తెలుసు? ఈ రక్షణ విభాగం తాలూకు ప్రచారం చాలా విస్తృతం చేయాలి అది ఏ విధంగా చేయాలి అంటే ఈ టి. వీలలో ఈ రక్షణ విభాగం వారు చిన్న చిన్న కథా భాగాలుగా ప్రసారం చేస్తే, మహిళలపై జరిగే అత్యాచారాలు నిరోధించడానికి ఏ విధంగా కార్య క్రమాలు ఉన్నాయో అవి ప్రసారం చేస్తే ఈ మహిళా రక్షణ విభాగం చాలా చక్కగా పని చేస్తుందని నేను మంత్రి గారికి మనవి చేసుకుంటున్నాను. ఇది కేవలం ఇక్కడ సిటీలో ఈ మహిళా రక్షణ విభాగం అంటే అందరూ కూడా కేపిటల్‌కి వచ్చి తమకు జరిగినటువంటి అన్యాయాలు విన్నవించుకోలేరు కాబట్టి ఇటువంటి రక్షణ విభాగాలు జిల్లా స్థాయిలో కూడా పెడితే చాలా చక్కగా ఉంటుందని చెప్పి అనుకుంటున్నాను. మనం అనుకున్న లక్ష్యం సాధించడానికి కేవలం ఒక రక్షణ విభాగం పెట్టి చేతులు దులుపుకుంటే, ఆ కార్యక్రమం అయిపోయింది అనుకుంటే అది చాలా పొరపాటు. ఏదైనా కార్యక్రమం చేపట్టి అది పటిష్టంగా, సక్రమంగా పని చేయాలి అనుకుంటే దానికి కాంక్రీట్ బేసిస్ లోకల్ లెవెల్ నుంచి వెళ్లాలి. కనీసం జిల్లా స్థాయి నుంచి మనం ప్రారంభిస్తే అది పటిష్టంగా పని చేయడానికి మెరుగవుతుందని చెపి మీ ద్వారా

మనవి చేసుకుంటున్నాను అదే విధంగా శరణాలయాలు. ఒక మహిళ ఇంటి నుంచి వెళ్లగొట్టబడితే ఎక్కడ తలదాచుకుంటుంది అనేది ఒక ప్రశ్నయి పోయింది—ఒక క్వశ్చన్ మార్క్. ఇంటిలోంచి వెళ్లగొట్టబడిన మహిళ అర్ధరాత్రి ఎక్కడికి పోతుందనే విషయంలో ప్రత్యేకంగా మనవి చేసుకుంటున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లనుంచి వెళ్లగొట్టబడిన మహిళల కోసం శరణాలయాలు ఏర్పాటు చేసి వారు తాత్కాలికంగా తలదాచుకోడానికి ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా మనవి చేసుకుంటూ మరి ఈ రోజు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపట్ల ఎంతో సానుభూతితో ఈ అవకాశాన్ని కల్పించినందుకు మరొకసారి ధన్యవాదాలు అర్పించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి ఎస్. ఇందిర (షాద్‌నగర్) — అధ్యక్షా, ఈనాడు మహిళలపై జరిగేటటువంటి అత్యాచారాల గురించి సోదరీమణులు ఇద్దరూ కూడా మాట్లాడుతూ చాలా విషయాలు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను మీతో మనవి చేసేది ఏమిటంటే మనం ఏరోజు పేపర్ చూసినా ఈ వరకట్న చావుల గురించి చూస్తున్నాము ఈ రోజు కూడా ఇక్కడ చెప్పినట్లు ఏదో ఒక పేపర్‌లో ఫలానా గ్రామంలో, ఫలానా వీధిలో అని వరకట్న చావుల గురించి రావడం జరుగుతోంది ఈ వరకట్న చావుల గురించి ప్రభుత్వం వారు ఎన్ని కేసులను ఇంతవరకు రిజిష్టర్ చేయడం జరిగింది. ఆ కేసులలో ఎన్నిటిలో పనిష్మెంటు ఇవ్వడం జరిగింది అనేటటువంటిది చాలా ముఖ్యమైనటువంటిది. ఏదో కేసులు రిజిష్టర్ చేశాము అనేటటువంటిది కాదు. ఎవరైతే అత్యాచారాలు చేస్తారో వారికి పనిష్మెంటు ఇస్తే ఎవరూ కూడా ఇటువంటి అత్యాచారాలకు పాల్పడకుండా ఉంటారని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి దీనిలో ముఖ్యంగా పటిష్టత అనేటటువంటిది అవసరం కేవలం ఏదో నామమాత్రంగా కేసు బుక్ చేశాము వారిని బెయిల్ పైన విడుదల చేశామంటే అది సరయినటువంటిది కాదు.

సా. 4-40 నేరానికి తగిన విధంగా వారికి శిక్ష పడితేనే,యింకొకసారి అలా చేయకుకూడదు అనే అభిప్రాయానికి వస్తారు. సమాజంలోకొద్దిగా అయినా మార్పు రావడానికి ఆస్కారం వుంటుంది. కాబట్టి ఇది చాలా ముఖ్యమైన విషయం. నాన్ బెయిలబుల్ పద్ధతిని ఖచ్చితంగా అమలు చేయాలి. ప్రభుత్వం కఠిన శిక్షవేస్తే, యింకొకసారి ఈ రకమైన నేరాలు జరుగవని నేను అభిప్రాయ పడుతున్నాను. స్త్రీ కి స్వాతంత్ర్యం వచ్చింది. డిగ్రీలు చదివింది. ఈనాడు సమాజంలో ఏదో సాధించాము అంటూ చెప్పుకోవడం తప్పితే, నిజంగా ఈనాడు సమాజములో స్త్రీ అనేక రకాలుగా బలి అవుతోందనే విషయం మీ దృష్టికి తెస్తూ వస్తున్నాను. ఈనాడు ఎన్నో చదువుకున్న కుటుంబాలలో కూడా వరకట్నం చావులు, భర్తల చేత భార్యలు హింసించబడడం అనే విషయాలు మనం చూస్తున్నాము. పూర్వకాలంలోనే స్త్రీకి ఇంతకంటే ఎక్కువ స్వాతంత్ర్యం వుండేదని నేను అనుకుంటాను. 42 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా స్త్రీ సురక్షితం కాదని నేను అనుకుంటున్నాను. నేటి సమాజంలో జరుగుతున్న వీటన్నింటిని కూడా ప్రభుత్వపరంగా శాసనాలుగా చేసి, నిందితులను కఠినంగా శిక్షిస్తే

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

తప్ప, స్త్రీకి మనం సహాయపడేది లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని నిందించడం లేదు. పోలీసు స్టేషనుకు వెళ్ళిన స్త్రీ పవిత్రంగా ఈనాడు ఇంటికి చేరుతుంది అనే విషయంలో ఏ మాత్రము నమ్మకం లేదు. పోలీసు స్టేషనులో వున్నటువంటి అధికారులే, స్టేషనుకి వెళ్ళిన స్త్రీని నానా రకాలుగా హింసించడం జరుగుతోంది. ఇలాంటివి పోలీసు స్టేషన్లలో జరిగినప్పుడు, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన సందర్భంలో హోం శాఖా మంత్రి గారు తప్పక వెంటనే చర్యలు తీసుకో వలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ పరంగా అటువంటి వారిపైన చర్య తీసుకుంటే, అది ఇతరులకు ఆదర్శప్రాయంగా వుంటుంది. ఈ విషయంలో తప్పకుండా మంత్రి వర్యులు మాకు సహాయపడతారని కోరుతున్నాను. పోలీసు స్టేషన్లలో స్త్రీలను మానభంగాలు చేయడం, వివస్త్రలను చేయడం అనే వృదంతాలు అనేక సార్లు జరిగాయి. ఇలాంటివి అనేకం మా దృష్టికి రావడం, మేము చూడడం జరిగింది. ఇలాంటివి జరుగ కుండా ప్రభుత్వపరంగా చర్య తీసుకున్నట్లయితే మహిళలకు ఎంతో సహాయం చేసిన వారు అవుతారని కోరుతున్నాను. హైదరాబాదులో వుమెన్ సెల్ ఒకటి గాని ఏర్పాటు చేసినట్లుగా యింతవరకు మాట్లాడిన సోదరీమణులు చెప్పారు. వుమెన్ సెల్ వున్నట్లు మనందరికి తెలుసు. కాని దానిని నామమాత్రంగా పెట్టడం జరిగిందని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. స్త్రీలకు ఈనాడు జరుగుతున్న అత్యాచారాలను గురించి మనందరికి తెలిసినప్పుడు, ప్రభుత్వపరంగా ఏమి చేస్తున్నారని నేను అడుగుతున్నాను వున్న వుమెన్స్ సెల్ పటిష్టంగా పని చేయాలి. వుమెన్ ఎట్రాసిటీస్ విషయంలో ఎంత త్వరగా చర్యలు తీసుకుంటే, అంత మంచిగా స్త్రీలోకానికి సేవ చేసిన వారు అవుతారు. హైదరాబాదులో మహిళా కోర్టు వున్న మాదిరిగా జిల్లా స్థాయిలో మొబైల్ కోర్టులను ఏర్పాటు చేస్తే ఆయా జిల్లాలలో జరిగే హత్యానేరాలు కానివ్వండి, వరకట్న చావులు కానివ్వండి, వీటన్నింటిని అక్కడికక్కడే పరిష్కారం చేసి, వెంటనే నిర్ణయం తీసుకోవడానికి, స్త్రీకి ఒక మంచి అవకాశం కల్పించిన వారము అవుతాము. కాబట్టి వెంటనే జిల్లాకు ఒక మొబైల్ కోర్టును ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను మరో ముఖ్యవిషయం ఏమంటే, జైళ్లలో మహిళానేరస్తులు కూడా వుంటున్నారు. వారు ఏదో నేరం చేసినందువల్ల జైలుకు వెడతారు. అట్టి వారి మీద జైళ్లలో కూడా అట్రాసిటీస్ జరుగుతున్నాయి. జైలులో వుండే సూపరిం టెండెంటుతో మొదలు పెట్టి పనివారు కూడా ఆమెను నానా విధాలుగా మాటలతో హింసించడం, దుర్భాషలు ఆడడం జరుగుతోంది. ఇది కూడా ఒక రకమైన అత్యా చారంగానే భావించాలి. కాబట్టి మంత్రివర్యులు ఒకసారి జైలుకు వెళ్ళి, అప్పుడప్పుడు జైళ్లను సందర్శించి, మహిళానేరస్థులను కలుసుకొని వారి కష్టాలను గురించి తెలుసు కోవడం అవసరం అనే విషయం నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు స్త్రీలపై యిన్ని రకాల అత్యాచారాలు జరగడానికి కారణాలు ఏమిటనేది సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సమాజంలో పురుషులకు బహు భార్యత్వం అనేది ఎక్కువ వయింది ఇది అందరికి తెలుసు. ఒక స్త్రీని వివాహం చేసుకొని, రెండు, మూడు నెలలు కూడా గడివకుండానే మరో స్త్రీని వివాహం చేసుకోవడానికి సిద్ధం అవుతున్నారు.

ఒక చొక్కాను విప్పి, మరో చొక్కాను ఎలా వేసుకొంటారో, అంతే సునాయాసంగా, రెండవ వివాహమును ఈనాడు పురుషులు చేసుకుంటున్నారు. స్వంతం శాసనపరంగా వారిని శిక్షించినట్లయితే చాలా వరకు ఇటువంటి కేసులను అరికట్టడానికి వీలవుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. మొదటి భార్య రూ. 50 వేలు కట్నం తెస్తే, ఆమెను వదిలివేస్తే, రెండవ వివాహంలో రూ. 2 లక్షల కట్నం మరలా వస్తుందనే దృక్పథంతో పురుషుడు వుంటున్నాడు. ఉద్యోగస్తులలో ఇలాంటి వివాహాలు చేసుకున్న వారు వున్నట్లయితే, మొట్టమొదట వారిని ఉద్యోగంలో నుండి సస్పెండ్ చేయడం జరగాలి. ఈ అట్రాసిటీస్ ను అరికట్టినట్లయితే, చాలా వరకు వరకట్నం చావులు తగ్గిపోవడానికి ఆస్కారం వుంటుంది. ఈ విషయంలో కఠినమైన శాసనాన్ని తీసుకువచ్చి వెంటనే అమలు జరిపినట్లయితే తప్పకుండా మన స్త్రీ లోకానికి అత్యధికంగా సహాయం చేసిన వారవుతారని అభిప్రాయపడుతున్నాను. అనాదిగా స్త్రీని ఎంతగానో గౌరవించే ఈ సమాజంలో గోడల మైనా స్త్రీని అర్ధనగ్నంగా చిత్రించిన వాల్‌పోస్టర్లను చూస్తూ వుంటాం. నడి వీధుల్లో అందరూ సంచరించే చోట్ల ఈ యొక్క స్త్రీల అర్ధనగ్న చిత్రాలను వుంచడం జరుగుతోంది అనాదిగా స్త్రీని గౌరవిస్తున్న మన దేశ సాంప్రదాయం ప్రకారం, ఇలాంటి చిత్రాలు నడి వీధుల్లో పెట్టకుండా మంత్రిగారు చూడవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం ఈ విషయంలో తప్పకుండా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, స్త్రీ సభ్యులు లేని పార్టీ వారికి తాము అవకాశం యివ్వకండి విటల్‌రెడ్డి లాంటి వారు మాట్లాడితే మాత్రం ఏమి లాభం అధ్యక్షా స్త్రీలంతా మాట్లాడడం అయాక మాట్లాడనుండి. సి పి ఐ, సి పి యం, జనతా, బి జె పి లలో ఒక్క స్త్రీ మెంబర్ కూడా లేరు.

శ్రీమతి వి. సరోజ:- అధ్యక్షా, నేను అసెంబ్లీలో స్టార్డ్ క్వశ్చన్ వేయడం తో మన స్పీకర్‌గారు 15 నిమిషాల్లో ఈ సమస్య పరిష్కారం కాదు. దీనికి రెండు గంటల వ్యవధిని యిస్తాను అని ప్రకటించడంతో, రాష్ట్రం మొత్తం మీదనే చాలా సంచలనం కలిగింది అత్యాచారాలకు గురి కాబడిన అనేక మంది మాకు లెటర్స్ వ్రాసి యివ్వడం, ఈ యొక్క అత్యాచారాలను గురించి విజయవాడ, హైదరాబాదు లాంటి చోట్ల వున్న మహిళామండలులు కూడా మాకు వ్రాసి పంపించడం జరుగుతోంది స్వాతంత్రం లభించి 42 సంవత్సరాలు దాటినప్పటికి స్త్రీ ఒక ప్రశ్నను వేసుకోవలసి వస్తున్నది.

సా. 4-50 మనం రాతియుగం నుంచి రాకెట్ యుగానికి వచ్చాము స్త్రీలు కూడా పురుషులతోబాటు అన్ని విద్యలలో సమానంగానే కాదు ఇంకా ఎక్కువగా పోటి చేసి అత్యుత్తము స్థాయిలో ఉన్నారు ఆఫీసుల్లోగాని, ఏ వ్యవస్థలో గాని స్త్రీలు ఎంతో ఓర్పుతో, సహనంతో నిలబడి నేర్పుగా ఆఫీసులో గానీ, ఇంటి విషయాల్లో గానీ పనుల

చేసుకొని, భర్తకు సహాయం చేస్తూ, పిల్లలను పోషించుకొంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. అయినప్పటికి పురుషాధిక్యతతో ఈ సమాజంలో స్త్రీ అన్నివిధాల పైకి రావడం సహించలేకనో మరే కారణం చేతనో మానసికంగా, శారీరకంగా స్త్రీలను అనేక దుష్ట పరిస్థితులకు లోనయ్యేట్లు పురుషులు చేస్తున్నారు దీని గురించి తీవ్రంగా ఆలోచించాలి. స్త్రీ యొక్క పరిస్థితి తలుచుకుంటే గుండె చెరువవుతుంది. ఒక స్త్రీగా మేము ఇటువంటివి విన్నప్పుడు శాసన సభ్యులుగా ఉండి కూడా ఏమీ చేయలేక పోతున్నామే అని చింత కలుగుతుంది. ఈనాడు ఏమాత్రం అయినా సహాయపడగలుగుతున్నామా? చట్టాలలో మార్పులు వస్తున్నాయి కాని సరిగా అమలు చేస్తున్నారా లేదా అనే ఆలోచన వస్తున్నది. స్త్రీలు అన్ని రంగాలలో పైకి వచ్చినప్పటికీ కట్నాలు తీసుకు రమ్మని పురుషులు సాధిస్తున్నారు. గృహ వేధింపులు, హత్యలు, అత్యాచారాలు ఇలా ఎన్నో ఆమెను వేదిస్తున్నాయి. ఈ పరిస్థితులలో బయటకు రావాలంటే రాలేకపోతున్నారు ఈ రాష్ట్రంనేలోనికాదు మొత్తం భారత దేశంలో స్త్రీ వేధింపబడుతుంది. చదువుకొంటున్న విద్యార్థినులపైన రోడ్డు సైడ్ రోమియోల వేధింపు, ఆఫీసుల్లో కూడా ఏదో ఒక మాటలతో మగవాళ్ళు వంచన చేయాలని చూస్తూంటారు. పెళ్లయిన స్త్రీలకు కూడా ఇవ్వవలసిన గౌరవం ఇవ్వకుండా వారిని కూడా వేధిస్తుంటారు. పరాయి పురుషులే కాకుండా భర్త కూడా అనేక కష్టాలకు లోను చేసి, ఓర్పుతో సహనంతో ఉన్నప్పటికి కూడా ఇంకా ఇంకా సాదించి ఆఖరికి అవన్నీ భరించలేక ప్రాణం తుదముట్టించుకొనేంతవరకూ పరిస్థితి వస్తుంది. రమణి చెప్పినట్లు పత్రికలలో వస్తున్నాయి. రోజు ఎన్నెన్నో జరుగుతున్నాయి. కాని కొద్దిగా మాత్రమే బయటకు వస్తున్నాయి. వీటికి కూడా సరయిన విచారణ జరగడం లేదు అదే విచారం. ఎన్నో ప్రాథమిక పరీక్షలున్నాయి. వాటిని సరిగా చేయక పోలీసులు ప్రమాదపు కేసులని అంటారు. తేలికగా తీసుకొంటారు. సాక్షాదారాలు నిందితులపైన బలంగా ఉంటాయి. ఎవరైతే గురవుతున్నారో వారికి సాక్ష్యాలు దొరకడం లేదు. ఆత్మ హత్యకు గానీ, హత్యకు గానీ గురయినప్పుడు పోస్ట్‌మార్టం చేసే డాక్టర్లు సక్రమంగా చేయడం లేదు. డబ్బు తీసుకొని తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారు. ఇవన్నీ కూడా సక్రమంగా జరిగిన నాడే వారికి తగిన శిక్షలు పడతాయి. శిక్షలు తప్పించుకొని, చట్టాల నుంచి తప్పించుకొని పెద్దమనుషులుగా చెలామణి అవుతున్నారు కొంచెం వాసన వచ్చినా కూడా, ఏ పరిస్థితుల్లో చనిపోయిందీ అనేది ఆలోచించాలి. భర్తనే కాకుండా ఇంట్లో ఉన్నవారందరినీ ప్రాసిక్యూట్ చేయాలి వీరి చావుకు అత్త ఆడపడుచులు, మరుదులు తోడ్పడుతున్నారు. ముఖ్యంగా గమనించవలసింది ఇటువంటివి ఒక్క కేసయినా తీసుకొని గట్టిగా నిలబడి, పత్రికలలో పబ్లిష్ చేయాలి. వెంటనే గాడిదమీద ఊరేగించడానికి, అతనికి శిక్ష పడడానికి చూడాలి. అందరికీ అతనికి శిక్ష పడినట్లుగా తెలియాలి. పాకిస్తాన్ వంటి దేశాలలో ఇటువంటి అత్యాచారాలు జరిగినప్పుడు ఒక కాలో, చెయ్యో నరికేస్తారు, అటువంటి శిక్షలు పడినప్పుడే ఈరోజు ఎవరికయినా భయం ఉంటుంది. కానీ స్వైర విహారం చేస్తున్నారు. ఒక వైపు హత్యలు చేస్తున్నారు. రెండవ వైపు రెండవ పెళ్ళికి తయారవుతున్నారు. తల్లులు కూడా కట్నం లేకుండా అమ్మాయి పెళ్లి చేయవచ్చున్న

ఆశతో ఇస్తున్నారు. ఇవన్నీ ఆలోచించి సమాజంలో మార్పులు తీసుకు రావాలి. అప్పు
ఈ కట్నాల సమస్య పోయి స్త్రీని సమానంగా గౌరవించే రోజు వస్తుంది వేద కాలంలో
స్త్రీలను గౌరవించేవారు. స్త్రీకి ఇంటి పెత్తనం ఉండేది. స్త్రీ పేరు ఇంటి పేరుగా
ఉండేది సీతారాములు, లక్ష్మీనారాయణులు,పార్వతీ పరమేశ్వరులు ఇలా స్త్రీ పేరు
ముందు ఉండి పురుషుడి పేరు తరువాత వస్తుంది లేడీస్ ఫస్ట్ అంటున్నారు కాని వుంచే
మాత్రం వెనుకనే. లేడిస్ లాస్ట్. సమాజంలో మార్పు రావాలంటే, ప్రభుత్వం కూడ
తోడ్పడాలి. ప్రాథమిక వ్యవస్థ నుంచి పిల్లలకు స్త్రీ అంటే గౌరవం, మాతృ ప్రేమ
పురాణ గాథలు గాని మంచి నేర్పించే విషయాలు, పురుషుడు స్త్రీని గుర్తించే విధంగా
చక్కని పాటాలను విద్యాబోధనలో చేర్చాలి. మంచి శిక్షణనివ్వాలి. కట్నాల కోసం
చంపబడుతున్న విషయాలెన్నో విన్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తపల్లి
చిన్నమల్లయ్య కుమార్తె వయసు 20 సంవత్సరాలు, నర్సింలుతో వివాహం
సంవత్సరాల క్రితం జరిగింది. ఆమె పేరు వెంకటమ్మ. ఇంకా కట్నం తెమ్మని నా
హింసలూ పెట్టారు. ఇంకా ఇంకా తెమ్మని అంటూ తీసుకురాకపోతే గేదె తోకకు ఆ
తలను చుట్టి రోడ్ల వెంట పరుగెత్తించాడు. ఇంతకంటే ఘోరం ఏముంది? ఏ యుగంలో
ఉన్నాం మనం? ముఖ్యమంత్రిగారికి, ఎస్. పి. సత్యనారాయణ, చిత్తరంజన్, విశ్వంగార్ల
ఈ ఉత్తరాలు వ్రాసినట్లుగా ఉంది. దీని మీద యాక్షన్ తీసుకోవాలని కోరుకుంటున్నాన
దీనికి ఏమయినా చేయగలమా అంటే, సమస్యను పరిష్కారం చేయడానికి ఆలోచించాలి
ఆర్థిక పరిస్థితులు కూడా చాలా మటుకు కారణం అవుతున్నాయి. మన సమాజంలో
స్త్రీలు 70 శాతం గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు వారికి తగినంత పనులు లేవు
వ్యవసాయ కూలీలు, కార్మిక కూలీలుగా స్త్రీలు వెళుతుంటే పురుషులతో సమానం
వేతనాలు ఇవ్వడం లేదు. సమాన పనికి సమాన వేతనం చట్టం వచ్చినప్పటికీ కూ
వేతనాలు ఇవ్వడం లేదు. వారికి సక్రమంగా వేతనాలు అందించేట్లు చూడాలి.
విధంగా స్త్రీలకు ఆర్థికంగా, తమ కాళ్ళపై తాము నిలబడేలా చేయాలి. విద్యావంతులై
పురుషులను ఎదిరించిన నాడే ఈ సమాజంలో మార్పు రావడానికి అవకాశం ఉం
ఆత్మస్థైర్యంతో, నిలబడి సమాజాన్ని ఎదిరించి,పురుషుల దురహంకారాన్ని త
ముట్టించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. స్కూల్స్‌లో కరాటే విద్య నేర్పించే
చేయాలి. స్త్రీలు ఒంటరిగా ప్రయాణం చేస్తున్నప్పుడు రౌడీలు అఘాయిత్యా
చేస్తున్నారు. వారిని ఎదుర్కోవడానికి కరాటే విద్య నేర్చుకొని, పురుషుల
ఎదిరించే సామర్థ్యం తెచ్చుకోగలుగుతాము. పూర్వ కాలంలో రాజ పుత్రికలు కూ
ఎన్నో విలు విద్యలు నేర్చుకొనే వారు. ఈ విద్యలను నేర్చుకొనడం ద్వారా స్త్రీల
ఆత్మ స్థైర్యం, ధైర్యం వస్తుంది. ఈ ప్రభుత్వం ఎన్నో సమస్యలను తీరుస్తున్నప్పటి
సా. 5-00 ఇంకా మిగిలిపోతున్నాయి 30 శాతం రిజర్వేషన్, సమాన ఆస్థి హక్కు ఇచ్చింద
ఎందుకు స్త్రీని చిన్న చూపు చూడాలి? కేంద్రంకూడా చేయలేదు. మ
రాష్ట్రం, మన ముఖ్యమంత్రిగారు, స్త్రీలకు ఎంతో గౌరవం ఇచ్చి ఈనా
సమానంగా ఆస్తి హక్కు ఇచ్చారు. పద్మావతి విశ్వవిద్యాలయం ఇచ్చారు. మహి
ప్రగతి ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. వీటిలో నిర్భాగ్యులైన స్త్రీలు తలదాచుకొవ

విద్యలు నేర్చుకోవచ్చు, వారి మీద ఆధారపడిన పిల్లలు కూడ ఉండవచ్చు. ఇటువంటి సదుపాయాలు ఎన్నో ప్రభుత్వము చేస్తున్నది అయితే ఇవి అన్నీ కూడా స్త్రీలకు అందరికి తెలియదు. మహిళలకు ఎక్కడ ఏమి జరుగుతాయో తెలియదు. చాలామంది స్త్రీలకు రాజకీయాలు అంటే ఇష్టముండదు. మన ప్రభుత్వం ఏ మంచి పనులు చేస్తున్నదో కూడా తెలుసుకునే అవకాశం ఉండదు. ప్రభుత్వం బాగా తెలియపర్చాలి. అంతేకాకుండా ఇప్పుడు నేరము చేసిన వారికి బెయిలు ఇవ్వకూడదు వాళ్లని వెంటనే అరెస్టు చేయాలి. వుమెన్ ప్రొటెక్షన్ సెల్సు ప్రతి జిల్లాకి ఏర్పాటు చేయాలి. ప్రతి మండలంలో మహిళా కాన్‌స్టేబుల్సుని ఏర్పాటు చేయాలి. ఇలాంటి చర్యలు తీసుకున్న నాడే, మనం వారిని అరెస్టు చేయడం జరిగితే కొంతవరకు నేర నిర్ధారణ జరిగినట్లేనని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో గట్టి పట్టుపట్టి ఎక్కడైనా సరే అత్యాచారాలు జరిగినప్పుడు వారిని వెంటనే పట్టుకునే ఏర్పాట్లు చేయమని కోరుతున్నాను. అటువంటివారిని పట్టుకున్న కాన్‌స్టేబుల్సుకిగాని మరెవరికైనా గాని బహుమతులు కూడా ఇవ్వాలి. అటువంటి బహుమతులు ప్రకటించినప్పుడు కేసులు బయటికి వస్తాయి. ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి నేను నా కృతజ్ఞతలు తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:— అధ్యక్షా, ఈ రోజు స్త్రీలపై అత్యాచారాలు అన్న విషయం మీాద చర్చకు రెండు గంటల టైము ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ మూర్తీభవించిన స్త్రీమూర్తి, ఈ మహాతల్లి జన్మనిస్తుంది. అటువంటి స్త్రీ మీాద అత్యాచారాలు జరుగుతున్నాయి అంటే చాలా విచారకరం. మరి ఎందుకండి ఆ మహాతల్లి మీాద అత్యాచారాలు జరుగుతున్నాయి? ఈ రోజు నుంచే చేస్తున్నారా? ఈ ప్రభుత్వంలోనే చేస్తున్నారా, ఇది వరకు ఉన్న ప్రభుత్వాలలోనూ చేశారా, ఎప్పటి నుంచి చేస్తున్నారు? నిజంగా మనం చూస్తూనే ఉన్నాము ఎప్పటినుంచో ఈ అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి ఇది ఈనాటి సమస్య కాదు. మా అమ్మాయిం లాంటి మహిళా ఎం ఎల్. ఏలు చెప్పారు అనాధ శరణాలయాలు కావాలి హోలీసులు కావాలి అని. ఇది అంతా తెలియదా, ఈ ప్రపంచానికి తెలియదా? జన్మనిస్తున్న వారిని వారి చేతులతో వారే త్రుంచేస్తున్నారు అంటే ఏమి చెప్పాలి. ఆమెను ఒక దేవతగా చూడాలని అందరికీ తెలుసు మా మహిళా ఎం. ఎల్.ఏలు చాలా ఉద్రేకంగా చెప్పారు ఈ కేసులు ఏమైనా ఉన్నా న్యాయ శాఖనుంచి హోంశాఖకు, ఆ శాఖ నుంచి ఈ శాఖకు తిరుగుతూనే ఉంటాయి కాని పరిష్కారం కావు. ఇప్పుడు శ్రీమతి మమతా అనురాధ గారు ఎస్ పి. గారు మాకు ఒకరు ఉన్నారు. మరి వారు ఇక్కడే హైదరాబాదులో ఉన్నారు ఇంకెక్కడా కోర్టులు లేవు. మా ఎం ఎల్. ఏ గారు చెప్పింది. మేము బయటికి వెడితే మాకు రక్షణ లేదు, మేము చదువుకుని మాకాళ్ళ మీద మేము బ్రతుకుతున్నా బయాట రక్షణ లేదు అని బ్రతుకుకి రక్షణ ఏమిటి? మనిషికే రక్షణ లేదు మనిషిలోని మానవత్వం లోపించింది మానసిక పరివర్తన అవసరం. చిన్న పిల్లలను కూడా రేప్ చేస్తున్నారు. 13 సంవత్సరాల అమ్మాయిని భవాని లంకలో రేప్ చేయడం

జరిగింది. ఇట్లా అనేకం. రేపల్లెలో జరిగింది. సరోజగారు చెప్పారు. కఠినమైన శిక్షలు వేయాలి అని. అయితే నేమి? అసలు మానసికమైన పరివర్తన కలగాలి. ప్రతి అంచెలోను ఎన్ని అంచెలుగా స్త్రీలు మెసులుతూ ఉంటారో అన్నిటిలోను మార్పులు రావాలి. కాని మీరు చేసే చట్టాల వల్ల కాదు. మీరు చేసే రక్షణ వల్ల కాదు. మూడు సంవత్సరాల క్రిందట రేపల్లెలో బాలాజీ టైపు ఇన్‌స్టిట్యూట్ వారు కోడలిని కట్నం చాలలేదని కిరసనాయిలు పోసి గదిలో పెట్టి తలుపులు వేసి కాల్చేశారు. బయటకు గొడవ వినపడకుండా రేడియో గట్టిగా పెట్టారు. అయినా ఎవరో ఆమె కేకలు విని వెళ్ళి చూసే సరికి అంతా కాలిపోయింది. హాస్పిటలుకి తీసుకువెళ్ళారు. గుంటూరు హాస్పిటలులో చేర్పించారు. ఆమె చచ్చిపోయింది ముగ్గురు పిల్లలు కలిగాక కూడా కట్నం కోసం చంపుతుంటే ఇంకా ఏమి చేయాలి? ఏంటిసిపేటరీ బెయిలు ఇస్తున్నారు
సా. 5-10 దీనివల్ల దోషి బయట పడుతున్నాడు. ఆ బెయిలు ఇవ్వకుండా ఉంటే బాగుండేది. పోలీసులతో మేనేజ్ చేసారు. 5, 6 నెలలు ఉంచి వదిలివేయడం జరిగింది. శిక్ష పడలేదు. ఆ కుటుంబంలో ఎవరికీ శిక్ష పడలేదు. బయట హాయిగా తిరిగేస్తున్నారు. మళ్ళీ పెళ్ళి చేసుకునే ఉంటాడు. చొక్కా పోతే మళ్ళీచొక్కా తెచ్చుకొన్నట్లు ఆ మానవత్వం ఉన్నవాళ్ళు ఏదయినా కోరుకొంటూరు. రాక్షసుడి పరిపాలన అయిపోయింది. పిల్లకు పెళ్ళి చేయాలని ఒకతనికి ఇచ్చి కొన్ని కోట్లు, లక్షలు ఖర్చు పెట్టి పెళ్ళి చేస్తే మొదటి రాత్రే చంపేసిన సంగతి భానుమతి గారు చెప్పారు. ఇంత అన్యాయం ఇంకా ఎక్కడయినా ఉందా? ఇలాంటి దురదృష్టకరమైన కేసులు ఎన్నో జరుగుతున్నాయి. అన్నా బత్తుల సత్యనారాయణ గారికి కూడా ఈ విషయం తెలుసు. అదేమంటే తెనాలిలో రమాదేవి అని గురుమూర్తి తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంటుకు మేనకోడలు అవుతుంది. ఆమెన భర్త స్కూటరు మీద తీసుకు వెళ్ళాడు. మీనాన్నగారు మనలని పండుగక పిలిచారని చెప్పి. నిజమే కాబోలనుకొని స్కూటరు మీద జాగర్లమూడి వచ్చింది అక్కడ అన్ని తోటలూ, కాలువలూ ఉంటాయి. 7 గంటల ప్రాంతంలో అతన ఆ తోటల దగ్గరకు వచ్చిన తరువాత క్రిందికి దిగాడు నేను బయటకు వెళ్ళి వస్తాను అని. ఇక్కడే నుంచోమని అన్నాడు. తరువాత ముగ్గురో, నలుగురో వచ్చి ఆమెను పట్టుకున్నారు. భర్త పేరు పెట్టి గట్టిగా పిలిచింది. అతను పలుకలేదు. తోటలలోకి తీసుకుపోయారామెని. ఆ తరువాత ఏమి జరిగిఉంటుందనేది నేను చెప్పనక్కరలేదు, ఎవరికి తెలియనిదేమీ లేదు. రోజూ పేపర్లో చూస్తున్నాము. ఎన్నో జరుగుతున్నాయి. 12 సంవత్సరాల అమ్మాయిలు, పెళ్ళయిన అమ్మాయిలు పెళ్ళికాని అమ్మాయిలు, వృద్ధాప్యంలో ఉన్నవాళ్ళని కూడా చిత్రహింసలకు గురి చేస్తున్నారు. సరే ఆ అమ్మాయిని చంపి జాగర్లమూడి కాలువలో పారేసారు. ఇంకొక విషయం. అధ్యక్షా, గుంటూరులో నెహ్రూనగర్‌లో శివకుమారని ఉంది. భర్త 12 గంటల ప్రాంతంలో మధ్యాహ్న భోజనానికి వచ్చాడు. అన్నం పెడుతోంది. భర్త అనే పదం చెప్పలేను. అలాంటి దురదృష్టకరమయిన భర్త ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే. ఆమె ఆ క్రిందటి రోజు పుట్టింటికి వెళ్ళి

భారత రాజ్యాంగంలోని షెడ్యూలు హక్కు
లలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా
కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించ చేయ
వలసిందిగా ఈసభ తీర్మానించుచున్నది

వచ్చింది. స్కూటర్ కనాలి 10 వేలు కావాలి నీవు పుట్టింటికి వెళ్ళి పట్టుకురా అన్నాడట. అన్నం తింటూ ఆ విషయం ఏమయిందీ అనడిగాడట. ఆమె మా అమ్మగారు ఇవ్వలేమన్నారు. అంతకు ముందే 5 వేలు, 6 వేలు పట్టుకువెళ్ళావు గదా మావద్ద ఇప్పుడు లేవు తరువాత ఇస్తామన్నారు ఇప్పుడు లేవన్నారు అవి చెప్పిందట. అంత ఇవ్వలేని దానివి ఎందుకు? లక్షరూపాయిలు ఇచ్చేవాళ్ళున్నారు. అనవసరంగా పోయింది అని చెంప మీద కొట్టాడట ఆ దెబ్బకు ఆమె స్పృహ తప్పిపడిపోయింది. చచ్చి పోలేదు. చచ్చి పోయిందనే భయంతో ఆ అమ్మాయిని తీసుకు వెళ్ళి ఫ్యాన్‌కు ఉరివేసాడు. కేసు వ్యవహారం అంతా జరిగింది. మీ అమ్మాయే ఉరి పెట్టుకుంది అన్నాడు ఆ ప్రక్క పోర్షన్‌లో మా మూడవ అమ్మాయి ఉంది. శివకుమారికి, దానకూ చాలా స్నేహం మామూలుగా 2 గంటలప్పుడు వెళ్ళి శివకుమారీ అని పిలిచింది. తలుపులు దగ్గరగా ఉన్నాయి. ఆ అమ్మాయి పలుక లేదు. తలుపు తీసేసరికి ఫ్యాన్‌కు తగిలించి, నాలుక బయటకు వచ్చి ఉంది. అది చూసి ఈ అమ్మాయి క్రింద పడిపోయింది. హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళి సెలైన్ అదీ ఇచ్చారు. 1, 2 కేసులయితే చెప్పవచ్చుకానీ ఎన్నని చెబుతాను? అత్యాచారాలను గురించి చెప్పాలంటే చాలా ఉన్నాయి. భవానిలంకలో పద్మలతను బలవంతంగా ఎత్తుకు పోయారు ఆ అమ్మాయితోబాటు స్కూల్‌లో చదివేవారు ఈమెను తీసుకు వెళ్ళారు. వాళ్లెవరయ్యారో కూడా తెలియదు. కేసులు పెడితే విచారణ లేదు. కేసుల దారి కేసులది, అమ్మాయిల దారి అమ్మాయిలది. ఇంజనీర్లు, డాక్టర్లు చదివే అమ్మాయిల గతి మాత్రం ఏమిటి? వెంకట్రావు గారికి కూడా నేను చెప్పబోయే విషయం తెలుసు ఆయన నియోజకవర్గంలో జోలపాల రంగారావు మేనకోడలు ఎం.బి.బి.ఎస్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఇంకో ఎం.బి.బి.ఎస్ తో పెళ్ళి చేశారు అతను వైజాగ్‌లో చదువుతున్నారు. పెళ్ళయిన మూడు నెలలకు ఆ అమ్మాయిని కాపురానికి పంపారు వెళ్ళిన మూడో రోజుకు ఆ అమ్మాయి శవం ఫ్యాన్‌కు ఉంది. భారతమాత స్త్రీ మూర్తి. ఎంతోమందిని పొట్టన పెట్టుకుంటున్నారు ఎంతోమంది ఈ రకంగా ఆయి పోతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం కాదు. ఏమయినా, ఎంతమందయినా ఏం చేస్తారు? డాక్టర్ రాజ్యలక్ష్మి, పాలకొండ భర్త కూడా డాక్టర్. ఈ డాక్టర్ భార్యను ఎందుకు చంపాడు, ఇంకో డాక్టరమ్మాయి ఆ అమ్మాయికి 2 లక్షల ఆస్తి ఉంది. ప్రాక్టీస్ ఉందని, ఆ అమ్మాయి ఇతనిని చేసుకొంటానంటే డాక్టరయిన భార్యనే చంపేసాడు. ఈ చావులకు కారణాలు వరకట్నాలు కానివ్వండి, మరేమి కానివ్వండి, స్త్రీలకు అన్యాయం జరుగుతోంది. ఇద్దరు భార్యలను చేసుకోవడం చాలా తేలిక. ఒకరికి తెలియకుండా ఇంకొకరిని చేసుకొంటున్నారు తరువాత కోర్టులో ఫలానా ఆయన ఫలాన అమ్మాయిని చేసుకొన్నాడని చెప్పినట్లయితే, మనకున్న 494 జీ.ఓ ప్రకారం అతనిని అరెస్టు చేయడం జరుగుతోంది. అది జరిగిన తరువాత ఏమి చేస్తున్నారు? గోల్‌మాల్ చేస్తున్నారు. లోపాలు జరుగుతున్నాయిగానీ, 6 నెలలో, 2, 3 సంవత్సరాలో జైలులో

భారత రాజ్యాంగంలోని ... హక్కు
లలో పనిచేసే హక్కును ... సింగ్,
కేంద్ర ప్రభుత్వాన్ని ... చేయ వలసిందిగా ఈసభ తీర్మానము ...

అట్టి పెడుతున్నారు. విడుదల చేస్తున్నారు. మీ ద్వారా మంత్రి గారి
మనవి చేసే దేమంటే యావజ్జీవ కారాగార శిక్ష వేయాలి. కనీసం 7,
5-20 సా. సంవత్సరాల శిక్షయినావేయాలి వేస్తారా? ఎప్పుడైతే కేసు నమో
అవుతుందో అప్పటి నుండి ఆ భార్యకి—ఒక వుద్యోగస్తుడు అయి
ఒక వ్యాపారస్తుడు అయితే, ఒక కార్మికుడు అయితే, ఎవరికి ఏదైతే ప్రభుత్వ
తరుపున వసరులు కల్పించబడుతున్నవో ఆ వసరులు ఆమెకు—వచ్చేలాగా చేస్తారా?
ఉద్యోగస్తుడు అలా చేసి వుంటే, ఎప్పటివరకైతే అతను యావజ్జీవ కారాగార శిక్ష అను
విస్తాడో అప్పటి వరకు వాడికి వచ్చే జీతము గాని వాటా గాని భార్యకు రావాలని
సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వంలో కార్మికులకు, ... న్యాయం చేస్తామంటున్నారు. ఎవరైతే భార్యలను ఏడ్పించి, రెండవ భార్యను చేసుక
బాధపెడుతున్నారో, అలాంటి వారిని శిక్షిస్తూ, ఆ అభాగ్య స్త్రీలకు ... ఏర్పాటు చేసి పెన్షన్ రూపంలో ఇప్పిస్తారా? ఇకపోతే న్యాయశాఖ మంత్రిగారు బెయి
విషయములో చాలా అన్యాయం చేస్తున్నారు. అలు యాంటిసిపేటరీ బెయి
కూడదు. వారేమో శిక్షననుభవించ నక్కర లేకుండానే కొంత డబ్బు కట్టి బెయిల్ ద్వా
తప్పించు కుంటున్నారు అందుకని అలాంటి బెయిల్ యివ్వకుండా న్యాయ
మంత్రిగారు ఒక సవరణను తీసుకురావాలని మనవి చేస్తున్నాను. పోతే ఎడ్వర్టయిజ్ మెం
కొరకు లేడీసే కావాలా? ఇంకెవరు దొరకరా? ఆకర్షణ కొరకు అని ప్రతి ఒక్క దో
వ్యాపారస్తుడు గాని, సినిమా ప్రొడ్యూసరు గాని ఎడ్వర్టయిజ్ మెంటు కొరకు లే
తీసుకువచ్చి పెడుతాడు. సబ్బులు అమ్మేవాడు కూడ లేడీని తెచ్చి ... ఏ
యీ అసభ్యకరం? ఏమిటీ యీ సంస్కృతి? భారతీయ సంస్కృతి, సభ్యత మరచిపో
మన దేశంలో స్త్రీని ఒక ఆట బొమ్మగా, విలాస వస్తువుగా ఏర్పాటు చేసుకోవా
దృష్టితో ఎడ్వర్టయిజ్ మెంట్స్ కు స్త్రీ బొమ్మను వుపయోగిస్తున్నారు. ...
స్టాలు వాడు కూడ స్త్రీ బొమ్మను పెట్టి టీ అమ్ముకుంటున్నాడు. శ్రీదేవి, జయ
యింకా అనేక రకరకాల సినిమా యాక్టర్ల బొమ్మలను పెట్టి ఎడ్వర్టయిజ్ మె
చేస్తున్నారు, ఇది మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఇది వరకు కాంగ్రెస్ పరిపాలించి
అంతకంటే ముందు బ్రిటిష్ వారు పరిపాలించారు. బ్రిటిష్ వారి పరిపాలనలో న
లేని స్త్రీ బొమ్మలను పెట్టేవారు. ఈనాటికి స్త్రీ బొమ్మలనే ఎడ్వర్టయిజ్ మె
కొరకు వుపయోగిస్తున్నారు. అది మంచిది కాదు. తెలుగుదేశం ప్రభుత్వ
సభ్యతా, సంస్కృతి వుంది, స్త్రీ పూజనీయంగా భావించబడుతుందని మా అన్న
ఎంతో చెబుతున్నారు, స్త్రీ ఎక్కడైతే గౌరవించబడుతుందో అక్కడే దేశం గౌర
బడుతుందని, స్త్రీని పూజిస్తే గాని అభివృద్ధి జరగదని చరిత్ర చెబుతుంది. అటు
స్త్రీని ఒక ఆటబొమ్మలాగా, విలాస వస్తువులాగా బజార్లో రోడ్ల మీద ఎక్కడ
అక్కడ—సినిమా హాల్స్ లో, వ్యాపార కొట్లలో—ఆమె లేకపోతే వ్యాపారం జరగదని, ఆ
ఆవిధంగా చిత్రించడం మంచిది కాదని, స్త్రీకి అత్యంత విలువనిచ్చిన గౌరవప్రదమై
వంటి యీ దేశంలో అలాంటి చిత్రాలను ఖండించాలని మనవి చేస్తున్నాను.

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
లలో ...హక్కును చేర్చవలసిందిగా
కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

మరొక విషయం భారత దేశము నుండి స్వామి వివేకానంద అమెరికా వెళ్లారు. భారత దేశ ప్రతినిధిగా అక్కడ జరిగే మీటింగులో పాల్గొనడానికి వెళ్లారు ఆయన. అక్కడికి అన్ని దేశాలవారు వచ్చారు. భారతదేశ ప్రతినిధిగా ఆ మీటింగులో వివేకానంద గారు మాట్లాడతాను అన్నప్పుడు, భారతదేశము ప్రతినిధిగానా, మీ సభ్యత ఏమిటీ, మీ సంస్కృతి ఏమిటీ మీకు ఇంగ్లీషు రాదు, భారతదేశములో కూడ మాట్లాడేవారు వున్నారా ఏమైనా ఎక్కువ టైము ఇవ్వము, మహా అయితే ఒక నిమిషం యిస్తాము అంతకంటే ఎక్కువ సమయం యివ్వము అని చెప్పారు అక్కడ. తలచుట్టు చుట్టుకొని, పంచ కట్టుకొని వలపేట వేసుకొని వున్నాడు ఈ మహానుభావుడు ఆయనను చూచి యీ వేషం ఏమిటీ, యీ భాష ఏమిటీ, యీ నీరు ఏమిటీ, కిస్ తరహా భాషన్ బోల్తా హై, కైసే బోల్నే ఆతా మోటా హై అంటూ యీ రకంగా అవమానించి టైము యివ్వలేదు. అప్పుడు వివేకానంద గారు, నేను భారతీయుడను, మాకు సంస్కృతి వుంది, మా భారతీయ సంస్కృతి విదేశాలకు వెళ్లింది, మా సంస్కృతం నుండి వెళ్లిన భాషలే యింగ్లీషు, రష్యా మిగతా భాషలు—జననీ జన్మ భాష సంస్కృతం—మా భాష నుండే మీ భాష వచ్చింది అని చెబితే ఒక నిమిషం మాట్లాడమని చెప్పారు, రెండు నిమిషాలు మాట్లాడుతాను అని వారు అన్నారు. వారి ఉపన్యాసములో సిస్టర్స్ అండ్ బ్రదర్స్ అని మొదట సంబోధించారు అక్కడివారు లేడీస్ అండ్ జంటిల్‌మెన్ అంటారు. ఎప్పుడైతే వీరు సోదర సోదరీ మణులారా అని అన్నారో, అక్కడి వారందరికి ఆశ్చర్యము వేసింది. ఈయన ఎక్కడి నుండి వచ్చాడు, హిందూ సాంప్రదాయం అన్నాడు, మంచి సంస్కృతి వుందని పిన్ డ్రాప్ సైలెన్స్‌తో వినడం మొదలెట్టారు. అప్పుడు వారు ఏమి చెప్పారు — నాయన మా దేశంలో ప్రతి ఒక్కరికి ఒక భార్య వుంటుంది, మిగతా వారందరు, తల్లులు, చెల్లెండ్రు, అక్కలు అని, మీ దేశములో ఒక తల్లి వుంటుంది మిగతా వారందరు కూడ .. .....అధ్యక్షా, నేను ఏమి చెప్పారో తెలియడం లేదు. మిగతా స్త్రీలను వారు ఏ దృష్టితో చూస్తున్నారు....

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఆ వర్డు ఎక్స్‌పంజు చేయాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— ఎక్స్‌పంజ్డ్.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:— మా దేశములో వున్న సంస్కృతి యిది, మేము యీ రకంగా చూస్తున్నాము, మీరు ఆ రకంగా చూస్తున్నారా అని ప్రశ్నించారు అప్పుడు కరతాళధ్వనులు మారుమ్రోగాయి. అది మన దేశ గొప్పతనం. స్త్రీ జాతికి అమూల్యమైనటువంటి, ఆదర్శమైనటువంటి పవిత్ర బాధ్యతను అప్పగించారు, అలాంటి మహా తల్లులు గల దేశము నుండి పుట్టి వచ్చాను అని సగర్వంగా చెప్పారు వారు మిగతా సభ్యులు చాలా విషయాలు చెప్పారు కాని నాకు వున్న ఆవేదనను చెబుతున్నాను. 75 పర్సెంటు మంది బాధలు పడుతున్నారు, 25 పర్సెంటు స్త్రీలు అదృష్టవంతులు అని ఇందిర గారు చెప్పారు. అసలు స్త్రీలలో అదృష్టవంతులు అనే వారు లేరు అని నేను చెబుతున్నాను. లేరండి, అది ముమ్మాటికి సత్యం. ఎవరైనా గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి.

5-30 సా. ఇక్కడ ఉన్న మహిళా సభ్యులలో ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా నూటికి నూరు పాళ్ళు సక్సెస్ అయినామని చెప్పేవారు ఎవరైనా ఉన్నారేమో చెప్పండి. నాకు ఏమీ ఇబ్బందులు లేవు, ఇంట్లో నాకు ఏమి కట్టుబాట్లు లేవు, నాకు సంసారంతో ఇబ్బందులు లేవు అని గుండెమీద చేయి వేసుకొని మాట్లాడగలుగుతున్నామని చెప్పగలిగే మహిళా సభ్యులు ఉన్నారేమో చెప్పండి. సహజంగా ప్రతివారు బిక్కు బిక్కుమంటూ ఉండే స్థితి ఉంది. కనుక ఈ కట్టుబాట్లను ఖండించవలసిన అవసరం ఉంది. పురుషులతో స్త్రీలకు కూడా సమాన హక్కులు తీసుకొని వచ్చారు కనుక ఈ రోజు సమాజంలో మగవారికి ఎటువంటి గౌరవం ఉందో అటువంటి గౌరవం స్త్రీలకు ఇవ్వాలని స్త్రీలకు కావలసిన వసతులు కల్పించాలని హోం శాఖామాత్యులకు మనవిచేస్తున్నాను. మాకు ఎస్. పి. గా వచ్చినటువంటి మహిళా అనురాగ్ గారికి కూడా నేను మనవిచేయుచున్నాను.

ఈనాడు మహిళా కోర్టులు లేవు. ఉన్నా ఎక్కడో ఒకటి, రెండు పెట్టి ఉంటారు. అవి ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాకు సంచార న్యాయస్థానాలు కావాలి. అవి ఏర్పాటు చేసి మాకు ఉన్నటువంటి బాధలకు వెంటనే పరిష్కారం చేసేట్లు చూడాలని లా శాఖామాత్యులను కోరుతున్నాను. మహిళలయొక్క బాధలను, ఇబ్బందులను ఇక్కట్లను తీర్చవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈనాడు కోర్టులు వారానికి 6 రోజులు పనిచేస్తున్నాయి. ఆ ఆరు రోజులలో ఒక రోజు స్త్రీలకు సంబంధించిన కేసులను పరిష్కరించుటకు కేటాయించి వారికి న్యాయం చేకూర్చాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెల్పి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి పి మణెమ్మ (పెనుగొండ) :— మా సోదరీమణి ఒక మాట అంది. మా స్త్రీలలో భర్తలు ఏమైనా వాధించారా అనే పద్ధతులలో ఒక మాట అంది. ఇక్కడ చాలా మంది సోదర శాసనసభ్యులు ఉన్నారు. వారు భార్యలను ఏ పద్ధతులలో చూస్తున్నారనే ప్రశ్న అడగడం మానివేసి కేవలం మహిళా శాసనసభ్యుల గురించి మాత్రమే మాట్లాడారు.

(నవ్వులు)

శ్రీమతి కె. ప్రతిభాభారతి — శాసన సభ్యురాండ్రను భర్తలు ఏమి చేస్తున్నారు లేకపోతే శాసనసభ్యులు భార్యలు ఏమి చేస్తున్నారు అని చర్చించేకంటే మొత్తం శాసన సభ్యులందరూ ఈ రాష్ట్రంలో స్త్రీలపై జరిగేటటువంటి అత్యాచారాల గురించి మాట్లాడుకుంటే బాగుంటుంది.

శ్రీ పి. నర్సిరెడ్డి .— శాసనసభ్యులు తమ భార్యలపట్ల ఎలాగ ప్రవర్తిస్తున్నారో అనేకంటే మహిళా సభ్యులు తమ భర్తలను ఎలాగ చూస్తున్నారో చెబితే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— శ్రీ నర్సిరెడ్డిగారూ — మీరు చెప్పేది ఎవరి అను భవం? (నవ్వులు)

వ [illegible] పెంచ పథ
లలో పనిచే [illegible] ప్రవేశపెంచడిగా
కేంద్ర ప్రభుత్వాన్ని [illegible] వెంత చేయ
వలసిందిగా ఈ సభ [illegible] నెంచుచున్నది

సి [illegible] :— కొంతసభ్యులు తనుభార్యలపట్ల ఏవిధంగా ప్రవర్తిస్తున్నామో ఆమేను [illegible] ఆమెకు భర్తపట్ల ఎట్లాగ ఉందో మాకు చెబితే తెలుస్తుంది మే [illegible] సరిగా [illegible] [illegible]నుకోలేయున్నాము. ఆమె చెబితే మాకు కూడా తెలుస్తుంది.

శ్రీమతి సి [illegible] మ్మ :— అధ్యక్షా, ఈరోజు స్త్రీలపై జరుగుతున్న అత్యా చారాల గురించి [illegible] 2 గంటలు సమయం ఇచ్చినందుకు సంతోషం [illegible] నా [illegible] ంటు మా [illegible] [illegible] మాట్లాడారు. అందులో శ్రీమతి సీతారామమ్మ గారు చాలా [illegible] చెప్పారు ఆ విషయాలన్నీ యదార్థాలు. ఆనాటినుంచి ఈనాటివరకు స్త్రీ [illegible] వంటింటి కుందేలుగా చూస్తూ వచ్చారు. కాని ఈ రోజున తెలుగు [illegible] ప్రభుత్వం వచ్చిన తరువాత స్త్రీ జాతిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో [illegible] [illegible] స్త్రీలకు కూడా సమాన హక్కు కల్పించారు. ముఖ్య మంత్రి శ్రీ ఎన్ [illegible] రామారావుగారు స్త్రీలకు న్యాయం చేకూర్చాలనే పద్ధతులలో మహిళా విశ్వవిద్యా [illegible] ఏర్పాటు [illegible] లో అ [illegible] తేనేమి 30% ఉద్యోగావకాశాలు [illegible] ంచడంలో [illegible] [illegible] తీసుకున్నాము స్త్రీలు ఆర్థికంగా, సాంఘికంగా. రాజకీయంగా [illegible] [illegible] ాలనే పద్ధతులలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గారు చర్య [illegible] [illegible] కాని ఆనాటినుంచి ఈ దురాచారాలు ఎక్కువగా జరగడం, హత్యలు ఎక్కు [illegible] [illegible], వరకట్నపు చావులు ఎక్కువగా జరగడం, స్త్రీలపై అత్యాచారాలు [illegible] జరగడం మనం చూస్తున్నాము. ఈ సందర్భంలో నేను ఒక విషయం [illegible] [illegible], ఒక [illegible]లో ఆరుగురు అన్నదమ్ములు, ఒక చెల్లెలు వున్నారు. ఆ [illegible] 60 వేలు కట్నం, 10 వేలు ఆడబడుచు కట్నం ఇచ్చి పెళ్లి చే[illegible] జరిగి [illegible] [illegible]మ్మాయిని మూడవ రోజే భర్త విడిచిపెట్టడం జరిగింది. ఆ అమ్మాయి ఎస్ [illegible] [illegible] ఉంటే [illegible] చేసినా ఆ విషయం ఇంతవరకు [illegible] [illegible] తరువాత పోలీసు కేసు పెట్టించే ఏర్పా[illegible] చేసే [illegible] [illegible]లో ఉన్న [illegible] సర్కిల్ ఇన్‌స్పెక్టరు డబ్బు తిని ఆ కేసు మాఫీచేసి [illegible], అది జిల్లా కోర్టుకు పెట్టాము, జిల్లా కోర్టు కూడా డబ్బు [illegible] ఆ కేసు మాఫీచేస్తే హైకోర్టుకు రావలసి వచ్చింది. ఆ అమ్మాయి ఒక [illegible] అన్నది, నీవు ఎప్పటికి వచ్చినా నేను ఎదురు చూస్తూ ఉంటాను, [illegible] ఇచ్చిన కట్నం డబ్బు నాకు ఇస్తే బాగుంటుంది, నా తల్లి దండ్రులు పోయి [illegible] తరువాత నన్ను చూసేవారు ఉండరు, నా కట్నం డబ్బుతో నేను చదువు [illegible] [illegible] బ్యాంకులో వేసుకుంటాను అని పెద్దల సమక్షంలో అడిగితే నీకు [illegible] [illegible] డబ్బు ఇస్తాను అని అన్నాడు. ఆ అమ్మాయి సొమ్ము [illegible] [illegible] ఏమిటి? ఆమె తల్లిదండ్రులు దగ్గర ఉండి 10 వ [illegible] తంగిలి అయిన [illegible] ఇంటర్మీడియట్ పాస్ అయి ఇప్పుడు బి. ఏ చదువుతున్నది. ఇంతవరకు పరిష్కా [illegible] [illegible]రేదు వరకట్నం అనేది మనం అరికట్టకపోతే చాలా కష్టం కుటుంబంలోని [illegible] బిడ్డలలో ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు లేక ముగ్గురు మగ పిల్ల[illegible], ఒక ఆడపిల్ల ఉన్నప్పుడు ఆ నలుగురి గురించి ఆ ఆస్తిపైన సమాన

హక్కు అనేది ఉండాలని మనం చేబట్టినప్పుడు ఆ స్త్రీల హక్కు సంరక్షిస్తుంది.
అంతవరకు వరకట్నాలు పోవు. పెద్ద కట్నాలు ఇస్తే, పెద్దవారిని తీసుకొని
రావాలని పద్ధతిలో పోతే వారి ఆస్తులు అమ్ముకొనిపోయి ఎందుకు పనికి రాకుండా
కూర్చుంటున్నారు. పురుషులు, స్త్రీలు పూర్తి బాధ్యతవహించి నప్పుడు వరకట్నాలు
ట్టుబాటు అవుతాయి. అందులో ఎక్కువగా కట్నాలు తీసుకునే చోట ఆత్మహత్యలు
కజరుగుతున్నాయి. ఏదో ఒకటి తీసుకొని రావడం లేదని, ఇంకా డబ్బు తీసుకొని రాలేదని ఆ
స్త్రీని బాధించి, బంధించి ఆత్మహత్య చేసుకునేవరకు వారు వదలిపెట్టడం లేదు స్త్రీకి
-40 సా. స్త్రీయే కారణము, యిది సిగ్గుచేటైన విషయం. కోడలు అత్తారింటికి వెళ్లుతుంది
ఆమెకు పిల్లలు పుట్టాక ఆమె అత్త అవుతుంది ఆ సంగతి మరచిపోకూడదు. కోడలు అత్త
అయ్యాక ఆ సంగతి మరచిపోతున్నది. కొన్ని విషయాలలో స్త్రీ పురుషులు అవగాహన
చేసుకుని మనం అత్తమామలం. తల్లి తండ్రులము అన్న పద్ధతిలో వెళ్లిన రోజున
తప్పనిసరిగా ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుంది. వరకట్న విషయంలో అని
కాదు భార్య పేర ఇన్స్యూరెన్సు చేయించి రెండు రోజులు పోయిన తరువాత
ఇన్స్యూరెన్సు తీసుకునే పద్ధతులు కూడా కనిపిస్తున్నాయి. యిది నవ్వులాట
విషయం కాదు. స్త్రీ కడుపున స్త్రీయే పుడుతుందనే విషయం గమనించాలి అని
కోరుతున్నాను, స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను, జరుగుతున్న అత్యాచారాలను
హోం మినిస్టరు గారు చాలా జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉంది. నేను
మంత్రిగా ఉన్నపుడు ఉద్యోగస్థుల హాస్టల్లకు వెళ్లడం జరిగింది. అందులో ఉన్నటు
వంటి వారిని నేను వెళ్లి పలకరించడం జరిగింది. హాస్టలు చుట్టూ కుర్రవాళ్ళు
తిరుగుతూ ఉంటారు. చుట్టూ కాంపౌండు కట్టించడం జరిగింది నేను అక్కడ
వారితో పోయి కాసేపు మాట్లాడాను. వారితో చెప్పాను మీకు ప్రాణ రక్షణ
ఏర్పాట్లు చేయించాము, మీరు అంతా కలిసికట్టుగా ఉండండి. సినిమాలకు వెళ్ళవద్దు
షికార్లకు వెళ్లవద్దని చెప్పడం జరిగింది. అట్లాగు వెళ్లినట్లయితే చర్యలు తీసుకోవడం
జరుగుతుందని చెప్పడం జరిగింది. సేవాసదనము తెలుగు బాలికల ప్రాంగణం లోకి
వెళ్లి పలకరిస్తే వారు చెప్పిన మాటలు వింటే ఎంతో బాధ కలిగింది. అక్కడ అంతా
భర్తలు వదలిన వారే. ఒకామె చెప్పింది కట్నం తెమ్మంటారు, ఎక్కడ నుంచి
తెచ్చేది మా తల్లిదండ్రుల పరిస్థితి చూడలేక యిక్కడకు వచ్చి చేరాను. యింకొ కామె
రోజూ వచ్చి త్రాగివచ్చి తన భర్త కొడతాడు. అందుకని నేను వచ్చేశాను అని చెప్పింది
మరో యువతి. వారు చెప్పిన దీనగాథలు వింటే భరించలే . ఎంతో మంది
ఈరకంగా బాధపడుతున్నారు. యిటువంటి వాటి మీద గట్టి చర్యలు తీసుకోవాలి
చెప్పాకుంటే సిగ్గు, రిక్షావాడు యిద్దరు ముగ్గురు భార్యలతో కాపురము చేస్తున్నాడు.
వాడు సంపాదించేది రోజుకు రెండు రూపాయలు కూడా ఉండదు. ఇట్లాంటి వాటి
పైన తప్పనిసరిగా చర్యలు తీసుకోవలసిన బాధ్యత మనపైన ఉందనే విషయం మరచి
పోకూడదని మనవిచేస్తున్నాను.

(శ్రీ కె. ఎర్రంనాయుడు అధ్యక్ష స్థానంలో ఉన్నారు) అత్యాచారాలు
జరిగిన చోట్ల కేసులు పెడతారు. కేసులు పెడితే ఏమైంది అని అడిగితే

దర్యాప్తు జరుగుతుందని చెబుతారు డబ్బులు తింటారు ఆఖరికి ఆ కేసు మాఫీ అయిపోతుంది. కాని యిటువంటి కేసులు వచ్చినప్పుడు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను వెంటనే వారిని శిక్షించినట్లయితే, వారిని జైళ్లలో పెట్టినట్లయితే వారు, ప్రజలు, భయపడతారు యిటువంటి అఘాయిత్యాలు జరిగినప్పుడు వారికి శిక్షలు పడకపోతే వారు భయపడరు. నా స్వగ్రామము పెనుగొండలో డాక్టరు గారి కూతురును ఆమె భర్త తీసుకుని పోయి తెల్లారేసరికి పీక నులిపి ముఖాన దిండు పెట్టి ముక్కు నలిపి చంపివేశాడు యింటిలో వద్దు అని చెప్పినా భర్తకూడా ఆమె వెళ్లింది. మర్నాటి ఉదయానికల్లా ఆమె భర్త ఆమెను చంపివేశాడు. యిటువంటి కేసులు ఎన్నో పత్రికలలో చూస్తున్నాము తెలుగుదేశ ప్రభుత్వము స్త్రీలకు న్యాయం చేకూర్చాలని అన్ని రంగాలలో స్త్రీల సంక్షేమం గురించి ముఖ్యమంత్రిగారు ఎన్నో పద్ధతులు అవలంభిస్తున్నారు. వరకట్నం చావులు ఎన్నో వస్తున్నాయి. వాటికి తగిన శిక్షలు పడకపోవడం వల్లనే ఈ చావులు ఎక్కువగా ఉన్నవి. యిటువంటి కేసులు జరిగినప్పుడు తప్పకుండా శిక్ష పడాలి. కఠిన శిక్ష పడేటట్లుగా ఆరు సంవత్సరాలో, మూడు సంవత్సరాలో, ఒక సంవత్సరమో వారికి శిక్ష పడేటట్లు చూడాలి. ఆ కుటుంబంలోని అత్త మీద, మామ మీద భర్త మీద, అట్లాగ ముగ్గురు నలుగురు మీద ఆ కుటుంబములో శిక్షలు పడినట్లయితే యివి కొంతవరకు తగ్గడానికి అవకాశం ఉంటుంది. నాకు తెలిసిన ఉదంతం చెబుతాను ఒక భార్య, ఒక భర్త సినిమా నుంచి వస్తున్నారు. భార్య అందగత్తె, భర్త కూడా అందగాడు పోలీసు వారిని చూసి తీసుకుని వస్తున్నానని చెప్పి వారి యిద్దరిని వేరు వేరుగా ఖైదు చేశారు. వీరిని ఒక చోట పెట్టలేదు వేరు వేరుగా ఖైదు చేయడం జరిగింది యిది సరళాదేవి గారి విషయం ఆ అమ్మాయిని యస్ ఐ గారు మానభంగం చేసినారు. ఆమెను భర్తకు చూపించలేదు ఏమైపోయిందో ఎవరికి తెలియదు. ఆమె భర్త వచ్చి నా భార్యను తీసుకుని పోతాను అంటే నీవు ఎవరిని తీసుకుని వచ్చావు పో అన్నారు యిటువంటివి ఎన్నో రకాలు జరుగుతున్నాయి ఉద్యోగినుల విషయంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో ఉన్నటువంటి ఉద్యోగినులు నన్ను ఆహ్వానించారు తాతారావు గారు తప్పకుండా రావాలని నన్ను రిక్వెస్టు చేశారు. సరే లే అని వెళ్లాను. అక్కడ వాళ్లు చెప్పిన మాటలు వింటే నాకు చాలా బాధ అనిపించింది. పగలు అస్తమానం ఆఫీసులో పని చేసి బిడ్డలు సరిదిద్దుకుని సంసారం చేసుకుంటూ సాయంత్రము యింటికి వెళ్లితే మా భర్తలు సామరస్యంగా పలకరించడం పోయి చేస్తున్నావులే మహా ఉద్యోగం అంటూ ఈ విధంగా మమ్మల్ని నానా మాటలు అంటున్నారు అని వారు నాతో చెప్పుకున్నారు వారు నానా మాటలు అంటూ నానా బాధలు పెడుతూ ఉంటే ఆత్మహత్య చేసుకోవాలని ఉంటుందని వారు చెప్పారు స్త్రీ పురుషులు అన్నాక యిద్దరికి సమాన బాధ్యతలు ఉన్నాయి. యిద్దరికి సమాన హక్కులు ఉన్నాయి. యింటి వద్ద పురుషుడుకూడా స్త్రీకి గృహకృత్యాలలో చేదోడు వాదోడుగా ఉండాలి. యిద్దరుకలసి సంపాదించు కుంటూ ఉన్నప్పుడు వారు ఎంతో హాయిగా బ్రతకవచ్చు. ఒకరికి ఒకరు తోడుగాఉంటూ పనిపాటలు సమానంగా పంచుకుంటూ చేసుకుంటూ పోతే ఎంతో హాయిగా ఉంటుంది అని నేను చెప్పినప్పుడు

గారత ... ... బక ...
లలో పని చేసె ... చేయవలసిందిగా
కోంది. ... ... తెలగ ...
వలసిందిగ కూడ ... ...

అక్కడనే ఉన్న నార్ల లాతారావు గారు ఇలాటు చెప్పిన విషయాలు ... అని నాతో అన్నారు సోదర శాసనసభ్యులు కూడా మాట్లాడవలసి ఉంది ... నేను రెండు మూడు విషయాలు మాట్లాడి ... మహిళలకు ... పట్టాలు యివ్వాలి. ప్రభుత్వోద్యోగి రెండవ వివాహం చేసుకుంటే ... నుంచి తీసి వేయాలి

గౌరవ సభ్యులు - ... ఉండి.

4 5-50 సా. శ్రీమతి పత్తి మణెమ్మ:— కాని ఆవరణలో ... వారిని ఎవరినైనా అరెస్టు చేస్తే సాయంత్రములోగా కోర్టుకు పంపించి ... పంపించాలి. వాళ్లను మాత్రం జైలులో వుంచడం మర్యాదకాదు అది ... పని కాదు. అలాంటివి హత్యలు జరుగుతూ ఉంటాయి సినిమాలలో ... పూర్తిగా నిరో ధించాలి. స్త్రీని వ్యాపారవస్తువుగా చూపించకూడదు. అసభ్య ... న పోస్టర్లను వేయకూడదు. ఇవన్నీ లేకుండా చూడవలసిన బాధ్యత ఉంది.

మన బస్సులలో చూస్తే, పురుషులు కూర్చున్నా, ... పిల్లలను ఎత్తు కొని వచ్చినా కూడా సీట్లలోనుంచి లేవరు. ఆ విషయాలలో ... తీసుకోవాలి. ఎక్కడయితే హత్యలు జరుగుతాయో, అక్కడ మాత్రం, తప్ప ... ఆ కుటుంబ ములో అత్త మామలనో, భర్తనో అరెస్టుచేసి, కటినమైన ... లు తీసుకుంటేనే మహిళలకు రక్షణ కలుగుతుందిగాని లేకపోతే వాళ్లు చాలా ... వస్తుంది. హోం శాఖా మాత్యులు, అలాగే ప్రభుత్వము వారు కటినమైన ... ర్యలు తీసుకొని స్త్రీలకు న్యాయం చేకూర్చాలని మనవి చేస్తున్నాను. 50 శాతం మహిళలున్నారు. కనుక వాళ్లను తగు రక్షణ కల్పించి, దోహదము చేయాలని ... చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి ;— అధ్యక్షా, ఈ చర్చకు ... కాశమిచ్చినందుకు, ముందు మా స్పీకరు గారికి, ధన్యవాదాలు తెలుపుతూ, నిజంగా నేను వారు ఈ హవుస్ లో లేనందుకు విచారిస్తున్నాను. అయినా, ఎంతో ... ఉదారతతో యిచ్చిన కాలాన్ని సద్వినియోగం చేయడానికి ముందుగా నేను అనుకోవడం ... సభా పరంగా మనం సింహావలోకనం చేసుకుంటే, ఈ రోజు శాసన సభ్యులందరం ... ప్రతిజ్ఞ తీసు కుంటే బాగుంటుందేమోనని భావిస్తున్నాను. ఈ రోజు మన ... అందరకు సమాన వాటాలు ఇవ్వాలి, వరకట్నం అనేది వుండకూడదు అని ఒక ప్ర ... స్తే బాగుంటుం దని, అది అందరూ ఆచరించాలని కోరుతూ, మీద్వారా అందరికి ... కొంటున్నాను This is a social evil which has to be eradicated by one and all. Every-body must come forward to help అది చేయడానికి ... ముందుకు రావలెను. మనమొకసారి వెనక్కి వెళ్లి చూచుకున్నట్లయితే రెండవ ప్రపంచ యుద్ధం చూస్తే, ఇట్లాంటివి, అంటే, వరకట్నంద్వారా ... స్త్రీల మీద అత్యాచారం గాని, యింకొకటి గాని, యింకొకటి గాని, ... ప్రపంచయుద్ధం అయిపోయిన వెంటనే, యూరోపియన్ కంట్రీస్‌లోనూ, అమెరికాలోనూ, ప్రత్యే కంగా ఈ ప్రామిస్క్యుయిటీ ఎక్కువ లయిపోయి, ఆ రోజు ఇట్లాంటివి జరగడం జరిగింది. కానీ ఆ తరువాత వచ్చిన ప్రభుత్వములు అన్నీ కూడా ఎంతో పటిష్ఠంగా

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
లలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా
కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది.

మహిళలకు సంబంధించిన వీటన్నింటిపైన న్యాయ చట్టాలను చక్కగా చేయడం వారు ఈ రోజు ఆర్థికంగా బలంగా పైకి వచ్చి, నిలదొక్కుకొని, ఈ వాళ అందరితో సమానంగా జీవించగలుగుతున్నారు. పోరాడగలుగుతున్నారు. ఆ దేశాలలో ఆ విధంగా మనకు ఒకప్పుడు మొఘల్స్‌కు ముందు పిరియడులో స్త్రీకి నిజంగా చాలా కట్టుదిట్టమ్ము ఉండేది. ఆ తరు వాత స్త్రీ పరదా సిస్టంలోనే వుండాలని తీసుకొనిరావడం, తరువాత రాను, రాను, అది ఎక్కువయిపోయి, ఈ రోజు ఈ స్థితికి వచ్చి, మన స్వాతంత్రోధ్యమములో గాంధిజీ గారి ప్రభావితం వల్ల, చాలా మంది ముందుకు వచ్చి, అనేక రకాలుగా ప్రగతికి ముందుకు రాగలిగారు. ఈ రోజు ఈ స్థితికి వచ్చారంటే, ఆ రోజు గాంధిజీ గారు చేపట్టిన కార్యక్రమాలేనని నేను భావిస్తున్నాను. నిజంగా, ఎక్కడున్నా, ఆ మహా త్ముడు మహాత్ముడే మనకందరకు వారు దైవమేనని భావిస్తున్నాను. ఆ విధంగా మనం ముందుకు వచ్చి ఇవాళ్ల మనము ఎన్నో చట్టాలు చేసినా, ఎన్నో విధాలుగా ఏమి తీసుకొన్నా, సరియైన చర్యలు తీసుకోలేకపోతున్నాము. నాతోటి శాసన సభ్యు రాలు ఇందాక చెప్పినట్లుగా, అనేక కేసులలో అనేక విధాలుగా చేస్తూ వుంటే, ఒక రకంగా మనము ఏమి సక్సెడు కాలేకపోతున్నామేమో అనిపిస్తున్నది. కేవలం ఇది సామా జికంగా స్థితిగతులను బట్టి, డిఫరెన్సెస్ ఇన్ సోషల్ స్టాండర్డ్స్‌ను బట్టి వచ్చింది. Rich is rich, poor is poor, lower middle-class is becoming poor and poor. వాళ్లలో వున్న ఆర్థిక అసమానతలమూలంగా, కోరికలు ఎక్కువయిపోయి, జన రేషన్, క్యాస్ట్‌తో, అనేక రకాలైన సంబంధిత అధికారులతో ఈ రకంగా జరుగు చున్నదని నేను భావిస్తున్నాను. మానసిక వికాసం వున్నాకూడా, లోపిస్తున్నది. ఆ బ్రాడ్‌మైండెడ్‌నెస్ ప్రజలు నేర్చుకోలేకపోతున్నామని నేను భావిస్తున్నాను. దాన్ని ఎడ్యుకేట్ చేయవలసిన బాధ్యత మన శాసన సభమీద, ప్రజలమీద మీద ఉందని ప్రార్థి స్తున్నాను. దానికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచుకొన్నాను.

ఐ. పి. సి. లో అక్కడ అమెండ్‌మెంటు చేయబోతున్నట్లు పత్రికలలో వచ్చింది. అదేవిధంగా మేము కూడా హర్షిస్తూ, అది కంకరెంట్ లిస్టులో వుంది కాబట్టి, ఐ.పి.సి. యాజు వెల్ యాజు ఎవిడెన్స్ కోడ్‌కు కూడా చట్టములో అమెండ్‌మెంట్ తీసుకొని రావలెనని, దాన్ని పటిష్టంగా చేయాలని ప్రార్థిస్తున్నాను.

అదే విధంగా, మహిళా కోర్టులను ప్రతి జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాను. బైలబుల్ కేసు అని అంటున్నారు. **Non-bailable till police agree that it is non-bailable.** కానీ కోర్టు పరిధిలో వెంటనే పెట్టడం జరుగ చున్నది. ప్రతి చిన్న విషయానికి కూడా ఇవాళ్ల చూస్తే, ప్రతి ఇన్సిడెంటుక మనమొక ఎగ్జాంపుల్‌ను సెట్ చేయాలి. ఈ వాళ పోలీసు ఏ రకంగా వుంది? ఎట్లావుంది చూచిఆలోచించుకోండి. ఒక లేడీ ఐ.ఎ.ఎస్. ఆఫీసరుకు కూడా రక్షణలేని తరుణం సం వించింది పంజాబులో. అది అందరికి తెలుసు. అదేవిధంగా ఇక్కడ కూడ చూస్తే పోలీసు ఎపిసోడ్ కొన్ని కొన్ని గతములో పత్రికలలో వచ్చినవి చూస్తే **There is no protection for a lady.** మోరల్స్ తగ్గిపోయాయి. వాటిని సెట చేయాలి. అందరికి ఎగ్జాంపుల్‌గా సెట్ చేయాలి. అందుకు మనం, ముం

ఎగ్జాంపుల్ కావాలి అందరిని అడగాలి చేయమని కోరాలి. అంతేగాని, మనము తప్పుచేసి, రెండవ వాణ్ణి తప్పుచేయకూడదనే హక్కు మనకెవ్వరికీ లేదు. ఆ ఎగ్జాంపుల్‌ను సెట్ చేయాలంటే మనం, ఆఫీసర్లందరూ పటిష్టంగా పని చేయాలి వాళ్ళు సింహావలోకనం చేసుకోవాలని ఈ సభద్వారా వారికి మనవి చేస్తున్నాను.

ఈవాళ యాంటిసిపేటరీ బెయిల్ ఇస్తున్నారు. ఒక క్రిమినల్‌కు యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వడం ఆశ్చర్యకరమైన, శోచనీయమైన విషయం. ఎందుకంటే ఒక కేసు ఇన్వెస్టిగేషన్ పూర్తికాకుండానే, యాంటిసిపేటరీ బెయిల్‌ను తీసుకోవడం, వాళ్ళంతా బజార్లలో నాకంటే గొప్పవారు లేరని, మాకంతా వుందని మాట్లాడడం స్వైర విహారం చేస్తూ, స్త్రీలను కించపరచడం జరుగుచున్నది. వీటికన్నింటికి కూడా కేసు పరిశీలన పూర్తి అయ్యేంతవరకు యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వకూడదనే మార్పు తీసుకొని వస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

జిల్లా లెవెల్‌లో జిల్లా అడ్వయిజరీ కమిటీలు లాంటివి ఏర్పాటు చేశారని తెలిసింది ఆ కమిటీలను కలెక్టర్ల ఆధ్వర్యములో ఏర్పాటుచేసి, ఎక్కడయినా ఎట్రాసిటీస్ జరిగితే ఆ స్పాట్‌లో వెంటనే విజిట్‌చేసి, ఆ అట్రాసిటీస్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, వెంటనే సాల్వ్ చేయగలగాలి. లేకపోతే దాన్ని మహిళా కోర్టుకు రెఫర్ చేయడమో లేక యింకో విధంగా ఆ కమిటీలో తీసుకోవడమో, వారికేమైనా పరిష్కార మార్గం చూపిస్తే బాగుంటుందని భావిస్తున్నాను. ఈవాళ స్పెషల్ సెల్ ఇన్వెస్టిగేషన్ సెల్‌ను ఏర్పాటు చేశారు. వారు ఇన్వెస్టిగేషన్ ఎట్లా చేస్తున్నారు? ఆవిడ ఇక్కడ వుంటుంది ఆవిడకున్న సిబ్బంది చాలా తక్కువ. **She has to do her investigation through local polire.** లోకల్ పోలీసులకు లొంగిపోయిన తరువాత, అందరికి డబ్బు తినిపించి, అన్ని విధాలుగా ఇన్వెస్టిగేషన్ సరిగా జరగనపుడు, స్పెషల్ సెల్ ద్వారా, మరల ఇన్వెస్టిగేట్ చేయడమనేది నిరుపయోగమని భావిస్తున్నాను. అది పనికిరాదు. వేరే విధంగా పరిశీలన చేయాలి. ఉదాహరణగా ఒక సి.బి. సి.ఐ డి ఇన్వెస్టిగేషన్ కేసును ఉదహరిస్తాను. ఒక వరకట్నం కేసులో సిబిసిఐడి. ఎంక్వయిరీ చేసింది. అత్యాచారం జరిగిందని ప్రూఫ్ చేశారు. కాని లోకల్ పోలీసుద్వారా తిరిగి చర్య తీసుకోవడం జరిగింది. ఆ తరువాత ఆ లోకల్ పోలీసుకు ఎన్నిసార్లు వ్రాసినా, ఇక్కడ నుండి ఏమి సమాధానం లేదు, అని మనవి చేస్తున్నాను. అలాంటప్పుడు **filing of the case must be done immediately. And charge-sheet must be filed within one week or ten days.** అవి మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఈ వాళ **Justice is expensive and not within the reach of common man.** ఒక మామూలు మనిషి పోలీసు స్టేషనుకు గాని, లేక యింకొకరికి గాని వెళ్ళి చెబితే, పో పో ఏదో ఒకటి అనడం వాళ్ళను ఇన్‌సల్ట్ చేయడం జరుగుచున్నది ఆఖరిగా ప్రతిదానికి శాసన సభ్యులో, లేకపోతే లోకల్‌గా వున్న పెద్ద మనుష్యులో తీసుకొని వెళ్ళితేనే నామోషి చేస్తున్నారు. పుస్తకాలలో కనీసం కేస్‌ను ఎంటర్ కూడా చేసుకోవడం లేదు పోనీ ఆ అమ్మాయి ఏదో చెబుతున్నది కదా, ఆమెతో వెళ్ళి ఎంక్వయిరీ జరపడం అని గాని, చేయటం లేదు. అది చాలా శోచనీయమైన విషయం

మీ పోలీసు వారికి మీరు మోరల్స్ నేర్పిస్తారో, ట్రెయినింగ్ ఇస్తారో గాని, అట్లాంటి పద్ధతులను మార్చి, కొత్త పద్ధతులను ప్రవేశపెట్టండని మనవి చేస్తున్నాను. పోలీసు యొక్క ఇటువంటి ఎపిసోడ్స్ వల్లనే, ప్రజలకు పోలీసులపైన నమ్మకం పోతున్నది. మొన్న పార్లమెంటు ఉభయ సభల్లో గొడవ జరిగింది. ఒక టి.టి.సి డ్రయివర్ చేసే అరాచకానికి that girl had the resourcefulness to jump out of the bus. నిజంగా ఆ గరల్‌ను కంగ్రాచులేటు చేయాలి. మనలో అటువంటి వాళ్లు ఎందరున్నారు? ఆ విధంగా ఎందరు మహిళలు చేయగలుగుతారు? ఆ కాన్ఫిడెన్సు రావాలంటే ఆ రిసోర్స్‌ఫుల్‌నెస్ వుండాలంటే, మనం చేసే చట్టాలు, మనం చేసే సహాయంద్వారా, కాన్ఫిడెన్సుద్వారా ఏమయినా చేసుకోగలుగుతారు. భావితరం అంటే భవిష్యత్తులో మహిళలు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడాలంటే ఇట్లాంటివన్ని ఉండాలి. చేయగలగాలని భావిస్తున్నాను మరి ఏమైనా, నాకుఇచ్చిన నోటులో ఈవేళ మా భంగాల సా 6-00
కేసుల విషయంలో వ్రాశారు. 368 మానభంగాల కేసులలో 98 కేసులు నిర్ధారణ అయ్యాయని మిగతా వాటిని కొట్టి వేశారు అని. ఎందుకు కొట్టివేశారు, దేనికి కొట్టి వేశారు అంటే వచ్చిన వాటిలో పటిష్టంగా చార్జిషీట్లు ఫైలు చేయకపోవడం మెడికల్ రిపోర్టులు వగైరాలు సరిగా రాకపోవడం వల్ల, అట్లాంటి లోపాలు ఉండడంవల్ల. ఆ లోపాలను అరికట్టాలి. మీరు ఇచ్చిన ఈ నోటు చదివితే ఎవరికీ ఆనందంగా ఉండదని మనవి చేస్తున్నాను. ఇన్‌వెస్టిగేషనులు ఎప్పుడు పూర్తి అవుతాయి ఎప్పుడు నిర్ధారణ అవుతాయి? 90రోజుల లోపల పూర్తి చేయాలని అంటారు 90 రోజులు ఎందుకు? 10 రోజులలో అన్ని పూర్తి చేయగలిగే ఏర్పాటు చేయగలిగితే మిగతా ఎంక్వయిరీ చేసుకోడానికి వీలు ఉంటుంది. చార్జిషీటు తొందరగా చేయాలి. ఈ అత్యాచారాల కేసుల విషయంలో గొంతు పిసకడం, ఉరి వేయడం విష ప్రయోగం, శరీరం కాల్చడం, నీళ్లలో త్రోసి వేయడం వంటి అత్యాచారాలకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఉరి వేయడం, విష ప్రయోగం, గొంతు పిసకడం ఇవి అన్నీ చాల ఈజీగా కనుక్కొని రిపోర్టు ఇవ్వవచ్చు. పోస్టు మార్టం రిపోర్టు తొందరగా యివ్వవచ్చు. కాని పోస్టుమార్టమ్ రిపోర్టు ఎప్పుడు లప్పుగానే ఉంటుంది. రిపోర్టు వచ్చేసరికి ఆరు నెలలు అయిపోతుంది. అది చాల వేగ్‌గా ఉంటుంది. ఏమైనా అంటే మీరు అంతా రాజీపడి పోవడం జరుగుతుంటుంది అంటారు ఎందుకు రాజీ పడుతున్నారు. డిలే ఎక్కువ కావడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల, ఆర్థిక స్తోమతు లేక రాజీపడడం జరుగుతూ ఉంటుంది అట్లాంటి పరిస్థితి కల్పించకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయండి. డాక్టరు దగ్గర సెల్ పెట్టండి. పనిష్‌చేసే వాళ్లని కటినంగా పనిష్ చేయండి, ఇప్పుడు మనం టి. వి. ప్రపంచంలో ఉన్నాము. దాని ద్వారా డాక్యుమెంటరీలు స్త్రీలపై రూపొందించి చక్కగా వాటి ద్వారా ఎనవున్సు చేయండి ఈ సోషల్ ఈవిల్‌ని ఎరాడికేట్ చేయడానికి అందరి సహాయము సానుభూతి కావాలని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

Mrs Marjori M Godfrey (Nominated) --Mr. Speaker, Sir, Thank you very much to say a few words on the Atrocities of Women. The life of our women is really a beautiful victure Now, our women

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈసభ తీర్మానించు చున్నది

ఎగ్జాంపుల్ కావాలి అందరిని అడగాలి. చేయమని కోరాలి. అంతేగాని, మనము తప్పుచేసి, రెండవ వాణ్ణి తప్పుచేయకూడదనే హక్కు మనకెవ్వరికీ లేదు ఆ ఎగ్జాంపుల్‌ను సెట్ చేయాలంటే మనం, ఆఫీసర్లందరూ పటిష్టంగా పని చేయాలి వాళ్ళు సింహావలోకనం చేసుకోవాలని ఈ సభద్వారా వారికి మనవి చేస్తున్నాను.

ఈవాళ యాంటిసిపేటరీ బెయిల్ ఇస్తున్నారు. ఒక క్రిమినల్‌కు యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వడం ఆశ్చర్యకరమైన, శోచనీయమైన విషయం. ఎందుకంటే ఒక కేసు ఇన్వెస్టిగేషన్ పూర్తికాకుండానే, యాంటిసిపేటరీ బెయిల్‌ను తీసుకోవడం, వాళ్లంతా బజార్లలో నాకంటే గొప్పవారు లేరని, మాకంతా వుందని మాట్లాడడం స్వైర విహారం చేస్తూ, స్త్రీలను కించపరచడం జరుగుచున్నది. వీటికన్నింటికి కూడా కేసు పరిశీలన పూర్తి అయ్యేంతవరకు యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వకూడదనే మార్పు తీసుకొని వస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

జిల్లా లెవెల్‌లో జిల్లా అడ్వయిజరీ కమిటీలు లాంటివి ఏర్పాటు చేశారని తెలిసింది ఆ కమిటీలను కలెక్టర్ల ఆధ్వర్యములో ఏర్పాటుచేసి, ఎక్కడయినా ఎట్రాసిటీస్ జరిగితే ఆ స్పాట్‌లో వెంటనే విజిట్‌చేసి, ఆ అట్రాసిటీస్‌ను ఏప్పటికప్పుడు క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, వెంటనే సాల్వ్ చేయగలగాలి. లేకపోతే దాన్ని మహిళా కోర్టుకు రెఫర్ చేయడమో లేక యింకో విధంగా ఆ కమిటీలో తీసుకోవడమో, వారికేమైనా పరిష్కార మార్గం చూపిస్తే బాగుంటుందని భావిస్తున్నాను. ఈవాళ స్పెషల్ సెల్ ఇన్వెస్టిగేషన్ సెల్‌ను ఏర్పాటు చేశారు. వారు ఇన్వెస్టిగేషన్ ఎట్లా చేస్తున్నారు? ఆవిడ ఇక్కడ వుంటుంది ఆవిడకున్న సిబ్బంది చాలా తక్కువ. **She has to do her investigation through local polire.** లోకల్ పోలీసులకు లొంగిపోయిన తరువాత, అందరికి డబ్బు తినిపించి, అన్ని విధాలుగా ఇన్వెస్టిగేషన్ సరిగా జరగనపుడు, స్పెషల్ సెల్ ద్వారా, మరల ఇన్వెస్టిగేట్ చేయడమనేది నిరుపయోగమని భావిస్తున్నాను. అది పనికిరాదు. వేరే విధంగా పరిశీలన చేయాలి. ఉదాహరణగా ఒక సి.బి. సి.ఐ. డి ఇన్వెస్టిగేషన్ కేసును ఉదహరిస్తాను. ఒక వరకట్నం కేసులో సిబిసిఐడి. ఎంక్వయిరీ చేసింది. అత్యాచారం జరిగిందని ప్రూఫ్ చేశారు. కాని లోకల్ పోలీసుద్వారా తిరిగి చర్య తీసుకోవడం జరిగింది. ఆ తరువాత ఆ లోకలు పోలీసుకు ఎన్నిసార్లు వ్రాసినా, ఇక్కడ నుండి ఏమి సమాధానం లేదు, అని మనవి చేస్తున్నాను. అలాంటప్పుడు **filing of the case must be done immediately. And charge-sheet must be filed within one week or ten days.** అవి మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఈ వాళ **Justice is expensive and not within the reach of common man.** ఒక మామూలు మనిషి పోలీసు స్టేషనుకు గాని, లేక యింకొకచోట గాని వెళ్ళి చెబితే, పో పో ఏదో ఒకటి అనడం వాళ్లను ఇన్‌సల్ట్ చేయడం జరుగుచున్నది ఆనిఘంగా ప్రతిదానికి శాసన సభ్యులో, లేకపోతే లోకల్‌గా వున్న పెద్ద మనుషులో తీసుకొని వస్తేనే వావెూషి చేస్తున్నారు. పుస్తకాలలో కనీసం కేస్‌ను ఎంటర్ కూడా చేసుకోవడం లేదు పోనీ ఆ అమ్మాయి ఏదో చెబుతున్నది కదా, ఆమెతో వెళ్ళి ఎంక్వయిరీ జరపడం అని గాని, చేయటం లేదు. అది చాలా శోచనీయమైన విషయం

మీ పోలీసు వారికి మీరు మోరల్స్ నేర్పిస్తారో, ట్రెయినింగ్ ఇస్తారో గాని, అట్లాంటి పద్ధతులను మార్చి, కొత్త పద్ధతులను ప్రవేశపెట్టండని మనవి చేస్తున్నాను పోలీసు యొక్క ఇటువంటి ఎపిసోడ్స్ వల్లనే, ప్రజలకు పోలీసులపైన నమ్మకం పోతున్నది. మొన్న పార్లమెంటు ఉభయ సభల్లో గొడవ జరిగింది ఒక టి.టి.సి ట్రెయినీ పైన అరాచకానికి that girl had the resourcefulness to jump out of the bus. నిజంగా ఆ గరల్‌ను కంగ్రాచులేటు చేయాలి. మనలో అటువంటి వాళ్ళు ఎంత మంది రున్నారు? ఆ విధంగా ఎందరు మహిళలు చేయగలుగుతారు? ఆ కాన్ఫిడెన్సు రావా లంటే ఆ రిసోర్స్‌ఫుల్‌నెస్ వుండాలంటే, మనం చేసే చట్టాలు, మనం చేసే సహాయంద్వారా, కాన్ఫిడెన్సుద్వారా ఏమయినా చేసుకోగలుగుతారు భావితరం అంటే భవిష్యత్తులో మహిళలు వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడాలంటే ఇట్లాంటివన్నీ ఉండాలని చేయగలగాలని భావిస్తున్నాను మరి ఏమైనా, నాకుఇచ్చిన నోటులో ఈవేళ మానభంగాలు సా 6-00
కేసుల విషయంలో వ్రాశారు. 368 మానభంగాల కేసులలో 98 కేసులు నిర్ధారణ అయ్యాయని మిగతా వాటిని కొట్టి వేశారు అని. ఎందుకు కొట్టివేశారు, దేనికి కొట్టి వేశారు అంటే వచ్చిన వాటిలో పటిష్టంగా చార్జిషీట్లు ఫైలు చేయకపోవడం మెడికల్ రిపోర్టులు వగైరాలు సరిగా రాకపోవడం వల్ల, అట్లాంటి లోపాలు ఉండడంవల్ల. ఆ లోపాలను అరికట్టాలి. మీరు ఇచ్చిన ఈ నోటు చదివితే ఎవరికీ ఆనందంగా ఉండదని మనవి చేస్తున్నాను ఇన్‌వెస్టిగేషనులు ఎప్పుడు పూర్తి అవుతాయి ఎప్పుడు నిర్ధారణ అవుతాయి? 90రోజుల లోపల పూర్తి చేయాలని అంటారు 90 రోజులు ఎందుకు? 10 రోజులలో అన్ని పూర్తి చేయగలిగే ఏర్పాటు చేయగలిగితే మిగతా ఎంక్వయిరీ చేసుకోడానికి వీలు ఉంటుంది. చార్జిషీటు తొందరగా చేయాలి. ఈ అత్యాచారాల కేసుల విషయంలో గొంతు పిసకడం, ఉరి వేయడం విష ప్రయోగం, శరీరం కాల్చడం, నీళ్లలో త్రోసి వేయడం వంటి అత్యాచారాలకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఉరి వేయడం, విష ప్రయోగం, గొంతు పిసకడం ఇవి అన్నీ చాల ఈజీగా కనుక్కొని రిపోర్టు ఇవ్వవచ్చు. పోస్టు మార్టం రిపోర్టు తొందరగా యివ్వవచ్చు. కాని పోస్టుమార్టమ్ రిపోర్టు ఎప్పుడు తప్పుగానే ఉంటుంది. రిపోర్టు వచ్చేసరికి ఆరు నెలలు అయిపోతుంది. అది చాల లేట్‌గా ఉంటుంది. ఏమైనా అంటే మీరు అంతా రాజీపడి పోవడం జరుగుతుంటుంది అంటారు ఎందుకు రాజీ పడుతున్నారు డిలే ఎక్కువ కావడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల, ఆర్థిక స్తోమతు లేక రాజీపడడం జరుగుతూ ఉంటుంది అట్లాంటి పరిస్థితి కల్పించకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయండి. కలెక్టరు దగ్గర సెల్ పెట్టండి. పనిష్ చేసే వాళ్లని కఠినంగా పనిష్ చేయండి, ఇప్పుడు మనం టి. వి. ప్రపంచంలో ఉన్నాము. దాని ద్వారా డాక్యుమెంటరీలు స్త్రీలపై రూపొందించి చక్కగా వాటి ద్వారా ఎనవున్సు చేయండి. ఈ సోషల్ ఈవిల్‌ని ఎరాడికేట్ చేయడానికి అందరి సహాయము సానుభూతి కావాలని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను

Mrs Marjori M Godfrey (Nominated) —Mr Speaker, Sir, Thank you very much to say a few words on the Atrocities of Women. The life of our women is really a beautiful picture Now, our women

are dressed in all the beautiful sarees and wear all the gold. But internally, their hearts are burning because they are not very happy. I feel at home or in family life in this male dominated country of ours women should be given little more prestige, little more dignity and little more love and care for them at home. The women are treated particularly in India—as chattels A girl is sold for some money to a man I feel that this practice of selling girls at marriage taking dowry should definitely be put a full stop to. This can done only if our men folk take active part in preventing this dowry system The girls are not born to be sold like pieces of chattel or at market place. I would request our Hon Male Members in the House to take it on a war footing, that we will stop it at least in our State so that others in the country will take the good example from Andhra Pradesh If our men do not demand dowry, I am sure this dowry business will be stopped. It was very sad to see in the papers that three young girls just hanged themselves because they were ashamed to be paraded before their suitors for marriage and put an end to their lives They knew that their parents could not afford to give dowry Is it not a disgrace on humankind? I am sorry to say about the womenfolk also

I would like to mention an old adage I think our men give a lot of respect and regard to our womenfolk '(Behind every great man there is a woman" So, I wish all the menfolk will realise this adage because of the women they are great. So, we should respect our women at home and even outside If we do not have the woman, where would the man be. It is the woman who gave birth to every one—man and woman—alike It is the woman who can make or break the home Everything depends on her, because she is the one who guides the children, looks after the economy of the home and she is the one who brings up the family Therefore, I think it is very important that woman should be given her place not only at home but in society also Family centers around the mother Now women are also going to work Previously it used to be women who sat at home and looked after the affairs of the men and men were earning money and bringing it to home Now I think woman has a dual role to play besides working at home and earning for the family, she is also looking after the family, home children and home affairs. I think, she should therefore have much more regard and respect and more than any other male members in the family.

Women should be respected and treated as Devi in the house as they say—she is Saraswathi, Lakshmi She is all the Gods put together, in the home Who can realise that woman is what she should be?

I strongly condemn the indecent posters particularly exposing womankind Our Lady Members have already spoken about this I think the Cinema has lot to be blamed for insults and injuries that are being cast upon our women.

I would like to know what action would be taken against the Film World, who are showing the women folk in an abscene manner in the films and posters I would also like to inform that some male/female baby confirmation tests are being conducted on pregnant women to

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

discover whether the male or female child would be born to the pregnant women If the female child delivery is confirmed, abortions are being conducted This is gross injustice being done to women-folk. If a female child is born, there is always weeping, hue and cry from the old people, particularly the old ladies, grand-mothers in the family. As a matter of fact, because of the birth of a female child, women-folk should be proud When a boy is born, there would be lot of rejoicing, lighting, entertainment, etc, in the houses This attitude should be condemned and the differentiation among the births of male and female children should be removed, from the minds of the people in the families.

Then, coming to dowry deaths, we are reading several cases about the dowry deaths that are taking places in several families very frequently. When will these deaths would be stopped and where will those be stopped and how will these deaths be stopped are the questions Unless, our men-folk help in curbing these atrocities against women-folk, these deaths will lever end So, I appeal once again to our men-folk to help and assist in this regard and to see that the women-folk could be looked up with cheers and support them for their guidance and also lend their helping hand in curbing the atrocities against women-folk.

I am proud to say that many of our girls and women are going out for work. I feel that they should be protected and they should be treated properly I feel that the women are not cared for, as they should be. They should be given special protection. After all, they are working-women and hence a little more protection and guidance and more care should be taken particularly on these women, who are working in lower strata, class IV in Industries, Factories and even Government Departments.

Lastly, I appeal to all men to give a bid hand to eradicate the atrocities against women-folk.

I thank you, Sir, for giving me this opportunity, on this subject. సా 6–10

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, మానవ సమాజంలో మాతృ సామ్య వ్యవస్థ అంతరించి పితృ స్వామ్య వ్యవస్థ వచ్చినపుడు ఈ సమాజంలో మహిళల పరిస్థితిలో మార్పు ప్రారంభం అయింది. , ఈ రోజు పెట్టుబడిదారీ సంస్థ అంటే కొందరికి కోపంగా ఉంటుంది. ఈ రోజు పెట్టుబడిదారీ సంస్థ అంటే కొందరికి కోపంగా ఉంటుంది కాని ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క చెడు లక్షణాలు ఈ మహిళల పట్ల అత్యాచారాలు అనేది దానిలో భాగంగా చూడాలి. మన దేశంలోనే కాకుండా యితర దేశాలలో సగ భాగం మహిళలే ఉన్నారు. ఈ మహిళలు ముందుకు రాకుండా, అభివృద్ధి కాకుండా ఉత్పత్తిలో పాల్గొనకుండా ఈ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కాదు. ఈ రోజు ఈ సోషలిస్టు సమాజంలో స్త్రీలకు, పురుషులకు ఏ తేడా లేకుండా అన్ని ఏర్పడి పోయాయని చెప్పను కాని మిగతా ప్రపంచంలో అందరూ పని చేసే అవకాశం కల్పించడం వల్ల మహిళ తన కాళ్ల మీద తాను నిలబడే పరిస్థితి వచ్చినందు వల్ల అక్కడ మహిళ పరిస్థితి మెరుగుగా ఉంది. ఆ విధంగా సమాజం మారాలని చరిత్ర

ఋజావు చేసింది. ప్రస్తుతం ఈ సభలో స్త్రీకి జరుగుతున్న అన్యాయాలను గురించి వివరించారు. నేను అందులోకి పోను. ఎందుకంటే మన సోదరీమణులు హృదయావేదనతో చెప్పిన సంఘటనలు చాలు. కాని మహిళలమీద జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి మన పరిపాలనా పద్ధతిలో కూడా లోపం కనిపిస్తున్నది. ఇపుడు ఈ సభలో చాలా చట్టాల విషయం వివరించారు ఇపుడు సతీసహగమనం అనేది సహగమనం కాకుండా బలవంతంగా చేసిన హత్యగా భావించాలి. సతీసహగమనం మన దేశంలో జరిగినపుడు అది తీవ్రమైన చర్చ అయిందని అందరికీ తెలుసు. ఈ సందర్భంలో ఈ సతీసహగమనం చేయించిన ప్రదేశాన్ని కనీసం పరిశీలించడానికి వీలు లేకుండా రాజస్థాన్‌లో అనధికార సాయుధ బలగాలను కాపలా పెట్టారంటే మన సమాజంలోని బలహీనతలు ఎంత తీవ్రంగా ఉన్నాయో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇపుడు షాబాన్ కేసు వచ్చింది. మానవుడు పుట్టిన తరువాత అమ్మా, అబ్బా అంటారు కాని వారు రష్యా, చైనా, అరవం, తెలుగు భాషలలో మాట్లాడరు, బిడ్డ పుట్టిన తరువాతనే ముస్లిం యితర కులాలు ఆ కులమని, ఈ కులమని తరువాత తెలుపవలసిందే ఒక మనిషి ముస్లిం లేడి అయినంత మాత్రాన ఆమెను భర్త వదిలేసి మరొక భార్యను చేసుకొన్నది ఉరది ఈ కేసు విషయం యిక్కడ అందరికి తెలుసు. షాబాన్ కేసు విషయంలో ఒక మంచి తీర్పు కోర్టు నుంచి వచ్చిన సందర్భంలో మన పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని ఈ కేసులో ఉపయోగించిందంటే మనం మధ్య యుగాలకు పోతున్నామా, పూర్వానికి పోతున్నామో చూడాలి సుప్రీంకోర్టు తీర్పును పూర్వపక్షం చేయడానికి రాజ్యాంగాన్ని సవరించాము అంటే, మనం చాలా సందర్భాలలో రాజ్యాంగాన్ని సవరించినా యీ సందర్భంలో రాజ్యాంగాన్ని సవరించాము అంటే దిక్కుమాలిన అనాథకు తలాక్, తలాక్, తలాక్ అంటే అవి విడాకులు అయిపోతాయి చెప్పేదానికి భిన్నంగా కోర్టు తీర్పు యిస్తే ఆ తీర్పును ఎంత త్యాగము చేసి అయినా నిలబెట్టడం పోయి దానికి భిన్నంగా రాజకీయ శక్తులు కొన్ని రేపు వచ్చే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని లేక యింకో కారణం వల్లనో వూహించి తీర్పును పూర్వపక్షం చేసే విధంగా పార్లమెంటులో రాజ్యాంగానికి సవరణ తేవడము అనే చూస్తే యీసమాజంలో స్త్రీ యొక్క సమానత్వం గురించి ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా ఏమీ ఉపయోగం లేదు

సా 6–20 మన దేశానికి ఇదివరకు ఒక స్త్రీ ప్రధానమంత్రిగా వున్నారు. కాని ఒక స్త్రీ ప్రధానమంత్రిగా వుండడంమీదనే ఈ సమస్య పరిష్కారం అధారపడిలేదని ఋజువవుతోంది ఈ సమాజంలో బలం ఎవరికి వుందో వారి మాటే చెలామణి అవుతుంది అనే సంఘటనల లిస్టు నా దగ్గర వుంది, కాని ఇదివరకు మాట్లాడినవారు చెప్పినవి సరిపోతాయి. ఈ సామాజిక రుగ్మత విషయం ఆలోచించినప్పుడు దానిని అరికట్టడానికి కావలసిన శాశ్వత చర్యలు తీసుకోవడం ఒక భాగం, ప్రస్తుతం వున్నటువంటి పరిస్థితులను ఎదుర్కొనడానికి తాత్కాలికమైన చర్యలు తీసుకోవడం ఒక భాగం. మన చేతిలో వున్నంతమేరకు అయినాసరే చట్టాన్ని సవరించడానికి శ్రద్ధగా ప్రయత్నిస్తున్నామా కనీసం ఈరోజు అయినా రెండు గంటలు చర్చించడం సంతోషకరం. ఓపిస్తై చర్చిం లూప్‌హోల్స్ లేనటువంటి కఠినతరమైన చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించాలి లేకపోతే ఇలాంటి చర్చలవల్ల ఉపయోగంలేకుండాపోతే ఇలాంటి చర్చలు మామూలు

విషయాలయిపోయి హాస్యాస్పదంగా తయారై ఇతరులు చాలా తేలికగా తీసుకొనడానికి ఉపయోగపడతాయని మనవిచేస్తున్నాను. అసలు ఈనాడు సమాజంలో ఒక విధమైన రాక్షస మనస్తత్వం ఏర్పడింది. అసలు మాట్లాడిన వారి ఉద్దేశం ఏమిటో నాకు తెలియదు, కాని పురుషుడైన ప్రతివాడు ఇలాంటి అత్యాచారాలకు అనుకూలురనే పద్ధతిలో ఆలోచించకూడదు సమాజంలో ఇలాంటి వాటికి వ్యతిరేకంగా, చైతన్యవంతంగా, తాత్కాలిక ప్రయోజనాలతో నిమిత్తంలేకుండా పోరాడడానికి, రాజకీయ ఆర్థికపరమైన వ్యత్యాసాలతో నిమిత్తంలేకుండా మనం అందరం ప్రయత్నిస్తే తప్ప ఈ వాతావరణం మారదు. ఈనాడు 70 ఏళ్ల స్త్రీని 20 ఏళ్ల యువకుడు చెరిచే వాతావరణం వస్తున్నది. 8 ఏళ్ల పసిపాపపై 70 ఏళ్ల ముసలి అత్యాచారంచేసే వాతావరణం ఎక్కడ, నుంచి వస్తోందో మనం పరిశీలించాలి. అందువల్ల కఠినచర్యలు తీసుకోవడం ఒక భాగం అలాంటి చర్యలకు పాల్పడేవారిని నిరోధించే వాతావరణం కూడ కల్పించాలి. ఏ రైల్లోనో బస్సులోనో ఇలాంటి సంఘటనల గురించి చాలా మామూలుగా కుతూహలంతో చర్చించుకొనే వాతావరణ మే మరింత ప్రోత్సాహానికి దారితీస్తున్నది అందువల్లే నేను తమద్వారా సభ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నది ఏమిటంటే దీని శాశ్వత పరిష్కారానికి ఆలోచించవలసిన అంశాలు ఒకవైపున ఉన్నాయి. ఇవన్నీ మీరు ఇక్కడ చేయగలిగినవి గావు కనుక మీకు వున్న పరిధిలో చట్టాన్ని చేయండి. కేంద్ర ప్రభుత్వానిది రాష్ట్ర ప్రభుత్వానిది జాయింట్ బాధ్యతకనుక మీరు ఒక చట్టాన్ని చేసి అక్కడికి పంపించండి. సోదరమణులు చెప్పారు, ఒక కానిస్టేబుల్ పట్టపగలే తన భార్యను కాల్చిచంపాడు. ఆయన భార్యను కాల్చి చంపడనిఫిర్యాదుచేస్తే చర్య తీసుకోలేదు, ఆయనకు ఒక న్యాయం, మాకొక న్యాయమా అని అంటున్నారు ఇది గురజాలలో జరిగింది. సత్తెనపల్లిలోని ఒక పోలీసు స్టేషనులో స్టైపిస్టుగా పనిచేస్తున్న వ్యక్తి తన భార్యను చంపడం జరిగింది ఆ అమ్మాయి తల్లి చనిపోతే నేనే స్వయంగా ఆ అమ్మాయి వయస్సు కండోన్ చేయించి 1982 లో ఆవిడకు ఉద్యోగం వేయించడం జరిగింది. ఆవిడ నర్సుగా పనిచేస్తోంది. తల్లిదండ్రులు లేని అనాథ. ఆవిడ తనకు బ్యాంకులో వున్న నిల్వను యావత్తూ ఒకేసారి తనకు ఇవ్వలేదన్న కారణాంగా భర్త హత్యచేస్తే ఈనాడు కేసు నడుస్తున్న తీరు చూస్తే అతనికి శిక్ష పడేట్టులేదు. అందువల్ల ఉన్న చట్టాల్ను అయినా సరిగా అమలుచేయకపోతే పరిస్థితి ఎలా పరిణమిస్తుందో తెలియదు. ఈ రకమైన సంఘటనలు మితిమీరితే ఘాటికి 50 మందిగా వున్న మహిళలు తిరుగుబాటు చేస్తారు వారి సమస్యల పరిష్కారానికి వారే పోరాడేటట్టుగా వారు చైతన్యవంతులు కావలసివుంది ఎందుకంటే ఈనాడు నలుగురు కొడుకులలో తనకు అన్నం పెట్టమని గట్టిగా అడిగే కొడుకుకే తల్లి అన్నం పెడుతుంది. అందువల్ల తమ సమస్యల పరిష్కారానికి మహిళలు సంఘటితమై పోరాడడం ఒకటి ఇకమరొక విషయం ఏమిటంటే గతంలో కోడళ్ళుగా వున్నందువల్లో ఏమో అత్తలుగా అయిన కోడళ్లకు గతంలో జరిగిన సంఘటనలకు ప్రతీకారం తీర్చుకోవాలన్నమనస్తత్వం వున్నందువల్లనో ఏమో ఇలాంటి వాతావరణం ఏర్పడుతోంది. తరతరాలుగా స్త్రీలు అణచివేయబడుతున్నారు భాగ్యవంతుడైన ఒక యజమాని క్రింద పనిచేసే జవాను అతనిచే అణచివేయబడితే ఆ జవాను తన భార్యను అణచిపెడతాడు. అంటే అణచివేయబడే వాళ్ల క్రింద అణిచిపెట్టబడె పరిస్థితి స్త్రీ పరిస్థితి వీటిని

గ్రహించడానికి పురుషత్వం అడ్డురావలసిన అవసరంలేదు స్త్రీలుకూడా తమ సమానత్వాన్ని ఫైలై సామాజిక న్యాయంకోసం పోరాడి, సమాజాన్ని ముందుకు తీసుకోపోవడానికి ఉత్పత్తి రంగాలలో వారు కూడా పాత్ర వహించకపోతే ఈ సమాజం అభివృద్ధి కాదు, ముందుకుపోదు అందువల్ల మహిళా సమస్యను కేవలం అత్యాచారాల సమస్యగానే కాకుండా దీనిని ముఖ్యమైన సామాజిక సమస్యగా ఎంచి తాత్కాలిక పరిష్కారంతో పాటు శాశ్వత పరిష్కారానికి కూడా కృషిచేయడానికి అందరూ తోడ్పడవలసిందిగా మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ యు. రామచంద్రరాజు:— అధ్యక్షా, ఈనాడు జనాభాలో సగ భాగంగా వున్న స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలగురించి చర్చిస్తున్నాం. భారతదేశం పితృస్వామిక దేశం మాతృస్వామిక దేశం కాదు. అందులోనూ పురుషాధిక్యత ఎక్కువగా వున్నదేశంలో మనం నివసిస్తున్నామన్న విషయం మరచిపోకూడదు. పురుషాధిక్యత వున్న ఈ సమాజంలో మహిలలను చైతన్యవంతుల్నిచేయవలసిన అవసరం చాలా ఉంది. కులాలువేరు కావచ్చు, మతాలు వేరుకావచ్చు, కాన్ని అన్ని కులాల్లోనూ, మతాల్లోనూ పురుషాధిక్యత వున్న పరిస్థితి తమకు తెలుసు అయితే పురుషాధిక్యత గల ఈ సమాజంలో స్త్రీ రక్షణకు వారికి ఆస్థి హక్కు కల్పించామని చెపుతున్నారు. కాని ఆహక్కు వారికి ఎంతవరకు ఉంది. ఎంతవరకు వారు ఆస్థి హక్కును అనుభవించ గలుగుతున్నారు? ఒక ఇంటికి కోడలుగా పోతే ఆ జాయింట్ కుటుంబంలో ఆస్థికి భాగస్వాములు అవుతున్నారా? అలాంటి పరిస్థితి మాత్రం దేశంలో ఏర్పడలేదు అందువల్ల స్త్రీ అనేక రూపాలలో అణచివేయబడుతు దన్నది. ఈనాడు పురుషాధిక్యత అన్న జబ్బు అన్ని డిపార్ట్‌మెంట్లకంటే పోలీసు
6-30 సా. డిపార్ట్‌మెంట్‌లో అగ్రస్థానంలో ఉందని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు యీ నివేదికలో చెప్పారు. ఐ. పి. సి. 354 సెక్షను క్రింద 1985లో 1161 కేసులు, 1986లో 1412 కేసులు, 1987లో 1405, 1988లో (జూలై అంతానికి) 553 కేసులు నమోదయ్యాయి. గ్రామీణ ప్రాంతాల నుండి చాలా కేసులు నమోదయ్యాయి. ఇంతేగాకుండా ఆడ పిల్లలను వేదించినందుకు గాను 1985లో 570 కేసులు, 1986లో 576 కేసులు యిట్లా ఒక లెక్క యిచ్చారు. అదే సమయములో మన రాష్ట్రములో మహిళలు, బాలికలు వ్యభిచారానికి లోనుగాకుండా అరికట్టడానికి గాను 1985లో 4,650 కేసులు, 1986లో 2,780 కేసులు, 1987లో 2,189 కేసులు, 1988 మే వరకు 510 కేసులను అని ఒక డాటా యిచ్చారు. అసలు వ్యభిచారానికి పాల్పడుతున్నది స్త్రీ జాతియేనా లేక పురుషులు కూడానా? ఇందులో పురుషులపైన బుక్ చేసిన కేసులు ఎన్ని వున్నవని ప్రశ్నిస్తున్నాను. నేను 57లో విజయవాడ సబ్‌జైలులో ఒక కేసులో ట్రయల్ ముద్దాయిగా వున్నాను. ఒక అమ్మాయిని కోర్టు విచారణ జరిగి, రిమ్యాండుకు రాబడిన తరువాత, కొంత మంది వచ్చారు, ఇదిగో, మేము ఆమెకు బెయిల్ తీసుకువచ్చాము, ఆమె రావలసిందే అంటే, ఆ బిడ్డ, నన్ను బెయిల్ మీద వదలకండి, నన్ను యిక్కడ వుండనీయండి, నా బంధువులకు లేఖ వ్రాశాను, వారు వచ్చి నన్ను తీసుకువెడుతారు, యీ దుర్మార్గులు బెయిలు మీద తీసుకువెడుతామని చెప్పి మళ్ళీ నన్ను ఆ విషకూపములో పెడుతారు అని గగ్గోలు పడింది—ఆ బిడ్డ—కాని అధికారులు ఆమెకు ఏమైనా రక్షణ యిచ్చారా

ఆ బిడ్డను కాపాడగలిగారా? లేదు. ఈడ్చుకువెళ్ళారు వారు. ఆమెకు బెయిలు యిచ్చారు గాబట్టి సబ్‌జైలు నుండి బయటకు పంపవలసిందే. వీరు పంపించారు, వారు ఈడ్చుకుపోయారు. అంటే ఏమి జరుగుతున్నది? అలాగే లాడ్జిస్‌లో స్త్రీ పురుషులు యిద్దరు కలిసి వ్యభిచరిస్తారు. కాని స్త్రీ పైన కేసు పెట్టి జ్యుడిషియల్‌గా విచారణ చేస్తారు. అక్కడ ఒప్పుకున్నావా అంటే తలకాయ వూపడం జరుగుతుంది. 50 రూపాయలు, లేక వంద రూపాయలు, లేక 15 రోజులు శిక్ష అని వేస్తారు. కంటెస్టు పెడితే ఒక కేసు నిలబడదు. కారణం? పురుషుల ఎవిడెన్సు తెస్తారా, వారిని ఆమోదింపజేస్తారా? ఇవాళ పోలీసు శాఖ నిర్వహిస్తున్న పద్ధతులలో—నీకు 15 వేస్తారు, పాతిక వేస్తారు, మళ్ళీ నీవు బయటకు వస్తావు, నీకు పది, పాతిక వేసినా ఫలానా ఆయన కడుతాడు అని చెప్పడం జరుగుతుంది. అన్ని తెలుసు పోలీసు డిపార్టుమెంటుకు, ఎవరు డబ్బులు కడుతారు, ఎవరిని మళ్ళీ తీసుకువెళ్ళాలి అనేది— కాబట్టి నిర్వహిస్తున్నటువంటి వ్యభిచార కేంద్రాలు పోలీసుల అదుపు, ఆజ్ఞలలో జరుగుతాయని మనవి చేస్తున్నాను. పోలీసు శాఖలో ఒక సబిన్‌స్పెక్టరు ఒక చార్జిషీటును దాఖలు చేయడానికి, ఫ్రేం చేయడానికి శ్రమపడవలసి వస్తుంది. మన జనంలో ఏదైనా ఒక అఫెన్స్‌ను చూచినవాడు, ఏమో మనకెందుకు యీ సాక్ష్యానికి మనం పోతే మనకే చిక్కులు వస్తాయని భయపడుతారు. తాము చూసిన నేరాన్ని చెప్పడానికి ప్రజలు ఎందుకు ముందుకు రావడం లేదు? ఎందుకు వెనుకాడుతున్నారు? కారణం, పోలీసుల యొక్క మొరటు భాష, బూతుల భాష. ఆ బూతుల భాషను అరికట్ట గలుగుతున్నారా? గౌరవప్రదంగా పలకరించేది ఏమైనా వుందా? ఒక సంఘటన గురించి ఎవిడెన్సు చెప్పడానికి వచ్చేవారు వుంటారు. వారిపట్ల పోలీసుల ఎప్రోచ్ ఏమిటి? ఎంతో దుర్మార్గంగా వుంటుంది. 37 వ సంవత్సరములో నాకు 18 ఏండ్ల వయస్సు. వారు అడిగితే చెప్పాను, అయ్యా, నా ఎదురుగుండా జరిగిన స్టాబ్ యిన్సిడెంటును చూశాను ఫలానా వాడు పొడిచాడు అని పొరపాటున తెలియక చెప్పాను. అంటే సాక్ష్యం ఇవ్వమన్నారు. చిన్న వయస్సు కదా, ఒరే, నాయనా, నీవు ఏదైతే చూశావో అదే చెబితే బాగుంటుంది అన్నారు. అలాగే అన్నాను. అంత వయస్సు లేదు గాబట్టి ఆనాడున్న పరిజ్ఞానం చాలా పరిమితం. అలాంటి పరిస్థితులలో పి. పి. వద్దకు తీసుకువెళ్ళారు. 162 స్టేట్‌మెంటు అంటే ఏమైనా నాకు తెలుసా? ఇవాళ అది 162 స్టేట్‌మెంటు అనుకుంటున్నాను. ఏ ఒక్క సబిన్‌స్పెక్టరు 162 స్టేట్‌మెంటును అడిగి రికార్డు చేయడు. అడగకుండానే, ఎఫ్ ఐ ఆర్. కు అనుగుణంగా ఎవరివో కొంత మంది పేర్లను యివ్వండయ్యా అని యిచ్చిన పేర్లను రికార్డు చేసుకుంటాడు. అక్కడికి వెళ్ళి ఏమి చెప్పాలి? నీవు ఎటు నుండి వస్తున్నావురా, కృష్ణా నదికి దక్షిణాన అమ్మవారి గుడి దగ్గఱ గల నా యింటికి వెడుతున్నాను, సమయం ఎన్ని గంటలు, ఎట్లా పొడిచాడు, నా ఎదురు గుండా పొడిచాడు, వాడు ఎటు నుండి వచ్చాడు అని, క్రాస్ ఎగ్జామినేషన్—అమాంతం అనేశాను ఏమో ఎవరికి తెలుసు అని—వాడు ఎక్కడి నుండి వచ్చాడో నాకు తెలియదు, నేను చూడలేదు, నా ఎదురుగుండా పొడవడం చూశాను అంటే టెక్నికల్‌గా ఎటు నుండి వచ్చాడో చూడడం సహజమా? అంత అబ్జర్వేషను సాధ్యం అవుతుందా? అబ్జర్వేషను

పెట్టుకుంటే సాధ్యం కావచ్చు. సడన్‌గా వెడుతుంటే ఏ ప్రక్క నుండి వచ్చి పొడిచాడు అని అడిగితే చెప్పడం సాధ్యమా? నా ఎదురుగుండా అని చెప్పగలమ. 162 స్టేటుమెంటు కొరకు పి. పి. వద్దకు తీసుకువెడితే పి. పి. అంటాడు, ఏమయ్యా, వీడు యిలా చెబుతున్నాడు, యిది తెలియదంటున్నాడు, ఎస్.ఐ. ఏమంటాడు యిలా చెప్పరా అంటాడు ఆ రకంగా వుంటున్నవి పరిస్థితులు. అందువల్ల యీ కేసులను బుక్ చేస్తున్న విషయములో ప్రధానమైనటువంటి మార్పు రావాలి. ఈ దేశములో స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత స్త్రీలలో జాగృతి వస్తున్నది, చైతన్యం వస్తున్నది. ఈ జాగృతిని మరింత ముందుకు తీసుకుపోయేదానికి తోడ్పడే విధంగా పరిపాలనా యంత్రాంగం ఉండాలి. ఎందుకు లేదని అడుగుతున్నాను, కారణం ఏమిటి? ఈ దేశములో హేతువాదులు ఎంత మంది వున్నారు? మన ఆంధ్ర దేశములో చూచుకుంటే కీ. శే. గోపరాజు రామచంద్ర రావుగారి లాంటి వారు ఎంతమంది వున్నారు? చాలా పరిమితం. అలాంటి హేతువాద శక్తులను, లిబరల్ శక్తులను వారి తరాన్ని పెంచవలసిన అవసరం యీ దేశములో వుంది. అందుకు ప్రతిబంధకంగా వుంది ప్రధానంగా పోలీసు శాఖ. అందుకని యీ పోలీసు శాఖను సంస్కరించవలసిన అవసరం చాలా వుందని చెబుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయంపేట) — అధ్యక్షా, స్త్రీల విషయం మన పురాణాలలో, ఐతిహాసకంగా, సాంస్కృతిపరంగా చూచినా మాతృ దేవో భవ అన్నారు. మొట్టమొదటి నుండి మాతృ శ్రీని దేవతగా వర్ణించడం జరిగింది. కలకంఠి కంట కన్నీరొలికిన సిరి ఇంట వుండనొల్లదు గదరా సుమతీ అన్నారు. ఆ విధంగా స్త్రీకి అత్యున్నత స్థానం యివ్వడం జరిగింది. ఆనాడు రాజా రామమోహన్ రాయ్‌గారి లాంటి వారు స్త్రీలలో వున్న సతీ సహగమనం అనే దురాచారాన్ని రూపుమాపడానికి తమ వంతు కర్తవ్యంగా భావించి మహోద్యమాన్ని నిర్వహించడం జరిగింది. ఈనాడు జరుగుతున్నటువంటి సాంఘిక దురాచారాన్ని గురించి చాలా మంది సోదరీమణులు చెప్పడం జరిగింది. ప్రతి సాంఘిక దురాచారము వెనుక ఒక సోదరీ, ఒక అత్త, లేక ఒక ఆడ పడచు తప్పకుండా వుంటుంది. మన సామాజిక వ్యవస్థను పరిశీలిస్తే, కుటుంబ వ్యవస్థను పరిశీలిస్తే, వరకట్నాలు తీసుకొని చేసిన దురాచారము వెనుక ఒక అత్తగాని లేక ఒక ఆడపడచు గాని తప్పకుండా షరీకు అయి ఉంటుంది. కావలసింది మానసిక పరివర్తన, సాంఘిక పరివర్తన. స్త్రీలను ఎద్దేవ చేయడం కాదు. ఈ విషయమై కేవలం మగవారి మీదనే నెట్టడం అనేది గాకుండా యీ అత్యంత హేయమైన సాంఘిక దురాచారాన్ని రూపుమాపడానికి స్త్రీలు కూడ తమ వంతు కర్తవ్యంగా అనేక విధాల ముందుకు పోవాలి. అనేక విధాల చట్టాలు చేసుకోవడంజరిగింది.

సా. 6-40 మీకు తెలుసు — ఈ సభాముఖంగా మా లీడర్ విద్యాసాగరరావు గారు ఒక అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. సభ దానిని ఏకగ్రీవంగా ఆమోదించడం కూడా జరిగింది. రెండవ వివాహం చేసుకున్న వారిని శిక్షించాలని చట్టములో ఉండడం వల్ల లాభం లేదు. చట్టాలను ఇంప్లిమెంట్ చేసేటటువంటి యంత్రాంగము, పోలీసు యంత్రాంగము దీని విషయంలో పూర్తిగా

విఫలమైందన్నది వాస్తవమైన విషయం. ఈనాడు స్త్రీకి జరుగుతున్న అనేక కష్టాలలో — వాటిని నిలవడంలో పోలీసు యంత్రాంగము పూర్తిగా విఫలమైందని కొన్ని ఉదాహరణల ద్వారా మీదృష్టికి తీసుకువస్తున్నాను. అనేక వరకట్న కేసులలో ఈ ప్రభుత్వం ముందంజ వేసి ఒక ఏంటీ ఉమన్ అట్రాసిటీ సెల్‌ను ఏర్పాటు చేసి ఐ. పి. ఎస్. కేడర్‌కు చెందిన ఒక మహిళా ఎస్ పి .ని వేసి మహిళలకు న్యాయం జరగాలనే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది కాని ఆ న్యాయం ఎట్లా జరుగుతోంది అంటే ఒక సంవత్సరం నాడు దేశం చినమల్లయ్యగారు స్వయంగా ఎస్. పి. మమతా అనురాగ్ గారిని కలిసి బొమ్మనపల్లి వాస్తవ్యురాలు తాటిపల్లి వెంకటలక్ష్మి తండ్రి భిక్షమెత్తుకుని రు. 10 వేలు కట్నం ఇచ్చి పెళ్లి చేస్తే ఆ వరుడి తల్లిదండ్రులు ఇంకా కట్నం తెమ్మని అనేక విధాలుగా బాధ పెడితే ఆమెకు మతిస్థిమితం తప్పి తండ్రి ఇంటికి వెళ్లడం జరిగింది. బిడ్డ ఇంటికి వచ్చిందని తలవంపులు తెచ్చుకోలేని ఆమె తండ్రి నీవు బ్రతికినా చచ్చినా అత్తవారింటిలోనే అని ఆ అమ్మాయిని తీసుకుపోయి అత్తగారింటిలో విడిచిపెట్టి దాదాపు ఆరు నెలల తరువాత తండ్రి ఆమెను చూడడానికి వెడితే ఆ పిల్ల అక్కడ లేదు, మాయమైంది అన్నారు. నాటి నుంచి నేటివరకు అతను ఆమెను చూడలేదు. ఎమ్. ఎల్. ఎ. గారు స్వయంగా కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అయినా ఇంతవరకు పోలీసుల తరపున ఎలాంటి చర్య తీసుకోలేదు. యెల్లారెడ్డిగూడలో విజయ అనే ఆమెను భర్త, అత్త, మరిది, మరదలు, వదిన — ఇంతమంది కలిసి ఘోరంగా హత్య చేస్తే వారు ప్రమాదవశాత్తు మరణించిందని చెప్పడం జరిగింది. ఆమె వ్రాసిన ఉత్తరాలను అన్నిటిని తీసుకొని నేను స్వయంగా హోం మంత్రిగారికి ఇస్తే వారు మమతా అనురాగ్ గారికి పంపించారు. నాకు ఒక ఉత్తరం మాత్రం వచ్చింది ఇది మా డిపార్టుమెంట్ చేసేది కాదు. ఏంటీ ఉమన్ అట్రాసిటీస్ చూసేదితప్ప అని ఉత్తరం వచ్చింది దాని మీదచర్యమాత్రం శూన్యం బి. హెచ్. ఇ. ఎల్. దగ్గర శ్రీదేవి అనే అభాగ్యురాలిని వరకట్నం క్రింద హత్య చేస్తే ఆమె తండ్రి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఇంతవరకు ఏలాంటి చర్యతీసుకోలేదు.

తూర్పు గోదావరి జిల్లా తుని కాపురస్తురాలు సత్యవేణిని వరకట్నం క్రింద హత్య చేస్తే ఆ విషయం ఏంటీ ఉమన్ అట్రాసిటీస్ సెల్‌కు పంపిస్తే సంవత్సరమైన దాని గురించి అతీ లేదు గతీ లేదు. సామాజిక వ్యవస్థలో స్త్రీలకు జరిగే అన్యాయాలు చూడడానికి అనేక చట్టాలు ఉన్నాయి కాని పోలీసు శాఖ తగు చర్యలు తీసుకొని కఠినమైన శిక్షలు వేయించడంలో విఫలమైందవి మనవి చేస్తున్నాను. ఇక అత్యాచారాలు విషయానికి వస్తే ఈనాడు అనేక అత్యాచారాలు పోలీసు స్టేషన్స్ లో జరుగుతున్నాయి. పోలీసు లాకప్‌లో మరణాలు అని పెద్ద పెద్ద హెడ్డింగులతోటి ఆంధ్రప్రదేశ్‌లో అన్న పాలనలో ఆడపడచుల ఆర్తనాదాలు, తమ్ముళ్ల లాకప్ మరణాలు అని వస్తున్నాయి కేవలం మీరు అధికారయుతంగా ఇచ్చిన లెక్కలు చూచినట్లయితే అందులో సగానికి మించి పోలీసు స్టేషన్స్‌లోనే

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పని హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈసభ తీర్మానించుచున్నది.

జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో మహిళా ఖైదీలపై ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం ఏమి తెలియచేసింది అంటే ఈనాడు మహిళా ఖైదీలపై సామూహిక మానభంగాలు తీవ్రమైనాయనీ అంటే ఇది పోలీస్ డిపార్టుమెంట్‌కి మాయని మచ్చ. అదేవిధంగా కాకీ దుస్తులలో అపరకీచకులని ఏ పేపర్ చూచినా ఈ హత్యలు పోలీసు వారి సహాయం తోటే జరుగుతున్నాయి. సామూహిక మానభంగాలు, దొంగతనాలు, దోపిడీలు ఎక్కడపడితే అక్కడ జరుగుతున్నాయి. నా నియోజకవర్గంలోని చేగుంట మండలం కృష్ణాపూర్ గ్రామంలో నక్సలైట్స్ రాత్రి 10 గంటల నుంచి ఇద్దరు వివాహిత యువతులను బలాత్కారంగా, సామూహికంగా చెరచడం జరిగింది. అలా చెరిస్తే ఆ గ్రామ సర్పంచ్ వారిని పోలీసు స్టేషన్‌కు పంపితే ఆ కేసు నమోదు చేసుకోడానికి నిరాకరించడం జరిగింది. సర్పంచ్ కంప్లయింట్ పంపిస్తే ఆ కంప్లయింట్ తీసుకోడానికి నిరాకరించి ఆ బాధితులు వచ్చి ఇస్తేనే నేను తీసుకుంటానని ఎస్. ఐ. చెప్పడం జరిగింది. ఇది చాలా దారుణమైన విషయం. పోలీసులు చిన్నతనంగా భావిస్తున్నారా అన్నది హోమ్ మినిస్టర్ గారు దయచేసి విచారించాలని మీ ద్వారా కోరు కుంటున్నాను. ఆ ఊరువారు నలుగురు వ్యక్తులను తీసుకువెళ్లి ఈ దారుణం వీరి ద్వారానే జరిగిందని చెప్పి అప్పచెప్పితే రెండు రోజుల తరువాత వారి నుంచి రు. 10 వేలు, బంగారం తీసుకొని పోలీసులు వారిని విడుదల చేయడం జరిగింది. ఇంతటి సామూహిక మానభంగాలు జరుగుతూ ఉంటే పోలీసు యంత్రాంగము నిర్లిప్తంగా, నిర్వీర్యంగా ఉండడం వీటిని అరికట్టలేకపోవడం శోచనీయమని హోమ్ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఏంటీ ఉమెన్ అట్రాసిటీస్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దానికి వచ్చిన కేసులు ఎన్ని, ఎన్ని కేసులు పరిష్కరింపబడ్డాయి, ఎన్ని కేసులలో శిక్షలు పడ్డాయి? దీనికి శిక్ష పడుతోందని తెలిస్తే సమాజంలోని వ్యక్తులు ఆ పని చేయడానికి వెనుకాముందు చూసే అవకాశం ఉంటుంది. ఇది ఒక్కటే కాకుండా అనేక విధాలైన వాటికి సాంఘిక పరిష్కారం నుంచి తొలగించడానికి అవకాశం ఉంటుంది. సాంఘిక సంక్షేమం వివిధ కార్యక్రమాలలో ప్రజలలో ఉన్నటువంటి ఈ విధానం తొలగించడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని కాని పోలీసు పరంగా కఠినమైన చర్యలు తీసుకోవడంలో వారు తమ వంతు పాత్రను పూర్తిగా, మెరుగ్గా, నిర్వహించాలని మీ ద్వారా హోమ్ మినిష్టర్ గారికి విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, స్త్రీని మనమందరం కూడా మన యొక్క సామాజిక వ్యవస్థలో ఒక మాతృమూర్తిగా, ఒక ప్రేమమయిగా, ఒక శక్తిస్వరూపిణిగా కూడా మన యొక్క సంస్కృతి నుంచి నేర్చుకున్నటువంటి వారం. మరి ఈనాడు అటువంటి మాతృమూర్తికి, శాంత స్వరూపిణికి, శక్తి స్వరూపిణికి సంఘములో జరుగుతున్నటువంటి కొన్ని దుశ్చర్యలవల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి నాకంటె ముందు మాట్లాడిన ఎంతోమంది సోదరీమణులు

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

సోదరులు చాలా విషయాలు ఏకరువు పెట్టడం జరిగింది I am not interested in repeating all those things కాని ఒక్క విషయం మటుకు నేను మనవి చేయదలచాను. ఈ సందర్భంలో మనం మహిళలను అత్యాచారాలనుంచి కాపాడడానికి చట్టాలు ఎన్ని చేసినా లాభంలేదు. సమాజంలో మానసిక పరివర్తన తెచ్చినపుడే యీ విషయంలో విజయవంతం అయినపుడే మనము కృతకృత్యులము కాగలము. ఇపుడు మహిళలపై యీ అట్రాసిటీస్ విషయంలో చెప్పాలంటే వాటిని రెండు విధాలుగా డివైడ్ చేయవచ్చును ఒకటి ప్రయివేటు ఎట్రాసిటీస్, రెండవది పబ్లిక్ ఎట్రాసిటీస్. ఈ ప్రయివేటు ఎట్రాసిటీస్ అనేవి నాలుగు గోడలమధ్య కుటుంబానికి పరిమితమై ఉంటాయి ఆ కుటుంబంలో చూపుతున్న ఆదరణ బట్టి ఉంటాయి ఇక పబ్లిక్ ఎట్రాసిటీస్ విషయంలో స్త్రీ ఉద్యోగము కొరకు బయటకు వెళ్లినపుడు యీ సందర్భంలో తను చేయవలసిన కార్యక్రమాలు చేయడంలో తన విద్యుత్ ధర్మం నిర్వహించడానికి, తన బాధ్యతను తను పూర్తిచేసుకోవడానికి గాను పబ్లిక్‌ను ఫేస్ అవుతున్నపుడు రోజూజరుగుతున్నటువంటి యిబ్బందులు ఏమిటో మన సోదరీమణుల కందరికీ తెలుసు. స్త్రీలుయింకొకరిచేతుల్లో ఉన్నపుడు ఆమెపడుతున్న బాధలకు ఇన్‌డైరెక్ట్‌గా ప్రభుత్వం బాధ్యత వహించకతప్పదు అందువల్ల స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యము అనేది వచ్చినపుడు యీ అట్రాసిటీస్ జరగడానికి తక్కువ అవకాశాలు ఉంటాయి. ఈ ఆర్థిక స్వాతంత్ర్యము స్త్రీకి రావాలన్నపుడు అందుకు స్యూటబుల్‌గా మనం వారిని ఎంకరేజ్ చేయాలి. విద్యారహితగల స్త్రీకి ఎంప్లాయిమెంటు యివ్వాలి. చదువుకున్న స్త్రీలు ఎవరూ అన్‌ఎంప్లాయిడ్‌గా ఉండడానికి వీలులేకుండా ఉండాలి. ఈ సందర్భంలో మనపైన చెడు పేరు పోగొట్టడానికి అందులో మనది మేల్ డామినేటెడ్ సొసైటికాబట్టిఅందులో ఫిమేల్‌కు అన్యాయం జరగకుండా ప్రతి చదువుకున్న స్త్రీకి తగిన ఉద్యోగం యిచ్చి వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కలుగజేయాలి. ఎవరోవస్తారు ఏదోచేస్తారు, మాకష్టాలు తీరుస్తారు అని స్త్రీలు అనుకుంటే అది జరుగదు. స్త్రీలు తమకున్న రైట్స్‌ను అసర్టు చేసుకోవడానికి చూసుకోవాలి. వారికున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి చూసుకుంటే స్త్రీల మీద ఎలాంటి రైడ్స్ జరగవు. ప్రభుత్వం దానికి సహాయం చేయాలి, ఇలాచెబుతూ ఉంటే చాలా విషయాలు ఉన్నా ముఖ్యమైన వానలపోలకు హోమ్‌మినిస్టరుగారు తమ జవాబు చెబుతారనుకుంటాను. ముఖ్యంగా నేను ఒక చిన్న సంఘటన ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తున్నాను. అందులో నేను పేరు చెప్పను కాని యిది నిజం. అదేమంటే ఒక ప్రభుత్వ ఉద్యోగి చనిపోయాడు. అతను ఎంతోకాలంగా ప్రభుత్వ సేవచేసిన వ్యక్తి. అతనికి ఆరుగురు ఆడపిల్లలు చదువురాని భార్యఉంది. అతను చనిపోతే మైనర్ గరల్స్ అయితే ఉద్యోగం రాదు. కాని మేజర్ గరల్ అయిన తరువాత వారికి ఉద్యోగం యివ్వమంటే యీ ప్రభుత్వం నో అని చెప్పింది. ఇటువంటి సంఘటనలు కోకొల్లలు. ఎంతోమంది ఉద్యోగులు పాపము యీవిధంగా దీనస్థితిలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో వారిని ప్రభుత్వం ఆదుకోక పోవడంవల్ల ఆ స్త్రీల విషయంలో ప్రభుత్వం తరుపునుంచి కూడా ఎట్రాసిటీ జరిగినట్లు అనుకోవాలి. కాబట్టి ఎవరు ఏమిచేసినా స్త్రీలకు ముందుగా ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేట్లు కార్యక్రమాలు చేపట్టాలి. దానికి అందరం కలిసికట్టుగా కృషిచేయాలి. స్త్రీ

సా. 6–50

ఉద్యోగం సంపాదించుకోవడానికి ప్రభుత్వంతో సహా మనందరము కృషిచేస్తే తప్ప యీ సమస్య పరిష్కారం కాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, మొట్టమొదటిసారిగా స్త్రీల సమస్యపై శాసన సభలో చర్చించడానికి అవకాశం కల్పించడం జరిగింది. ఈ అంశం కేవలం స్త్రీలపై అత్యాచారాలకు సంబంధించి అయినా సమాజంలో స్త్రీ పాత్ర ఏమిటో చూడాలి. ఇపుడు యీ ప్రభుత్వంవారు ఒకనోట్ ఇచ్చారు కాని అది ఒక స్టాటిస్టికల్ బులిటిన్‌లాగా ఉంది తప్ప శాస్త్రీయంగా దీనికి పరిష్కారమార్గాలు చెప్పేదిగా లేదు. ఇపుడు యీ శాసనసభలో వాతావరణం కూడా ఎట్లాగుందంటే పురుషాధిపత్యం ప్రతిబింబించే విధంగా ఉంది స్త్రీలు మొత్తుకోవడం మగవారు నవ్వడం జరిగింది. ఇపుడు వెంకటపతిగారు యీ స్త్రీలసమస్యలకు శాశ్వత పరిష్కారమార్గాలు కావాలన్నారు. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం కావాలని గౌరవనీయులైన సమరసింహారెడ్డిగారు చెప్పారు. ఇవి మౌలికమైన విషయాలు. వీటికి పరిష్కారమార్గాలు వేమనగారు వ్రాసిన పద్యాల ద్వారా దొరకవు ***

శ్రీ ఎ. నరేంద్ర:— స్త్రీకి అన్యాయం జరిగిందని ఓంకార్‌గారు చెప్పడం దురదృష్ట కరమైన విషయం కాబట్టి వాటిని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

చైర్మన్ .— వాటిని రికార్డుల నుంచి తొలగిస్తాను.

శ్రీ ఎం. ఓంకార్:—ఇపుడు నేను చెప్పినది రికార్డులనుంచి తొలగించినా తొలగించ కపోయినా నేను ఆ మాటలను రుజువుచేస్తాను. దానికి నేను కట్టుబడి వుంటాను. ఎంత వరకైనా దానిమీద పోరాడడానికి సిద్ధమే. ఈ సమాజం ధనికుడు, పేద అనే తేడాగలిగి కుల వ్యవస్థతో కుళ్ళుతూ కొందరు అణచివేసేవారు, కొందరు అణచబడేవారుగా ఉంది. ఈ సమాజంలో ఉత్పత్తి సాధనాలు అయిన బ్యాంకులు, ఫ్యాక్టరీలు, భూములు యివన్నీ కూడా సమాజపరం చేయకుండా స్త్రీకి ఆర్థికపరమైన వాక్కురాదు. ఎందుకంటే నూటికి 70 మంది ఆడవారికిగాని, మగవారికిగాని యీ సమాజంలో ఏ రకమైన ఉత్పత్తి సాధనాలులేవు. రెక్కలు అమ్ముకొని బతికే యీ సమాజంలో ఉత్పత్తి సాధనాలు సమాజపరం చేసేదాకా ఎవరికి ఏమి రావు. అందుకనే యీ స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యము
సా. 7-00 ఎపుడు వస్తుందంటే యిపుడుఉన్న యీ వర్గ వ్యవస్థ రద్దు కావాలి. ఈ వర్గ వ్యవస్థ ఉన్నంత వరకూ ధనిక కుటుంబంలో స్త్రీ గానీ, బీద కుటుంబంలో స్త్రీ కానీ, మధ్య తరగతి కుటుంబంలో స్త్రీ గానీ ఎటు తిరిగి పురుషుని క్రింద లొంగి ఉండేదే. అణచబడేదే. అందుకనే ఎంగిల్స్ అన్నాడు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొన్నప్పుడు ఆ కుటుంబంలో పురుషుడు పెట్టుబడిదారీ వర్గానికి ప్రాతి నిధ్యం వహిస్తున్నాడు. స్త్రీ కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది పురుషుడు అణచే వాడు స్త్రీ అణచబడేది. మౌలిక సమస్య పరిష్కారం కావలసి ఉంది. అయితే జరుగుతున్న అత్యాచారాలన్నిటినీ ఒక దృక్కోణం నుంచి పరిశీలించినప్పుడు మనం అనేక ఆచారాలకు కట్టుబడి చేస్తున్నాము. దానిని కూడా జాగ్రత్తగా ఆలోచించాలి. ఒక

---

***Expunged as ordered by the Chair.

భారత రాజ్యాంగంలోని ప్రాధమిక హక్కు
లలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా
కేంద్ర ప్రభుత్వాన్ని అనుగుణించ చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

పురుషుడికి ఒక స్త్రీ కట్టుబడి ఉండవలసిందే అది ధర్మం, న్యాయ్యం, పాతివ్రత్యం బాగానే ఉంది ఒక స్త్రీకి ఒక పురుషుడు కట్టుబడి ఉండాలన్న నియమం ఉండ కూడదా? అది లేనంత కాలం అంతే ఎవరు ఎక్కడ ఉన్నారో, ఏది లేదో అందరం కళ్లతో చూస్తూనే ఉన్నాం పేరుకుమాత్రమే ఉంది, ఆచరణలో ఎంత మాత్రం అమలు జరుగుతున్నది? సమాజంలో నిజమైన పాతివ్రత్యం రావాలన్నా ఒక పురుషుడు ఒక స్త్రీకి కట్టుబడి ఉండవలసిన అవసరం ఉంది పురుషుడి అవగాహనలో ఆ రకమైన మౌలికమైన మార్పు రావలసి ఉంది. పైగా స్త్రీల అత్యాచారాల విషయాలను చర్చించే టప్పుడు ప్రధానంగా ఇక్కడ వరకట్నాల పిశాచం క్రింద మొత్తం సమస్యను దిగజార్చడం జరిగింది. నిజంగా ఈనాడు అందరి దృష్టినీ ఆకర్షించే సమస్య వరకట్న సమస్య. ఈ వరకట్న సమస్య గురించి పరిష్కారం ఏమిటి? చట్టాలు చేసే మహానుభావులే వరకట్నాలు ఇస్తున్నారు. పెళ్లిళ్ల మహా ఆర్భాటంగా చేసుకొంటున్నారు. ఏ పరిస్థితి చూచి నప్పటికైనా ఈనాడు స్త్రీల మీద అత్యాచారాలుజరుగుతున్నటువంటి దానికి కారణ భూతమైన ఏదయితే అనుకొంటున్నామో, దానిని పెంచేదానికి పోతున్నాము గానీ, తగ్గించేదానికి పోవడం లేదు. ఈ నేరాల నుంచి శాశ్వత పరిష్కారం కావాలంటే ఈ దోపిడీ సమాజ వ్యవస్థలో మరలా సోషలిజం, కమ్యూనిజం రావాలి. అంతవరకూ పరిష్కారం కాదు స్త్రీలుసరిగా అర్థం చేసుకొని మిగతా కష్టజీవులతో బాటు బలిష్ట మయిన పోరాటం చేయవలసి ఉంటుంది తక్షణ పరిష్కారాలలో మొదటిది స్టేజి మేరేజెస్‌ను ఎంకరేజి చేయండి. ఈ స్టేజి మేరేజెస్‌ను చట్టం గుర్తించడం లేదు. అదే దురదృష్టకరమయిన విషయం పెద్ద ఆర్భాటం చేసి వెనుకటి సాంప్రదాయం ప్రకారం ఆడమనిషి మెడలో పుస్తె కట్టడం అన్న పేరుతో — ఎవరికి ఉండే విశ్వాసం వారు ఉంచుకోండి నేను వద్దనడం లేదు — కానీ ఒక పశువును తాడుతో కట్టి బంధించి నట్లు స్త్రీని పశువుగా చూసే నీచ సిద్ధాంతానికి పోయే ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఉన్నాయో, అవి కాస్త లేకుండా పోయేటట్లు చూసుకోవలసిన అవసరం ఉంది. కనుక చట్టంలో స్టేజి మేరేజీలను కూడా ఎంకరేజి చేసే పద్ధతివి గుర్తించి, ఆ పద్ధతి తీసుకు రావాలి. స్త్రీకి నిజంగా న్యాయం జరగాలన్నప్పుడు ఇప్పుడున్నటువంటి చట్టాల పరిమితులు సరిగా అమలు జరపాలి. జరగాలంటే స్టేట్ లెవెల్లో ఒక మహిళా ఆఫీసర్‌ని వేసినంత మాత్రాన లాభం లేదు. ప్రతి జిల్లాలో ఒక ఐ. పి. ఎస్. గానీ, ఐ. ఎ. ఎస్ ఆఫీసర్ గా స్త్రీ ని వేయండి. వాళ్లకు తగినంత సిబ్బందిని కేటాయించండి. మొబైల్ కోర్టు పెట్టండి. వాటు కేసులు వచ్చినప్పుడు వారే అమలు జరిపే విధానం ఉండాలి. నిజంగా స్త్రీ అధికారులయితేనే విచారణలో వారికి న్యాయం జరుగుతుంది. ఆర్థిక విషయాలు వచ్చేసరికి మిత్రుడు సమరసింహా రెడ్డిగారు చెప్పినట్లు తప్పకుండా స్త్రీకి ఉద్యోగ వసతులు, మనం పాస్ చేసిన ఆస్తి చట్టం అమలు జరిగేట్లు చూడండి. 100 కి 30 మంది ఆడవారికి ఇప్పించండి 50 మందికి ఇవ్వలేకపోయినా. రాజకీయ పార్టీల వాళ్ళు కూడా వివిధ స్థానాలలో స్త్రీలను తీసుకువచ్చే సంప్రదాయం ప్రవేశ పెట్టాలి. చట్టాలలో రిజర్వేషన్ ఉంటే తప్ప చట్టాలలో రిజర్వేషన్ లేకపోతే చచ్చినా ఒప్పుకోరు: పైకి ఎన్ని రకాలుగా మాట్లాడినా. ఈ సందర్భంలో మహిళలపై జరిగే అత్యాచారాలు, యావత్ సమాజంలో మహిళ స్థానం, మహిళ హక్కుల రక్షణ

కోసం ఉన్న చట్టాలు నీటిమీద ప్రభుత్వం వారు ఒక వివరణమయిన పుస్తకాన్ని ప్రచురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. ఆ రకంగా ఉండాలి. మహిళా సంఘాలు ఉన్నాయి. ఈ మహిళా సంఘాలు ఎక్కడికి తయారవుతున్నాయంటే ప్రభుత్వ స్కీములు ఉపయోగించుకొనే విధంగా ఏదో 4 కుట్టు మిషన్లు పొందుతాము, కల్చరల్ ప్రోగ్రామ్స్‌కు ఫండ్స్ ఇచ్చే విధంగా తయారవుతున్నాయి. మహిళలకు న్యాయం జరగదు. అట్టడుగున పడి ఉన్న కష్టజీవులతో పాటు మహిళలు గుర్తించి పోరాడే విధానం, ఆందోళన చేసే విధానం అవకాశం ప్రభుత్వం కలిగించాలి. మహిళా సంక్షేమ శాఖ ఉంది ఈ మహిళా సంక్షేమ శాఖలో ఏమయినప్పటికీ కొన్ని గవర్నమెంట్ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు క్రింద ఇచ్చిన ఫండ్స్ పంపకం చేసే సంస్థగానే ఉండేట్లు ఉంటే లాభం లేదు. హరిజనులకు, గిరిజనులకు ఏమయినా ఇబ్బందులుంటే పరిష్కరించడానికి జిల్లా లెవెల్లో, రాష్ట్ర లెవెల్లో ఎస్. టి., ఎస్. సి. సెల్స్ పెట్టాము. వాళ్ళ కోసం కొన్ని రూల్స్, వాళ్ళ హక్కుల రక్షణ కోసం నిలబడాలని అవకాశం ఇచ్చాము. స్త్రీలకు కూడా ఎస్. సి., ఎస్. టి. సెల్స్ మాదిరిగా జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయాలి. ఈ మహిళా సంక్షేమ శాఖ యొక్క బాధ్యతలలో విధిగా చేర్చవలసినది, స్త్రీ పై ఎక్కడయినా అత్యాచారాలు జరిగితే దండించే అధికారం చట్టపరంగా ఇచ్చే విషయం ఆలోచించాలి. కొంతవరకూ సమస్య పరిష్కారం అవుతుంది. మహిళా సభ్యులు, పురుష సభ్యులు అందరూ చెప్పినట్లు సాంఘికంగా వాళ్ళ ఆలోచనలోనే మార్పు రావాలన్నది ఒక అంశం. దాని కోసం వారు ప్రయత్నం చేయవలసి ఉంది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి — అధ్యక్షా, స్త్రీలపైన జరిగే అత్యాచారాలు, దౌర్జన్యాల గురించి చాలా మంది సోదరి సోదర శాసన సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. కానీ ఈనాడు ప్రధానంగా స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి. అసమానతలు తొలగిపోవాలి. రాజకీయ అసమానతలు తొలగించవలసిన అవసరం ఉంది. అప్పుడే ఈ అత్యాచారాలను రూపుమాపగల్గుతాము. ప్రధానంగా సాంఘిక సంఘంలో ఈనాడు దురాచారాలను చూసినట్లయితే స్త్రీలకు విపరీతమయిన అన్యాయాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయి. కుల వ్యవస్థ అన్నది చాలా ప్రధానమయినది. దీనిని నిర్మూలించ వలసిన అవసరం ఉంది. వరకట్నాలు పోవాలంటే కుల వ్యవస్థ రూపుమాపినప్పుడే తొలగించబడతాయి. ఈ కుల వ్యవస్థ ఉన్నంత కాలం ఎన్నిచట్టాలు చేసినా అవిఉపయోగ
సా. 7-10 కరంగా ఉండవు. కాబట్టి కుల వ్యవస్థ రూపు మాపవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈనాడు వరకట్నాల వల్ల ఎన్నో అత్యాచారాలు జరుగుచున్నాయి. భార్యలపై కూడా భర్తలు కొందరు విపరీతంగా దవుర్జన్యము చేస్తున్నారు. ఇలాంటివి ఎన్నో సంఘటనలు చూస్తున్నాము. అందులోకి వెళ్లవలసిన అవసరం లేదు. ఆర్థిక అసమానతల గురించి చాలా మంది ముఖ్యులు చెప్పారు. ఆర్థిక సమానత్వము కావలసిన అవసరం వుంది. ఈనాడు విధానములో మార్పు తీసుకురాకుండా, సంఘములో ఆర్థిక సమానత్వము తీసు కొని రాలేము. ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని మార్పులు చేసినా సాధ్యము కాదు. ఈనాడు ఆర్థిక సమానత్వము కావాలంటే, ఈనాడు స్త్రీకి అన్ని విధాల ఉద్యోగ

అవకాశాలు కల్పించాలి. శాసన సభలో కూడా వారికి, మనము రాజకీయంగా తగినంత ప్రాతినిధ్యం కల్పించడము లేదు. కనుక ఆర్థికంగా చూస్తే వారికి ఉద్యోగాలు కల్పించవలసి వుంటుంది. ఉదాహరణకు నేను సోవియట్, ఈస్ట్ జర్మనీ పర్యటించాను. అక్కడ స్త్రీలే షాపులలో బిజినెస్ చేస్తున్నారు. స్త్రీలకే అన్ని అవకాశాలున్నాయి. పురుషులు మాత్రము సైన్యములో, ఇతర విధాలుగా పని చేస్తుంటారు. స్త్రీలకు 75 శాతం ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇక్కడ స్త్రీలకు అసలు ఎక్కడనో 4–5 ఉద్యోగాలు కలిగిస్తున్నారు. రెండవది రాజకీయంగా చూస్తే, రాజకీయ స్వాతంత్ర్య పోరాటములో స్త్రీలు ముఖ్యంగా అత్యంత ప్రాముఖ్యమైన పాత్ర వహించారు. పురుషులు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొంటే, స్త్రీలు ఇండ్లలో వుండి, పురుషులను ప్రోత్సహించి ఎంతో మందిని స్వాతంత్ర్య పోరాటములో పాల్గొనేటట్లు చేశారు. స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న తరువాత, మనము స్త్రీలకు రాజకీయంగా తగినంత ప్రాతినిధ్యాన్ని కలిగించడం లేదు. రాజకీయ పెత్తనం పూర్తిగా పురుషుల చేతుల్లోకి వచ్చింది. ఇది ప్రధానంగా గుర్తించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఒక స్త్రీ ప్రధాన మంత్రి కావచ్చు. ఇందిరాగాంధీగారు ప్రధాన మంత్రి అయ్యారు. రాజకీయంగా సాంఘికంగా ఆర్థికంగా స్త్రీకి సమానావకాశాలు కల్పించిన నాడే అప్పుడు స్త్రీలకు సర్వ స్వాతంత్ర్యము లభిస్తుంది. ఒక స్త్రీ ప్రధాన మంత్రి అయినంత మాత్రాన స్త్రీలకు రాజకీయంగా అన్ని అవకాశాలు వచ్చాయిని అనడానికి వీలు లేదు.

పోలీసు వ్యవస్థలో మార్పులు రావలసిన అవసరం ఎంతయినా వుంది. మనము ఎన్ని చట్టాలు చేసినా, పోలీసు వ్యవస్థలో మార్పు రాకపోతే ఏమి మారినట్లు! ఇక్కడ న్యాయ శాఖామాత్యులు, పోలీసు శాఖామాత్యులు ఇద్దరూ వున్నారు. మనమే చట్టాలు చేసినా పోలీసు వ్యవస్థలో మార్పులు జరిగే పరిస్థితులను కల్పించాలి. మన పోలీసు వ్యవస్థ ఎట్లా వుంది? పోలీసు వ్యవస్థలో ప్రివెంటివ్ మెజర్స్ లేవు. అన్నీ జరిగి పోయిన తరువాత, కేసు పెట్టడం, రిజిస్టరు చేయడం, అరెస్టు చేయడం, అంతకు తప్ప ఎక్కువేమీ లేదు. వరకట్నానికి సంబంధించి సంభవిస్తున్న స్త్రీల బాధలు పోలీసు వ్యవస్థకు తెలియదా? పోలీసు అధికారులకు తెలియదా? అత్యాచారాలు తెలియవా? వాళ్లకు ముందే తెలుస్తుంది. తెలిసినా మౌనం వహిస్తారు. కనుక పోలీసు వ్యవస్థలో ప్రివెంటివ్ మెజర్స్ లేనే లేవు.

ఉదాహరణకు నేను ఈస్ట్ జర్మనీ పోయినప్పుడు, ఒక హోటల్లో వారు త్రాగుతూ, అవతలకి వచ్చిన తరువాత, 70 సంవత్సరాల వయస్సుగల అతను వచ్చి, నన్ను సిగరెట్ అడిగాడు. నా దగ్గర లేదని అంటే, అప్పుడే ఇతరులు దీన్ని చూచారు. చూచిన తరువాత, అక్కడి పోలీసు వ్యవస్థను చూసి నేను ఆశ్చర్య పోయాను. అప్పుడే ఐదు నిముషాల్లో పోలీసు వున్నతాధికారులు వచ్చి, నిలబడి సిగరెట్లు వారికిచ్చి, వాళ్లను తీసుకొని పోయారు. నేను ఆశ్చర్య పోయాను. నేను ప్రక్కన వున్న వారిని ఇదేమి చర్య అని అడిగాను. 'ఇది స్వేచ్ఛ కాదు. వాడు త్రాగిన మత్తు పదార్థము దిగింది గనుక వాణ్ణి మేము తీసుకొని పోతాము. వానికి అన్ని విధాలుగా సౌకర్యాలు కలిగించి, వాళ్ల ఇంటికి తీసికెళ్లి అప్పజెప్పుతాము, అని అన్నారు. ఇక్కడ పోలీసు వ్యవస్థ ఆ విధంగా

వుంది? ఇక్కడ వరకట్నం తీసుకొంటున్నారు, స్త్రీని హింస చేస్తున్నారు, చంపుతున్నారు. అన్ని విధాలుగా చేస్తున్నారు. ఇందులో తేలబడిన తరువాత ఇక్కడ పోలీసు వ్యవస్థ రంగంలోకి ప్రవేశిస్తున్నది. పోలీసు వ్యవస్థలో ప్రివెంటివ్ మెజర్స్ కావలెను. అప్పుడే అన్నీ సాధ్యమవుతాయి. ప్రత్యేకంగా జిల్లా స్థాయిల్లో ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవలెను. (ఇంటరప్షన్) స్త్రీలపై అత్యాచారాలు గాని మరే ఇతర దురాగతాలు గాని ఎక్కడయితే జరుగుతాయో, వెంటనే తగిన చర్యలు తీసుకోడానికి జిల్లా స్థాయిలో కమిటీలను వేయాలి. ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

హోంశాఖామంత్రి (డా. కె. శివప్రసాదరావు) - అధ్యక్షా, ఒక మున్నితమైన ప్రధానమైన సమస్యను ఈ గౌరవ సభలో చర్చించడానికి, చర్చించి ఈ సమస్యను వెలుగులోకి తీసుకొని రావడానికి, దీనికి పరిష్కారం కనుగొనడానికి అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. దానికి తగ్గట్లుగా గౌరవ శాసన సభ్యులు 14 మంది ఎంతో సీరియస్‌గా, సిన్సియర్‌గా, క్షుణ్ణంగా ఈ సమస్యను చర్చించి, ఎన్నో విషయాలను వెలుగులోకి తీసుకొని వచ్చారు. మనందరికి తెలుసు 'గృహమే కదా స్వర్గసీమ' అని, అలాంటి ఇంటిలో దీపం ఇల్లాలేనని, కలకంఠి కంట కన్నీరు వలన సిరి నిలువదని ఒకటుంది. ఏ దేశములోనైనా, ఏ సమాజములోనైతే, ఆడది గౌరవింపబడదో, ఆ సమాజము, ఆ దేశము అభివృద్ధి చెందలేదు, శాంతిగా వుండదని మనందరికి తెలుసు. ఇంత ప్రాధాన్యత గల స్త్రీకి ఇంత గౌరవము ఇవ్వవలసిన స్త్రీకి, నిజంగా ఈ సమాజం ఇస్తుందని అంటే సమాధానము నిరుత్సాహం కలిగిస్తుంది. ఈ సమస్య స్త్రీ పుట్టినప్పటి నుండి ప్రారంభమైంది. ఈనాటిది కాదు. దాఖలాలు, శతాబ్దాలు, యుగాల తరబడి వుంటున్నాయి. . . (ఇంటరప్షన్) .. స్త్రీ పుట్టుకతోనే ప్రారంభమవుతుంది. ఉదాహరణకు -- నా అనుభవాన్ని తెలియజేస్తున్నాను. నాకు మొదటి సంతానము ఆడపిల్ల పుట్టింది. అప్పుడు నేను సంతోషంగా ఇంటికి వెళ్లి, మేము అద్దెకుంటున్న ఇంటి ఓనరుకు ఆడపిల్ల పుట్టిందని చెప్పాను. 'అయ్యో పాపం ఆడపిల్ల పుట్టిందా' అని సానుభూతి చూపించారు. 'శుక్రవారం ఆడపిల్ల పుట్టితే ఇట్లా అంటారేమిటి', అని అనుకున్నాను. అంటే ఆడపిల్ల అంటే కుటుంబానికి భారం అవుతుందని అందరూ ఈనాడు అనుకుంటున్నారని చెప్పడానికి మాత్రమే నేను ఇది ఉదాహరణగా చెబుతున్నాను. ఆడపిల్ల పుట్టగానే కుటుంబానికి ఒక పెద్ద భారంగా ఎలా ఈ పిల్లను పెంచి, పెద్ద చేసి, ఒకాయన చేతుల్లో పెట్టడం, ఆయన చక్కగా సుఖంగా వుండేటట్లు చూడడం అనే భారం ఫీల్ అవుతున్నారు. అదే విధంగా ఆ పిల్లను చదివించడం, అనేది బహుశా పట్టణాలలో ప్రధానంగా తీసుకొంటున్నారు. కాని గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్ల చదువుకొని, ఉద్యోగము సంపాదించడం ఎందుకు, మంచి సంబంధాన్ని చూచి పెండ్లి చేస్తే సరిపోతుందికదా అనే బాధ్యతగా తీసుకొంటున్నారు తప్పితే, మగపిల్లలకు చదువు చెప్పించాలి అనే బాధ్యతగా తీసుకొంటున్నారు, స్త్రీలకు సంబంధించి ఆ బాధ్యతను నిర్వహించడం లేదని చెప్పడానికి విచారిస్తు
సా. 7–20 న్నాను. తరువాత, కన్యాశుల్కం విషయం వుంది. గతంలో ఏదో కొంత ఆదాయం

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

వచ్చే రీతిలో వృద్ధులైనా సరే కన్యను వారికి ఇచ్చి పెళ్లి చేయడం, అందుకు వరుని నుండి డబ్బు తీసుకోవడం జరుగుతూ వుండేవి. అప్పుడున్న పరిస్థితులలో తల్లిదండ్రులు ఆడపిల్లలపట్ల తీసుకోవలసిన బాధ్యత తీసుకోలేదని మనవిచేస్తున్నాను. విూకందరకూ తెలుసూ, స్త్రీ చిన్నతనంలో తల్లిదండ్రుల విూదా, వయస్సు వచ్చిన తరువాత భర్త విూదా, వృద్ధాప్యంలో సంతానం మీాద ఇలా ఎప్పుడూ డిపెండబుల్ తప్ప ఇండిపెండెంటబుల్‌గా లేదు. స్త్రీ తన కాళ్ల మీాద తాను నిలబడటానికి ఎంబ్రాయిడరి కాని కుట్టు పని ఇలాంటివి నేర్చుకుని కుటుంబ పోషణకు తోడ్పడవచ్చు. కాని భర్తతో పాటు ఉద్యోగానికి వెళ్లితే తన పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటానికి అవకాశం కలగదని నా వ్యక్తిగత భావంగా మనవిచేస్తున్నాను. పురుషునితో సమానంగా ఉద్యోగం చెయ్యాలి, సమాజంలో తిరగాలి అనే పరిస్థితులలో అయితే ఆ కుటుంబం వుండవలసిన రీతిలో వుండటానికి అవకాశం లేదని నేను భావిస్తున్నాను. సతీసహగమనం గురించి కొందరు సభ్యులు ప్రస్తావించారు. పూర్వకాలంలో చదువులు లేక, పెళ్లి అయిన తరువాత భర్త మీాద ఆధారపడిన స్త్రీ భర్త మరణిస్తే మనుగడకు, కుటుంబ పోషణకు ఇబ్బందిపడే పరిస్థితులు ఏర్పడతాయని సహగమనం అని ఒక ఆచారంగా తీసుకువచ్చారు. ఈ రోజు సతిసహగమనాన్ని సమర్థించటానికి వీలు లేదు. స్త్రీకి సమాన అవకాశాలు ఇవ్వాలి. విద్యలో, విజ్ఞానంలో సమాన అవకాశాలు స్త్రీకి ఇవ్వాలి. కాని ఇప్పుడు సమాజంలో వరకట్నం అనేది జాడ్యంగా తయారైంది. ఆడపిల్లలకు పెళ్లి చెయ్యాలంటే తల్లిదండ్రులు తమ స్థోమతుకు మించి అయినా కట్నం ఇవ్వాలి. లేదా తరువాత ఇస్తామని హామీ ఇవ్వాలి. ఆ హామీని నెరవేర్చకపోతే తరువాత ఎన్నో ఇబ్బందులకు, బాధలకు గురిఅయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. స్త్రీకి జరుగుతున్న అన్యాయం వెనుక, అత్యాచారాల వెనక, వరకట్నం చావుల వెనుక, హత్యల వెనుక స్త్రీ హస్తం కూడా వుందన్న విషయం పరిగణనలోకి తీసుకోవాలి. దానిని అరికడితే తప్ప ఈ సమస్యను పరిష్కరించ లేమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— స్త్రీకి జరిగే అత్యాచారాల వెనుక ఒక స్త్రీ వుంటుంది అని మంత్రిగారు చెప్పడం బాగా లేదు. ఎక్సెప్షన్స్ వుంటాయి. మంత్రిగారు జనరలైజ్ చేసి చెప్పడం మంచిది కాదు.

డా. కె. శివప్రసాదరావు :— ప్రతి కట్నం వేధింపు వెనుక, స్త్రీకి జరిగే అన్యాయం వెనుక అత్తరూపంలోనో, ఆడపడుచు రూపంలోనో నిందితులుగా వుంటారని చెబుతున్నాను కాని వారిని ఆక్షేపించటానికి చెప్పడం లేదు. ఈ జటిలమైన సమస్యను పరిష్కరించటానికి రెండు మార్గాలు వున్నాయి. ఒకటి చట్టపరమైన మార్గం, రెండవది సంఘ పరమైన మార్గం. చట్టపరంగా చేయవలసిన పని కలుగ చేయవలసిన న్యాయం ప్రభుత్వం కలుగ జేస్తుంది. ఆస్థిలో సమానహక్కు కల్పించడంలో గాని, ఉద్యోగాలలో 30 పర్సెంట్ రిజర్వేషన్ కల్పించడంలో గాని, వృత్తి పరమైన ట్రెయినింగ్ ఇవ్వడంలో గాని, ఉపాధి కల్పించడంలో కాని, వర్కింగ్ వుమెన్ హాస్టల్సు ఏర్పాటు చేయడంలో గాని, స్త్రీలకు ప్రత్యేకంగా యూనివర్శిటీ ఏర్పాటు చేయడంలోగాని ప్రభుత్వం చేయవలసిన సౌకర్యాలన్నీ చేస్తున్నది. మహిళల రక్షణ కోసం, ఆత్మ

హత్యలకు కారణాలు పరిశోధించి వాటిని పరిష్కరించటానికి, దోషులను శిక్షించటానికి దేశంలో మొట్టమొదటగా మన రాష్ట్రంలో మహిళారక్షణ విభాగాన్ని ఏర్పాటు చేసింది ఈ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. అందులో ప్రత్యేకంగా ఒక మహిళా అధికారిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో ఒక ఆఫీసును ఏర్పాటు చేయాలని గౌరవ సభ్యులు సూచించారు. ముందు వున్న పరిధిలో, వున్న బాధ్యతలు, పోషణను చూసిన తరువాత దానిని విస్తరించటానికి ప్రయత్నిస్తాము. ఇప్పుడున్న విభాగానికి నేరుగా దరఖాస్తులు పంపితే అదే విభాగం జిల్లాలలో కూడా తెలుసుకొని, పరిశోధించి చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను. ఇక పబ్లిసిటి [illegible] మనవిచేస్తాను. నేర నిరూపణ అయి శిక్షపడిన కేసులను టి. వి. సీరియల్స్ రూపంలో ప్రచారం చేయడం జరుగుతున్నది. మరోవిషయం కూడావుంది. మహిళల అత్యాచారాల విషయంలో ముద్దాయే తాను నిరపరాధినని నిరూపించుకోవాలి. అతను నిరపరాధి అని నిరూపించుకోనట్లయితే నేరస్థుడు అవుతాడు. మిగిలిన కేసులలో ప్రాసిక్యూషన్ అతను నేరస్థుడు అని రుజువు చెయ్యాలి. కనుక మిగిలిన కేసులలో కన్విక్షన్ రేటు 30 పర్సెంట్ వుంటే స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాల కేసులలో కన్విక్షన్ రేటు 50 పర్సెంటు వరకూ వుంటున్నది. చట్టపరంగా ప్రభుత్వం ఏవిధా నిర్లక్ష్యం చెయ్యడంలేదని మనవిచేస్తున్నాను. సంఘటనల సంఖ్య సంవత్సరం సంవత్సరంకు పెరుగుతున్నాయని చెప్పారు. సంఘటనలు పెరగలేదు కాని వెలుగులోకి వస్తున్నాయి, రిపోర్టు అవుతున్నాయి. గతంలో చట్టం దృష్టిలోకి రాకుండా రాజీమార్గంలోనో అమాయికత్వంవల్లనో, సమాజం [illegible] చెప్పేవారు కాదు. ఈనాడు మహిళా మండలుల కృషి వల్ల కానివ్వండి, సేవా సంస్థలు ఉత్సాహంగా కృషి చేయడంవల్ల కానివ్వండి, ప్రభుత్వ దృష్టికి తేవాలన్న ఉత్సాహంతో కానివ్వండి, బాధతో కానివ్వండి ఈనాడు రిపోర్టెడ్ కేసులు ఎక్కువ అవుతున్నాయి. సంఘటనలు ఒకే మాదిరిగా వున్నాయని, సంఖ్య పెరగలేదనేది అనధికార వార్త అని మనవి చేస్తున్నాను.

సా. 7–30 ఇలా ఎక్కువ రావడం దృష్ట్యా చట్టంలో వున్నటువంటి ప్రొవిజన్సును పగడ్బందిగా చేసిన దృష్ట్యా ఎక్కువ మంది ముద్దాయిలను శిక్షించడానికి వీలుంటుంది, ప్రభుత్వం కట్టుదిట్టంగా శిక్షించే విధంగా పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మహిళా రక్షణ విభాగాన్ని పగడ్బంధిగా, పటిష్టంగా, తయారు చేసి యీ అత్యాచారాలను ఆపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—నేను ఒక కాంక్రీటు యిన్సిడెంటు చెప్పాను. దానిని ఏ ఎట్రాసిటి క్రింద అనాలో చెప్పండి అని అడిగాను. ఒక ప్రభుత్వ వుద్యోగి చనిపోయాడు, **leaving behind an illeterate wife and six minor girls and one of the girls is now a major.**

**Dr. K. Sivaprasada Rao:—In which Department?**

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—రెవిన్యూ డిపార్టుమెంటు. **The file is there with them. The Hon. Chief Minister already rejected** it. మళ్లీ రిక్వెస్టు చేస్తూ పెట్టుకున్నారు. అది ఏ ఎట్రాసిటియో చెప్పండి.

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో "పనిచేసే" హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

డాక్టర్ కె. శివప్రసాద రావు :—ప్రభుత్వములో వుద్యోగులు అంతర్భాగము, వేరు కాదు. ప్రభుత్వం, వారిపట్ల బాధ్యత లేకుండా ప్రవర్తించదు. అయితే కొన్ని రూల్స్‌ను, చట్టాలను మనమే ఏర్పాటు చేసుకున్నాము. పని చేసేటటువంటి వుద్యోగి చనిపోయినప్పుడు ఒక సంవత్సరము లోగా కుటుంబ సభ్యులు అప్లికేషను పెట్టుకోవలసిన అవసరం వుంది—డిసీజ్డు ఎంప్లాయి చిల్డ్రన్‌కు వుద్యోగము కావాలని. సకాలంలో అప్లికేషను పెట్టుకుంటే ఇవ్వని సందర్భాలు లేవు అలాంటి స్పెసిఫిక్ యిన్సిడెంటు వుంటే చెప్పండి.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—సంవత్సరము లోపల పెట్టాలన్నారు. మైనరు చిల్డ్రన్ ఒక సంవత్సరము లోపల వుద్యోగం కొరకు అప్లికేషను పెట్టుకోడానికి అవకాశం వుందా? మైనారిటీ తీరిన తరువాత పెట్టిన దానిని రిజక్టు చేశారు. అటువంటి కేసులు కోకొల్లలు వున్నవి.

డాక్టర్ కె. శివప్రసాద రావు .—మైనర్ చిల్డ్రన్ అయినప్పటికి సంవత్సరము లోపల అప్లికేషను పెట్టుకుంటే దానిలో వారికి క్లారిఫికేషను యివ్వడం జరుగుతుంది మేజర్ అయిన తరువాత అవకాశం యిస్తామని చెప్పవచ్చు. ఇది అందరం కలసి ఏర్పాటు చేసుకున్న పద్ధతి.

శ్రీ ఎం. నరేంద్ర :—ఈ రోజు ఉదయం, యిప్పుడు కూడ మాట్లాడేప్పుడు మెదక్ జిల్లా కృష్ణాపురము గ్రామములో నక్సలైట్లు పేరు మీద సామూహిక మాన భంగం గురించి ప్రస్తావించడం జరిగింది. అక్కడ అట్లా జరిగిందని ఆ వూరిలో వున్న వారు ఆ వ్యక్తులను పట్టి యిచ్చినా కూడ సబ్ ఇన్స్‌పెక్టరు వారిని వదిలి వేశాడు. దాని మీద ఏమి చెప్ప లేదు. సీరియస్ యాక్షను తీసుకోవలసిన అవసరం వుంది. పట్టి యిచ్చినా ఎస్. ఐ. వదలివేశాడు. పోతే మంత్రిగారు మాట్లాడుతూ కర్మ సిద్ధాంతం అన్నారు, అది ఏమిటో వివరిస్తారా?

డాక్టర్ కె. శివప్రసాద రావు —నక్సలైట్లు పేర మానభంగం చేశారన్నారు—అంతకు ముందు స్పెసిఫిక్ యిన్సిడెంట్సు గురించి గౌరవ సభ్యులు చెప్పారు. వాటి గురించి తప్పకుండా విచారణ జరుగుతుంది. కర్మ సిద్ధాంతం అంటే —బహుశ బి జె పి నాయకులకు తెలియనటువంటిది ఏమీ లేదనుకుంటాము—ఏమి జరిగినా కూడ మన నుదుట భగవంతుడు యిలా వ్రాసి పెట్టాడు, అనుభవించవసిందేనని అనుకోవడం కర్మ సిద్ధాంతం.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి —ఈ సమస్య గురించి చాలా సేపు చర్చించాము. చాలా మంచి ఉపన్యాసాలు విన్నాము. దాని ఫలితం రావాలంటే పోలీసు డిపార్టుమెంటులో ఏదో ఒక సెపరేట్ సెల్‌ను ఏర్పాటుచేసి-ఎట్రాసిటీస్ ఆన్ విమెన్ అనే సబ్జెక్టును అది డీల్ చేసేటట్లు చేస్తూ స్టేటు లెవలులో ఐ జి ని గాని డి ఐ జి. ని గాని దానికి యిన్‌చార్జిగా వేసి ఎక్కువ ఎటెన్షన్ యివ్వడానికి ఏర్పాటు చేస్తారా? రెండవది, ఎక్యూజ్డు స్త్రీలు వుంటే రాత్రి పూట పిలువకూడదని యింతకుపూర్వమే ప్రభుత్వ యిన్‌స్ట్రక్షన్సు వున్నవి. కాని ఇప్పటికి కూడ ఆచరణలో సాయంత్రం లేడిస్‌ను కస్టడిలో వుంచడం

జరుగుతోంది. ఉన్న ఆర్డరును స్ట్రిక్ట్‌గా ఎన్‌ఫోర్స్ చేస్తారా? కాలేజీలలో, స్కూల్స్‌లో గరల్స్ పైన జరిగే అట్రాసిటీస్‌ను ఆపడానికి ఎడ్యుకేషను డిపార్టుమెంటు వారు ఏర్పాటు చేస్తారా?

డాక్టర్ కె. శివప్రసాద రావు :—గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రత్యేకమైనటువంటి మహిళా విభాగన్ని పటిష్టంగా పని చేయించడమే గాకుండా ఒక మహిళా కోర్టును ఏర్పాటు చేసి మహిళల మీద జరిగే కేసులు విచారణ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా మహిళా పోలీసు స్టేషన్సు ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. హైదరాబాదులో ఒకటి, తిరుపతిలో ఒకటి, విజయవాడలో ఒకటి ఏర్పాటు చేసిన తరువాత మహిళా నేరస్థులను కస్టడీలో వుంచాలంటే వారి అధీనంలోనే వుంచాలనే విధానం చేపడుతున్నాము. మహిళా పోలీసు స్టేషన్సు క్రింద గాకుండా విడిగా వుండకూడదనేది ప్రభుత్వ విధానమని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు :—రాత్రిపూట ఆడవారిని పోలీసు స్టేషనులో పెట్టరాదడు.

డాక్టర్ కె. శివప్రసాద రావు :—మహిళా ఎస్. ఐ., మహిళా కానిస్టేబుళ్లు వుంటేనే అట్లా పెట్టడం జరుగుతుంది, లేకపోతే లేదు.

శ్రీ ఎన్. రామన రెడ్డి :—మహిళలు చంపబడినా, కిరోసిన్ పోసి తగలబెట్టబడినా, ఆత్మహత్య చేసుకున్నా పరిస్థితుల వత్తిడి వల్ల జరుగుతున్నది. అందుకని యీ పరిస్థితులకు కారణమైన వారిని శిక్షించే విధంగా చట్టం చేయకపోతే యీ ఆత్మహత్యలు ఆగవు, అలాంటి చట్టం తీసుకు రావడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి. చినమల్లయ్య :—నేను యిదివరకు, విద్యాసాగర రావుగారు ప్రవేశపెట్టిన తీర్మానము పైన మాట్లాడడం జరిగింది. అది ఈ సభలో ఏకగ్రీవంగా ఆమోదించబడినది. దానికి చట్టరూపం వచ్చిందనుకుంటాను. ఎన్ని చట్టాలు చేసినా అమలులో వచ్చే వైఫల్యలను తొలగించకపోతే ఆ చట్టాలకు ప్రాణం వుండదని గుర్తు చేస్తూ ఒక విషయం అడుగుతున్నాను. ఒక భార్య వుండగా, మోసం చేసి నమ్మించి రెండవ భార్యను చేసుకున్నటువంటి దానికి సాక్ష్యం అక్కర లేకుండానే అతను కాపరం చేస్తున్నాడు అన్నప్పుడు—యింకా ఏ యితర సాక్ష్యం అక్కర లేకుండానే—చట్టపరంగా వారికి పడవలసిన శిక్ష పడడానికి అవకాశం వుండగా కూడా ఈనాటికి ఎంక్వయిరీ పేరుతో ఆ కేసును పెండింగులో వుంచడం అనేది ప్రభుత్వ యంత్రాంగం నేరం అవుతుందా? కాదా? ఒకవేళ నేరం అయితే, అది అమలు చేయనందుకు, ఆ అధికార్ల పైన ఏమైనా చర్య తీసుకోడానికి అవకాశం వుందా? అటువంటిది ఆలోచిస్తారా? విజయనిర్మల అనే అమ్మాయి వుంది. ఒక అసిస్టెంటు యింజనీరు, తనకు భార్య వుండగా, యీమెను మోసం చేసి పెండ్లి చేసుకున్నాడు, పిల్లలను కన్నాడు. జి. ఓ. ప్రకారము ఆయనను వుద్యోగము నుండి తొలగించాలి. ఆ విషయమై నేను మినిష్టరు గారికి రిప్రజెంట్ చేశాను. మినిష్టరు గారి వద్ద మూడు మాసాల నుండి ఫైలు పెండింగ్‌లో వుంది. వాడు వుద్యోగం చేస్తున్నాడు. ఇంత వరకు చర్య తీసుకోలేదు. దానిపైన ఏమి సమాధానం నాకు రాలేదు. శ్రీనివాసరెడ్డి గారు చెప్పారు వెంకట లక్ష్మి అనే అమ్మాయి గురించి. అది నా స్వగ్రామానికి

సంబంధించిన సంఘటన. పూర్ పీపుల్‌ను మోసం చేశారు. అక్కడ అమ్మాయి లేదు, వాడి యింటి నుండి పరారి అయిపోయింది, అధికారులు మాయం అయింది అంటున్నారు. ఇంట్లో వున్న అమ్మాయి మాయం అయితే మాయం అయింది మాయం అయిన తరువాత రెండవ అమ్మాయి ఎట్లా వచ్చింది? రెండవ అమ్మాయితో వాడు కాపరం చేస్తున్నాడు. ఇది చట్టప్రకారం నేరం కాదా? చట్టానికి ఎటువంటి విలువ వుందని అడుగుతున్నాను. ఇటువంటి పరిష్కారం లేనటువంటి చట్టాలు చేసుకుంటూ ఈ సభలో కూర్చుండేదాని కంటే శాసన సభ ముందు నిరాహార దీక్ష పూనుతాను. ఖచ్చితంగా వాడు భార్య వుండగా రెండవ అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడు, కాపరం చేస్తున్నాడు, ఆ భార్య మాయం అయింది, పరిష్కారంలేదు, జి. ఓ వుంది, నేను అప్లికేషను యిచ్చాను. ఇంకొక భార్య వుంది. పిల్లలు వున్నారు. ఇక్కడ యి భార్యను విడిచిపెట్టాడు. ఇంకా వాడికి శిక్ష లేకుంటే పరిష్కారంలేదంటే, యింకా చట్టాలు చేస్తాము మాహయాములో మంచి జరుగుతుందని నన్ను ఎలా నమ్మమంటారు, సమాజాన్ని ఎలా నమ్మమంటారు? నమ్మకం కలిగించే పద్ధతిలో మంత్రిగారిచేత సమాధానం చెప్పించాలని మనవి చేస్తున్నాను

డాక్టర్ కె. శివప్రసాదరావు:— అధ్యక్షా, గౌరవసభ్యులకు మీ ద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను. బైగామీ ఒక సీరియస్ అఫెన్స్. ఎంతటివాడైనా, ఎవరైనా రెండవ పెళ్లి చేసుకుంటే ఆయనకున్నటువంటి ఉద్యోగం తీసివేయడమే కాదు చట్ట ప్రకారం చర్య తీసుకోవడం, శిక్షించేటట్లు చేయడం జరుగుతుంది. సా. 7-40

శ్రీ డి. చినమల్లయ్య :— రెండవ భార్య కాపురం చేస్తూ ఉంటే ఇంకా రుజువు ఏమి కావాలి. ఎవరు సాక్ష్యం ఇవ్వాలి, ఇక సాక్ష్యం ఎందుకు?

శ్రీ కె. బాపిరాజు .— రెండవ భార్య కాపురం చేస్తున్నదని చెబుతున్నారు. ***కేసు బైటకురాదు.

డాక్టర్ కె. శివప్రసాదరావు :— ఈ సందర్భంలో గౌరవసభ్యులు శ్రీ చిన మల్లయ్యగారికి ఒక విషయం మనవిచేస్తున్నాను. కేవలం కంప్లెయింటు ఇవ్వడమే కాదు రెండవ పెళ్లి చేసుకున్నాడని రుజువు చేయడానికి తోడ్పడితే తప్పకుండా ఆయన మీద చర్య తీసుకోవడానికి కృషి చేస్తాము. సుందరరామిరెడ్డిగారు చెప్పినట్లు కేవలం కట్నపు హత్యలేకాదు ఆ స్త్రీ ఆత్మహత్య చేసుకోవడానికి దారితీసే పరిస్థితులు కల్పించే వ్యక్తులమీద కూడా చర్య తీసుకొనడానికి చట్టంలో అవకాశం ఉంది చర్య తీసు కుంటాము. ఏ పరిస్థితి కనిపించకపోయినా పెళ్లి అయిన తరువాత 10 సంవత్సరాల లోపు ఒక స్త్రీ ఆత్మహత్య చేసుకుంటే అన్‌లెస్ అండ్ అదర్‌వైజ్ ప్రూవ్డ్ అది కట్నం చావు క్రింద తీసుకొని దానిని విచారణ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఇ. శీతారామమ్మ :— అధ్యక్షా, శ్రీ బాపిరాజుగారు ఒక విషయం చెప్పారు. *** అది రికార్డులోనుంచి తొలగించాలి.

చైర్మన్ :— అది రికార్డు నుంచి తొలగిస్తున్నాను,

***Expunged as ordered by the chair.

[illegible]
భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
[illegible] దలచినది
[illegible]
[illegible]

శ్రీమతి వై. సీతాదేవి :— అధ్యక్షా, మేము 2, 3 పాయింట్లు అడిగాము. ఇన్వెస్టిగేషను పూర్తి అయ్యేవరకు యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వడానికి వీలులేదని చెప్పాము 2. స్పెషల్ సెల్ పెట్టినా లోకల్ పోలీసుద్వారా ఎంక్వయిరీ చేయిస్తామని అంటున్నారు. అందులో మార్పులేదు. లోకల్ పోలీసుద్వారా ఎంక్వయిరీ చేస్తే మీ సెల్ వద్దు. మేము చాలా బాధ పడుతున్నాము. ఇంతసేపు చర్చ జరిపినా లోకల్ పోలీసు ద్వారా దర్యాప్తు చేస్తామనే అంటున్నారు, దానిని మార్పు చేయులేదు కనుక మేము బాధ పడుతున్నాము. సెల్ పటిష్టంగా పనిచేస్తున్నదో లేదో మేము చూసి చెబులామని అంటున్నారు. సెల్ పటిష్టంగా పని చేయాలంటే లోయర్ క్యాడరు పటిష్టముగా ఉండాలి. లోయర్ క్యాడరు పటిష్టంగా ఉండాలంటే వారికి అనుగ్రమైన స్టాఫ్‌ను ఇచ్చి ఆ కార్యక్రమం చేబడితే సక్సెస్ అవుతుంది లేకపోతే కాదు. అందుచేత ఆ హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. ఇందిర. – అధ్యక్షా, రెండవ పెళ్లి చేసుకున్నటువంటి కేసుల విషయంలో మేము మాట్లాడడం జరిగింది. దానిని గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఈ రెండవ పెళ్లి విషయంలో కోర్టుకు వెళుతున్నారు. కేసు కోర్టులో ఎడ్మిట్ అయి నప్పటినుంచి భార్య ఆ కోర్టుచుట్టు తిరగడం జరుగుతున్నది. ఆమెకు పిల్లలను పోషించడం కష్టంగా ఉంటుంది. కనుక కోర్టులో ఎడ్మిటు అయిన రోజు నుంచి భర్త ఆమెకు మెయిన్‌టెనెన్సు కోసం కొంత డబ్బు యిప్పించే ఏర్పాటు చేస్తారా? సెక్షను 494లో ఉన్నట్లు 2 సంవత్సరాలు కాకుండా 7, 10 సంవత్సరాలవరకు వారికి పనిష్‌మెంటు ఇచ్చేట్లు ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి ఎ. భానుమతి:— అధ్యక్షా, ఇప్పుడు హోంమినిస్టరుగారు ప్రతి విషయాన్ని కమిట్‌కాకుండా తప్పించుకొంటున్నట్లు అనిపిస్తున్నది. తిరుపతి, విజయవాడ, హైదరాబాదులలో – ఈ మూడుజిల్లాలలో జైళ్లు పెడతామని అన్నారు. వీటికి సంబంధించి నారమ్సు ఏమైనా ప్రిస్‌క్రయిబ్ చేసారా? చేస్తే ఆ నారమ్సు పరిధిలో విశాఖపట్టణం ఏమైనా వస్తుందా? వస్తే ఎప్పటిలోగా విశాఖపట్టణంలో ఉమెన్‌కు వేరే జైలు ఏర్పాటు చేస్తారు? ఉమెన్ ప్రొటెక్షను సెల్ నామమాత్రంగా ఉంది. స్టాఫ్ లేదు. రేపు ఇన్‌ఎఫెక్టివ్ అని అబాలిష్ చేసినా చేయువచ్చు అందువల్ల దానికి సరైన స్టాఫ్‌ను ఇవ్వండి, సరైన అధికారాలు ఇవ్వండి. దీని పరిధిని జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో విస్తృతం చేయండి. అప్పుడు అది బాగా పని చేయడానికి అవకాశం ఉంది అప్పుడు ఈ కార్యక్రమం ఎంత పకడ్బందిగా జరుగుతుందో చూడవచ్చు. ఉద్యోగాలలో స్త్రీలకు రిజర్వేషను ఇస్తామని అన్నారు. అది పోలీసు డిపార్టుమెంటులో ఏమైనా పాటిస్తున్నారా? ఈనాడు కొన్ని డిపార్టుమెంట్సు కాని కంపెనీలు కాని ఒక్క మహిళ లేనివి ఎన్నో ఉన్నాయి. ఆ విధంగా జరుగకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ఈ విషయం హోంశాఖామాత్యులు చీఫ్‌మినిస్టరు గారికి చెప్పి దానికి ఒక ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటు చేసి సరైనా దర్యాప్తు చేయించి యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను. ఉమెన్ ప్రొటెక్షను సెల్‌లో ఇది కూడా ఒక భాగంగా పెట్టి సరైన దర్యాప్తుచేసి యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను.

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు
ల,' రనిదేని హక్కును చేర్చవలసిందిగా
- కే ౨౨ పం.జకుత్వాన్ని అనుమతింప చేయ
వలసిందిగా ఈ సభ తీర్మానించుచున్నది

శ్రీమతి రజనా రమణి :—అధ్యక్షా, హోం శాఖామాత్యులు చర్చకు సమాధానం చెబుతూ చాలా హోమ్లీగా టచ్ చేసారు. న్యాయ శాఖామాత్యులు ఇక్కడే ఉన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉండి ఉంటే చాలా బాగుండేది. మా దురదృష్టం కొలది వారు ఇక్కడ లేరు. ఈ లోప భూయిష్టమైనటువంటి చట్టాలు సవరించడానికి ప్రభుత్వపరంగా ఏమైనా చర్యలు చేబడుతున్నారా లేదా అనే విషయం చెప్పాలని కోరుతున్నాను. ప్రాస్టిట్యూట్సు గురించి స్పెసిఫిక్‌గా చెబితే చూస్తాము, చేస్తాము అన్నట్లుగా మంత్రిగారు సమాధానం చెప్పారు. మన రాష్ట్రంలో ఎక్కడ వేశ్యా గృహాలు ఉన్నాయో అవి మన పోలీసు డిపార్టుమెంటుకు తెలుసు. కనుక వారు యుద్ధ ప్రాతిపదికపైన వారి పునరావాస కార్యక్రమం చేబట్టి వారికి జీవనోపాధి కల్పించడానికి, వారికి శరణాలయాలలాంటివి ఏర్పాటుచేసి వారి స్థితిగతులు మెరుగుపరచడానికి ఏమైనా కార్యక్రమాలు చేబడతారా?

డాక్టర్ కె. శివప్రసాద రావు :—వ్యభిచారిణులు, వ్యభిచారుల గురించి తరచుగా వ్యభిచార గృహాలమీద దాడులు చేయడం జరుగుతున్నది. వంశపారంపర్యంగా దానిలో ఉండి, అదే జీవనంగా సాగించేవారికి ఆల్టర్‌నేటివ్‌గా కొన్ని జిల్లాలలో రిహాబిలిటేషను ప్రోగ్రామ్సు జరుగుతున్నాయి గవర్నమెంటు ప్రోగ్రాం కాకపోయినా స్థానికంగా ఉన్నటువంటి ఎస్.పి. గారు కాని పోలీసు ఆఫీసర్సు కాని వారిని గుర్తించి రిహాబిలిటేషను చేయడం జనుగుతున్నది. మేము మైత్రీ సదస్సులలో ఈ డౌరీ హెరాస్‌మెంటు కేసుల గురించి కూడా తెలుసుకొనడం జరుగుతున్నది. డౌరీ హెరాస్‌మెంట్సు ఏవైతే ఉన్నాయో వాటిని కేసు పెట్టి వారిని శిక్షించడమే కాకుండా వీరు కుటుంబంలో సర్దుబాటు చేసుకోవాలా, శిక్షించడమే కావాలా. అనే విషయాలు వారినుంచి తీసుకొని పోలీసు ఆఫీసర్సు లయజాన్ ఆఫీసరుగా రాజీ చేయడానికి కూడా కృషి చేస్తున్నాము. ఈ విషయం సీరియస్‌గా తీసుకొంటున్నామని మనవి చేస్తున్నాను. రిక్రూట్‌మెంట్స్‌లో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి రిజర్వేషన్ యిస్తున్నాము. జరుగుతున్నటువంటి 422 ఎస్.ఐ. లలో 20 మంది మహిళలు కూడా ఉన్నారని మనవి చేస్తున్నాను పోలీసు కానిస్టేబుల్స్‌కు కూడా ప్రత్యేకమైన రిజర్వేషను ఏర్పాటుచేసి రిక్రూట్‌మెంటు
చేస్తామని మనవి చేస్తున్నాను. సా. 7-50

న్యాయ శాఖామంత్రి (హెచ్. బి. నర్సేగౌడు) :—మహిళా న్యాయస్థానం ప్రప్రథమంగా ఆంధ్ర రాష్ట్రములో స్థాపించాము. దీంట్లో దగ్గరదగ్గరగా 539 కేసులు నమోదు అయినవి. 139 కేసులు పరిష్కారము అయినవి. అయితే ముఖ్యమంత్రి గారి సూచన ప్రకారం అయిదు మహిళా న్యాయస్థానాలు ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నాము మిగతా నాలుగు కోర్టులు అనంతపురం, వరంగల్, విజయవాడ, విశాఖ పట్టణంలలో నెలకొల్పాలని ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఉన్నాయి. దీని విషయంలో హైకోర్టుతో కరెస్పాండెన్సులో ఉంది. అందులో మహిళా జడ్జి, మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటరుఉంటారు. అందులో పని చేసే స్టాఫ్ అంతా కూడా మహిళలే ఉంటారు. ఎందుకంటే మగవారు ముందర మహిళలు సాక్ష్యము యివ్వాలంటే కొంచెము యిబ్బంది

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పనిచేసే హక్కును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతింప చేయవలసిందిగా ఈసభ తీర్మానించుచున్నది

కరంగా ఉంటుందనే ఉద్దేశ్యము ఆ న్యాయస్థానంలో మొత్తం అంతా మహిళలు ఉంటారు. మొట్టమొదటి సారిగా మహిళా కోర్టులు భారతదేశంలో ప్రారంభించిన ఘనత ఆంధ్ర రాష్ట్రానికే దక్కుతుంది. ఆంధ్ర రాష్ట్రమే మొదట మహిళా కోర్టు స్థాపించింది. యాంటిసిపేటరీ బెయిల్ విషయంలో వారు చెప్పారు. మా ప్రభుత్వానికి స్త్రీల పట్ల సానుభూతి ఉంది. కాని ఏంటిసిపేటరీ బెయిల్ విషయంలో ప్రభుత్వము ఏమీ చేయలేదు. కోర్టుకు ఏంటిసిపేటరీ బెయిల్ యిచ్చే అధికారము ఉంది. అందుకు ప్రభుత్వము ఆటంక పరచడానికి వీలులేదు. జడ్జి కేసు తీవ్రతను బట్టి, సీరియస్‌నెస్‌ను బట్టి ఆయా విధంగా చేస్తూ ఉంటారు. కాని ఏంటిసిపేటరీ బెయిల్ యిచ్చిన కేసులు కొద్దిగానే ఉన్నాయి.

శ్రీ ఎ. నరేంద్ర :—మహిళా కోర్టులో స్టాఫ్ అందరూ మహిళలే. పబ్లిక్ ప్రాసిక్యూటరు కూడా మహిళే అని మంత్రిగారు చెప్పారు. స్త్రీలు సాక్ష్యము యిచ్చేటప్పుడు మగవారు ఉంటే సిగ్గు పడతారు అని చెబుతున్నారు. అక్కడుండే ఎడ్వకేట్స్ ఎవరండి......

శ్రీ హెచ్.బి. నర్సెగౌడు :—...నరేంద్రగారు ఎడ్వకేటు...,

చైర్మన్ :—ఈ సభను రేపు ఉదయం 8–30 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 7-52 p m till 8-30 a.m. on Saturday, the 20th August, 1988)